వార్త
గత వారంరోజుల్లో విడుదలైన పుస్తకాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శ్రీకాకుళం

: fb.com/vaartha Digital

Published from Srikakulam Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

10-10-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 249 పేజీలు: 16 వెల: 6.50

**వస్తుందో.. రాదో!**
**నోబెల్ శాంతిపై ట్రంప్ నిర్వేదం**
5లో

**శాంతి ప్రణాళికపై ఇజ్రాయెల్-హమాస్ సంతకాలు**

## వైద్య కళాశాలలకు 'పిపిపి'లో తప్పేముంది?



### టెండర్ల ఖరారుపై స్టేకు నిరాకరించిన హైకోర్టు

### తదుపరి విచారణ 29కి వాయిదా

**విజయవాడ, అక్టోబరు9, ప్రభాతవార్తప్రతినిధి:** వైద్య కళాశాలలను ప్రభుత్వప్రైవేటు భాగస్వామ్యంతో నిర్మిస్తే తప్పేంటని రాష్ట్ర హైకోర్టు ప్రశ్నించింది. నిధుల కొరతతో కోర్టు భవన నిర్మాణాలే నిలిచిపోయాయని గుర్తుచేసిన ధర్మాసనం, నిధుల కొరత వల్లే పిపిపి నిర్ణయం తీసుకొని ఉండొచ్చని వ్యాఖ్యానించింది. టెండర్ల ఖరారుపై స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. రాష్ట్రంలో 10 వైద్య కళాశాలలను ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్య విధానంలో నిర్మించి నిర్వహించేందుకు రాష్ట్రప్రభుత్వం తీసుకున్న నిర్ణయంలో జోక్యం చేసుకోలేమని హైకోర్టు తేల్చిచెప్పింది. రాష్ట్రంలో ఆదోని, మదనపల్లె, మార్కాపురం, పులివెందుల, పెనుకొండ, పాలకొల్లు, అమలాపురం, నర్సీపట్నం, బాపట్ల, పార్వతీపురం వైద్య కళాశాలను పిపిపి విధానంలో అభివృద్ధి చేసేందుకు సెప్టెంబరు 9న ప్రభుత్వం ఇచ్చిన జీవోను సవాలు చేస్తూ గుంటూరు జిల్లా తాడేపల్లికి చెందిన వసుంధర దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. ప్రజాప్రయోజనాలను పణంగా పెట్టివైద్య కళాశాలలను ప్రైవేటీకరిస్తున్నారని వసుంధర తరఫు న్యాయవాది శ్రీరామ్ వాదించారు. బిడ్‌లో విజేతగా నిలిచిన సంస్థ 33యేళ్ల వరకూ ఆ కళాశాలను నిర్వహిస్తుందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో 12 వైద్య కళాశాలలకు 5వేల 800 కోట్ల రూపాయల అంచనాతో పాలనపరమైన అనుమతులు ఇచ్చారని వివరించారు. ఈ దశలో స్పందించిన ధర్మాసనం పాలనపరమైన అనుమతులిస్తే సరిపోతుందా? నిధులు విడుదల చేయాలి కదా అని ప్రశ్నించింది. అంత పెద్ద మొత్తంలో సొమ్మును రాష్ట్రప్రభుత్వం ఖర్చుచేసే స్థితిలో ఉండాలి కదా? >>2

# రబీ సీజన్‌కు పక్కా ప్రణాళిక

### ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రోత్సాహం

### రైతు సేవా కేంద్రాల పునర్వ్యవస్థీకరణ

### రైతు బజార్ల ఆధునీకరణ చర్యలు

### వ్యవసాయ సమీక్షలో సిఎం చంద్రబాబు



గురువారం సచివాలయంలో ఎరువుల ధరలపై పోస్టరును ఆవిష్కరిస్తున్న సిఎంచంద్రబాబు, మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ, అక్టోబరు 9, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని అన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు మాస్టర్ ప్లాన్ రూపొందించాలని సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ మేరకు రాష్ట్రంలో ఉన్న 218 మార్కెట్ కమిటీల స్థలాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గురువారం సచివాలయంలో వ్యవసాయశాఖ, అనుబంధ రంగాలపై సిఎం చంద్రబాబు సమీక్షిం చారు. ఖరీఫ్ సాగు, రబీ ప్రణాళిక, ధాన్యం కొనుగోళ్ల తదితర అంశాలపై సమీక్షలో చర్చించారు. వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాల్లో గ్రాస్ వాల్యూ అడిషన్‌పై సిఎం దిశా నిర్దేశం చేశారు. అలాగే ఈ నెల 11వ తేదీన ప్రధాని మోడీ ప్రారంభించనున్న పిఎం ధన్ ధాన్య కృషి యోజనపైకూడా సమీక్షలో చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.."రైతులకు లాభం రావాలి... వినియోగదారునికి ప్రయోజనం కలగాలి. ఈ విషయంలో వ్యవసాయ, మార్కెటింగ్ శాఖలు సమన్వయంతో పని చేయాలి. రైతు బజార్లను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలి. పత్తికొండలో ఇటీవల కాలంలో టమాటో పంటకు ధర తగ్గింది. ఇలాంటి పరిస్థితుల్లో ఆ పంటను రైతు బజార్లకు తరలించి.. వినియోగదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలి. కోల్డ్ చైన్ లాంటి వ్యవస్థలను ఉపయోగించుకుని టమాటో పంటలకు ధర తగ్గకుండా చూసుకోవాలి. అర్బన్ ప్రాంతాల్లో రైతు బజార్ల ఆధునికీకరణకు భూమి ఎంత వరకు అవసరమవుతుందో అంచనా వేయాలి. రైతు బజార్లకు అనుసంధానంగా మొబైల్ రైతు బజార్లను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించండి. మార్కెట్ కమిటీలను, రైతు బజార్లను అనుసంధానం చేసి కార్పొరేషన్‌ఏర్పాటుచేయాలి. వ్యవసాయ మార్కెట్ కమిటీల పరిధిలో ఖాళీగా ఉన్న స్థలాలను సద్వినియోగం చేసు కుంటూ కోల్డ్‌చైన్, అగ్రి ప్రాసెసింగ్ వంటి మౌలిక సదుపాయా >>2

## మత్స్యకారుల సమస్యలు 3 నెలల్లో పరిష్కారం



గురువారం ఉప్పాడలో మత్స్యకారులతో మాటామంతిలో మాట్లాడుతున్న డి.సిఎం పవన్ కల్యాణ్

### రూ. 90 లక్షల బీమా చెక్కులను పంపిణీ చేసిన డి సిఎం పవన్

### పారిశ్రామిక కాలుష్యంపై ఆడిట్ చేపట్టండి: అధికారులకు ఆదేశం

### ఉప్పాడలో మత్స్యకారులతో మాటామంతిలో పాల్గొన్న డి.సిఎం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 9 (ప్రభాతవార్త):** కాకినాడ జిల్లా పర్యటనకు విచ్చేసిన డి.సిఎం పవన్‌కల్యాణ్ గురువారం కలెక్టరేట్ సమావేశ హాలులో ఉప్పాడ మత్స్యకార సోదరులతో మాటా మంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. మత్స్యకార గ్రామాల పెద్దలు, యువత, మహిళలు, స్వచ్ఛంధ సంస్థలతో ముఖాముఖిలో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎస్పీ బిందు మాధవ్, ప్రభుత్వ విప్‌లు దాట్ల సుబ్బరాజు, యనమల దివ్య, ఎమ్మెల్సీలు పిడుగు హరి ప్రసాద్, కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖర్, ఎమ్మెల్యేలు నిమ్మకాయల చినరాజప్ప, పంతం నానాజీ, వనమాడి కొండబాబు, డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి, పౌర సరఫరాల సంస్థ చైర్మన్ తోట సుధీర్, జెడ్పీ వైస్ చైర్మన్ బుర్రా అనుబాబు, పిఠాపురం మాజీ ఎమ్మెల్యేలు ఎస్వీఎస్ఎన్ వర్మ, పెండెం దొరబాబు, పిఠాపురం జనసేన ఇన్చార్జి మర్రెడ్డి శ్రీనివాసు పాల్గొన్నారు. అలాగే రాష్ట్ర స్థాయి అధికారులు పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ది శాఖ డైరక్టర్ మైలవరపు కృష్ణ తేజ, కాలుష్య నియంత్రణ మండలి మెంబర్ సెక్రటరీ ఎస్.శరవరణ్, మత్స్యశాఖ కమీషనర్ రామ్ శంకర్ నాయక్, రాష్ట్ర విపత్తుల నియంత్రణ సంస్థ ఎండి ప్రఖర్ జైన్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

కార్యక్రమంలో తొలుత సముద్ర వేటలో ప్రమాదవశాత్తు మరణించిన 18 మంది మత్స్యకారులకు కుటుంబాలకు గ్రూప్‌ఏక్సిడెంట్ ఇన్స్యూరెన్స్ క్రింద తొలివిడతగా ఒక్కొక్కరికీ రూ.5 లక్షల చొప్పున రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసినరూ 90 లక్షల ఎక్స్ గ్రేషియా మొత్తాల చెక్కులను ఉప ముఖ్యమంత్రి పవన్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం నిర్వహించిన మాటా మంతి కార్యక్రమంలో ఉప్పాడ, కోనపాపపేట, అమీనాబాద్, మూలపేట తదితర మత్స్యకార గ్రామాల ప్రతినిధులు పాల్గొని పారిశ్రామిక వ్యర్థాల వల్ల, ప్రకృతి వైపరీత్యాల వల్ల మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలను ఉపముఖ్యమంత్రికి వివరించి పరిష్కరించాలని వినతి చేశారు. సమస్యల పట్ల ఆవేదనతో తొందరపాటుగా ఆందోళనకు దిగినందుకు చింతిస్తున్నామని, ఉపముఖ్యమంత్రి పెద్ద మనసుతో తమ సమస్యలకు పరిష్కారం కల్పించాలని కోరారు. ఉప్పాడ తీరంలోని ఎస్ఇజడ్‌లో నెలకొల్పిన పరిశ్రమలు శుద్ధి చేయకుండా తమ వ్యర్థాలను సముద్ర జలాల్లో విడిచి పెడుతున్నందున గడచిన 4,5 సంవత్స >>2



గురువారం ముంబయిలో బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్‌తో ప్రధాని మోడీ భేటీ అయిన దృశ్యం

## ద్వైపాక్షికం పటిష్టం

### భారత్, యుకె సహజ భాగస్వాములు

### ఒప్పందంతో ఎంఎస్‌ఎంఇలకు ప్రోత్సాహం

### 2030 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యం రెట్టింపు లక్ష్యం

### ముంబయిలో బ్రిటన్ ప్రధాని కీర్‌తో ప్రధాని మోడీ భేటీ

### ఇండో-పసిఫిక్ సముద్ర భద్రతపై కలిసి పనిచేయాలని నిర్ణయం

**ముంబయి, అక్టోబరు 9:** ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న అనిశ్చితి పరిస్థితుల్లో భారత్, యుకె మధ్య భాగస్వామ్యం ప్రపంచ స్థిరత్వానికి, ఆర్థిక ప్రగతికి ఒక ముఖ్యమైన స్తంభంలా నిలుస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్పష్టం చేశారు. "భారత్- యుకె భాగస్వామ్యం విశ్వసనీయమైనది. ప్రతిభ, సాంకేతికతఆధారితమైనది. యుకె ప్రధాని స్టార్మర్ నాయకత్వంలో భారత్, యుకె సంబంధాలు గణనీయమైన పురోగతిని సాధించాయి. భారత్, యుకె సహజ భాగస్వాములు. ప్రస్తుత ప్రపంచ అస్థిరత యుగంలో ఇరుదేశాల మధ్య పెరుగుతున్న ఈ భాగస్వామ్యం ప్రపంచ స్థిరత్వం, ఆర్థికపురోగతికి ఒక ముఖ్యమైన పునాది" అని మోడీ పేర్కొన్నారు.ఇరుదేశాల భాగ >>2



గురువారం బార్బడోస్‌లో 'హౌస్ ఆఫ్ అసెంబ్లీ స్పీకర్' స్థానంలో అయ్యన్నపాత్రుడు

## స్పీకర్ అయ్యన్నకు అరుదైన గౌరవం

### బార్బడోస్ పార్లమెంటు స్పీకర్ స్థానంలో ఆశీనులైన అయ్యన్న

**విజయవాడ,అక్టోబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు బార్బడోస్‌లో పర్యటించారు. గురువారం ఆయన బార్బడోస్ పార్లమెంట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా, ప్రత్యేక ఆహ్వానం మేరకు బార్బడోస్ పార్లమెంట్ దిగువ సభ అయిన హౌస్ ఆఫ్ అసెంబ్లీ స్పీకర్ స్థానంలో అయ్యన్నపాత్రుడు ఆసీనులయ్యారు. ఈ స్పీకర్ కుర్చీకి భారత దేశంతో ఒక ప్రత్యేక అనుబంధం ఉంది. 1966లో బార్బడోస్ స్వాతంత్రం పొందినప్పుడు, అప్పటి భారత ప్రభుత్వం బహుమతిగా, అందంగా చెక్కిన ఈ >>2

## లక్ష బ్లూకాలర్ ఉద్యోగాలు లక్ష్యం




గురువారం స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారులతో సమీక్షలో మంత్రి లోకేష్

### ఓంక్యాప్ ద్వారా వచ్చే ఐదేళ్లలో కల్పిస్తాం

### స్కిల్ డెవలప్‌మెంట్ సమీక్షలో మంత్రి లోకేష్

**అమరావతి, అక్టోబరు 9, ప్రభాతవార్త:** ఓం క్యాప్ ద్వారా రాబోయే అయిదేళ్లలో లక్ష బ్లూకాలర్ ఉద్యోగాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకు అనుగుణంగా స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ అధికారులు రూట్ మ్యాప్ రూపొందించి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఉండవల్లి నివాసంలో స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారులతో మంత్రి నారా లోకేష్ గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... నర్సింగ్, వెల్డర్స్, ట్రక్కర్స్, బిల్డింగ్ వర్కర్లకు యూరప్ తోపాటు జర్మనీ, ఇటలీల్లో మంచి డిమాండ్ ఉందని తెలిపారు. నర్సింగ్, ఐటిఐ, పాలిటెక్నిక్ విద్యనభ్యసించిన యువతీయువకులకు ఆయా భాషల్లో శిక్షణ ఇచ్చి, విదేశాల్లో ఉద్యోగాలు లభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నర్సింగ్ ఉద్యోగాలకు సంబంధించి కేరళ మోడల్‌ను అధ్యయనం చేయాలని అన్నారు. యూరప్ జిసిసిలలో డిమాండ్ ఉన్న ఉద్యోగాలపై దృష్టిసారించండి, అందుకు అనుగుణంగా యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం ఓంక్యాప్ ద్వారారాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో 2,774 మంది నర్సింగ్ అభ్యర్థులు విదేశీభాషల్లో శిక్షణ పొందుతున్నారని అధికారులు తెలిపారు. నైపుణ్యం పోర్టల్ పై మంత్రి లోకేష్ సమీక్షి ంచారు. ఇందులో 23 విభాగాల డాటా బేస్‌ను ఇంటిగ్రేట్ చేసినట్లు మంత్రి చెప్పారు. రాష్ట్రంలో నెలకొని ఉన్న 4,639 భారీ, మధ్యతరహా పరిశ్రమలతో సంబంధించి వారికి అవసర మైన విధంగా వర్క్ ఫోర్స్‌ను సిద్ధం చేయాలని అన్నారు. వచ్చేనెలలో >>2



లాస్లో క్రాస్నహోర్కై

## హంగేరి రచయితకు సాహిత్యంలో నోబెల్

### లాస్లో క్రాస్నహోర్కైకి అత్యున్నత పురస్కారం

### దార్శనిక రచనలకు దక్కిన అరుదైన గౌరవం

**న్యూఢిల్లీ, అక్టోబరు 9:** హంగేరియన్ రచయిత లాస్లో క్రాస్నా హోర్కై రాసిన 'హెర్ష్ 07769' నవలకు 2025 నోబెల్ సాహిత్య పురస్కారం లభించింది. ఆ నవల సామాజిక అశాంతి, హింస, దహనాలతో చుట్టుముట్టిన ఒక చిన్న తురింగియన్ పట్టణ ప్రజల మానవ అస్థిత్వ వేదనను ప్రతిబింబించేలా ఉండటంతో 'గొప్ప సమకాలీన జర్మన్ నవల' గా పేరుగాంచింది. తన రచనలతో ఆ నవలను అద్భుతంగా రచించారు. ఆయన విలక్షణమైన, దార్శనిక రచనలకు ఈ అత్యున్నత పురస్కారం దక్కినట్లు స్వీడిష్ అకాడమీ గురువారం అధికారికంగా ప్రకటించింది. ప్రపంచ వినాశనం వంటి తీవ్ర భయానక పరిస్థితుల మధ్య కూడా కళకు ఉన్న అపారమైన శక్తిని తన రచనల ద్వారా బలంగా చాటి చెప్పినందుకుగాను లాస్లోకు ఈ గౌరవం అందిస్తున్నట్లు నోబెల్ కమిటీ తన ప్రకటనలో పేర్కొంది. ఆయన సాహిత్యం సమకాలీన ప్రపంచంలోని సంక్లిష్టతలను, మానవ అస్తిత్వ వేదనను వినూత్న శైలిలో ఆవిష్కరిస్తుందని ప్రశంసించింది. లాస్లో క్రాస్నహోర్కై తన రచనలతో ఆధునిక సాహిత్యంలో >>2

## నేటి నుంచి ఎన్టీఆర్ వైద్య సేవలు బంద్

**విజయవాడ, అక్టోబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఎన్టీఆర్ వైద్య సేవలు ఈ నెల 10వ తేదీ నుంచి బంద్ కానున్నట్లు సమాచారం! ఎన్టీఆర్ వైద్యసేవలు (ఆరోగ్యశ్రీ)నెట్వర్క్ ఆసుపత్రులకు ఎన్టీఆర్ ట్రస్ట్‌నుంచి బకాయిలు చెల్లించక పోవడంతో ఈనిర్ణయం తీసుకున్నట్లు ఏపి స్పెషాలిటీ ఆసుపత్రుల >>2

## 31 మంది ఐఎఎస్‌ల బదలీ

### పలు కీలక శాఖల్లో భారీగా మార్పులు

**విజయవాడ,అక్టోబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో భారీగా ఐఎఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం 31 మందిని బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కూటమి ప్రభుత్వంలో ఇటీవల పలు ఐఎఎస్ అధికారులును బదిలీ చేసినా, పర్యాయం భారీగా ట్రాన్స్ఫర్లు చేసారు.సుదీర్ఘకాలం చూస్తున్న కొందరికి పోస్టింగ్,అదనపు బాధ్యతులు ఇచ్చారు. పౌరసరఫరాలశాఖ వైస్ ఛైర్మన్‌గా ఎస్.ఢిల్లీరావు, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్‌గా పి. రంజిత్ బాషా, హౌసింగ్ కార్పొరేషన్ వైస్ సిఎండిగా అరుణ్‌బాబు, వ్యవసాయశాఖ డైరెక్టర్‌గా మనజీర్ జిలానీ సామున్, కుటుంబ సంక్షేమశాఖ డైరెక్టర్‌గా చక్రధర్‌బాబు, ఏపీపీఎస్సీ సెక్రెటరీగా రవి సుభాష్, ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీగా శివశంకర్ లోతేటి, నియమితులయ్యారు.

సిసిఎలఎ సెక్రటరీగా జె.వి. మురళి, సిసిఎల్ఎ జాయింట్ సెక్రటరీగా టి.ఎస్. చేతన్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ వైస్‌ఛైర్మన్‌గా బి. నవ్య, ఎయిర్‌పోర్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీగా ప్రవీణ్ ఆదిత్య, ఐ అండ్ పిఆర్ డైరెక్టర్‌గా కె.ఎస్. విశ్వనాథన్, పౌరసరఫరాలశాఖ డైరెక్టర్ గోవిందరావు, ఎపి ఎస్సీ కమిషన్ సెక్రటరీగా ఎస్.చిన్న రాముడు, ఎపి ట్రాన్స్‌కో జెఎండిగా జి. >>2

## మెడికల్ కాలేజీలు నిర్వీర్యం



గురువారం అనకాపల్లి జిల్లాలో వర్షంలోనే పర్యటించిన మాజీ సిఎం జగన్

### వాటిని ప్రైవేటు పరం చేస్తే అంతా దగాయే: మాజీ సిఎం జగన్

**విశాఖపట్నం, అక్టోబరు 9 ప్రభాతవార్త:** కోట్లాది మందికి వైద్యం, విద్య అందించే ఆధునిక దేవాలయాల వంటి మెడికల్ కాలేజీలను చంద్రబాబు దగ్గరుండి ప్రైవేటుపరం చేసేందుకు శ్రీకారం చుట్టారని మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీ అధ్యక్షుడు వైయస్.జగన్ మోహన్ రెడ్డి ఎద్దేవా చేశారు. అనకాపల్లి జిల్లా మాకవరపాలెం మండలం భీమ బోయినపాలెం వద్ద నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాలను గురువారం సాయంత్రం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 17 మెడికల్ కళాశాలలు ఉంటే ప్రతీ జిల్లాలోని ఏడెనిమిది నియోజకవర్గాల్లో సూపర్ స్పెషాలిటీ, మల్టీ స్పెషాలిటీ వైద్యం పేదలకు అందుబాటులో వస్తాయన్నారు. ఈ మెడికల్ కళాశాలలవల్ల ప్రైవేటు ఆసుపత్రుల దోపిడి,దగా అడ్డుకోవడం జరుగుతుందన్నారు. ఇటువంటి ఆధునిక దేవాలయాలను >>2

10-10Pg2exHMNWJQE.qxd:10-10Pg2exHMNWJQE.qxd 1/1/02 7:07 AM Page 1





గురువారం ముంబయిలో గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్టివల్‌ను సందర్శించిన ప్రధాని మోదీ

# 3 నెలల్లో పరిష్కారం

>> రాలుగా మత్స్యసంపద క్రమేపీ తరిగి పోయి మత్స్యకారులు జీవనోపాధికి ముప్పుగా పరిణమిస్తోందని, మత్స్యకారులకు వేట నిషేధ కాలం విధించిన సమయంలోనే పరిశ్రమలకు కూడా వ్యర్థాలు విడుదలపై నిషేధం విధిస్తే మత్స్య సంపదకు ముప్పు ఉండదని మత్స్యకారులు విన్నవించారు. ఉప్పాడ, కోనపాప పేట వద్ద తీరం కోతకు గురి కావడం వల్ల ఇల్లు కోల్పోయిన మత్స్యకారులందరికి ఇళ్ల మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.
డి.సిఎం పవన్ కళ్యాణ్ మత్స్యకారుల సమస్యలను సావధానంగా ఆలకించి పరిష్కారంపై రాష్ట్ర, జిల్లా అధికారులతో చర్చించారు. ఉప్పాడ తీరంలో పరిశ్రమల వ్యర్థాలు సముద్ర జలాల్లో కలుస్తున్న అంశంపై ఎన్విరాన్మెంటల్ ఆడిట్ చేయిస్తామన్నారు. ఈ లోగా మూడు రోజుల్లో కాలుష్య స్థాయిపై ప్రాథమిక నివేదిక అందజేయాలని రాష్ట్ర పిసిబి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రెండు,మూడు రోజుల్లో మరో మారు వచ్చి సముద్రంలో వ్యర్థాలు వదులుతున్న ప్రదేశాలలో కాలుష్య పరిస్థితిని పరిశీలిస్తామన్నారు. నిర్మాణంలో ఉన్న హార్బర్ల డిజైన్ లోపాలపై ఐఐటి చెన్నై నిపుణుల కమిటీ నివేదిక ప్రకారం మత్స్యకార బోట్లకు ముప్పు లేకుండా డిజైన్ కరెక్షన్ చేయిస్తామన్నారు. రాష్ట్ర, దేశాభివృద్ధికి పరిశ్రమలు అవసరమేనని, అయితే ప్రజల జీవనోపాధికి విఘాతం, లోటులేకుండా సమతౌల్యం పాటిస్తూ ముందుకు సాగాల్సి ఉంటున్నారు. సాంప్రదాయ వృత్తులను కాపాడుతూనే మత్స్యకార యువతకు స్కిల్ డవలెప్మెంట్ ద్వారా ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు.
ఉప్పాడ బోట్ల లాండింగ్ అంశంలో అంతర్వేది, మచిలీపట్నం ప్రాంత మత్స్యకారులు, ప్రజాప్రతినిధులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామన్నారు. ఓఎన్జిసి తరహాలో పరిహారం అందించే అంశం పరిశ్రమలు, మత్స్య, కాలుష్య నియంత్రణ తదితర శాఖలతో ముడిపడిన మల్టీ డిపార్ట్మెంటల్ అంశమని ఆయా శాఖలను సమన్వయపరచి నిర్ణయించాల్సి ఉంటున్నారు. అలల కోత నుండి ఉప్పాడ తీరరక్షణకు అవసరమైన సుమారుగా 320 కోట్లు నిధుల కోసం కేంద్ర హోంశాఖ నుండి విడుదల కావాల్సి ఉందని, ఇందుకు తాను స్వయంగా ఢిల్లీవెళ్లి హోం మంత్రి అమిత్ షాను కలుస్తాని, వచ్చే రెండు, మూడు సంవత్సరాల్లో ఈ పనులు పూర్తి చేసేలా కృషి చేస్తానని ఉపముఖ్యమంత్రి తెలిపారు. నాలుగైదేళ్లుగా సమస్యలతో సతమతమౌతున్నా అప్పుడు గళంవిప్పని మత్స్యకారులు ఇపుడు ఆందోళనకు దిగడమేమిటన్నారు. మత్స్యకారుల సమస్యలకు కూటమి ప్రభుత్వం అంకితభావంతో చేస్తున్న కృషిని గుర్తించాలని కోరారు. మాటా మంతి కార్యక్రమంలో ప్రస్తావించిన సమస్యలను వచ్చే మూడు నెలలలోపు పరిష్కరిస్తామని హామీ ఇస్తూ, అందుకు సహకరించాలని ఉపముఖ్యమంత్రి మత్స్యకార ప్రతినిధులను కోరారు.

# లక్ష బ్లూకాలర్ ఉద్యోగాలు లక్ష్యం

>> పోర్టల్ ప్రారంభించే సమయానికి ఉద్యోగాలకు సంబంధించి సంపూర్ణ సమాచారాన్ని యువతకు అందుబాటులోకి తేవాలని చెప్పారు.రాష్ట్రంలోని 83 ప్రభుత్వ ఐటిఐలను మిషన్ మోడ్‌లో అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టాలని మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. ఐటిఐలలో మౌలిక సదుపాయాలు, ఆధునీకరణ పనుల కోసం రూ.322 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు. ఐటిఐలల్లో ప్రస్తుతం అడ్మిషన్లు పెరిగాయని, అయితే సిబ్బంది కొరత ఉన్నట్లు అధికారులు మంత్రి దృష్టికి తెచ్చారు. పిఎం వికసిత్ భారత్ రోజ్ గార్ యోజన, పిఎం ఇంటర్న్ షిప్ లలో ఎపిని నెం.1గా నిలపాలని మంత్రి అన్నారు. ఐటిఐలలో కరిక్యులమ్, టెస్టింగ్, ఇంటర్న్ షిప్, సర్టిఫికేషన్, ప్లేస్ మెంట్స్ మెరుగుదలకు చర్యలు చేపట్టాలని సూచించారు.
పిఎం సేతు పథకం కింద ఐటిఐల అప్ గ్రేడేషన్ కు గల అవకాశాలపై సమావేశంలో చర్చించారు. రాష్ట్రంలో 87 పాలిటెక్నిక్ లకు సంబంధించి 646 టీచింగ్, 2183 నాన్ టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని అధికారులు మంత్రి దృష్టికి తెచ్చారు. పాలిటెక్నిక్ కళాశాలలను మెరుగ్గా తీర్చిదిద్దేందుకు దేశంలోని సక్సెస్ మోడల్ ను అధ్యయనం చేయాలని మంత్రి ఆదేశించారు. హబ్ అండ్ స్పోక్ మోడల్ లో విశాఖపట్నం, అనంతపురం, చిత్తూరు జిల్లాల్లో 3 హబ్ లు, వాటిని అనుబంధంగా 13స్పోక్స్ లలో ఐటిఐలను అభివృద్ధి చేయడానికి త్వరగా ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి లోకేష్ చెప్పారు. ఆర్సెలర్ మిట్టల్ అండ్ నిప్పాన్ స్టీల్స్ అనుబంధ సంస్థ నామ్ టెక్ రాష్ట్రంలో నైపుణ్య శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చినట్లు చెప్పారు. ఈ సమావేశంలో రాష్ట్ర మానవవనరుల శాఖ కార్యదర్శి కోన శశిధర్, స్కిల్ డెవలప్ కార్పొరేషన్ సిఇఓ గణేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ద్వైపాక్షికం పటిష్టం

>> స్వామ్యం ప్రపంచ స్థిరత్వం, ఆర్థిక పురోగతికి పునాదిగా మారుతోందని అభిప్రాయపడ్డారు. భారత్–బ్రిటన్ సంబంధాలకు పునాది ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ, చట్టబద్ధమైన పాలన వంటి విలువలపై ఉన్న ఉమ్మడి నమ్మకమేనని తెలిపారు. ముంబయిలో బ్రిటన్ ప్రధాని స్టార్మర్‌తో ఉన్నత స్థాయి చర్చల అనంతరం సంయుక్త విలేకరుల సమావేశంలో ప్రధాని మోడీ ఈ వ్యాఖ్యలుచేశారు. ఈ సమావేశంలో ఇరు దేశాల మధ్య రక్షణ, విద్య, వాణిజ్యం వంటి కీలక రంగాల్లో సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు వెల్లడించారు. భారత్, యుకె మధ్య అతిపెద్ద బిజినెస్ లీడర్స్ శిఖరాగ్ర సమావేశం జరిగింది. వీటన్నింటితో పాటు ఇరుదేశాల సహకారాన్ని మరింత బలోపేతం చేయడానికి సూచనలు, అవకాశాలను పంచుకున్నామని వివరించారు. "ఇటీవల యుకె పర్యటన సందర్భంగా చరిత్రాత్మక సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం కుదుర్చుకున్నాం. భారత్– బ్రిటన్ మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంతో, రెండు దేశాలకు దిగుమతి ఖర్చు తగ్గుతుంది. యువతకు కొత్త ఉపాధి అవకాశాలు లభిస్తాయి. వాణిజ్యం పెరుగుతుంది. ఈ ఒప్పందం భారత్‌లోని పరిశ్రమలు, వినియోగదారులకు ప్రయోజనం చేకూరుస్తుంది. ఒప్పందంపై సంతకం చేసిన కొద్ది నెలల్లోనే, ఇప్పటివరకు అతిపెద్ద వ్యాపార ప్రతినిధి బృందం యుకె ప్రధాని స్టార్మర్‌తో పాటు భారత్‌కు రావడం ఇరుదేశాల భాగస్వామ్యానికి నాందిగా నిలిచింది" అని ప్రధాని మోడీ పేర్కొన్నారు. యుకెకు చెందిన తొమ్మిది విశ్వవిద్యాలయాలు భారత్‌లో క్యాంపస్‌లను ప్రారంభిస్తాయని ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటించారు. సౌతాంప్టన్ విశ్వవిద్యాలయం తాలుకు గురుగ్రామ్ క్యాంపస్ ఇప్పటికే ప్రారంభమైందని, అక్కడ ఇప్పటికే మొదటిసంవత్సరం విద్యార్థులు చేరారని పేర్కొన్నారు.

**భారత్‌పై బ్రిటన్ ప్రధాని ప్రశంసలు**

భారతదేశ వృద్ధి కథ చాలా అద్భుతమైనదని బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ కొనియాడారు. 2028 నాటికి ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని లక్ష ్యంగా పెట్టుకున్న భారత్, ప్రధాని మోడీ నాయకత్వాన్ని తాను అభినందిస్తున్నానని తెలిపారు. 2047 నాటికి భారత్‌ను పూర్తిగా అభివృద్ధి చెందిన దేశంగా మార్చడమే ప్రధాని మోడీ లక్ష ్యమన్నారు. "భారత్ అభివృద్ధి ప్రయాణంలో యుకె భాగస్వామిగా ఉండాలని కోరుకుంటోంది. నా సందర్శన ఇరుదేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం సామర్థ్యాన్ని రెట్టింపు చేయాలనేలక్ష్యంతో రికార్డు స్థాయిలో 126మంది బ్రిటిష్ ప్రతినిధుల బృందంతో భారత్‌కు తీసుకొ చ్చాను. మేము భారత్‌తోకలిసి భవిష్యత్తుపై దృష్టి సారించాం. కొత్త ఆధునిక భాగస్వామ్యాన్ని సృష్టిస్తున్నాం. రెండు దేశాలు మరింతగా కలిసి పనిచేస్తాయనే నమ్మకం, విశ్వాసం ఉంది" అని కీర్ స్టార్మర్ పేర్కొన్నారు.

**ఐరాస భద్రతామండలిలో భారత్ స్థానం పొందాలి**

భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం దక్కాలన్న వాదనకు బ్రిటన్ నుంచి బలమైన మద్దతు లభించింది. ప్రపంచ వేదికపై భారత్ తన 'సరైన స్థానాన్ని' పొందాలని యూకే ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ స్పష్టం చేశారు. భారత్ సాధిస్తున్న అద్భుతమైన అభివృద్ధిని, అంతర్జాతీయ వ్యవహారాల్లో కీలక పాత్ర పోషించగల సామర్థ్యాన్ని స్టార్మర్ ప్రత్యేకంగా ప్రస్తావించారు.

# స్పీకర్ అయ్యన్నకు అరుదైన గౌరవం

>> స్పీకర్ కుర్చీని బార్బడోస్‌కు అందించింది. ఇకభారత ప్రజాస్వామ్య వ్యవస్థ అత్యంత పటిష్టమైనదని, ప్రజలే ఇక్కడ సార్వభౌములని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. బార్బడోస్‌లోని బ్రిడ్జ్‌టౌన్‌లో జరుగుతున్న 68వ కామన్వెల్త్ పార్లమెంటరీ సదస్సులో భాగంగా గురువారం జరిగిన "పార్లమెంటరీ స్క్రూటినీ ఫర్ ఇంప్రూవ్డ్ డెమోక్రసీ" అనే అంశంపై ఆయన కీలక ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, 75 సంవత్సరాలుగా భారతదేశం ఒక గణతంత్ర రాజ్యంగా విజయవంతంగా కొనసాగడంలో పార్లమెంట్, రాష్ట్ర శాసనసభల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. "ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజలేపాలకులు" అనే స్ఫూర్తితో రూపొందించబడిన భారత రాజ్యాంగమే మన ప్రజాస్వామ్యానికి పునాది అని ఆయన పేర్కొన్నారు. భారత ఎన్నికల వ్యవస్థ గొప్పతనాన్ని వివరిస్తూ, "దేశంలో జరిగిన 18వ లోక్‌సభ ఎన్నికల్లో సుమారు 97 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గత 18 సార్వత్రిక ఎన్నికలలో దేశ ప్రజలు 8 సార్లు ప్రభుత్వాలను శాంతియుతంగా మార్చారు. ఇది భారత ఓటరుకున్న శక్తికి, ప్రజాస్వామ్య వ్యవస్థపై వారికున్న నమ్మకానికి నిదర్శనం" అని స్పీకర్‌అన్నారు.భారత రాజ్యాంగం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మార్పులకు లోనవుతూ, వందకు పైగా సవరణలతో మరింత పరిణతి చెందిందని తెలిపారు. శాసన, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థలు తమ పరిధిలో పనిచేస్తూ రాజ్యాంగ ఆధిక్యతను గౌరవిస్తాయని, ప్రజలే నిజమైన యజమానులని స్పష్టం చేశారు. తన ప్రసంగంలో దివంగత నేత నందమూరి తారక రామారావు చెప్పిన "ప్రజలే దేవుళ్లు, సమాజమే దేవాలయం" అనేమాటలను, మహాత్మా గాంధీ చెప్పిన ప్రజాస్వామ్య సూక్తులను స్పీకర్ ఉటంకించారు. ప్రజాప్రతినిధులు తమఆస్తులు, అప్పులను స్వచ్ఛందంగా ప్రకటించే పద్ధతిని తప్పని సరి చేయాలని ఆయన సూచించారు. ఈ సదస్సులో వివిధ దేశాల ప్రతినిధులు, స్పీకర్లు పాల్గొన్నారు.

# హంగేరి రచయితకు సాహిత్యంలో నోబెల్

>> తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. ఇప్పుడు నోబెల్ బహుమతితో ఆయన కీర్తి విశ్వవ్యాప్తమైంది. 1954లో హంగేరి సరిహద్దులోని రొమేనియాకు సమీపంలో ఉన్న గ్యులా అనే చిన్న పట్టణంలో జన్మించిన క్రాస్నా హోర్కై తన సుదీర్ఘమైన, సంక్లిష్టమైన వాక్యాలు, తాత్విక లోతుకు ప్రసిద్ధి చెందాయి. ఫ్రాంజ్ కాఫ్కా, థామస్ బెర్న్ హార్డ్‌లతో పోలిస్తే అతని రచనలు అసంబద్ధత, వింతైన చిత్రాలు, ఆధ్యాత్మిక ఆత్మపరిశీలనను మిళితం చేస్తాయి. క్రాస్నా హోర్కై 1985లో తొలిసారిగా రాసిన స్టంటాంగో(సాటాంటాంగో)తో అంతర్జాతీయ ప్రశంసలు అందుకున్నారు. అలాగే 'ఎ మౌంటైన్ టు ది నార్త్'(2003), ఎ లేక్ టు ది సౌత్, పాత్స్ టు ది వెస్ట్, ఎ రివర్ టు ది ఈస్ట్ నవలలు సాహితీ ప్రియులను మంత్రముగ్దులను చేశాయి. ఆ తర్వాత సీయోబో దేర్ బిలో (2008) నవల కూడా ప్రశంసలందుకుంది.

# రబీ సీజన్‌కు పక్కా ప్రణాళిక

>> లను కల్పించాలి." అని సిఎం ఆదేశించారు.

**ఎరువుల వినియోగం తగ్గించేలా రైతుల్లో అవగాహన..**

"రైతు సేవా కేంద్రాలను పునర్ వ్యవస్థీకరించేలా వ్యవసాయ శాఖ చర్యలు తీసుకోవాలి. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలపై ఆధారపడిన రైతులకు సేవలందించేలా రైతుసేవా కేంద్రాలను తీర్చిదిద్దాలి. రైతులకు వివిధ రకాల ప్రభుత్వ సేవలు అందించే విషయంలో రైతుసేవా కేంద్రాలే కీలక పాత్ర పోషించాలి. ఎక్కువ యూరియా వేస్తే ఎక్కువ పంట వస్తుందని.. ఆదాయం వస్తుందని రసాయన ఎరువులు, పురుగు మందులు ఎక్కువ వాడేస్తున్నారు. తద్వారా భూసారం క్షీణించడంతో పాటు వ్యాధులు వస్తున్నాయి. రసాయన ఎరువులు అధికంగా ఉపయోగించిన ఉత్పత్తుల వినియోగం కారణంగా ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారు. మంచి పోషక విలువలు అందించటం ద్వారా భూసారం పెంచాలి... దాని ద్వారా ఉత్పాదకత పెంచాలి. 2026 ఖరీఫ్ సీజన్లో సేంద్రీయ సాగు పెంచేలా, ఎరువుల వినియోగం తగ్గించేలా రైతుల్లో అవగాహన పెంచాలి.ఎలాంటి మార్పులు జరగాలన్నా... క్షేత్రస్థాయిలో ఉండేవారికి పూర్తి స్థాయి అవగాహన ఉండేలా చూడాలి. భూసారం పెంచే పోషకాల విషయంలో లోపాలను సవరించి తదుపరి ప్రణాళికలు చేసుకోవాలి. దశలవారీగా రసాయన ఎరువుల వినియోగం తగ్గించాలి." అని సీఎం అన్నారు.
రబీ సీజన్ కోసం 23 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని సమీక్షలో అధికారులు వివరించారు. ఇప్పటికే జిల్లాలకు 41 వేల మెట్రిక్ టన్నుల యూరియాను జిల్లాలకు సరఫరా చేశామని అధికారులు చెప్పారు. పోర్టుల్లో 79,527 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలున్నాయని వివరించారు. దీనిపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. "రబీ సాగు కోసం భూసార పరీక్షలు చేసి... ఆ డేటా ప్రకారం మైక్రో న్యూట్రియంట్స్ వేసుకునేలా రైతును ప్రోత్సహించండి. వచ్చే సీజన్‌కు భూసార పరీక్షలపై ఓ ప్రామాణిక విధానాన్ని రూపొందించండి. దుకాణాల వారీగా, రైతుసేవా కేంద్రాల వారీగా రికార్డులు నవీకరణ చేయాలి. రైతులు, కౌలు రైతులకు ఎంత యూరియా సరఫరా చేశారన్న అంశంపై రికార్డులు పక్కాగా ఉండాలి. సాగు విస్తీర్ణం ప్రకారం ఎరువుల సరఫరా జరగాలి. ఈ ఏడాది 90.91 లక్షల మెట్రిక్ టన్నుల మేర పంట ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంది. 51 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణ లక్ష్యం. ఇది గత ఏడాదితో పోలిస్తే 44 శాతం అధికం. టార్పాలిన్లు రైతులకు అందుబాటులో ఉంచాలి." అని చంద్రబాబు చెప్పారు.

**ధనధాన్య కృషీ యోజన కింద రైతులకు కలిగే లాభాలపై అధ్యయనం..**

"హెడ్డీ బర్లీ పొగాకును రైతులు తక్కువ ధరకే అమ్ముకోకుండా చూడాలి.దీని కోసం పంటను కూడా అవసరమైన మేరకు నియంత్రించుకోవాల్సిన అవసరం ఉంది. నాలుగు జిల్లాల్లో పొగాకుకు క్రాప్ హాలిడే ప్రకటించండి. సెరీ కల్చర్ విషయంలో బిల్ గేట్స్ ఫౌండేషన్ సహకారం తీసుకోండి. పట్టు పురుగుల సాగు ఉండే చోట ఇతర పంటల సాగులో ఎరువుల వినియోగం తక్కువగా ఉండేలా చూడండి. వ్యవసాయ సెరీకల్చర్ శాఖలు సమన్వయంతో పని చేయాలి. రైతులకు వచ్చే పంట ఆదాయం, ఇతర ప్రత్యామ్నాయాలపై రీఓరియంటేషన్ జరగాలి." అని ముఖ్యమంత్రి సూచించారు. "ఉల్లి, టొమాటో, మిర్చి, మామిడి పంటల విషయంలో సాగు ఖర్చులు ఎంత వరకు ఉన్నాయో ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకోవాలి. అరటి పంటకు దేశీయంగానూ, విదేశాల్లోనూ పెద్ద ఎత్తున వినియోగం ఉంది. ఉద్యాన పంటలను దేశీయ మార్కెట్టుతో పాటు ఎగుమతులు చేసేందుకు, లాజిస్టిక్స్ సవాళ్లు లేకుండా చూసుకోవాలి. రాష్ట్రంలో ఉన్న ఆవుల విసర్జితాలతో జీవామృతంతయారుచేసి ప్రకృతి వ్యవసాయానికి అనుసంధానించాలి. ప్రకృతి వ్యవసాయంలో కూలీల వ్యయం తగ్గేందుకు ఉన్న అవకాశాలు పరిశీలించాలి. ప్లాంటేషన్, హార్వెస్టింగ్ మేనేజ్మెంట్ అనేదే పకృతి సేద్యంలో కీలకం. కాఫీ గింజలకు సోకిన బెరిబోరర్ తెగులు నివారణకు జీవామృతం వినియోగించాలి." అని సిఎం చెప్పారు. ఈసమీక్షకు మంత్రి కె.అచ్చెన్నాయుడు, వ్యవసాయ అనుబంధ కార్పొరేషన్ ఛైర్మన్లు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# మెడికల్ కాలేజీలు నిర్వీర్యం

>> ప్రైవేటుపరం చేస్తే అంతా ప్రైవేటువాళ్లే దగా చేస్తారని, ఇక పేదవాడికి ఏ రకంగా భరోసా అందుతుందని ప్రశ్నించారు. 2022లో డిసెంబరు 30న నర్సీపట్నం మెడికల్ కాలేజీకి శంకుస్థాపన చేసామని గుర్తు చేశారు. ఇక్కడ 52 ఎకరాల్లో మెడికల్ కాలేజీల నిర్మాణం చేపట్టామన్నారు. కోవిడ్ సంక్షోభంలోనూ రూ.500 కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. ఈ మెడికల్ కాలేజీ పూర్తయితే 600 పడకల ఆసుపత్రితో పేదలకు ఉచితంగా వైద్యం అందించడం జరుగుతుందన్నారు. సంవత్సరానికి 150 మెడికల్ సీట్లు అందుబాటులోకి తీసుకువచ్చే అవకాశం ఉందన్నారు. రోజుకు వందలాది మంది రోగులు విశాఖ కెజిహెచ్‌కు వెళ్లే పరిస్థితి ఉందన్నారు. ఆ పరిస్థితుల్లో ఇక్కడ మెడికల్ కళాశాల ఏర్పాటు అయితే పేదలకు ఇక్కడే మంచి వైద్యం అందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతీ జిల్లాకు మెడికల్ కళాశాలలను తీసుకొచ్చామన్నారు. ప్రైవేటు ఆసుపత్రులు ఎక్కువ చార్జీ చేస్తే తట్టుకోవడం పేదవాళ్లకు అసాధ్యమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే వైఎస్సార్సీ ప్రభుత్వం ప్రభుత్వం మెడికల్ కాలేజీలను అందుబాటులోకి తెచ్చిందని అన్నారు. ఇప్పటికే విజయనగరం, పాడేరు మెడికల్ కాలేజీలు క్లాసులు ప్రారంభమయ్యాయన్నారు. పేదవాళ్లు చదువుకునేదుకు, మెడిసెన్ చదివేందుకు మెడికల్ సీట్లు అందుబాటులోకి వస్తాయన్నారు. మొత్తం మెడికల్ కాలేజీలకు ఐదేళ్లలో ఐదు కోట్లు ఏడాదికి వెయ్యి కోట్లు ఖర్చు చేయలేరా చంద్రబాబు అని ప్రశ్నించారు. ఇక్కడ మెడికల్ కాలేజీకి జిఓ ఉందా అని స్పీకర్ అయ్యన్న అంటున్నారని, ఇదిగో జిఓ 204 అని చూపించారు.
స్పీకర్ పదవిలో ఉండి అబద్ధాలు ఆడకూడదని, చంద్రబాబు నాయుడు కంటే తాను నాలుగు ఆకులు ఎక్కువ చదివినట్లు అబద్ధాలు ఆడుతున్నారని ఎద్దేవా చేశారు. అమరావతిలో లక్ష ఎకరాలు సేకరించి అక్కడ రోడ్లు వేయడానికి, డ్రైనేజీలు కట్టడానికి, విద్యుత్తు, నీళ్లు ఇవ్వడానికి మొత్తం 50వేల ఎకరాలు. ఎకరాకు రెండు కోట్ల చొప్పున మొత్తం లక్ష కోట్లు కావాలని చెప్పిన చంద్రబాబు రూ.4500 కోట్లు ఖర్చు పెట్టి ఇప్పుడు 50వేల ఎకరాలు సరిపోవన్నారు. మరో 50వేల ఎకరాలు కావాలని తీసుకుంటున్నారని చెప్పారు. ఇలా అమరావతి మొత్తంగా లక్ష ఎకరాలు రెండు లక్షలకోట్లు ఖర్చు పెట్టేందుకు సిద్ధమవుతూ 70వేల కోట్ల రూపాయల టెండర్లు పిలిచామని చెప్పుకుంటూ కోట్లాది మందికి మేలు చేసే మెడికల్ కాలేజీలకు, ఉచితంగా వైద్యం అందించే మెడికల్ కాలేజీలకు ఏడాదికి వెయ్యి కోట్లు ఐదేళ్లకు ఐదు వేల కోట్లు ఖర్చు పెట్టలేక ప్రైవేటుపరం చేస్తున్నారని ఎద్దేవా చేశారు.

## వారం - వర్జ్యం

10-10-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరదృతువు, కృష్ణపక్షం
చవితి రా.7.42
కృత్తిక సా.5.34
వర్జ్యం : ఉ.8.07-9.34
దు.ఉ.8.22-9.09, 2) మ.12.19-1.06
శుభసమయం : ఉ.5.30-6.00
రాహుకాలం – ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** భూమి స్థిరాస్తుల సంబంధిత మైన రాబడి ఉద్యోగ పరముగా ఇబ్బందులకు గురిచేస్తాయి.

**వృషభం:** సంకుచిత మనస్తత్వము గల వ్యక్తులకు దూరంగా ఉండండి.

**మిథునం:** మౌనం శ్రీరామ రక్ష అవుతుంది. ఓర్పు, నేర్పులు మేలు చేస్తాయి.

**కర్కాటకం :** యుక్తితో సమస్యల వలయాల నుండి బయట పడతారు.

**సింహం:** మనోధైర్యంతో మీరు తీసుకునే నిర్ణయాలు నలుగురిలో శ్లాఘించబడతాయి.

**కన్య :** నైపుణ్యంతో ప్రతిభతో మెదడుకు పదునుపెట్టి వ్యాపారంలో నష్టం నుండి తప్పుకోంటారు.

**తుల :** ఇతరులకు మీరు ఇచ్చే సలహాలు మీకు ఉపకరించవు. ప్రయాణాలు.

**వృశ్చికం:** అరోగ్యము సూత్రాలు పాటించవలసిన కాలం. ఆర్థిక లాభాలు పొందుతారు.

**ధనుస్సు:** ఆర్థిక విషయ వ్యవహారాలు, వృత్తి ఉద్యోగ వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి.

**మకరం:** పెదవిదాటడం వలన ఇబ్బందులను కొని తెచ్చుకోవడం అవుతుంది. జాగ్రత్త వహించండి.

**కుంభం:** ఉద్యోగస్తులు తమ తోటి వారితో అప్రమత్తతో మెలగాలి.

**మీనం :** పూర్వపు మిత్రులను కలుసుకొని ఆనందంగా గడుపుతారు.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



గురువారం ఆస్ట్రేలియాలోని కాన్‌బెర్రాలో రక్షణమంత్రి రాజ్‌నాథ్‌కు ఘనంగా స్వాగతం పలికిన దృశ్యం

# 'పిపిపి'లో తప్పేముంది?

>> అని వ్యాఖ్యానించింది. నిధుల కొరత కారణంగా పిపిపి విధానంలో నిర్మించాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయం తీసుకొని ఉండొచ్చని, అది తప్పెలా అవుతుందని ధర్మాసనం ప్రశ్నించింది. ఇటువంటి విషయాల్లో అందరం నిర్మాణాత్మకంగా వ్యవహరించాలని, లేకపోతే ప్రభుత్వ వైద్య కళాశాలలు, ఆసుపత్రులు ఎప్పటికీ అభివృద్ధి చెందవని ఘాటుగా వ్యాఖ్యానించింది. వైద్య కళాశాలల నిర్మాణం పూర్తిగా ప్రైవేటుకు అప్పగించకుండా ప్రభుత్వ భాగస్వామ్యం ఉండడం మంచిదేకదా? అని వ్యాఖ్యానించింది. పిపిపి విధానంలో ఆసుపత్రులను నిర్మించాలనేది ప్రభుత్వవిధానపర నిర్ణయమని, రాజ్యాంగ, చట్టవిరుద్ధ నిర్ణయాల్లోతప్ప ప్రభుత్వ విధాన నిర్ణయాల్లో న్యాయస్థానాలు జోక్యం చేసుకోవని ధర్మాసనం తేల్చిచెప్పింది.పూర్తి వివరాలతో కౌంటర్ వేయాలని దినితోపాటు వైద్యారోగ్య ముఖ్య కార్యదర్శి, ఎపి వైద్యసేవలు, మౌలికాభివృద్ధి సంస్థ ఎండి, ఎపి వైద్య విద్య, పరిశోధన సంస్థ ఎండికి నోటీసులు జారీచేసింది. తదుపరి విచారణను ఈ నెల 29కి వాయిదా వేసింది.

# నేటి నుంచి ఎన్టీఆర్ వైద్య సేవలు బంద్

>> అసోసి యేషన్ (ఆషా) తెలిపింది. రాష్ట్ర వ్యాప్తంగా ఆసుపత్రులకు రూ.2,700 కోట్లకు పైగా బకాయిలు ఉన్నాయని, అందుకే ఈ సేవలను నిలిపివేస్తున్నామని వారు ప్రకటించారు. పూర్తి స్థాయిలో బిల్లు చెల్లిస్తే సేవలు తిరిగి ప్రారంభిస్తామని ఆషా స్పష్టం చేసింది.ఈ క్రమంలో నెట్వర్క్ ఆసుపత్రులకు బిల్లులు గత ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత క్రమంగా చెల్లిస్తూ వస్తున్నామని ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఆశా నిర్ణయాన్ని సిఎం చంద్రబాబు దృష్టిలో పెట్టి సమస్యను పరిష్కరింప చేస్తామని గురువారం మంత్రి తెలిపారు.ఈ రాత్రికే సమస్య పరిష్కరించే దిశలో ఆశాతో చర్చలు చేపడతామన్నారు.

# 31 మంది ఐఎఎస్‌ల బదలీ

>> సూర్య సాయి ప్రవీణ్‌చంద్, బాపట్ల జాయింట్ కలెక్టర్‌గా ఎస్.ఎస్. భావన, సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ సెక్రటరీగా సి. విష్ణుచరణ్, వైద్యారోగ్యశాఖ డిప్యూటీ సెక్రటరీగా ఎస్.ఎస్. శోభిక, ఎపి మారిటైం బోర్డు సిఇఓగా అభిషేక్‌కుమార్, నంద్యాల జాయింట్ కలెక్టర్‌గా కొల్లాబత్తుల కార్తీక్, పరిశ్రమలశాఖ డైరెక్టర్‌గా శుభమ్ బన్సల్. ఏలూరు జాయింట్ కలెక్టర్‌గా అభిషేక్ గౌడ, కర్నూలు జాయింట్ కలెక్టర్‌గా నూరుల్, రాజమహేంద్రవరం మున్సిపల్ కమిషనర్‌గా రాహుల్‌మీనా, కాకినాడ జాయింట్ కలెక్టర్‌గా అపూర్వ భరత్ అవకాశం దక్కింది.ఇక బదిలీ అయిన ఐఎఎస్ అధికారుల వివరాలను పరిశీలిస్తే అనుహ్యాంగా 31 మందిని ఏక కాలంలో వేరే శాఖ, ప్రాంతానికి పంపడం, అదనపు బాధ్యతలు అప్పగించడం చేసింది. రాష్ట్ర సమాచారశాఖ డైరెక్టర్ గా కేఎస్ విశ్వనాథన్‌ను ప్రభుత్వం నియమించింది. గతంలో ఈ పోస్టులో పనిచేసిన హిమాన్షుశుక్లాను నెల్లూరు జిల్లా కలెక్టర్‌గా బదిలీ చేయడంతో.. ఆయన స్థానంలో తాత్కాలికంగా ప్రఖరైజైన్‌కు బాధ్యతలు అప్పగించింది.

# నాలా చట్టం స్థానే లెవీ చట్టం తెస్తూ ప్రభుత్వం ఆర్డినెన్స్ విడుదల

## భూమి విలువలో నాలుగు శాతం వసూలు

## డెవలప్‌మెంట్, ఇతర ఛార్జీలు అదనం

**విజయవాడ,అక్టోబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ప్రభుత్వం తాజాగా లేవి చట్టాన్ని తీసుకుని వచ్చింది. ఇటీవల నాలా చట్టాన్ని రద్దు చేసిన ప్రభుత్వం ఆ స్థానంలో లెవీని తీసుకొచ్చింది. ఈ మేరకు పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్ ఆర్డినెన్స్ జారీచేశారు. ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రణాళికా చట్టం 1920లోని సెక్షన్ 44(1), సెక్షన్ 18(ఏ) ప్రకారం లెవీ వసూలు చట్టాన్ని తీసుకొస్తున్నట్లు అందులో పేర్కొన్నారు. గతంలో నాలా కింద అనుమతులు పొందిన భూములను ఈ చట్టం కింద మినహాయించారు. ఈ చట్టాన్ని ఆంధ్రప్రదేశ్ లెవీ వసూలు, ఇతర అభివృద్ధి ఛార్జీల వసూలు చట్టం 2025గా పేర్కొన్నారు. రాజధాని నగరంమినహా ఎపిసిఆర్‌డిఏ, పట్టణాభివృద్ధి సంస్థలు, కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలు, 1920 పట్టణ ప్రణాళికా చట్టం కింద నోటిఫై చేసిన అన్ని ప్రాంతాలకూ ఇది వరిస్తుందని తెలిపారు.
వైస్‌ఛైర్‌పర్సన్లు, కమిషనర్లు దీనికి బాధ్యత వహిస్తారని తెలిపారు. వసూలు చేస్తున్న లెవీని రోడ్లు, ఫ్లైఓవర్లు, ఉద్యానవనాలు, ఇతర సౌకర్యాల కోసం ఉపయోగిస్తామని జిఓలో పేర్కొన్నారు. ఆన్‌లైన్ పోర్టల్‌లో నిర్ణీతఛార్జీలు చెల్లించి అనుమతి పొందొచ్చని వివరించారు. సబ్ డివిజన్ జరగని భూముల్లో అభివృద్ధికి అనుమతులు కోరితే రెవెన్యూ నుండి ఎన్‌ఓసి తీసుకోవాలని చట్టంలో పేర్కొన్నారు. నాలా కింద దరఖాస్తు చేసుకున్న వాటిని ఈ చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిపాటు పరిష్కరిస్తారని వివరించారు. కొత్త చట్టం ప్రకారం ఎస్ఆర్ఓ విలువపై నాలుగుశాతం ఛార్జీలు వసూలు చేస్తారు. లేఅవుట్, అభివృద్ధి ఛార్జీలు అదనంగా ఉంటాయని వివరించారు. ఈ నెల మూడోతేదీ నుండి వసూలు చేసిన మొత్తాన్ని రెవెన్యూశాఖ 85:15 నిష్పత్తిలో సంబంధిత పట్టణాభివృద్ధి సంస్థలకు బదిలీ చేస్తుందని తెలిపారు. అలాగే వసూలు చేసిన లెవీకి ప్రత్యేక ఖాతా ఏర్పాటు చేయాలని తెలిపారు.

# నేడు కేబినెట్ సమావేశం

**విజయవాడ,అక్టోబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం సమావేశం ఈ నెల 10 శుక్రవారం ఉదయం 10:30 గంటలకు ప్రారంభంకానుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుఅధ్యక్షతన జరుగనున్న ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించనున్నారు. దేశ చరిత్రలోనే ఏపీలో అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడికి కేబినెట్ ఆమోదం తెలుపనుంది. రూ.87,520 కోట్లతో విశాఖలో రైడెన్ ఇన్ఫోటెక్ డేటా సెంటర్ ఏర్పాటుకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. కేబినెట్ సమావేశంలో రూ.1,14,824 కోట్ల పెట్టుబడులకు ఆమోద ముద్ర పడనుంది. 26 ప్రాజెక్టుల ద్వారా 67,218 మందికి ఉద్యోగ అవకాశాలు వచ్చే అవకాశం ఉంది.
అమరావతిలో రూ.212 కోట్లతో నిర్మించనున్న గవర్నర్ నివాసం రాజ్‌భవన్ నిర్మాణానికి మంత్రివర్గం ఆమోదం తెలుపనుంది. కృష్ణా నదీ ఒడ్డున అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్ నిర్మాణంలో భాగంగా రాజ్ భవన్ నిర్మాణం జరుగనుంది. మంగళగిరి, తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భూగర్భ డ్రైనేజీ నిర్మాణానికి 25 శాతం నిధులను సీఆర్డీఏ ఇచ్చేందుకు ఆమోదించనుంది కేబినెట్. రాజధాని ప్రాంతంలో నాలుగు కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి.. రాజధాని నగర జోనింగ్ నిబంధనల్లో గ్రీన్ సర్టిఫైడ్ భవనాలు ఉండేలా అవసరమైన మార్పులు చేర్పులకు కేబినెట్ ఓకే చెప్పనుంది. అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ నిర్మాణానికి ఎగ్జిక్యూటీవ్ ఏజెన్సీగా సీఆర్డీఏ వ్యవహరించేలా ఏపీ కేబినెట్ సమావేశంలో ఆమోదం తెలిపే అవకాశం ఉంది. హ్యాపీ నెస్ట్, ఏపీ ఎన్నార్టీ ప్రాజెక్టులకు చెందిన బిల్డింగ్ పర్మిషన్ ఫీజును మాఫీ చేసేందుకు కేబినెట్ ఆమోదించే ఛాన్స్ ఉంది. కొండవీడు వాగు సమీపంలో నీటి ప్రవా హాల కోసం 8400క్యూసెక్కుల సామర్థంతో మరో పంపింగ్ స్టేషన్ నిర్మాణానికి ఆమోదం తెలపనుంది కేబినెట్. పలు సంస్థలకు భూ కేటాయింపులకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలియజేయనుంది.

# 15 నుంచి విద్యుత్ ఉద్యోగుల నిరవధిక సమ్మె

## యాజమాన్యంతో ఐకాస చర్చలు విఫలం

**విజయవాడ,అక్టోబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** తమ డిమాండ్ల సాధన కోసం ఈ నెల 15 నుంచి నిరవధిక సమ్మెకు దిగుతున్నట్లు విద్యుత్ ఉద్యోగుల ఐకాస ప్రకటించింది. విద్యుత్ సంస్థల యాజమాన్యంతో విజయవాడలోని విద్యుత్ సౌధలో బుధవారం జరిగిన చర్చలు విఫలం కావడంతో సమ్మె అనివార్యమని స్పష్టం చేసింది. 29 ప్రధాన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గత నెల 30న ఐకాస సమ్మె నోటీసు ఇచ్చింది. దీంతో యాజమాన్యాం ఆహ్వానం మేరకు బుధవారం వివిధ డిమాండ్లపై ఐకాస ప్రతినిధులు చర్చించారు. విద్యుత్ ఉద్యోగుల స్టీరింగ్ కమిటీ ఛైర్మన్ నాగలక్ష్మి,సభ్యులు పృథ్వీతేజ్,సంతోషరావు,డైరెక్టర్ల నుంచి ఈ సమస్యలు పరిష్కారం దిశగా హామీ ఇవ్వకపోవడంతో నిరవధిక సమ్మెకు వెళ్ళనున్నట్లు ఐకాస ప్రకటించింది. తప్పని పరిస్థితుల్లో సమ్మెకు వెళ్ళాలని నిర్ణయించినట్లు నేతలు పేర్కొన్నారు. దశల వారీ ఆందోళనల్లో భాగంగా ఈ నెల 13న ఛలో విజయవాడ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపింది.

# ఆదివాసీ హక్కులకు విరుద్ధంగా మంజూరు చేసిన పవర్ ప్రాజెక్టుల ఒప్పందాలు రద్దు చేయండి



### సిఎం చంద్రబాబుకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు లేఖ

**విజయవాడ,అక్టోబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** ఆదివాసీ చట్టాలు, హక్కులకు విరుద్ధంగా మంజూరు చేసిన హైడ్రో పవర్ ప్రాజెక్టుల ఒప్పందాలు రద్దు చేయాలని కోరుతూ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ముఖ్యమంత్రి చంద్రబాబుకి లేఖ రాశారు. లేఖలో "ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 5వ షెడ్యూల్డ్ ఏరియాలో ఉన్న అల్లూరి సీతారామరాజు (ఏ.ఎస్.ఆర్.), పార్వతీపురం మన్యం జిల్లాలు, అనకాపల్లి సబ్‌ప్లాన్ ఏరియాలలో పంప్డ్ స్టోరేజీ హైడల్ ప్రాజెక్టుల ప్రతిపాదన ఆదివాసుల్ని తీవ్రమైన ఆందోళనకు గురిచేస్తున్నది. ఆదివాసీల హక్కులు, భూములు, సంస్కృతి, పర్యావరణం దారుణంగా దెబ్బతింటాయి. పైన పేర్కొన్న ప్రాంతాల్లో హైడ్రో పవర్ ప్రాజెక్టుల నిర్మాణానికి నవయుగ, మెగా, అదానీ, శ్రీ శిరిడిసాయి మొదలగు కార్పొరేట్ కంపెనీలకు ఆదివాసీ గ్రామ సభ ఆమోదం లేకుండానే జి.ఓ.లు నెం. 51,13,2 (ఇంధన మరియు శక్తి విభాగం) రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. ఆదివాసీల చట్టాలు, హక్కులకు పూర్తి విరుద్ధంగా కార్పొరేట్ కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం అక్రమ ఒప్పందం చేసుకుంది. కనీసం గిరిజన సలహా మండలి అభిప్రాయం కూడ తీసుకోలేదు. ప్రభుత్వ చర్యలు, ఆంధ్రప్రదేశ్ పంచాయతీల (ఎక్స్‌టెన్షన్ షెడ్యూల్డ్ ఏరియాలకు (పెసా) చట్టం 1996 నిబంధనలు 2011, అడవి హక్కుల చట్టం (ఎఫ్ఆర్ఏ) 2006, ఆంధ్రప్రదేశ్ భూమి బదిలీల నియంత్రణ (1/70 నియమం) చట్టాలకు వ్యతిరేకం. సుప్రీం కోర్టు సమతా జడ్జిమెంట్ ఇప్పటికీ విలువ కలిగి ఉంది. అలాగే, ఎఫ్ఆర్ఏ చట్టం కింద ఆదివాసీల అటవీ హక్కులు (ఉమ్మడి మరియు వ్యక్తిగత హక్కులు) గుర్తించబడకుండా ప్రాజెక్టులను నిర్మించాలనుకోవడం అన్యాయం. ఈ ప్రాజెక్టుల వల్ల 8 మండలాల్లో 250 గ్రామాలలో 50,000 మంది ఆదివాసీలతోపాటు 20వేల ఎకరాల స్వంత భూముక్కలెన అటవీ, వ్యసాయ భూములు జలసమాధి కానున్నాయి. గుజ్జీలి, పెదకోట, చిట్టం వలస, సీలేరు, ఎర్రవరం వంటి ప్రాజెక్టుల్లో మొత్తం 7,400 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ప్రాజెక్ట్ ఆదివాసీల పూర్వీకుల భూములు, అడవులు, నదులు, సంస్కృతిని, జీవనాధారాలను పూర్తిగా ధ్వంసం చేస్తుంది. పంప్డ్ స్టోరేజ్ హైడ్రో పవర్ (పిఎస్‌పి) వల్ల అడవుల నిర్మూలన, జల వనరుల దుర్వినియోగం, భూకంపాల ప్రమాదం, జీవవైవిధ్య నష్టానికి దారితీస్తాయి. ఇటీవల పార్వతీపురం మన్యం జిల్లాలో అదాని సంస్థలకు సంబంధించిన రెండు పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు (జి.ఓ.ఎమ్ఎస్. నెం.55) స్థానిక సమస్యలు మరియు ఆదివాసీల ఆందోళనల కారణంగా జ్యూలై 29, 2025న రద్దు చేయబడ్డాయి. కానీ మిగిలిన ప్రాజెక్టులు ఇప్పటికీ కొనసాగుతున్నాయి, ఇది ఆదివాసీల అణచివేతతో సమానం. ఆదివాసీల పట్ల ప్రభుత్వం వివక్షపూరిత వైఖరి ప్రదర్శిస్తున్నది. కావున సావధానంగా పై అంశాలను పరిశీలించి ఈ క్రింది చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను." అని పేర్కొన్నారు. జి.ఓ.లు నెం. 51, 13, 2ల ద్వారా మంజూరు చేసిన హైడ్రో పవర్ ప్రాజెక్టుల ఒప్పందాలను వెంటనే రద్దు చేయాలి. ఆదివాసీల గ్రామసభలతో సంప్రదింపులు నిర్వహించి, వారి అనుమతి లేకుండా ఏ పనులు చేయకూడదు.

## ప్రభుత్వ పనితీరుపై దుష్ప్రచారం - వ్యక్తి అరెస్ట్

**తిరుపతి,అక్టోబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వంపై ,ప్రజాప్రతినిధులపై అసత్య,దూషణ్మాతక సమాచారం సామాజిక మాధ్యమంలో పోస్టుచేసిన వ్యక్తిని తిరుపతి పోలీసులు గురువారం అరెస్టు చేశారు. సత్యసాయిజిల్లా కదిరిటౌన్ జాకుపాల్యంవీధికి చెందిన కౌలేపల్లి అంజాద్‌ఖాన్ (43) సామాజిక మాధ్యమంలో చిరంజీవి, కారణం ఎన్టీఆర్‌ఈరెన్‌చౌదరి అనే ప్రొఫైళ్ళను సృష్టించి ,వాటిద్వారా ఇతర రాజకీయ పార్టీల మధ్య వర్గ విభేధాలు రెచ్చగొట్టే విధంగా మనో భావాలు దెబ్బతీసేలా పోస్టులు చేస్తున్నాడు. తన అక్రమ చర్యల్లో భాగంగా టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు,టిడిపి మంత్రి నారాలోకేశ్, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ కుటుంబసభ్యులు గురించి తప్పుడు ప్రచారం చేశాడు, దీనిపై తిరుపతి వెస్టు పోలీసులు కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. అసత్యప్రచారం, వైషమ్యాలు రెచ్చగొట్టేలా పోస్టులు చేయడం నేరమని ఫోలీసులు హెచ్చరించారు.

## జగన్‌రెడ్డి నర్సీపట్నం పర్యటన ప్రజలను తప్పదారి పట్టించడమే

### - రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ మంత్రి అనగాని సత్యప్రసాద్

**సచివాలయం,అక్టోబర్ 9,ప్రభాతవార్త :** రా ష్ట్రం సుభిక్షంగా ఉంటే ఓర్వలేని సైకో జగన్ పర్యటనల పేరుతో అరాచకం సృష్టిస్తున్నారని రాష్ట్ర రెవెన్యూ,రిజిస్ట్రేషన్,స్టాంప్స్ శాఖమంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.విశాఖకు పెద్దఎత్తున ప్రాజెక్టులు వస్తుంటే జగన్ సహించలేకపోతున్నారు.జగన్‌రెడ్డి ఐదేళ్ళ కాలంలో పోలవరం కానీ, డిఎస్సీ కానీ ఏది పూర్తి చేయలేదు.జగన్‌రెడ్డి మెడికల్ కాలేజీల నిర్మాణానికి రూ.8,500కోట్లు ఖర్చు చేయాల్సి ఉండగా రూ.1500కోట్లు మాత్రమే ఖర్చుచేశారు.మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తి చేయడానికి జగన్‌రెడ్డికి 17ఏళ్ల సమయం పైనే పట్టేది దీనివల్ల దాదాపు 2వేల పిజీ సీట్లును కోల్పోయేవాళ్ళం. జగన్‌ను ఉత్తరాంధ్రప్రజలంతా గోబ్యాక్ గోబ్యాక్ అంటున్నారు.జగన్ రెడ్డి తన పాలనలో దళితులపై దాడులు చేశారు.దళిత డాక్టర్ సుధాకర్‌ను చంపేశారు.గిరిజన యూనివర్సిటీ రాకుండా అడ్డుకున్నారు.వీటని న్నంటిని గుర్తుచేసుకుంటున్న స్థానికులు జగన్ను రావొద్దని అంటున్నారు.సీఎం చంద్రబాబు రాష్ట్రాన్ని మూడు హబ్‌లు గా అభివృద్ధి చేస్తున్నారు.జగన్‌రెడ్డి ప్రజల్ని రెచ్చగొట్టడం కోసం రోడ్డు షోలు చేస్తున్నారు.కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తుంది.అందుకే జగన్ పర్యటనకు అనుమతులిస్తున్నాం.5కిమీ దూరానికి కూడా హెలికాప్టర్ వెళ్ళే జగన్ విశాఖ పర్యటలో మాత్రం విధ్వంసం చేసేందుకే రోడ్డు పర్యటన చేస్తున్నారు.ప్రశాంత వాతావరణం ఉన్న ప్రాంతంలో చిచ్చు పెట్టాలనే ఆలోచనతోనే జగన్ పర్యటనలు చేస్తున్నారు. ఇప్పటి వరకు జగన్ ఎక్కడ కాలుపెట్టినా అరాచకాలే జరిగాయి.

## అత్యాచార బాధితులకు సకాలంలో పరిహారం అందేలా చూడాలి

### - ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్

**విజయవాడ అక్టోబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** ఎస్సి,ఎస్టి అత్యాచార బాధితులకు సకాలంలో పరిహారం అందేలా చూడాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జిల్లా కలక్టర్లను ఆదేశించారు.అదే విధంగా ఎస్సి,ఎస్టి అత్యాచార నిరోధక చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రతి నెలా 30వ తేదీన సివిల్ రైట్స్ డేను నిర్వహించాలని,మూడు నెలలకు ఒకసారి తప్పని సరిగా జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలను నిర్వహించి ఇందుకు సంబంధించి నమోదైన కేసులు, బాధితులకు అందిస్తున్న పరిహారం తదితర అంశాలను సమీక్షించాలని ఆదేశించారు.సీజనల్ వ్యాధులు,మందుల పంపిణీ, ఆసుపత్రిల్లో పరిశుభ్రత,ఆసుపత్రిల్లో రోగ నిర్ధారణ సేవలు,ప్రధాన మంత్రి ఆదర్శ గ్రామ యోజన, ఎస్సి,ఎస్టి అత్యాచార బాధితులకు పరిహారం చెల్లింపు,పెన్షన్ల రీ అసెస్మెంట్, పాజిటివ్ పబ్లిక్ పెర్సెప్షన్ తదితర అంశాలపై గురువారం ఎపి సచివాలయం నుండి ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు.ఎస్సి,ఎస్టి అత్యాచార బాధితులకు పరిహారం చెల్లించేందుకు 31.54 కోట్ల రూ.లు.విడుదల చేయగా 27.47కోట్ల రూ.లు చెల్లించారని మిగతా నిధులను కూడా సకాలంలో చెల్లించాలని కలక్టర్లను ఆదేశించారు. గ్రామ వార్డు సచివాలయాల త్రీటైర్ స్ట్రక్చర్ లో భాగంగా జిల్లా స్థాయిలో కలెక్టరేట్, డివిజన్ స్థాయిలో ఎంపిడిఓ,మున్సిపల్ కమిషనర్ కార్యాలయల్లో ప్రత్యేకంగా గ్రామ వార్డు సచివాలయాల సిబ్బంది కూర్చునేందుకు వీలుగా తగిన స్థలం ఏర్పాటు చేయాలని సిఎస్ కలక్టర్లను అదేశించారు.పియం ఆదర్శ గ్రామ యోజనకు సంబంధించి మొత్తం 1174 గ్రామాలు ఎంపిక కాగా ఇప్పటికే 1017 గ్రామాలకు గ్రామాభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయగా మిగతా 157 గ్రామాలకు కూడా త్వరగా సిద్ధం చేయాలని కలక్టర్లను ఆదేశించారు.గ్రామాభివృద్ధి ప్రణాళికలు సిద్ధమైన వాటిలో ఇప్పటికే 752 ఆమోదం పొందగా వాటిలో 572 గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా ప్రకటించగా ఇంకా 602 ఆదర్శ గ్రామాలుగా ప్రకటించాల్సి ఉందన్నారు.గ్యాప్ ఫిల్లింగ్ ఫండ్ గా ఆయా ఆదర్శ గ్రామాలకు ఇప్పటి వరకు 60.50 కోట్ల రూ.లు విడుదల అయ్యాయని సకాలంలో యుసిలు పంపితే మరిన్ని నిధులు కేంద్రం నుండి మంజూరు చేయించు కోవచ్చని సిఎస్ విజయానంద్ కలక్టర్లకు స్పష్టం చేశారు.రాష్ట్రంలో ధాన్యం కొనుగోలుకు సంబంధించి 3500 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతోందని అందుకు సంబంధించిన మిషినరీ, టార్పాలిన్లు,గోనె సంచులు,తగిన సిబ్బందికి సంబంధించిన సన్నాహక ఏర్పాట్లన్నీ ఇప్పటి నుండి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సిఎస్ విజయానంద్ కలక్టర్లను ఆదేశించారు.గత సీజన్లో 35.90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించగా ఈసారి కేంద్ర ప్రభుత్వం మరో 15 లక్షల మెట్రిక్ టన్నులను అదనంగా కేటాయించిందని అంటే సుమారు 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాల్సి ఉన్నందును ఇప్పటి నుండే తగిన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కలక్టర్లకు సూచించారు ఎన్టిఆర్,గుంటూరు, పల్నాడు,ప్రకాశం తదితర జిల్లాల్లో నవంబరు మొదటి వారం నుండి ప్రత్తిపంట కొనుగోలు చేయాల్సి ఉంటుందని అందుకు కూడా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని ఆయా జిల్లాల కలక్టర్లను సిఎస్ ఆదేశించారు.అదే విధంగా ఆక్వా సాగు చెరువుల రిజిస్ట్రేషన్ కు సంబంధించి తుర్పు,పశ్చిమ గోదావరి,కోనసీమ,నెల్లూరు తదితర జిల్లాల్లో రిజిస్ట్రేషన్లు పెండింగ్ అధికంగా ఉందని వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.



ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన గ్రామాల ప్రణాళికలపై సమీక్షలో సిఎస్ విజయానంద్

అంతకు ముందు వివిధ ప్రభుత్వాసుపత్రుల్లో పరిశుభ్రత,మందులు లభ్యత తదితర అంశాలపై సిఎస్ విజయానంద్ కలక్టర్లతో సమీక్షిస్తూ ఎక్కడా అంటు వ్యాధులు ప్రభలకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## టిటిడిలో సింఘాల్ మార్కుపాలన షురూ!

### తొలివిడతగా డిప్యూటీ ఇఒలు బదిలీలు

### వారంరోజుల్లో కీలకస్థానాల అధికారులకు స్థానచలనం

**తిరుమల,అక్టోబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతిదేవస్థానంలో సుదీర్ఘకాలం తిష్టవేసిన...ఆరోపణలు ఎదుర్కొంటున్న కొందరు అధికారులు, ఉద్యోగులకు స్థానచలనం కల్పించడానికి టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్ శ్రీకారం చుట్టారు. టిటిడిలో సేవాభావంతో విధులు నిర్వహిస్తున్న కొందరు అధికారులు,ఉద్యోగులు ఎజెండాగా రూపొందించే అభివృద్ధిపనుల నిర్ణయాలను, కొన్ని తీర్మానాలను ముందుగానే వేగులుగా గత పాలకమండలి పెద్దలకు చేరవేసి రాజకీయం చేస్తున్నారనేది ప్రధాన ఆరోపణ. ఇదే విషయంగా ఏడాదికాలంగా టిటిడిపై దుష్ప్రచారాలు సాగడం, పనిగట్టుకుని కొందరు ప్రతిదీ భూతద్దంలో చూపేలా కారణమవుతున్నారనేది బోర్డుక అందిన సమాచారం. ఈ నేపథ్యంలో బ్రహ్మోత్సవాలకు ముందు ఇఒగా రెండవసారి బాధ్యతలు చేపట్టిన సింఘాల్ పాలనను గాడిన పెట్టడానికి భారీ వ్యూహాన్ని రూపొందించారు. బ్రహ్మోత్సవాలు ముగియగానే వారంరోజుల్లో ఒక్కసారిగా డిప్యూటీ ఇఒ స్థాయి అధికారులను పూర్తిగా బదిలీ చేసి టిటిడిలో ప్రక్షాళనకు శ్రీకారం చుట్టారనేది ప్రస్ఫుటమవుతోంది. గత వైసిపి పాలనలో ,టిటిడి బోర్డులో బదిలీలకు గురైన డిప్యూటీ ఇఒలను పూర్తిగా స్థానచలనం చేశారు. తిరుమల ఆలయ డిప్యూటీ ఇఒగా ఉన్న ఎం.లోకనాథంను తిరుపతి గోవిందరాజస్వామి ఆలయ డిప్యూటీ ఇఒగా, తిరుచానూరు పద్మావతిఅమ్మవారి ఆలయ డిప్యూటీ ఇఒ పి.హరీంధ్రనాథ్‌ను ఏకంగా మళ్ళీ రెండవసారి తిరుమల ఆలయ డిప్యూటీ ఇఒగా నియమించారు. తిరుమలలో వసతి కల్పన విభాగం డిప్యూటీ ఇఒ (ఆర్1)భాస్కర్‌ను టిటిడి పరిపాలన భవనంలోని సర్వీసెస్ విభాగానికి, ఇక్కడ ఉన్న గోవిందరాజన్‌ను తిరుమల కల్యాణకట్టకు, అన్నదానం డిప్యూటీ ఇఒగా సెల్వంను, వసతికల్పనవభాగం డిప్యూటీ ఇఒ(ఆర్1)గా అన్నదానం డిప్యూటీ ఇఒ రాజేంద్రను నియమించారు. ఆర్2గా ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తారు. తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయ డిప్యూటీ ఇఒగా గోవిందరాజస్వామి ఆలయం నుండి శాంతిని, కల్యాణకట్టనుండి వెంకటయ్యను తిరుపతి అన్నదానం డిప్యూటీ ఇఒగా బదిలీ చేశారు. ఇక రెండుమూడురోజుల్లో పూర్తిస్థాయిలో ఆలయం నుండి వసతికల్పన విభాగం, దాతల విభాగం, మార్కెటింగ్ విభాగంతోబాటు స్థానిక ఆలయాల్లో ఉన్న ,కీలకమైన కొన్ని విభాగాల సూపరింటెండెంట్‌లు,సీనియర్ అసిస్టెంట్‌లను బదిలీ చేసేందుకు రంగం సిద్ధంచేశారు.



## నకిలీ మద్యం సరఫరాను నియంత్రించేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నాం

### - ఎక్సైజ్, భూగర్భ గనుల మంత్రి కొల్లు రవీంద్ర

**సచివాలయం,అక్టోబర్ 9,ప్రభాతవార్త :** రాష్ట్రంలో నకిలీ మద్యం తయారీని నియంత్రించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ఎ క్సైజ్ మరియు భూగర్భ గనుల శాఖామంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు.ఏపి సచివాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నకిలీ మద్యం నివారణకు ఎక్సైజ్‌శాఖలోని ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం సమర్థవంతంగా పనిచేస్తుందని స్పష్టంచేశారు. నవోదయం కింద ఇప్పటికే 21జిల్లాలను సారారహిత జిల్లాలుగా చేయడం జరిగిందన్నారు.అక్రమ మద్యం నియంత్రణపై ఇప్పటికే సీఎం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని ఎట్టిపరిస్థితుల్లో రాష్ట్రంలో అక్రమ మద్యం నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి రవీంద్ర పునరుద్ఘాటించారు. రాష్ట్రంలో 5ప్రాంతాల్లో ల్యాబ్‌లను ఏర్పాటుచేసి అవసరమైన తనిఖీలు చేసి నాణ్యమైన మద్యం సరఫరాకు తగిన చర్యలు చేపట్టినట్లు తెలిపారు.నకిలీ మద్యంపై మాజీ సీఎం తన సొంత మీడియాలో విషప్రచారం చేయిస్తున్నారని తప్పుడు కథకాలనై విచారణ జరిపించి నిజానిజాలు నిగ్గు తేలుస్తామని స్పష్టం చేశారు.సమావేశంలో ఎక్సైజ్ శాఖ కమీషనర్ శ్రీధర్,ఎన్‌పోర్సుమెంట్ డైరెక్టర్ రాహుల్‌దేవ్ శర్మ పాల్గొన్నారు.

## మిథున్‌రెడ్డి పాస్‌పోర్టు అందచేతకు అనుమతి

**విజయవాడ,అక్టోబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కేసులో నిందితునిగా ఉన్న ఎంపీ మిథున్‌రెడ్డికి యుఎస్‌కు వెళ్ళేందుకు వీసాకు దరఖాస్తు చేసుకునేందుకు కోర్టు అనుమతి లభించింది. అమెరికా వెళ్ళేందుకు వీసాకు ధరఖాస్తు చేసుకోవాలని, సరెండర్ చేసిన పాస్‌పోర్టు ఇప్పించాలన్న ఎంపీ మిథున్‌రెడ్డి దాఖలు చేసిన పిటీషన్‌పై విజయవాడ ఏసిబీ కోర్టులో విచారణ జరిగింది. పాస్‌పోర్టును అప్పగించేందుకు న్యాయాధికారి అనుమతించారు. ఎంపీ తరపు న్యాయవాది దీన్ని కోర్టు నుంచి తీసుకున్నారు.ఇక లిక్కరుస్కామ్ కేసులో బెయిల్ షరతులను సడలించాలని నిందితుడు గోవిందప్ప బాలాజీ వేసిన పిటీషన్‌పై విచారణను న్యాయస్థానం ఈ నెల 13కు వాయివా వేసింది. దీనిపై కౌంటర్ వేయాలని సిట్‌ను ఆదేశించింది. రాజ్ కెసిరెడ్డి బెయిలు పిటీషన్‌పై విచారణ 13కు వాయిదా పడింది.చాణక్య బెయిల్ పిటీషన్‌పై కౌంటర్ వేయాలని సిట్‌ను న్యాయాధికారి ఆదేశించారు. వెంకటేష్ నాయుడు ఫోన్‌ను తెరిచేందుకు ఆయన బయోమెట్రిక్ తీసుకునేలా అనుమతి ఇవ్వాలని కోరుతూ సిట్ దాఖలు చేసిన పిటీషన్‌పై వాదనలు ముగిసాయి. తీర్పు 13కు వాయిదా పడింది.ఈ కేసులో ముంబయికి చెందిన అనిల్ చోక్రా (ఎ-49) పేరును సిట్ కొత్తగా నిందితుల జాబితాలో చేర్చింది. ఈ మేరకు విజయవాడ ఏసీబీ కోర్టుకు మెమో సమర్పించింది.

## రతన్ టాటాకు చంద్రబాబు నివాళి

**విజయవాడ,అక్టోబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** భారతమాత ముద్దుబిడ్డ, దివంగత భారత పారిశ్రామిక వేత్త రతన్ టాటా వర్ధంతి సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవల్ని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గుర్తు చేసుకున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఈ ఉదయం తన సోషల్ మీడియా అకౌంట్ ఖిఎక్స్‌ఖి ఖాతాలో చేసిన ఒక పోస్ట్‌లో రతన్ టాటాను స్మరించుకున్నారు. రతన్ టాటా మృతి చెంది ఏడాదవుతోంది. ఆయన పారిశ్రామిక దిగ్గజం. కరుణామయ మానవతావాది, ఒక దార్శనికుడు, ఆయన వారసత్వం భవిష్యత్ తరాలకు శాశ్వతంగా స్ఫూర్తినిస్తుంది.. యువతకు మార్గనిర్దేశం చేస్తుంది.ఖి అని చంద్రబాబు అన్నారు. తన పోస్ట్ కు రతన్ టాటా ఫొటోను కూడా జత చేశారు రతన్ టాటా (19372024)టాటా గ్రూప్‌ను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన దిగ్గజం. ఆయన అక్టోబర్ 9, 2024 న పరమపదించారు.

# తిరుమల సమాచారం

## భక్తులకు సౌకర్యాలు బాగున్నాయి

### - శ్రీవారి సేవలో పిఎసి కమిటీ

**తిరుమల,అక్టోబర్ 9ప్రభాత వార్తప్రతి నిధి:** తిరుమలలో భక్తులకు చక్కటి సౌకర్యాలు కల్పించారని, దేవుని దర్శనం అద్భుతంగా చేయిస్తున్నారని శాసనసభ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఛైర్మన్ పి.రామాంజనేయులు తెలిపారు. కమిటీ సభ్యులు గురువారం తిరుమల ఆలయంలోనికి చేరుకున్నారు. డిప్యూటీ ఇఒ భాస్కర్, ఓఎస్‌డి సత్రానాయక్ వీరికి స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు,. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## శ్రీవారి అన్నప్రసాదం రీల్స్‌పై దుష్ప్రచారం

### - ఫేస్‌బుక్‌లో తప్పుడు కథనంపై కేసు నమోదు

**తిరుమల,అక్టోబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి భక్తులకు ఆకలి అనేది తెలియకుండా భక్తితో అన్నప్రసాదాలు స్వీకరించడంపై ఓ భక్తురాలు రీల్స్‌ను వక్రీకరిస్తూ ఓ వ్యక్తి తప్పుడుగా ఫేస్‌బుక్‌లో ప్రచారం చేయడంతో అతనిపై కేసు నమోదైంది. దేవుని అన్నప్రసాదంపై ఓ భక్తురాలు రీల్స్ చేసింది. దాన్ని వక్రీకరిస్తూ టిటిడి ఛైర్మన్‌కు, యాజమాన్యంకు అపకీర్తి కలిగించేలా హైదరాబాద్ వాసి మహమ్మద్‌రఫీ అనే వ్యక్తి తప్పుడుగా ప్రచారం చేస్తూ ఫేస్‌బుక్‌లో పెట్టాడు. దీనిపై విజిలెన్స్ వింగ్ ఏవిఎస్ఒ ఫిర్యాదుతో తిరుమల 1టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. వైరల్ చేస్తున్న వీడియోలో మాజీ ఛైర్మన్ భూమన పేరు ప్రస్తావించాడు.

దీంతో వైసిపి కుట్రలు మరోసారి బట్టబయలైంది. తిరుమల క్షేత్రం టార్గెట్‌గా, భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా వైసిపి పేటిఎం బ్యాచ్ ఇలా అసత్య ఆరోపణలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఇటీవల బోర్డు తీర్మానం చేసిన విషయం విదితమే. నిరంతర నిఘాతో ఎప్పటికప్పుడు చర్యలకు విజిలెన్స్ వింగ్ ఉపక్రమిస్తోంది.

## తిరుమలకొండపై భారీ వర్షం

**తిరుమల,అక్టోబర్ 9ప్రభాత వార్తప్రతి నిధి:** బంగాళాఖాతంలో కొనసాగు తున్న అల్పపీడనం ప్రభావంతో గురువారం ఉదయం ఉన్నఫళంగా అర్థగంట భారీ వర్షం కురిసింది. ఒక్క సారిగా కురిసిన వర్షంతో తిరుమల ఆలయం ముందు, మాఢవీధులు వర్షపునీటితో నిండిపోయాయి. ఆలయం మాఢవీధులు, లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. భారీ వర్షంతో తిరుమల పూర్తిగా వాతావరణం మారిపోయింది. ఉదయం 11గంటల నుండి 11.40గంటల మధ్యజోరువాన కురిసింది. ఆలయంలోనికి వెళ్ళే భక్తులు వర్షానికి తడుస్తూ స్వామివారి దర్శనానికి చేరుకోవాల్సి వచ్చింది. ఆలయం నుండి వెలుపలకు వచ్చిన భక్తులు తడిసి ముద్దయ్యారు. గదులకు చేరుకోవడానికి ఇబ్బందులు పడ్డారు. భారీ వర్షానికి తిరుమల ఆలయం ముందు వాననీరు మినీచెరువును తలపించింది. వాతావరణం పూర్తిగా మారిపోయి చల్లటిగాలులు వీస్తున్నాయి.



## ఈ యేడాది దాదాపు రూ. 2,500 కోట్లతో రహదారుల అభివృద్ధి

### - ధ్వంసమైన బ్రిడ్జిలకు మరమ్మతు పనులు చేపడతాం: మంత్రి జనార్ధన్‌రెడ్డి

**విజయవాడ,అక్టోబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలకు మెరుగైన రహదారుల కల్పనకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి స్పష్టం చేశారు.. కాబట్టి క్షేత్రస్థాయిలో అధికారులు సైతం అందుకనుగుణంగా ఒక నిర్దిష్ట ప్రణాళికతో ముందుకు సాగాలని మంత్రి అధికారులను ఆదేశించారు. నేడు విజయవాడలోని ఈఎన్సీ కార్యాలయంలో ఆర్ బి శాఖ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.. రాష్ట్రంలో ఆర్ బీ శాఖలో జరుగుతున్న అభివృద్ధి పనుల తీరుతెన్నులపై ఆర్ బీ శాఖ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ ఎం. టీ కృష్ణబాబుతో కలిసి ఈ సమావేశంలో మంత్రి సమీక్షించారు.. రాష్ట్రంలో ఈ ఏడాది దాదాపు రూ. 2,500 కోట్లతో రహదారులను అభివృద్ధి చేస్తున్నామని, గత 10 ఏళ్లలో ఎప్పుడూ ఈ స్థాయిలో రహదారుల అభివృద్ధికి నిధులు కేటాయించిన పరిస్థితి లేదని మంత్రి వివరించారు.. రాష్ట్రంలో గత 5 ఏళ్ల పాలనలో మెజార్టీ రహదారులకు పట్టించుకోక అధ్వాన్నంగా మారిన క్రమంలో.. క్షేత్రస్థాయిలో రహదారుల పరిస్థితిపై ఒక అంచనాకు వచ్చేందుకు చీఫ్ ఇంజనీర్ స్థాయి అధికారులు ఆధ్వర్యంలో పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ఆయా రహదారులకు సంబంధించి, పూర్తిగా పాడైన/ధ్వంసమైన రహదారులను ప్రాధాన్యత క్రమంలో 3 గ్రూపులుగా ఎంపిక చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న రహదారుల అభివృద్ధి పనుల్లో... గతంలో విదీతీ దిళిసీ కింద రద్దయిన 650 కి.మీ పనులకు అత్యంత ప్రాధాన్యత కల్పించి అభివృద్ధి చేయాల్సిన ఆవశ్యకతను మంత్రి నొక్కిచెప్పారు.. ప్రజలు, వాహనదారులు ఎక్కువగా వినియోగించే రహదారుల మరమ్మతులు, అభివృద్ధికి అధిక ప్రాధాన్యత కల్పించడం ద్వారా ప్రజల్లో ప్రభుత్వంపై సానుకూల ప్రభావం పడుతుందన్నారు.. రాష్ట్రంలో రహదారులపై ముఖ్యమంత్రి ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్న క్రమంలో క్షేత్రస్థాయిలో అధికారులు సైతం మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు.. ప్రస్తుతం వర్షాకాలం పూర్తవుతున్న క్రమంలో రహదారులు అభివృద్ధి పనులు వేగవంతం చేయాల్సిన అవసరాన్ని తెలియజేశారు..గత ప్రభుత్వంరహదారులను నిర్వీర్యం చేసిన క్రమంలో.. మళ్లీ పూర్తి స్థాయిలో విదీతీ పనులను పట్టాలెక్కించేందుకు త్వరలో ఆయా కాంట్రాక్టర్ లతో సమావేశం ఏర్పాటు చేసి, పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఇప్పటికే చేసిన రహదారుల పనులకు సంబంధించి కాంట్రాక్టర్లకు త్వరితగతిన బిల్లులు చెల్లింపులు చేపట్టడం ద్వారా.. రాబోయే రోజుల్లో వారు మిగిలిన పెండింగ్ పనులను చేపట్టడానికి ఆసక్తి చూపే అవకాశం ఉంటుందని తెలిపారు.



ఆర్ బిశాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

## డిసెంబర్‌లో మూడు రోజుల దర్శనాల కోటాకు బ్రేక్!

### - ఆన్‌లైన్ విధానంపై ముందుగానే అప్రమత్తమైన టిటిడి

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** పవిత్రమైన ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశి ఘడియలు రానున్న డిసెంబర్ 31వతేదీ రావడంతో ఆనెలలో ఆన్‌లైన్ దర్శనాల కోటా మూడు రోజులు విడుదలను టిటిడి నిలుపుదల చేసింది. డిసెంబర్ 31 వైకుంఠ ఏకాదశి కావడంతో ముందుగానే రెండురోజుల డిసెంబర్ 29,30 తేదీలకు సంబంధించిన ఆన్‌లైన్‌లో ఆర్జిత సేవలు, ప్రత్యేక ప్రవేశ దర్శనాలు, వర్చు వల్ దర్శన టిక్కెట్ల విడుదలను రద్దుచేసింది. తిరిగి ఆ తేదీల్లో దర్శన టిక్కెట్లు విడుదలను వెల్లడిస్తామని టిటిడి తెలిపింది. సాధారణంగా ప్రతినెలా 18వతేదీగానీ, 19వతేదీగానీ 90 రోజులకు ముందుగానే (మూడునెలల దర్శనాలు) అన్ని రకాల దర్శనాలకు సంబంధించి ఆన్‌లైన్ లో కోటాను టిటిడి ఐటి విభాగం విడుదల చేస్తుంది. ఈ టిక్కెట్లు లక్కీడిప్‌లో కొన్నిటిని, మిగిలినవి ముందు వచ్చిన వారికి ముందు అన్నట్లు కేటాయిస్తారు. అయితే డిసెంబర్ 16వతేదీ నుండి ధనుర్మాసం ప్రారంభంకా నుండటం, ఆ మాసం లో ఏకాదశికి వైకుంఠ ద్వారాలు తెరచి శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనం కల్పించడం సంప్రదాయం. ఇందుకు సంబంధించి ఆన్‌లైన్‌లో కోటా కూడా ముందుగానే విడుదల చేస్తుంది. అయితే గతంలో జరిగిన తప్పిదాలను దృష్టిలో ఉంచుకుని ఈ సారి ఆ కోటాను పూర్తిగా నిలుపుదలచేసింది. రోజుకు 15వేల వరకు ఎస్ఇడి దర్శనాలు విడుదల ఉంటుంది. దీన్ని ఆఫ్‌లైన్‌లో సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లుగా మార్పు చేస్తారా?లేక మరే ఇతరత్రా కారణాలతో ఈ దర్శనాలను ఆన్‌లైన్‌లో నిలుపుదలచేశారా అనేది స్పష్టత లేదు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
NIT No.69-72/EE/R&B/VZM/2025-26, తేది: 06.10.2025
విజయనగరం జిల్లాలో (ఆర్ & బి) డివిజను పరిధిలో నాలుగు (4) పనులు కొరకు టెండర్లు పిలువబడినవి. మొత్తం పనుల విలువ : రూ. 20.00 లక్షలు. టెండర్ల స్వీకరణ కొరకు ఆఖరు తేది: 27.10.2025, సా.4.00గం. వరకు. తదుపరి వివరాలను ఇ-మార్కెట్ ప్లేస్ www.apeprocurement.gov.in నందు చూడవచ్చును.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు (ఆర్ & బి), విజయనగరం.
DIPR.NO.17736/CL/ADVT/1/1/2022-23 తేది: 09.10.2025

వార్త

మన జీవితానికి ఒక ఉద్దేశ్యం, ఒక లక్ష్యం ఉంటేగాని అది జీవితం అనిపించుకోదు.

-రాఛెల్

# చిత్తశుద్ధి లేని చట్టాలెందుకు?

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు చట్టాల మీద చట్టాలు చేస్తున్నా, కఠిన శిక్షలు తప్పవని ప్రకటనలతో హెచ్చరిస్తున్నా అవేమీ ఆశించిన ఫలితాలు సాధించలేకపోతున్నాయి. ఆటపాటలతో, చదువుసంధ్యలతో ఆనందంగా గడపాల్సిన లక్షలాది మంది బాలల జీవితాలు కళ్లముందే బుగ్గిపాలవుతున్నాయి. పాలకుల మాటలు నీటిమూటలవుతున్నాయి. పాత చట్టాలకు మరింత పదును పెట్టి పకడ్బందీగా సరికొత్త చట్టాలు తీసుకొచ్చామని నేతలు చెప్పుకుంటున్నా శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు ఏదోఒకమార్గంలో ఈ వ్యవస్థ కొనసాగుతూనే ఉన్నది. అన్నింటి కంటే ముఖ్యంగా ఏళ్లతరబడి మగ్గుతున్న బాలకార్మికులను ఆ కూపం నుంచి బయటకు తీసుకువచ్చినా వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలమవుతున్నాయి. క్షేత్రస్థాయిలో జరుగుతున్న వాస్తవ విషయాలను పరిగణనలోకి తీసుకొని నిర్దిష్ట చర్యలవైపు అడుగులు వేయలేకపోతున్నారు. ఇది అధికారులందరికి తెలిసిన సత్యమైనా ప్రభుత్వాన్ని నమ్మించేందుకు కాగితాల మీద ఏదో రాసుకొని కాలం గడుపుతున్నారు. అందుకే చట్టాలు, శిక్షలు కాగితాలకే పరిమితం కావడంతో బాలకార్మిక వ్యవస్థ నిరాటంకంగా కొనసాగుతున్నది. స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ మొదలు నేటి ప్రధాని నరేంద్ర మోడీ వరకు అటు రాష్ట్రపతులందరూ బాలలపట్ల అత్యంత ప్రేమాదరణలు చూపినవారే. ఈ బాలలే భావిభారత పౌరులని, వారి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆశించినవారే. ఆ దిశలో ఎన్నో కార్యక్రమాలు, మరెన్నో పథకాలు ప్రవేశపెట్టి ప్రోత్సహించినవారే. అంతెందుకు రాజ్యాంగంలోని ఇరవైనాలుగోవ అధికరణ బాలకార్మిక వ్యవస్థను సమూలంగా వ్యతిరేకిస్తున్నది. పద్నాలుగు సంవత్సరాల లోపు వయసు గల పిల్లలను, వ్యక్తులుకానీ, సంస్థలు కానీ పనిలో పెట్టుకోకూడదని నిర్దేశిస్తున్నది. రాజ్యాంగంలోని 39(ఇ) అధికరణ కూడా అదే విషయాన్ని స్పష్టంగా పేర్కొంటున్నది. లేత వయసులో ఉన్న పిల్లలను వారి వయసుకు మించిన పనిలో పెట్టకూడదని రాజ్యాంగ నిబంధనలు ఘోషిస్తున్నాయి. తల్లిదండ్రులు కూడా తమ ఆర్థిక అవసరాల నిమిత్తం పిల్లలకు వయసుకు మించిన భారం అప్పగించకూడదని రాజ్యాంగం స్పష్టం చేస్తున్నది. రాజ్యాంగ నిర్దేశాలు, చట్టాలున్నా అంతగా ఫలితం లేకపోవడంతో బాలకార్మిక వ్యవస్థలో మార్పులు రాకపోగా మరింత పెరుగుతుండడంతో 1986లో పదమూడు వృత్తులకు సంబంధించి యాభైఏడు రకాల పనులను పిల్లలతో చేయించకూడదని మరొక చట్టాన్ని తీసుకువచ్చారు. ఈ చట్టాలకు విరుద్ధంగా బాలకార్మికులను పనిలో నియమించుకునేవారిని కఠినంగా శిక్షిస్తామని హెచ్చరికలు జారీ చేశారు. అయినా ఆశించిన ఫలితాలు చేకూరలేదు. 1994లో ఈ విషయంలో ఆందోళన చెందిన కేంద్ర ప్రభుత్వం ముఖ్యంగా అప్పటి ప్రధాని పటిష్టమైన చర్యలకు ఆదేశించారు. రెండువేల నాటికి బాలకార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలిస్తామని ప్రకటించారు. అది కూడా కాగితాలకే పరిమితమైంది. రోజురోజుకు పెరిగిపోతున్న బాలకార్మిక సంఖ్యను, పరిస్థితులను చూసి ఆందోళన చెందిన దేశ అత్యున్నత న్యాయస్థానం కేంద్రప్రభుత్వాన్ని హెచ్చరించింది. దీంతో ఉన్న చట్టాలతో బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడం సాధ్యం కాదని, భావించిన కేంద్ర ప్రభుత్వం ఆ యేడాది అక్టోబరు పదిన కొత్త చట్టానికి శ్రీకారం చుట్టింది. దేశవ్యాప్తంగా ఇళ్లలో పనిచేస్తున్న లక్షలాది మంది బాలకార్మికుల భవిష్యత్‌కు భరోసా కల్పించి, వారికి అక్షరాలునేర్పించి చైతన్యవంతులను చేయాలనే దిశలో నడుం బిగించింది. పెద్దఎత్తునే హడావుడి చేశారు. ముఖ్యంగా బాలకార్మికులను నిబంధనలకు విరుద్ధంగా నియమించుకునేవారిపై క్రిమినల్ కేసులు పెట్టి జైలుశిక్ష విధించేలా చర్యలు తీసుకోనున్నట్లు ప్రకటించారు. ఇళ్లలో హోటళ్లు, రెస్టారెంట్లలో పనిచేస్తున్న బాలకార్మికులను బయటకు తీసుకువచ్చి వారికి విముక్తి కల్పిస్తున్నట్లు ప్రకటనలు చేశారు. అంతవరకు బాగానే ఉంది. కానీ వారికి ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయడంలో విఫలమయ్యారు. దీంతో ఆ పిల్లలు తిరిగి పాతబాటే మేలని భావించిఆవైపే మొగ్గుచూపారు. తల్లిదండ్రుల్లో కూడా ప్రభుత్వం కల్పించే పునరావాస కార్యక్రమాల మీద నమ్మకం కలగలేదు. ఇటు చదువు రాక, అటు పనిరాక, రెంటికి చెడ్డరేవడిలాతయారై మరో మార్గంలో ప్రయాణిస్తారనే భయాందోళనలకు గురయ్యారు. దీంతో వారు కూడా పాతమార్గంవైపే మొగ్గు చూపారు. దీనికితోడు కరోనా రక్కసి సృష్టించిన బీభత్సంతో లక్షలాది మంది బాలకార్మికులు పాతబాటవైపే నడవడం ప్రారంభించారు. లేతవయసులో చదువు సంధ్యలతో ఆడుతూ పాడుతూ కళ్లముందు ఉండాల్సిన పిల్లలు ఎక్కడో కన్పించని ప్రాంతాలకు పనికోసం పంపుతున్న ఆ తల్లిదండ్రులు ఎంతటి మానసిక క్షోభకు గురవుతుంటారో ఒక్కసారి మనస్సుపెట్టి ఆలోచించాలి. ఏ తల్లిదండ్రులు తమ పిల్లలను మనస్ఫూర్తిగా అలాంటి పనులకు ఆ వయసులో పంపరనేది వాస్తవం. అయినా పేగు తెంచుకొని పుట్టిన కన్నబిడ్డను కేవలం డబ్బుకోసమే పరాయిపంచకు పంపడానికి కారణం వారి ఆర్థిక పరిస్థితేనన్నది నగ్నసత్యం. ఆ పిల్లలు చేయలేని, చేయరాని పనులెన్నో చేస్తూ మరెన్నో బాధలు అనుభవిస్తున్నారన్న విషయం ఆ తల్లిదండ్రులకు తెలియంది కాదు. అటు తల్లిదండ్రులకు, ఇటు తమకు ఇష్టంలేని ఆవ్యవస్థలోకి పిల్లలు బలవంతంగా ప్రవేశిస్తున్నారు. అందుకు కేవలం ఆ కుటుంబాన్ని పట్టిపీడిస్తున్న దరిద్రమే ఏకైక కారణం. ఆ కోణంలో ఆలోచిస్తే కొంతవరకైనా సమస్యకు పరిష్కారం దొరుకుతుంది.

మనల్ని గాయపరిచినవారితో మనల్ని పోల్చుకోకపోవడమే సరైన ప్రతీకారం.



జేన్ పోర్టర్

మహనీయుడు మరణాసన్నదశలో మామూలు మాటలు మాట్లాడినా అవి దైవ వాక్యాలుగానే పరిణమిస్తాయి.



స్వీడెన్ బర్గ్

# చరిత్రతో ప్రయోగాలు చేయొద్దు!

**ఆర్.యస్.యస్ భారతీయ నాగరికత ప్రతిబింబిస్తున్న తత్వశాస్త్రానికి కస్టోడియన్ అని బిజెపి నాయకులన్నా, జాతిపిత గాంధీ ఆధునిక వైతాళికుడు జవహర్‌లాల్ నెహ్రూ వల్లనే దేశానికి స్వాతంత్య్రం తెచ్చామని కాంగ్రెసు చెప్పుకున్నా, చిదంబరం, శశిథరూర్ లాంటి నాయకులురాజకీయ లబ్ధిపొందాలనే తాపత్రం తమమాటల్లో అర్థనిజాలు వక్కాణించినా, ఆర్‌యస్‌యస్, వాజ్‌పాయ్ ప్రతిభాపాటవాలను బిజెపి నాయకులు ఇప్పుడు తెరమీదకుతెచ్చినా భారత ప్రజలకు ఇప్పుడు ఒరిగేదేమీ లేదు. కలిసికట్టుగా ఆనాడు పోరాడబట్టే స్వాతంత్య్రం ఈ దేశానికి వచ్చింది. ఇప్పుడున్న రాజకీయ నాయకులలో కొందరు అప్పుడు పుట్టలేదు కూడా! అందుకే ఆ ఫలాలను అందుకుంటూ, చెట్టుకాయలను అమ్ముకునే ప్రయత్నం ఈనాటి నాయకులు చేయడం న్యాయం కాదు. ఇప్పుడిప్పుడే మనదేశం అన్నివిధాలా ముందంజ వేస్తున్నది. దయచేసి వెనకకులాగే ప్రయత్నాలు చేయడం భావ్యం కాదు.**



రావులపాటి సీతారాం రావు

కాలగమనాన్ని ఎవరూ ఆపలేరు! చరిత్రను ఎవరూ తిరిగిరాయలేరు. కొందరి ప్రయత్నం చరిత్రను మార్చాలనే సంకల్పం, అందుకు తగ్గ ఏర్పాట్లు ఈ మధ్యకాలంలో విజ్ఞులు గమనిస్తూనే ఉన్నారు. ఎందుకు ఈ ప్రయత్నాలు జరుగుతున్నాయంటే జవాబు ఒక్కటే కళ్లముందు కదలాడుతున్నది. ప్రస్తుత పరిస్థితులను తమకు అనుకూలంగా మల్చుకోవాలనే ఆరాటం వల్ల కొందరు చరిత్రను తిరగతోడుతున్నారు. అర్ధ సత్యాలను అనుకూలంగా విశ్లేషిస్తున్నారు. ఒక చిన్న ఆధారంతో మూలాలనే సమూలంగా పెళ్లగించాలనే ప్రయత్నంలో పడ్డారు. ఒక్కమాటలో చెప్పాలంటే చరిత్రతో రాజకీయాలు చేస్తున్నారు. రెండు, మూడు వార్తా కథనాలు ఈ మధ్య కావాలనో, మరెందుకనో బహుళ ప్రచారంలో ఉన్నాయి. వీటి ప్రస్తావన కేవలం ఈ కథనాల ఆధారంతో పార్టీలు పబ్బం గడుపుకుందామనే ఆలోచనను బహిర్గతం చేసేందుకే! అయితే ఒక కథనం ఈ నాటి యువతకు మార్గదర్శకంగా నిలిచే కథనం. ఒక విధంగా చరిత్ర సంగతి వదిలేస్తే, ఆ కథనం జాతిని మరొక్కసారి మేల్కొలిపి, సరైన మార్గంలో పెట్టేదే! ఈ కథనంలో రాజకీయ ప్రమేయం పసిగట్టడానికి ఆధారాలు లేవు. కానీ ఈ మంచి వార్తను కూడా రాజకీయ నాయకులు తమపార్టీలకు అనుకూలంగా మార్చుకోవడానికి ప్రయత్నిస్తారని హెచ్చరించేందుకే! నవజీవన్ ప్రెస్ ప్రచురించిన 'ది స్టోరీ ఆఫ్ మై ఎక్స్‌పరిమెంట్స్ విత్ ట్రూత్' ఇప్పటివరకు అరవై ఒక్క లక్షల కాపీలు 17 భాషలలో అమ్ముడుపోయింది. అంతకంటే బహుశా ఎక్కువకాపీలే ప్రజలు తెచ్చుకొని చదివి ఉండవచ్చు. ఈ వంద సంవత్సరాలలో ఆ పుస్తకం 'బెస్ట్ సెల్లర్'గా పేరు తెచ్చుకుంది. జాతిపిత మహాత్మాగాంధీ రాసిన రచన అప్పట్లో పీరియాడికల్‌గా నవజీవన్ ట్రస్ట్ నుంచి నవంబరు 1925లో మొదలైన విషయం చాలా మందికి తెలియకపోవచ్చు కానీ, 'గాంధీ' గొప్పతనం దాదాపు జాతి, జాతిపితను మరిచిపోయిన తరుణంలో రిచర్డ్ అటెన్‌బరో సినిమా 'గాంధీ'ని మరొక్కసారి మహత్తరంగా జ్ఞప్తికి తెచ్చింది. 'లగేరహో మున్నాభాయి' హిందీ సినిమాతో మహాత్మా ముఖ్యంగా యువతకు దగ్గరయ్యారు. ఆసక్తిపరంగా ఇప్పుడు ఈ పుస్తకం కథ బయటకువచ్చింది. అయితే ఇంతవరకూ ఏ రాజకీయ పార్టీలూ గాంధీ మహాత్ముడిని తమ రాజకీయ పార్టీలో ఉత్పన్నమవుతున్న ఏ సమస్యతో ముడిపెట్టకపోవడం చాలా మంది పాతకాలం వారికి ఊరట కలిగిస్తున్నది. ఈ మధ్యన కాంగ్రెసులో సీనియర్ నాయకుడిగా ఎంతో అనుభవం గడించిన పి. చిదంబరం ఒక టి.వి ఇంటర్వ్యూలో చెప్పిన అంశం సెన్సేషనల్‌గా మారింది. కావాలనే ఆ ప్రస్తావన తెచ్చారో ఏమో కానీ ఇప్పుడున్న పరిస్థితులలో కాంగ్రెసు పార్టీకి మరో సమస్యను ఆయన ఇంటర్వ్యూ తెచ్చిపెట్టింది. 'ముంబాయిలో 26/11 ఉగ్రవాద దాడుల తర్వాత మన్మోహన్ గవర్నమెంట్ పాకిస్థాన్ ప్రభుత్వానికి ధీటుగా ప్రతిదాడులతో జవాబు ఇవ్వడానికి సిద్ధమైనా, ఆగిపోయింది. బహుశా అమెరికా ఒత్తిడి వల్ల కావచ్చు' అని ఆ ఇంటర్వ్యూలో ఇచ్చిన అంశం సారాంశం. ఇన్నేళ్ల తర్వాత చిదంబరం ఎందుకు



ఈ రహస్య సమాచారాన్ని అందివ్వాలని ఆశించారో తెలియదు. కానీ ఈ మాటలు మాత్రం కాంగ్రెస్ పార్టీని మరింత బలహీనపర్చడానికి కారణంగా మారాయి. టారిఫ్‌లతో తన విదేశాంగ విధానంతో భారత్‌ను ట్రంప్ తక్కువ చూపు చూస్తూ, ప్రధానికీ, బిజెపి నాయకత్వం వహిస్తున్న ఎన్‌డిఏ ప్రభుత్వానికి ఇబ్బంది కలిగిస్తున్న ఈ తరుణంలో ఎందుకు ఎన్నో పదవులు అనుభవించి కాంగ్రెసులో ప్రముఖ స్థానాన్ని పొందిన తమిళనాడు చిదంబరం కావాలనే ఈ నిప్పురవ్వ వదిలాడా, లేక యాదృచ్ఛికంగా ఈ సంగతి బయటపడిందా అన్న సంగతి అటుంచితే, బిజెపి పని మాత్రం గారెలబుట్టలో పడ్డట్లయింది. ఉగ్రవాదులు కాశ్మీర్‌లో చేసిన పహల్గాం దాడి తర్వాత భారత్, ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్థాన్‌ను భయంకరంగా నిర్వీర్యులను చేసింది. ప్రపంచ దేశాలు భారత్ ఆయుధ సంపత్తితో పాటు దాడి నైపుణ్యాన్ని గుర్తించాయి. కాంగ్రెసు పార్టీతోసహా అన్ని పక్షాలూ ఆర్మీ దాడిని శ్లాఘించక తప్పలేదు. ఇటువంటి తరుణంలో దిక్కుతోచక ట్రంప్ అదే పనిగా తానే పాకిస్థాన్, భారత్‌ల మధ్య ఘర్షణలు ఆపానని, ప్రచారం చేసుకున్నా, ప్రపంచ దేశాలు నమ్మలేదు. అనేక రకాల ఆర్థిక, దౌత్యపరమైన ఇబ్బందులు అమెరికా దేశం సృష్టించాలని ప్రయత్నించినా భారత్ పైచేయే అందరికీ కనపడింది. ఇలాంటి పరిస్థితులలో చిదంబరం బయటపెట్టిన రహస్యం లాంటి ఆ మాట (ఎంతవరకు నిజమో కాని) ఒక్కసారి కాంగ్రెసు పార్టీని పాతాళంలోకి తోసేసింది. అంతకు మునుపుకొందరు కాంగ్రెస్ నాయకులు కూడా ఇలాంటి మాటలతో ప్రతిపక్షమైన కాంగ్రెసును బలహీనపర్చారు. బిజెపి నాయకులు కాంగ్రెస్ నిష్క్రియా పర్వాన్ని మాత్రమే ఎత్తిచూపుతున్నారు కానీ, చిదంబరం ఆ విధంగా ఈ తరుణంలో మాట్లాడటం భావ్యం కాదని మాటవరుసకైనా అనటం లేదు. అలా అనాల్సిన అవసరం లేదు. ఎందుకంటే వారికి అనుకూలమైన పరిణామాలను ఎందుకు వదులుకుంటారు. చిదంబరం ప్రకటనకు విరుగుడుగా కాంగ్రెసు అధ్యక్షుడు ఖర్గే దేశమంతా స్వాతంత్య్రం తెచ్చుకోటానికి బ్రిటిష్ వారితో పోరాడుతుంటే ఆర్.ఎస్.ఎస్ బ్రిటిష్ ప్రభుత్వానికే సహకరించిందని మళ్లీ పాత పాటనే తెరమీదకి తెచ్చారు. గాంధీ పుస్తకాన్నిగురించి అనుకోకుండా వచ్చిన కథనం ఆధారంగా గాడ్సే ఉదంతం కాంగ్రెస్ అనుకూలురు తెరమీదికి తెచ్చినా ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదు. ఇలాంటి వ్యర్థ ప్రయత్నాలతో ఇప్పుడిప్పుడే అగ్రస్థానం వహిస్తూ ఆర్థికపరంగా ఆర్మీపరంగా, అభివృద్ధిపరంగా ముందుకు దూసుకొని వెళ్తున్న మన దేశ ప్రతిభను రాజకీయాలతో దిగజారుస్తున్నందుకేఆశ్చర్యపడాలి. ఆర్‌యస్.యస్ భారతీయ నాగరికత ప్రతిబింబిస్తున్న తత్వశాస్త్రానికి కస్టోడియన్ అని బిజెపి నాయకులన్నా, జాతిపిత గాంధీ ఆధునిక వైతాళికుడు జవహర్‌లాల్ నెహ్రూ వల్లనే దేశానికి స్వాతంత్య్రం తెచ్చామని కాంగ్రెసు చెప్పుకున్నా, చిదంబరం, శశిథరూర్ లాంటి నాయకులురాజకీయ లబ్ధిపొందాలనే తాపత్రం తమమాటల్లో అర్థనిజాలు వక్కాణించినా, ఆర్‌యస్‌యస్, వాజ్‌పాయ్ ప్రతిభాపాటవాలను బిజెపి నాయకులు ఇప్పుడు తెరమీదకుతెచ్చినా భారత ప్రజలకు ఇప్పుడు ఒరిగేదేమీ లేదు. కలిసికట్టుగా ఆనాడు పోరాడబట్టే స్వాతంత్య్రం ఈ దేశానికి వచ్చింది. ఇప్పుడున్న రాజకీయ నాయకులలో కొందరు అప్పుడు పుట్టలేదుకూడా! అందుకే ఆ ఫలాలను అందుకుంటూ, చెట్టుకాయలను అమ్ముకునే ప్రయత్నం ఈనాటి నాయకులు చేయడం న్యాయం కాదు. ఇప్పుడిప్పుడే మనదేశం అన్నివిధాలా ముందంజ వేస్తున్నది. దయచేసి వెనకకు లాగే ప్రయత్నాలు చేయడం భావ్యం కాదు. ●

# 'కడుపుకోత'లు తెలంగాణలోనే ఎక్కువ!

డాక్టర్ మధుసూదన్ రెడ్డి బుర్ర

గర్భం దాల్చడం ఓ మధుర అనుభూతి. మాతృత్వం ఓ దేవుడిచ్చిన వరం. సహజ ప్రసవం ఓ అద్భుత అదృష్టం. సహజ ప్రసవంతో మాతాశిశు ఆరోగ్యాలు పదిలంగా ఉంటాయి. అన్నీ తెలిసిన నడవంత్రపు నరులు తీరొక్క ఆలోచన చేస్తున్నారు. పిల్లల్ని కనడం భూమిని మోసినంత భారం అవుతున్నది. పిల్లల పెంపకంలో బాధ్యతలు బాధలతో కూడినవే అంటూ విపరీత ఆలోచనలు చేస్తున్నాం. కుటుంబ నియంత్రణ బహుళ ప్రచార దీవెనలతో వన్ ఆర్ నన్ నినాదాన్ని నిజం చేస్తున్నాం. సహజ ప్రసవంలో ప్రసవ వేదన పడలేమంటూ, మంచి ముహూర్తాలు చూసి ఆయా సమయాలకు ఆపరేషన్ ద్వారా అవాంఛనీయ కృత్రిమ ప్రసవాలకు మొగ్గు చూపుతున్నాం. సుముహూర్తాలను చూసుకొని కడుపు కోతలు, అధిక బిల్లుల వసూలుకు ప్రైవేట్ ఆసుపత్రులు పాటిస్తున్న అనైతిక ఆచారాలు, పూర్తి అవగాహన లేకపోవడం లాంటి పలు కారణాలతో క్రమంగా సహజ ప్రసవాలు తగ్గుతూ సిజేరియన్ ఆపరేషన్లు పలు రెట్లు పెరుగుతున్నాయి. ఆధునిక ప్రసవాల్లో సహజ ప్రసవాలు అరుదైపోతున్నాయి. మాతాశిశు ఆరోగ్యాలను గాలికి వదిలేస్తున్నాం. ప్రపంచ స్థాయిలో నేడు సిజేరియన్ ప్రసవాలు 21 శాతం జరుగుతుండగా, ఇవి 2030నాటికి 28 శాతానికి పెరగవచ్చని కూడా అంచనా వేస్తున్నారు. భారత్‌లో 2016లో 17.2 శాతం ప్రసవాలు సిజేరియన్ ఆపరేషన్ ద్వారా జరుగగా, 2021లో అది 21.5 శాతానికి పెరగడం గమనించారు. 2021లో ప్రైవేట్ ఆసుపత్రి ప్రసవాల్లో ఏకంగా 47.4 శాతం ప్రసవాలు,



ప్రభుత్వ ఆసుపత్రుల్లో 14 శాతం ప్రసవాలు సిజేరియన్ ఆపరేషన్ల ద్వారా జరిగినట్లు లాంసెట్ దేశవ్యాప్త విస్తృత అధ్యయనాల ద్వారా తెలుస్తున్నది. ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనల ప్రకారం కేవలం 15శాతం కన్న తక్కువగా కావలసిన సిజేరియన్ ప్రసవాలు నేడు భారతదేశవ్యాప్తంగాపలు రాష్ట్రాల్లో అత్యధిక శాతం నమోదు కావడం విచారకరం. దేశంలో సిజేరియన్ ప్రసవాలు అత్యధికంగా తెలంగాణ రాష్ట్రంలో 60.7 శాతం వరకు జరుగుతున్నాయని, అతి తక్కువ సిజేరియన్ ప్రసవాలు నాగాలాండ్‌లో 5.2 శాతం మాత్రమే జరుగుతున్నాయి. దక్షిణాది రాష్ట్రాల్లో అధికంగా తమిళనాడులో 44.9 శాతం, ఆంధ్రప్రదేశ్‌లో 42.4 శాతంగా సిజేరియన్ ప్రసవాలు నమోదు అయ్యాయి. ఉత్తరాది రాష్ట్రాల్లో మేఘాలయాలో 8.2 శాతం, బీహార్‌లో 9.7 శాతం మాత్రమే సిజేరియన్ ప్రసవాలు జరుగుతున్నాయి. పేదలతో పోల్చితే ధనిక వర్గాల్లో ఐదు రెట్లు అధికంగా సిజేరియన్ ప్రసవాలు జరుగుతున్నట్లు స్పష్టం అవుతున్నది. సహజ ప్రసావాలకు వైద్యులు, వైద్య సిబ్బంది ఎక్కువ సమయం, శ్రమ కేటాయించాల్సి వస్తున్నది. సిజేరియన్ ఆపరేషన్ ప్రసవాలు కేవలం గంటలో పూర్తి కావడంతో వైద్యులకు, ప్రసవించిన తల్లులకు శ్రమ తగ్గుతోంది. ప్రసవ సమయంలో మాతాశిశు ఆరోగ్యానికి ప్రమాదం కావచ్చని భావించినపుడు మాత్రమే సిజేరియన్ ప్రసవాలను ఆశ్రయించాలి. సహజ ప్రకృతి ప్రసవాలకు అవకాశం ఉన్నప్పటికీ సిజేరియన్ ప్రసవాలను ఆశ్రయించడం తల్లి బిడ్డలకుఆరోగ్యకరం కాదు. సహజ ప్రసవాలతో శిశువులపై మాతృత్వ అనుభూతులు తియ్యగా ఉంటుంది. ప్రకృతి నియామకాలకు విరుద్ధంగా వేసే ప్రతి అడుగు అనర్థానికి దారి తీస్తుందని గమనించి సహజ ప్రసవాలకు పట్టం కడదాం. ●

# ప్రజావాక్కు



## గ్రామీణ ప్రాంత రోడ్లను బాగు చేయాలి

ఇటీవలి కురిసిన భారీ వర్షాలకు గ్రామీణ ప్రాంత రోడ్లు ప్రమాదకరంగా మారాయి. చాలా గ్రామాలలో పొలాల నుండి భారీగా కురిసిన వర్షపు నీరు రోడ్ల పై నుండి ప్రవహించి రోడ్లు కోతకు గురైయ్యాయి. ఈ పరిస్థితుల్లో గ్రామీణ రోడ్లు గుంతలమయంగా మారి, కంకరతేలి ప్రమాదాలు జరిగే విధంగా తయారయ్యాయి. అదే విధంగా రోడ్ల వెంట కంపచెట్లు పెరిగి వాహనదారులు గాయపడే విధంగా ఉంటున్నాయి. వెంటనే సంబంధిత అధికారులు గ్రామీణ ప్రాంతాలలో ప్రమాదకరంగా దెబ్బతిన్న రోడ్లను పరిశీలించి తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టాలి. కనీసం గుంతలలో మట్టినైనా నింపివాహన దారులు ప్రమాదాలకు గురికాకుండా తగు చర్యలు తీసుకోవాలి.

- తోట యోగేందర్, మిర్యాలగూడ, నల్గొండ జిల్లా

## ఉద్యోగాల కోత

ఇప్పటి వరకు ఇంజనీరింగ్ విద్య చదివిన వారందరూ అధిక జీతాలకు ఆశపడి సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలకు ఎగబడి దేశ విదేశాలలో ఉద్యోగాలు సంపాదించుకున్నారు. ఇంకా ఎంతో మంది ఎదురు చూస్తున్నారు. ఏటా లక్షల మంది దేశవ్యాప్తంగా ఇంజనీర్లు పుట్టుకువస్తున్నారు. వీరందరికి ఉద్యోగాలు దొరకక బ్యాంకులలోనూ, ఇతర ప్రభుత్వ ప్రయివేటు సంస్థలలోను చిన్నదో పెద్దదో ఎంతో కొంత జీతానికి పని చేస్తున్నారు. పెద్ద పెద్ద సాఫ్ట్‌వేర్ కంపెనీల ఈమధ్యతమ సీనియర్ ఉద్యోగులను వేలసంఖ్యలో తొలగిస్తున్నారు. తక్కువజీతంలో కొత్తవారిని తీసుకుంటున్నారు. చాలా మంది ఇళ్ళు, బళ్ళు కొని బ్యాంకులకు ఇన్‌స్టాల్‌మెంట్లు కడుతున్నారు. వీరి ఆర్థిక భవిష్యత్తు అంధకారమవుతున్నది.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## ఎన్నికలలో విద్యార్హతలు నిర్ణయించాలి

త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో నేరస్తులుగా జైలుశిక్షఅనుభవించిన వారిని, హత్యలు, కొన్నిపోలీస్ కేసులు ఉన్న వారిని నేరస్తులుగా శిక్ష పడిన వారిని, ఎన్నికలలో పోటీ చేసే అర్హతను కట్టడి చేయాలి. ఎన్నికలలో పోటీ చేయకుండా తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ అనర్హులుగా ప్రకటించాలి. స్థానిక ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులకు విద్యా అర్హతలు నిర్ణయించాలి.

- ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

## దగ్గు మందు నిషేధం

ఇటీవలి కాలంలో ప్రభుత్వాలు కొన్ని దగ్గు మందులపై నిషేధం విధించడం ప్రజారోగ్య పరిరక్షణలో ఒకముఖ్యమైన నిర్ణయంగా చెప్పుకోవచ్చు. మార్కెట్‌లో లభించే కొన్ని సిరపులు, మందుల్లో ప్రమాదకరమైన రసాయనాలు ఉండటం, వాటి వాడకం చిన్నారులలో, యువతలో వ్యసనానికి దారి తీస్తుండటం గమనార్హం. ముఖ్యంగా కోడైన్ వంటి పదార్థాలు కలిగిన దగ్గు సిరపులు మత్తు పదార్థాలుగా మారి ఆరోగ్యానికి హానికరమవుతున్నాయి. ఈ పరిస్థితిని అరికట్టడానికి కేంద్ర ఔషధ నియంత్రణ సంస్థ కొన్ని బ్రాండ్లను నిషేధించడం సముచితం. దీని ద్వారా ప్రజల్లో అవగాహన పెరిగి, వైద్యుల సలహా లేకుండా మందులు వాడే అలవాటు తగ్గుతుంది. తల్లిదండ్రులు పిల్లలకు మందులు ఇచ్చేటప్పుడు వైద్యుని సూచన తప్పనిసరిగా తీసుకోవాలి. దగ్గు మందు నిషేధం అనేదికేవలం నియంత్రణచర్య మాత్రమే కాదు ఇది ఆరోగ్య భద్రతకు, సమాజం మేలుకు దారితీసే నిర్ణయం.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

## స.హ. చట్టం పకడ్బందీగా అమలు చేయాలి

సమాచార హక్కుచట్టం వారోత్సవాల్లో సమాచారహక్కు చట్టం ఎలా అమలులోకి వచ్చింది, చట్టంతో ప్రజలకు ఉపయోగపడే వివరాలను తెలుపాలి సమాచార హక్కు చట్టం కింద ఎవరైనా ప్రభుత్వ కార్యాలయాల సమాచారం, ఉద్యోగులవిధులు, బాధ్యతలు తదితర సమాచారాన్ని తెలుసుకోవచ్చు. దేశభద్రత, రహస్య ఇతర ఇబ్బందులు ఎదురయ్యే సమాచారం మినహా అన్ని ఇవ్వాలి. ప్రతిప్రభుత్వ కార్యాలయంలో పౌరసమాచార అధికారి, సహాయ పౌర సమాచార అధికారి వివరాలు ఉండాలి. ఎవరైనా సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న 30రోజుల్లో వారికి సమాధానం ఇవ్వాలి.

-కామిడి సతీష్ రెడ్డి, జయశంకర్, భూపాల్ పల్లి జిల్లా

## దాడి గర్హనీయమైంది

సుప్రీంకోర్ట్ ప్రధాన న్యాయమూర్తిపయిన జరిగిన దాడి గర్హనీయమయింది. కోర్ట్ సెంట్రల్ హాల్‌లో అందరూ చూస్తుండగా జరగడం ఒక కారణం రెండు అతని పదవికి అతని అభిప్రాయ స్వేచ్ఛకు భంగం కలిగే విధంగా సదరు న్యాయమూర్తి వ్యవహారం ఉంది. కజూరాహో విగ్రహం విషయంలో దాఖలు అయిన పిల్ విషయంలో సదరు ప్రధాన న్యాయమూర్తి వ్యక్తీకరించిన అభిప్రాయంకు మీడియా అత్యంత ప్రాధాన్యత ప్రచారం కల్పించింది. మీడియా కొంత సంయమనం వహిస్తే బాగుండు.

-భారత అవినాష్, జనగామ

మన వి ఎడిట్ పేజీకి..


ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఒత్తిళ్లే మానసిక వైకల్యానికి మూలం

రామ కిష్టయ్య సంగన భట్ల

ప్రతీ ఏడాది అక్టోబర్ 10న ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం జరుపుకుంటున్నాం. నేటి ఔత్సాహిక యువతరంలో శారీరక సమస్యలతో పాటు మానసిక సమస్యలున్న వారి సంఖ్య పెరుగుతోంది. కొందరు వాటిని బయటకు చెప్పుకోలేక సతమవుతూ ఉంటారు. సమాజం వాటిని మరొక కోణంలోనే చూస్తున్న ఈ నేపథ్యంలో మానసిక అనారోగ్య సమస్యను సాధారణ అనారోగ్యంగా భావించాలని తెలిపేందుకే ఈ రోజు నిర్వహిస్తున్నారు. 1992లో వరల్డ్ ఫెడరేషన్ ఫర్ మెంటల్ హెల్త్ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. మనిషి పుట్టాక ఎలాంటి వైకల్యం లేకుండా ఉంటే అతడి జీవితం హ్యాపీగా సాగుతుంది. ఐతే చిన్న వైకల్యం ఉన్నా అది జీవితాంతం అతడిని పీడిస్తుంది. కొందరు పుట్టుకతో ఆరోగ్యకరంగా బాగానే ఉన్నప్పటికీ హఠాత్తుగా మానసిక రోగులుగా మారిపోతుంటారు. నిజానికి మనలో 40 శాతం పిచ్చివాళ్ళేననేది నిపుణుల అంచనా. అది మెడికల్ అనాలిసిస్ మాత్రమే. ఇంకా ఫ్రాంకుగా, నిఖార్సుగా చెప్పాలంటే పూర్తి నార్మల్‌గా వుండే వాళ్లు బహుశా ఏ రెండు శాతమో వుంటారు. మనచుట్టూ ఎంత అబ్ నార్మాలిటీ? ఎన్ని వింత పోకడలు? తిండి పిచ్చి, డబ్బు పిచ్చి, నగల పిచ్చి, పుస్తకాల పిచ్చి, పేరుపిచ్చి, సినిమాల పిచ్చి, గొప్పలు చెప్పడం, అప్పులు చేయడం ఆడంబరాలు పోవడం, షాపింగు, అతివాగుడు, మితిమీరిన కోపం వైద్య పరిభాషలో డిప్రెషన్, యాంగ్జయిటీ, యాంగ్జయిటీ న్యూరోసిస్, బైపోలార్ డిజార్డర్, సోషల్ యాంగ్జయిటీ డిజార్డర్, పానిక్ డిజార్డర్, అబ్సెసివ్ కంపల్సివ్ డిజార్డర్, పోస్ట్ ట్రమాటిక్ స్ట్రెస్ డిజార్డర్, ఫోబియా, మానియా స్కిజోఫ్రీనియా, డిల్యూషనల్ డిజార్డర్, స్లీప్ డిజార్డర్ ఇమ్నియా), ఇన్ఫీరియారిటీ కాంప్లెక్స్, సుపీరియారిటీ కాంప్లెక్స్ ఇల్యూషన్, అడిక్షన్ లాంటి మానసిక వైకల్యాలు అనేకం ఉన్నాయి. స్థూలంగా చెప్పాలంటే మానసిక ఉద్రేకాలను నిగ్రహించుకోలేకపోవడమే రుగ్మతను తెచ్చిపెడ్తుంది. ఏ లక్షణమైనా సరే అవధులు దాటినప్పుడు అది పిచ్చి చేష్ట అవుతుంది. హద్దుల్లో మనం వుండి, బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తున్నంతవరకు ఎవరూ మనని తప్పుపట్టరు. మానసిక వైకల్యం వచ్చిన వారిలో సగానికి పైగా 14 ఏళ్ల లోపు వయసు నుంచి ఈ సమస్య ప్రారంభమవుతుంది. మొత్తం 20 శాతం మంది బాలబాలికల్లో ఈ అవలక్షణం ఉన్నట్లు తేలింది. భయంకర సంఘటనలు, సామాజిక పరిస్థితుల కారణంగా మానసిక వైకల్యం చెందడం సర్వసాధారణమైన కారణంగా చెపుతారు. మానసిక సమస్యతో బాధపడే వారిని గుండె సంబంధిత సమస్యలు, మధుమేహం, గ్యాస్ట్రిక్ సమస్యలు కూడా వెంటాడుతాయి. మానసికంగా బలహీనంగా ఉన్నవారు పూర్తిగా ఆ సమస్యలో కూరుకుపోవడానికి కారణం సదరు వ్యక్తి కుటుంబ సభ్యులు కూడా కారణమవుతున్నారు. సమాజంలో మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న వారికి కొన్ని ప్రత్యేక లక్షణాలు ఉన్నాయి. సంఘానికి వ్యతిరేకంగా ప్రవర్తించడం, కొంతమంది వ్యక్తులు ప్రత్యేకించి కొన్నిసార్లు విపరీతమైన కోపాన్ని ప్రదర్శిస్తూ అరుస్తూ పిచ్చిగా ప్రవర్తిస్తుంటారు. వీరి ప్రవర్తన ఇతరులకు హాని కలిగించేదిగా ఉంటుంది. అమ్నోసియా ఇది కూడా సర్వసాధార



ణంగా కనబడేదే. వీరిలో కనిపించే లక్షణం మర్చిపోవడం. బ్రెయిన్ డ్యామేజ్ కారణంగా చెప్పినవి, జరిగినవి మర్చిపోతుంటారు. ఆస్పర్జెర్స్ సిండ్రోమ్ వీరిని కూపస్త మండూకాలని చెప్పవచ్చు. సమాజంలో ఎవ్వరితోనూ వీరికి సంబంధాలు ఉండవు. ఒంటరిగా ఉండేందుకు ఇష్టపడుతుంటారు. ఎవరితోనూ మాట్లాడేందుకు ఇష్టపడరు. ప్రత్యేకమైన వ్యక్తులుగా అగుపిస్తుంటారు. ఒత్తిడి అనేది చాలా పెద్దపదం. దీని కారణంగా చాలామంది ప్రాణాలు తీసుకున్న సంఘటనలున్నాయి. ఈ ఒత్తిడి సమస్య కారణంగా వారిపై వారికి నమ్మకం సన్నగిల్లుతుంది. సంతోషకరమైన పండుగలు ఇతరత్రా ఏవివచ్చినా వాటిని జరుపుకునేందుకు ఆసక్తిచూపరు. ప్రతిదాన్ని విమర్శిస్తూ తిట్టుకుంటూ ఉంటారు. నలుగురితో కలిసి తిరగడం వీరికి అస్సలు ఇష్టం ఉండదు. ఇలాంటి వారి మానసిక స్థితిని మామూలు స్థితికి తీసుకు రాకపోతే ఆత్మహత్యలకు పాల్పడేందుకు అవకాశం ఉంటుంది. ఒబెసివ్ కంపల్సివ్ డిజార్డర్ అంటే వీరు ఒకరకంగా మతిమరుపు టైపే. పెట్టిన చోట వస్తువు ఉందో లేదో అని పదేపదే చెక్ చేసుకుంటూ ఉంటారు. అలాగే ప్రతి చిన్నదానికి చేతులు కడుక్కోవడం, ఇంట్లో ఉన్న వస్తువులను లెక్కబెట్టడం, అకస్మాత్తుగా స్నానం చేయడం, తలుపులు వేసి ఉన్నాయో లేదో అని పలుమార్లు చెక్ చేసుకోవడం వంటివి చేస్తుంటారు. అలాగే వదిలేస్తే ఇవి కూడా ఆ వ్యక్తిలో ఆత్మహత్యల వైపు తీసుకెళతాయి. కాబట్టి మానసిక వైకల్యం ఉన్న వారి విషయంలో కుటుంబ సభ్యులు ప్రత్యేకశ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఉంటుంది. వృద్ధాప్యం మరో బాల్యం లాంటిది. వృద్ధులతో వ్యవహరించేటప్పుడు కాస్త సున్నితంగా ఉండటం చాలా అవసరం. సగటు ఆయుర్దాయం పెరగడంతోవృద్ధుల సంఖ్య అనూహ్యంగా పెరుగుతోంది. వృద్ధుల సంఖ్యతో పాటే మలి వయసులో మానసిక ఆరోగ్య సమస్యలతో బాధపడే వారి సంఖ్యాపెరుగుతోంది. మానసిక చికిత్సా విభాగానికి వచ్చే ప్రతి వందమందిలో 25 మంది వృద్ధులుంటున్నారు. వీరిలో అత్యధికులు డిప్రెషన్, నిద్రలేమి ఆందోళన, డిమెన్షియా వంటి ఆరోగ్యసమస్యలు వస్తున్నాయి. మానసిక రుగ్మతలు ఉన్నవారికి మెరుగైన చికిత్స అందుబాటులో ఉంది. వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే ఆసుపత్రికి తీసుకువస్తే వ్యాధిని పూర్తిగా నియంత్రించవచ్చు. అలాంటి వ్యాధి సోకితే జబ్బు తీవ్రత కంటే ఎక్కువగా మనం తల్లడిల్లిపోతాం. మనతో బాటు మనవాళ్ళూ ఆందోళన చెందుతారు. జన్యుశాస్త్రం కుటుంబాలలో వస్తూ వుండే మానసిక రుగ్మతలు తమ కుటుంబంలో మరో ఏ సభ్యుడికైనా అటువంటివి ఉన్నట్లయితే, మిగతా వారు కూడా అటువంటి మానసిక రుగ్మతల బారిన పడే అవకాశాలను ఎక్కువగా కలిగి ఉంటారని సూచిస్తున్నాయి. మానసిక రుగ్మత, వైకల్యం అనేది అనేక జన్యువుల పరస్పరక్రియ, ప్రభావం (ఇంటరాక్షన్) వల్ల ఇతర అంశాలవల్ల అంటే ఒత్తిడి, దుర్వినియోగం, లేకపోతే ఒక శరాఘాతం (ట్రోమా) కలిగించే సంఘటన వంటివాటి వల్ల సంభవిస్తుంది. ఒక వ్యక్తి వారసత్వంగా ఈ రుగ్మతకు గురయ్యే అవకాశాన్ని కలిగి వున్నప్పుడు ఆ వ్యక్తిలో ఇవి అనారోగ్యాన్ని మరింత ప్రభావితం చేయడమో లేక అనారోగ్యాన్ని ఉసిగొల్పడమో చేస్తాయి. అంటు రోగాలు మెదడు దెబ్బ తినడానిక, మానసిక రుగ్మత వృద్ధి చెందడానికి లేక క్షీణించిపోతూ ఉండే పరిస్థితిని తెలియజేసే రోగ లక్షణాలతో సంబంధం కలిగివుంటాయి. ఉదాహరణకు పీడియాట్రిక్ ఆటో ఇమ్యూన్ న్యూరో సైకియాట్రిక్ డిజార్డర్ (పి.ఏ.ఎన్.డి.ఏ) గా పిలువబడే పరిస్థితి పిల్లలలో స్ట్రెప్టోకోకస్ బ్యాక్టీరియా అనేది అబ్సెస్సివ్‌కంపల్సివ్ డిజార్డర్ (నిరంతరం ఒకే భావంతో ఉండే స్థితి తప్పనిసరి, బలవంతమైన వైకల్యం) ఇతర మానసిక రుగ్మతలు పెరగడంతో సంబంధం కలిగి ఉంటుంది. మెదడులోని కొన్ని భాగాలలో లోపాలు కలుగడం లేక గాయాలు కలిగి వుండడం అన్నది కొన్ని మానసిక రుగ్మతలతో సంబంధం కలిగి ఉంటుంది. ●

10-10Pg5.qxd:10-10Pg5.qxd 1/1/02 5:51 AM Page 1



# వస్తుందో.. రాదో!

## నోబెల్ 'శాంతి' పై ట్రంప్ నిర్వేదం



**వాషింగ్టన్, అక్టోబరు 9:** ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి బహుమతి ప్రకటనకు ఒక్క రోజు ముందు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను ఏడు ప్రపంచ స్థాయి వివాదాలను పరిష్కరించానని చెప్పుకుంటూనే, ఆ పురస్కారం తనకు దక్కకపోవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. తనకు బహుమతి ఇవ్వకుండా ఉండేందుకు నార్వే నోబెల్ కమిటీ ఏదో ఒక కారణాన్ని వెతుకుతుందని ఆయన జోస్యం చెప్పారు. గురువారం వైట్ హౌస్‌లో ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు ట్రంప్ స్పందించారు. నాకు నోబెల్ బహుమతి వస్తుందో లేదో తెలియదు. మేం ఏడు యుద్ధాలను పరిష్కరించామని విదేశాంగ మంత్రి మార్కో రూబియో చెబుతారు. ఎనిమిదో వివాదం పరిష్కారానికి కూడా చాలా దగ్గరగా ఉన్నాం. రష్యా సమస్యను కూడా మేమే పరిష్కరిస్తామని భావిస్తున్నాను. చరిత్రలో ఏ నాయకుడూ ఇన్ని వివాదాలను పరిష్కరించి ఉండడు అని ట్రంప్ అన్నారు. అయితే, నోబెల్ కమిటీ మాత్రం తనకు పురస్కారం ఇవ్వకపోవడానికి ఏదో ఒక కారణం వెతుకుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ట్రంప్ ఇలా అనుమానాలు వ్యక్తం చేస్తుండగా, వైట్ హౌస్ మాత్రం ఆయన్ను ది పీస్ ప్రెసిడెంట్ (శాంతి అధ్యక్షుడు) అంటూ అభివర్ణిస్తూ ఒక చిత్రాన్ని పంచుకుంది. ఇది ట్రంప్ వ్యాఖ్యలకు పూర్తి భిన్నంగా ఉండటం గమనార్హం. ఇటీవల ఇజ్రాయెల్‌హమాస్ మధ్య తొలి దశ కాల్పుల విరమణ ఒప్పందం కుదరడంలో ట్రంప్ కీలక పాత్ర పోషించినట్లు ప్రకటించిన నేపథ్యంలో ఈ పరిణామాలు చోటుచేసుకున్నాయి. గతంలో భారత్‌పాకిస్థాన్ మధ్య నెలకొన్న సైనిక సంక్షోభాన్ని కూడా తానే పరిష్కరించానని ట్రంప్ పలుమార్లు చెప్పుకున్నారు. ఈ కారణంగానే పాకిస్తాన్ ఆయన పేరును నోబెల్ శాంతి బహుమతికి సిఫార్సు చేసింది. అయితే, అమెరికా జోక్యం వల్లే కాల్పుల విరమణ జరిగిందన్న వాదనను భారత్ తీవ్రంగా ఖండించింది. పాకిస్థాన్ డీజీఎంఓ అభ్యర్థన మేరకే కాల్పుల విరమణకు అంగీకరించామని, ఇందులో అమెరికా పాత్ర ఏమీ లేదని న్యూఢిల్లీ స్పష్టం చేసింది. తనకంటే ముందు బరాక్ ఒబామాకు నోబెల్ బహుమతి రావడంపై పలుమార్లు అసంతృప్తి వ్యక్తం చేసిన ట్రంప్, ఈసారైనా తనకు ఆ పురస్కారం దక్కాలని బలంగా ఆకాంక్షిస్తున్నారు.

# ఇక 'జైషే' మహిళా ఉగ్రవాదులు!

## పంథాను మార్చుకున్న అంతర్జాతీయ ఉగ్రసంస్థ



**ముజఫరాబాద్, అక్టోబరు 9:** ఆపరేషన్ సిందూర్ దెబ్బకు ఛిన్నాభిన్నమైన పాక్ ఉగ్ర సంస్థ జైషేమహ్మద్ కొత్త పన్నాగానికి తెర తీసింది. ఉగ్రకార్యకలాపాల్లో తొలిసారిగా మహిళలను రంగంలోకి దింపేందుకు సిద్ధమైంది. ఐసీస్, బోకో హారమ్, హమాస్, ఎల్‌టీటీఈ వంటి సంస్థలు మహిళా ఉగ్రవాదులను ఆత్మాహుతి దాడులకు ఉపయోగిస్తాయి. అయితే, లష్కర్ ఏ తాయిబాతో పాటు జైష్ మాత్రం మహిళలను యుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉంచుతాయి. కానీ జైష్ తాజాగా తన పంథాను మార్చుకుంది. ఉగ్ర కార్యకలాపాలను మరింత విస్తరించేందుకు మహిళలనూ రంగంలోకి దించేందుకు సిద్ధమైంది. ఇందుకు జైష్ అధినేత మసూద్ అజర్, అతడి సోదరు తల్హా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ మహిళ ఉగ్రమూకల బృందానికి జమాత్ ఉల్ మోమినత్ పేరును ఖరారు చేశారు. ఈ దళానికి జైష్ అధినేత మసూద్ అజర్ సోదరి సాదియా అజర్ నేతృత్వం వహిస్తోంది. ఈ బృందంలో ఇప్పటికే జైషే ఉగ్రవాదుల భార్యలను చేర్చుకుంది. వీరితో ఆత్మాహుతి దాడులు చేయించేందుకు తర్ఫీదునిస్తున్నారు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా భారత దళాలు జైష్ ప్రధాన కార్యాలయంపై జరిపిన దాడిలో సాదియా భర్త మరణించాడు. ఆర్థికంగా, సామాజికంగా బలహీన స్థితిలో ఉన్న మహిళలను జైష్ ఈ బృందంలో చేర్చుకుంటోంది. బహావల్‌పూర్, కరాచీ, ముజఫరాబాద్, కోట్లీ, హారీపూర్, మాన్సేరా ప్రాంతాల్లోని తన కేంద్రాల్లో మహిళలను రిక్రూట్ చేసుకుంటోంది. వాట్సాప్ గ్రూపులు, సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల ద్వారా కూడా రిక్రూట్‌మెంట్ చేసుకునేందుకు ట్రై చేస్తోంది. భారత్‌లో కూడా జమాత్ ఉల్ మోమినత్ కార్యకలాపాలు విస్తరించేందుకు సిద్ధమైన జైష్ ఆన్‌లైన్ వేదికల ద్వారా జమ్మూకశ్మీర్, యూపీలో తన ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. దక్షిణాదిలోని కొన్ని ప్రాంతాలను కూడా జైష్ టార్గెట్ చేసింది. మతం పేరిట నగరాల్లోని విద్యావంతులైన మహిళను ఉగ్రవాదం వైపు ప్రోత్సహించేలా మక్కా, మదీనాల ఫొటోలతో కూడిన సర్క్యులర్‌లను జారీ చేసింది. ఇక ఆపరేషన్ సిందూర్ దాడుల్లో తమ కుటుంబంలోని పది మంది మరణించారని జైష్ అధిపతి మసూద్ గతంలో ప్రకటించాడు. తన సోదరి, ఆమె భర్త, మరో బంధువు, అతడి భార్య, మేనకోడలు, మరో ఐదుగురు చిన్నారులు మరణించినట్టు తెలిపారు. భారత్ 1994లో మసూద్‌ను అరెస్టు చేసినా ఆ తరువాత ఎయిర్ ఇండియా ఐసీ 814 విమానం హైజాక్ నేపథ్యంలో అతడిని విడిచిపెట్టాల్సి వచ్చింది.



# చైనాలో 5.4 తీవ్రతతో భూకంపం

## భూటాన్‌లోనూ ప్రకంపనలు

**బీజింగ్, అక్టోబరు 9:** చైనాలోని సిచువాన్ ప్రావిన్స్‌లో గురువారం తీవ్ర భూకంపం సంభవించింది. అయితే 5.4 తీవ్రతతో సంభవించిన భూకంపం ప్రాంతం పశ్చిమంలోని ఎత్తయిన ప్రాంతాల్లో ఒకటైన గాంజి అని చైనా భూకంప నెట్‌వర్క్స్ కేంద్రం తెలిపింది. ఈ భూకంపం దాటికి పొరుగున ఉన్న భూటాన్‌లోనూ ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. భూకంప కేంద్రం గాంజి ప్రాంతంలో పది కిలోమీటర్ల అడుగు ఉందని తెలిపింది. గాంజి ప్రాంతంలో జనసాంద్రత తక్కువగా ఉంటుంది. అయినప్పటికీ ఈ భూకంపం ధాటికి ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఈ ప్రాంతానికి దక్షిణ సరిహద్దులో యున్నాన్, పశ్చిమాన టిబెట్ ఉంది. ఎత్తయిన పర్వతాలతో నిండి కఠిన పరిస్థితులుండే గాంజి ప్రాంతమంటే పర్వతారోహకులకు, ప్రకృతి అన్వేషకులకు చాలా పరిచయమే. అయితే గత ఐదేళ్ల కాలంలో చైనాలో సంభవించిన భూకంపాల తీవ్రతల్లో గురువారం నాటి భూకంపం తీవ్రత ఎక్కువని చైనా భూకంప నెట్‌వర్క్స్ కేంద్రం వివరించింది.

# చెప్ప విసిరిన లాయర్‌కు సుప్రీంకోర్టులో నోఎంట్రీ!

## కోర్టు బార్ అసోసియేషన్ నిర్ణయం



**న్యూఢిల్లీ, అక్టోబరు 9:** సుప్రీంకోరు ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్ పై ఓ న్యాయ వాది చెప్పుతో దాడి చేసేందుకు యత్నించిన ఘటన దేశ వ్యాప్తంగా కలకలం రేపిన విషయం తెలిసిందే. ఈ ఘటనను పలువురు తీవ్రంగా ఖండిస్తున్నారు. ఇక సీజేఐపై దాడికి యత్నించిన న్యాయవాది రాకేష్ కిశోర్‌ని సస్పెండ్ చేస్తున్నట్లు బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఇప్పటికే ప్రకటించింది. ఈ నేపథ్యంలో న్యాయవాది రాకేష్ కిశోర్‌కు సుప్రీంకోర్ట్ బార్ అసోసియేషన్ షాక్ ఇచ్చింది. రాకేష్ సభ్యత్వాన్ని రద్దు చేయడంతోపాటూ సుప్రీంకోర్టు పాంగణం లోకి ప్రవేశించకుండా ఆయన ఎంట్రీ కార్డును రద్దు చేసింది. ఈ మేరకు సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ గురువారం ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి వస్తాయని తెలిపింది. సీజేఐపై న్యాయవాది రాకేష్ కిశోర్ చేసిన దాడి స్వతంత్ర న్యాయవ్యవస్థపై పవిత్రమైన కోర్టు గది కార్యకలాపాలపై జరిగిన ప్రత్యక్ష దాడిగా అభివర్ణించింది. ఈనెల 6వ తేదీన ఉదయం సుప్రీంకోర్టులో విచారణ జరుగుతుండగా సీజేఐ జస్టిస్ గవాయ్‌పై ఓ న్యాయవాది బూట్ విసిరేందుకు ప్రయత్నించాడు. లాయర్లు కేసుల గురించి ప్రస్తావిస్తున్నప్పుడు ఈ ఘటన జరిగింది. న్యాయవాది రాకేష్ కిశోర్ వేదిక వద్దకు వెళ్లి తన బూట్‌ను తీసి సీజేఐపైకి విసిరేందుకు ప్రయత్నించాడు. భద్రతా సిబ్బంది వెంటనే స్పందించి అతడిని అడ్డుకొని అక్కడి నుంచి తరలించారు. ఈ సమయంలో అతడు 'సనాతన ధర్మానికి అవమానాన్ని సహించం' అని గట్టిగా అరిచారు. అయితే దీనిపై సీజేఐ గవాయ్ చలించకుండా వాదనలు కొనసాగించాలని న్యాయవాదులను కోరారు. 'ఇలాంటి వాటితో కలవరపడకండి. మేం కలవరపడలేదు. ఇలాంటివి నన్ను ప్రభావితం చేయవు' అని ఆయన వ్యాఖ్యా నించారు. ఈ ఘటనపై కోర్ట్ భద్రతా యూనిట్ విచారణ ప్రారంభించింది.



# భారత్ అభివృద్ధిపై యుకె పిఎం కీర్ స్టార్మర్ ప్రశంసలు

## డొనాల్డ్ ట్రంప్ డెడ్ ఎకానమీ వ్యాఖ్యలకు కౌంటర్

**న్యూఢిల్లీ, అక్టోబరు 9:** 'భారత్‌ది డెడ్ ఎకానమీ..' అంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవలే కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందన్న అక్కసుతోనే ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ డెడ్ ఎకానమీ వ్యాఖ్యలకు యుకె ప్రధాని కీర్ స్టార్మర్ కౌంటర్ ఇచ్చారు. ప్రస్తుతం భారత పర్యటనలో ఉన్న యుకె ప్రధాని.. దేశ ఆర్థిక వ్యవస్థ ఎదుగుదలను ప్రశంసించారు. భారత్ ఇటీవలే జపాన్‌ను అధిగమించి నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని గుర్తు చేశారు. 2028 నాటికి భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించే దిశగా పయనిస్తోందంటూ ప్రశంసలు కురిపించారు. యుకె ప్రధాని కీర్ స్టార్మర్ భారత్ పర్యటనకు వచ్చిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో భేటీ అయ్యారు. తర్వాత మీడియాతో మాట్లాడారు. '2028 నాటికి భారత్ మూడో అతిపెద్ద ఆర్థికశక్తిగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకుంది. అందుకు గానూ ప్రధాని మోడీ నాయకత్వానికి అభినందనలు. ఇక్కడికొచ్చి ఈ పరిస్థితులు చూస్తుంటే మీరు లక్ష్యాన్ని చేరుకునే దిశగా వేగంగా అడుగులు వేస్తున్నట్లు స్పష్టమవుతోంది.

# కౌంటర్ డ్రోన్ వ్యవస్థ 'సాక్షమ్' ఇక రంగంలోకి

## ఆత్మనిర్భర్ భారత్ స్ఫూర్తితో రూపకల్పన



**న్యూఢిల్లీ, అక్టోబర్ 9:** సరిహద్దుల్లో శత్రు దేశాల నుంచి డ్రోన్ల ముప్పు పెరుగుతున్న నేపథ్యంలో, వాటిని సమర్థంగా ఎదుర్కొనేందుకు భారత సైన్యం మరింత ముందడుగు వేసింది. సంపూర్ణ దేశీయ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన 'సాక్షమ్' అనే అత్యాధునిక కౌంటర్ డ్రోన్ వ్యవస్థను కొనుగోలు చేసే ప్రక్రియను ప్రారంభించింది. ఆత్మనిర్భర్ భారత్ స్ఫూర్తితో ఘజియాబాద్‌లోని భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బిఇఎల్) ఈ వ్యవస్థను రూపొందించింది. ఇటీవల జరిగిన ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్ ప్రయోగించిన దాదాపు 400 డ్రోన్లను భారత భద్రతా దళాలు విజయవంతంగా నిర్వీర్యం చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటన తర్వాత, డ్రోన్లను ఎదుర్కోవడానికి ఒక పటిష్టమైన వ్యవస్థ అవసరాన్ని సైన్యం గుర్తించింది. ఈ నేపథ్యంలోనే సాక్షమ్ కొనుగోలుకు ఫాస్ట్ ట్రాక్ ప్రొక్యూర్‌మెంట్ (ఎఫ్టీపీ) విధానంలో ఆమోదం తెలిపింది. రాబోయే ఏడాదిలోగా ఈ వ్యవస్థను అన్ని సైనిక క్షేత్రాలకు అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. గతంలో సైన్యం కేవలం భూభాగంపైనే దృష్టి సారించేది. కానీ ఆధునిక యుద్ధ తంత్రంలో భాగంగా, భూమికి 10,000 అడుగుల ఎత్తు వరకు ఉన్న గగనతలాన్ని కూడా వ్యూహాత్మక యుద్ధ క్షేత్రంగా పరిగణిస్తున్నారు. ఈ ప్రాంతంలో శత్రు డ్రోన్లు, విమానాలను గుర్తించి, వాటిని నాశనం చేస్తూనే మన వైమానిక దళాలకు ఎలాంటి ఆటంకం లేకుండా చూడటమే సాక్షమ్ ప్రధాన లక్ష్యమని రక్షణ శాఖ అధికారులు వివరించారు. సాక్షమ్ వ్యవస్థ ఒక మాడ్యులర్ కమాండ్ అండ్ కంట్రోల్ సిస్టమ్‌గా పనిచేస్తుంది. ఇది శత్రు డ్రోన్లను సరైన సమయంలో గుర్తించడం, ట్రాక్ చేయడం, వాటిని నిర్వీర్యం చేయడం వంటి పనులను చేస్తుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారంగా పనిచేసే ఈ వ్యవస్థ, ముప్పును ముందుగానే పసిగట్టి కమాండర్లకు వేగంగా నిర్ణయాలు తీసుకునేందుకు సహకరిస్తుంది. సెన్సార్లు, సాఫ్ట్‌కిల్, హార్డ్‌కిల్ ఆయుధ వ్యవస్థలను ఒకే గొడుగు కిందకు తెచ్చి, గగనతలంలో పూర్తి స్థాయి భద్రతను అందిస్తుంది. రష్యాఉక్రెయిన్, ఇజ్రాయెల్‌పాలస్తీనా వంటి ఆధునిక యుద్ధాల్లో డ్రోన్ల పాత్ర పెరిగిన తరుణంలో, భారత సైన్యం ఈ వ్యవస్థను సమకూర్చుకోవడం వ్యూహాత్మకంగా ఎంతో కీలకమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# కోల్డ్రిఫ్ కంపెనీ యజమాని చెన్నైలో అరెస్టు



**చెన్నై,అక్టోబరు 9:** దగ్గు మందు అంటే భయపడేలా చేసిన కోల్డ్రిఫ్ కాఫ్ సిరప్‌ను తయారు చేస్తున్న కంపెనీ యజమానిని పోలీసులు అరెస్టు చేశారు. తమిళనాడులోని చెన్నైలో శ్రేసన్ ఫార్మాస్యూటికల్స్ ఓనర్ రంగనాథన్‌ను మధ్యప్రదేశ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సిరప్ కారణంగా రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో ఇప్పటివరకు 20 మంది చిన్నారులు మరణించారు.చిన్నారుల మరణాలు, అస్వస్థత నేపథ్యంలో కాంచీపురంలో ఉన్న స్రేసన్ ఫార్మాస్యూటికల్స్ లో ఈనెల 1, 2 తేదీల్లో మధ్యప్రదేశ్ ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్, తమిళనాడు డ్రగ్స్ కంట్రోల్ యూనిట్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోల్డ్రిఫ్ సిరప్ తయారీ యూనిట్‌లో గ్యాస్ స్టవ్‌లపైనే రసాయనాలను వేడిచేయడం, తుప్పు పట్టిన పరికరాలు, మురికి పట్టిన పైపులు, గ్లౌజులు, మాస్కులు లేకుండా సిబ్బంది పదార్థాలను మిక్స్ చేయడం వంటివి అధికారులు గమనించారు. అక్కడున్న కార్మికుల్లో దాదాపుగా అనుభవం లేనివారేనని, స్వచ్ఛత పరీక్షలు జరుపకుండానే సిరప్‌ల కోసం నీటిని ఉపయోగిస్తున్నారని తేలింది. ఎయిర్ ఫిల్టర్లు, హెచ్ఈపీఏ వ్యవస్థలు లేకపోవడం వంటివి గుర్తించారు.

# అజర్‌బైజాన్ విమానంపై రష్యా క్షిపణుల మిస్‌ఫైర్

## ఉక్రెయిన్‌డ్రోన్లను మట్టుబెట్టే క్రమంలో ప్రమాదం

**మాస్కో, అక్టోబరు 9:** అజర్‌బైజాన్ విమానం కూల్చివేతలో రష్యా ప్రమేయం అనుకోకుండా జరిగిందని, అయితే తాము నేరుగా దాడులకు దిగలేదని, ఉక్రెయిన్‌కు చెందిన డ్రోన్లను మట్టుబెట్టే క్రమంలో తాము ప్రయోగించిన క్షిపణి శకలాలు తగలడం వల్లనే అజర్‌బైజాన్ విమాన ప్రమాదం జరిగిందని మాస్కో అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ పేర్కొన్నారు అజర్‌బైజాన్ ఎయిర్‌లైన్స్ విమానం 8243కు క్షిపణి శకలాలు తలడంతో కూలిందని, ఉక్రెయిన్ మూడు డ్రోన్లు తమ సరిహద్దును దాటి రావడంతో వాటిని ట్రాక్‌చేసే క్రమంలో ఈ విమానం ప్రమాదానికి లోనయిందని పుతిన్ అజర్‌బైజాన్ అధ్యక్షుడు ఇల్హం హైదర్ ఒగ్లు అలియేవ్‌కు స్పష్టంచేసారు. సాంకేతిక లోపం తలెత్తడంతో ఉక్రెయిన్‌డ్రోన్‌పైచేసిన ప్రయోగం మిస్‌ఫైర్ అయిందన్నారు. రెండు క్షిపణులు ఈ ప్యాసింజర్ విమానానికి 33 అడుగుల దూరంలోనే పేలాయి. ఈ ప్రమాదానికి పూర్తి బాధ్యత తీసుకుని సంపూర్ణపరిహారం చెల్లిస్తామని రష్యా ప్రకటించింది.

# నాభర్త మృతి కారకులపై ఎఫ్ఐఆర్ నమోదుచేయాలి

## ముఖ్యమంత్రి నాయిబ్‌సింగ్ సైనికి ఐపిఎస్ భార్య లేఖ



**హర్యానా, అక్టోబర్ 09:** తన భర్త మృతికి బాధ్యులైన వారిపై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయ్యాలని ప్రభుత్వాన్ని ఐపీఎస్ అధికారి వై. పూరన్ కుమార్ భార్య అమినిత్ పి కుమార్ డిమాండ్ చేశారు. ఆ క్రమంలో హర్యానా ముఖ్యమంత్రి నయాబ్ కుమార్ సింగ్ సైనీకి ఆమె గురువారం లేఖ రాశారు. సదరు ఉన్నతాధికారులపై సస్పెన్షన్ వేటు వేయాలంటూ ఆ లేఖలో సీఎం సైనీకి ఆమె విజ్ఞప్తి చేశారు. లేకుంటే ఈ కేసు దర్యాప్తులో వారు జోక్యం చేసుకుంటారని సందేహం వ్యక్తం చేశారు. అలాగే సాక్ష్యాధారాలను వారు తారుమారు చేసే అవకాశం ఉందన్నారు. అదే విధంగా ఈ కేసు దర్యాప్తుపై వీరు ప్రభావితం చేస్తారని ఆమె అనుమానం వ్యక్తం చేశారు. వారి నుంచి తమ కుటుంబానికి ముప్పు పొంచి ఉందని ఆందోళన చెందారు. వారి నుంచి తమకు బెదిరింపులు ఎదురయ్యే అవకాశం ఉందని ఆ లేఖలో ఆమె స్పష్టం చేశారు. తన కుటుంబానికి రక్షణ కల్పించాలని సీఎం సైనీని ఆమె కోరారు. తన భర్త మరణించి రోజులు గడుస్తున్నా.. నేటికి ఆయనను వేధించి, అవమానించి, మానసిక హింసకు గురి చేసిన వారిపై ఎటువంటి చర్యలు చేపట్టలేదని విచారం వ్యక్తం చేశారు. అదీకాక తన భర్త మృతికి కారకులైన అధికారులంతా ఉన్నత స్థానాల్లో ఉన్నారని ఈ సందర్భంగా ఆమె ఆ లేఖలో వివరించారు. ఈ ఉన్నత స్థాయి శక్తివంతమైన ఈ అధికారులు తనతోపాటు తన కుటుంబాన్ని అప్రతిష్టపాలు చేయడానికి ప్రయత్నిస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ క్రమంలో శాఖ పరంగా లేకుంటే ఇతరత్రా తనను ఇరికించే ప్రయత్నాలు చేయవచ్చని ఈ సందర్భంగా ఆమె భయాందోళన చెందారు. తన భర్త ఆత్మహత్య గురించి తెలిసిన వెంటనేతన కుమార్తెను భర్త ఉన్న ప్రదేశానికి పంపానని ఆ లేఖలో చెప్పారు. ఆ సమయానికి తన భర్త ఇంటి బేస్‌మెంట్‌లో విగత జీవిగా పడి ఉన్నారని తన కుమార్తె వివరించిందని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి వై పూరన్ కుమార్ హర్యానా కేడర్‌లో సీనియర్ ఐపీఎస్ అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన భార్య అమినిత్ పి కుమార్ సైతం అదే రాష్ట్రంలో సీనియర్ ఐఏఎస్ అధికారిగా పని చేస్తున్నారు. అయితే పూరన్ కుమార్ ఆత్మహత్య చేసుకున్న సమయంలో.. అమినిత్ పి కుమార్ జపాన్‌లో పర్యటిస్తున్నారు. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నయాబ్ సింగ్ సైనీ బృందం జపాన్‌లో పర్యటిస్తుంది. ఆ బృందంలో ఆమె సైతం ఉన్నారు. హర్యానా పోలీస్ శాఖలో పూరన్ వై కుమార్ తీవ్ర కుల వివక్షకు గురైనట్లు తెలుస్తోంది. ఆ క్రమంలో బుధవారం తన సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని ఆయన ఆత్మహత్య చేసుకున్నారు. పూరన్ వై కుమార్ హర్యానాలో అడిషనల్ డీజీపీగా విధులు నిర్వహిస్తున్నారు.


# సంక్షిప్తంగా..

## విజయ్ ఇంటికి మరోసారి బాంబు బెదరింపు



**చెన్నై, అక్టోబరు 9:** ప్రముఖ తమిళ నటుడు, తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ అధినేత విజయ్ ఇంటికి బాంబు బెదిరింపు రావడం చెన్నైలో తీవ్ర కలకలం సృష్టించింది. భవిష్యత్తులో బహిరంగ సభలు నిర్వహిస్తే ఆయన ఇంటికి బాంబు పెడతామని ఓ ఆగంతుకుడు పోలీసు కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేసి హెచ్చరించాడు. దీంతో అప్రమత్తమైన పోలీసులు నీలాంగరైలోని విజయ్ నివాసం వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. పోలీసుల కథనం ప్రకారం కన్యాకుమారి నుంచి ఓ వ్యక్తి అత్యవసర నంబర్ 100కు ఫోన్ చేసి ఈ బెదిరింపులకు పాల్పడ్డాడు. కరూర్‌లో తొక్కిసలాట జరిగి 41 మంది మరణించిన నేపథ్యంలో ఈ బెదిరింపు.

## రేసింగ్‌లో ప్రమాదం: నుజ్జునుజ్జయిన పోర్షేకారు



**ముంబయి, అక్టోబరు 9:** ముంబై మహానగరంలో లగ్జరీ కార్ల రేసింగ్ బీభత్సం సృష్టించింది. అత్యంత వేగంతో దూసుకెళ్లిన ఓ పోర్షే కారు అదుపుతప్పి డివైడర్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో కారు నుజ్జునుజ్జు కాగా, డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. నగరంలోని వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవేపై జోగేశ్వరి మెట్రో స్టేషన్ సమీపంలో గత అర్ధరాత్రి సుమారు 2 గంటల సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఓ పోర్షే కారు, మరో బీఎండబ్ల్యూ కారు హైవేపై రేసింగ్‌కు దిగినట్టు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. గంటకు సుమారు 150 కిలోమీటర్ల వేగంతో ఈ రెండు కార్లు పోటీ పడుతుండగా, ఉన్నట్టుండి పోర్షే కారు డ్రైవర్ నియంత్రణ కోల్పోయాడు. దీంతో కారు నేరుగా వెళ్లి రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్‌ను బలంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు ఆ లగ్జరీ కారు ముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది. రెండు కార్లు ఒకదానితో ఒకటి పోటీ పడుతూ వేగంగా వెళ్లాయి.

## అఫ్ఘాన్ విదేశాంగ మంత్రికి ఘనస్వాగతం

**న్యూఢిల్లీ, అక్టోబరు 9:** ఆఫ్ఘనిస్థాన్ విదేశాంగ శాఖ మంత్రి ఆమిర్ ఖాన్ ముత్తఖీ అధికారిక పర్యటన కోసం గురువారం న్యూఢిల్లీకి చేరుకున్నారు. ద్వైపాక్షిక సంబంధాలు, పలు ప్రాంతీయ అంశాలపై చర్చించేందుకు ఆయన వారం రోజుల పాటు భారతదేశంలో పర్యటించనున్నారు. ఢిల్లీకి చేరుకున్న ముత్తఖీకి భారత విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వ శాఖ స్వాగతం పలికింది. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ వేదికగా ఒక ప్రకటన విడుదల చేసింది. ఇరు దేశాల మధ్య సంబంధాలు, ప్రాంతీయ సమస్యలపై జరగనున్న చర్చల కోసం ఎదురుచూస్తున్నామని పేర్కొంది. ఈ పర్యటనలో భాగంగా ఆమిర్ ఖాన్ ముత్తఖీ భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌తో సమావేశమయ్యే అవకాశాలున్నాయి. వాస్తవానికి ఈ పర్యటన కొన్ని వారాల క్రితమే జరగాల్సి ఉన్నప్పటికీ, ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (యూఎన్ఎస్‌సీ) విధించిన ప్రయాణ నిషేధం నుంచి మినహాయింపు లభించకపోవడంతో వాయిదా పడింది.

## మహిళా ఉద్యోగులకు నెలసరి సెలవు: కర్ణాటక కేబినెట్ నిర్ణయం

**బెంగళూరు, అక్టోబర్ 9:** మహిళా ఉద్యోగుల విషయంలో కర్ణాటక ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నెలకు ఒకరోజు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో నిర్ణయించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగినులతో పాటు వస్త్రపరిశ్రమ, బహుళజాతి సంస్థలు, ఐటి కంపెనీలు, ఇతర ప్రైవేట్ పరిశ్రమల్లో పనిచేసే వారికి ఈ సెలవు వర్తించనుందని ప్రభుత్వం వెల్లడించింది. శ్రామిక మహిళల ఆరోగ్యం, శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నాం. నెలసరి ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు మహిళలకు మానసిక, శారీరక సౌకర్యం అందించాలన్నదే మా ఉద్దేశం. ఈ నిర్ణయం ఉద్యోగినులకు ఎంతగానో ఉపకరించనుంది.ఈ విధానాన్ని ఇతర రాష్ట్రాలు విజయవంతంగా అమలు చేస్తున్నాయి. అందుకే ఇక్కడా ఆ సెలవును ఇవ్వాలనుకున్నాం అని న్యాయశాఖ మంత్రి హెచ్ కె పాటిల్ వెల్లడించారు.


## 51 మందితో పికె తొలి జాబితా



**పాట్నా, అక్టోబరు 9:** బీహార్ అసెంబ్లీ ఎన్నికలలో జన్ సురాజ్ పార్టీ ఒంటరిగానే బరిలోకి దిగుతోంది. 51 మంది అభ్యర్థులతో పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్ గురువారంనాడు తొలి జాబితాను విడుదల చేశారు. ఈ జాబితాలో వైద్యులు, మాజీ పోలీస్ అధికారులు, విద్యావేత్తల పేర్లున్నాయి. 1989లో భాగల్పూర్ అల్లర్లను నియంత్రించడంలో నిర్ణయాత్మక పాత్ర పోషించిన మాజీ ఐపీఎస్ అధికారి ఆర్‌కె మిశ్రా 'దర్భంగా' నుంచి పోటీ చేయనున్నారు. ప్రఖ్యాత గణిత శాస్త్రజ్ఞుడు కెసి సిన్హా 'కుమ్రార్' నుంచి. వీరితోపాటు వైద్య నిపుణుడు డాక్టర్ అమిత్ కుమార్ దాస్, పాట్నా హైకోర్టు సీనియర్ న్యాయవాది వైబి గిరి, మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాకూర్ మనవరాలు జాగృతి ఠాకూర్, మాజీ ఐపీఎస్ అధికారి జైప్రకాష్ సింగ్, సామాజిక కార్యకర్త ప్రీతి కిన్నార్ పోటీచేయనున్నారు.

# శాంతి ప్రణాళికపై ఇజ్రాయెల్-హమాస్ సంతకాలు

## నెతన్యాహు బలమైన నాయకత్వానికి ప్రతిబింబం: మోడీ పోస్ట్



**జెరూసలేం, అక్టోబరు 9:** గత రెండేళ్లుగా సాగుతున్న ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం ముగింపునకు కీలక ముందడుగు పడింది. గాజాలో యుద్ధం ముగించేందుకు ఇజ్రాయెల్, హమాస్ మొదటి దశ శాంతి ఒప్పందానికి అంగీకరించాయి. శాంతి ఒప్పందంపై ఇరుపక్షాలు సంతకం చేసినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో ట్రంప్ శాంతి ప్రణాళికకు సంబంధించి మొదటి దశ ఒప్పందాన్ని భారత్ స్వాగతించింది. హమాస్ చేతిలో బందీగా ఉన్నవారంతా త్వరలోనే విడుదల అవుతారని ఈ సందర్భంగా ట్రంప్ తెలిపారు. ఇజ్రాయెల్ తన బలగాలను వెనక్కి తీసుకుంటుందని ట్రంప్ ప్రకటించారు. ఈ చరిత్రాత్మక, అపూర్వ సంఘటన జరగడానికి యుఎస్‌తోపాటు కలిసి పనిచేసిన మధ్యవర్తులు ఖతార్, ఈజిప్ట్, తుర్కియేకు ట్రంప్ ధన్యవాదాలు తెలిపారు.మరోవైపు శాంతి ఒప్పందాన్ని హమాస్ సైతం ధ్రువీకరించింది. గాజాలో యుద్ధానికి ముగింపు పలికేందుకు ఈ ఒప్పందం దోహదం చేస్తుందని పేర్కొంది. గాజాలో యుద్ధం ముగింపునకు డొనాల్డ్ ట్రంప్ 20 సూత్రాల శాంతి ఫార్ములాను సూచించిన సంగతి తెలిసిందే. ట్రంప్ ఫార్ములాను భారత్ సహా పలు దేశాలు స్వాగతించాయి. ట్రంప్ ఫార్ములాకు ఇజ్రాయెల్, హమాస్ కూడా అంగీకారం తెలిపాయి. తాజాగా ఆ దిశగా తొలి అడుగు పడింది. ఇదిలా ఉండగా.. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు బలమైన నాయకత్వాన్ని ప్రశంసిస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ఈ ఒప్పందం యుద్ధంతో దెబ్బతిన్న గాజా ప్రాంతంలో శాశ్వత శాంతికి మార్గం సుగమం చేస్తుందని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. 'అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శాంతి ప్రణాళికలోని మొదటి దవ ఒప్పందాన్ని మేము స్వాగతిస్తున్నాం.

10-10pg6exHMNWJQE.qxd:10-10pg6exHMNWJQE.qxd 1/1/02 5:54 AM Page 1





## నేడు నెల్లూరు జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటన

### విశ్వ సముద్ర ఎథనాల్ ప్లాంట్, నందగోకులం లైఫ్ స్కూల్ ప్రారంభోత్సవం

**విజయవాడ, అక్టోబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం నెల్లూరు జిల్లాలో పర్యటించనున్నారు. శుక్రవారం మధ్యాహ్నం అమరావతి సచివాలయం నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి నేరుగా నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలం, ఎడగాలి గ్రామానికి చేరుకుంటారు. అక్కడ నిర్మించిన నంద గోకులం లైఫ్ స్కూల్‌ను సీఎం ప్రారంభిస్తారు. పాఠశాల విద్యార్థులతో ముఖ్యమంత్రి మాట్లాడనున్నారు. అక్కడికి సమీపంలోనే గోశాలకు హాజరై నంది పవర్ ట్రెడ్ మిల్ మిషిన్, నంద గోకులం సేవ్ ద బుల్ ప్రాజెక్టు, ఎడగాలిలో నూతనంగా నిర్మించిన విశ్వసముద్ర బయో ఎనర్జీ ఎథనాల్ ప్లాంట్‌ను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారు. అనంతరం సాయంత్రం సీఎం విజయవాడ చేరుకోనున్నారు.

# రోడ్ల మరమ్మతుల కోసం 1000 కోట్లు

నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం

స్టేట్ హైవేస్‌లో 108 పనులకు రూ.400 కోట్లు, జిల్లా రహదారుల్లో 166 పనులకు రూ.600 కోట్లు

**విజయవాడ, అక్టోబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో రోడ్ల మరమ్మతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.1000 కోట్లు నిధులు మంజూరు చేసింది. ఈ మేరకు పాలనాపరమైన అనుమతులను మంజూరు చేస్తూ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు ఉత్తర్వులు జారీ చేశారు. మొత్తం 274 రహదారుల మరమ్మతుల కోసం ఈ నిధులను కేటాయిస్తున్నట్లు పేర్కొన్నారు. స్టేట్ హైవేస్‌లో 108 పనులకు రూ.400 కోట్లు, జిల్లా రహదారుల్లో 166 పనులకు రూ.600 కోట్లు మంజూరు చేశారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో ఎనిమిది రాష్ట్ర రహదారులు, ఎనిమిది మేజర్ జిల్లా రహదారుల్లో గుంతలు పూడ్చడం, పూర్తిగా ధ్వంసమైన చోట రోడ్డు అభివృద్ధి చేసేందుకు రూ.108.7 కోట్లు మంజూరు చేసింది. రెండు విభాగాల్లో కలిపి 68.8 కిలోమీటర్ల మేర రహదారులు బాగు చేయనున్నారు. రాష్ట్ర రహదారుల విభాగంలో 52.3 కిలోమీటర్ల మేర మరమ్మతులకు రూ.36.8 కోట్లు, మేజర్ జిల్లా రహదారుల విభాగంలో 56.4 కిలోమీటర్ల మేర అభివృద్ధికి రూ.31.7 కోట్లు మంజూరు చేశారు. త్వరలో టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి, ప్రాజెక్ట్ పట్టాలెక్కించేలా అధికారులు కసరత్తు మొదలు పెట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో రహదారి భవనాల శాఖ పరిధిలోని రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరు చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 2,104



కిలోమీటర్ల మేర రహదారుల అభివృద్ధికి రూ.1000 కోట్లు కేటాయిస్తూ బుధవారం పరిపాలనా ఉత్తర్వులు జారీ చేసింది. దీనిలో భాగంగా కాకినాడ, బీఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాల్లోని కాకినాడ, పెద్దాపురం, అమలాపురం, రాజమహేంద్రవరం, కొవ్వూరు డివిజన్లలో రాష్ట్ర, మేజరు జిల్లా రహదారుల అభివృద్ధికి అదనపు ప్రణాళిక కింద నిధులు మంజూరు చేసింది. 27 రహదారులను 161.781 కిలోమీటర్ల మేర అభివృద్ధి చేసేందుకు రూ.90.25 కోట్లు కేటాయించింది. ఈ ఏడాదిలోనే ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలో నాబార్డు కింద, ప్లాన్ గ్రాంటుగా రోడ్ల అభివృద్ధికి రూ.88 కోట్లు మంజూరు చేసింది. వీటిలో నాబార్డు పనులకు టెండర్లు, ఒప్పందాలు పూర్తయ్యాయి. ప్లాన్ గ్రాంటు పనులకు టెండర్లు పూర్తి కాగా, ఇవి అగ్రిమెంట్ దశలో ఉన్నాయి. ఈ పనులు వచ్చే నెలలో చేపట్టే అవకాశం ఉంది. తాజాగా అదనపు ప్లాన్ కింద మంజూరు చేసిన నిధులకు సంబంధించిన పనులకు వచ్చే నెలలో టెండర్ల ప్రక్రియ చేపడతామని కాకినాడ సర్కిల్‌ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈ జి.కంఠు తెలియజేశారు. రానున్న వేసవి నాటికి జిల్లాలోని రాష్ట్ర రహదారులు, మేజరు జిల్లా రహదారులు పూర్తి స్థాయిలో అభివృద్ధికి అవకాశాలు ఉన్నాయని చెప్పారు. అలాగే ఉమ్మడి జిల్లా పరిధిలోని గుంతలు పూడ్చేందుకు వార్షిక ప్రణాళిక కింద రూ.40 కోట్లు ప్రతిపాదనలు పంపామని అన్నారు.



## పోషక్ మా అత్యుత్తమ కార్యక్రమం

### - రాష్ట్ర మహిళా కమీషన్ సభ్యురాలు షేక్ రోఖియా బేగం

**చిత్తూరు, అక్టోబరు 9 ప్రభాతవార్త:** ఆరు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు వున్న పిల్లలు, గర్భిణీలు, కౌమార దశ బాలికలు, పాలిచ్చే తల్లులను లక్ష్యంగా చేసుకుని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 8వ రాష్ట్రీయ పోషక్ మా కార్యక్రమం అత్యుత్తమమైనదని రాష్ట్ర మహిళా కమీషన్ సభ్యురాలు షేక్ రోఖియా బేగం పేర్కొన్నారు. చిత్తూరు కొంగారెడ్డిపల్లి గవర్నమెంటు ఐటిఐకి సమీపంలోని సిడిపిఓ కార్యాలయంలో గురువారం జరిగిన పోషక్ మాహ్ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమీషన్ సభ్యురాలు షేక్ రోఖియా బేగం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి అంగన్‌వాడీ కేంద్రం నుండి గర్భిణీలు, బాలింతలు, తక్కువ వయస్సు వున్న పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. గర్భిణీలు, పాలు ఇచ్చే బాలింతలు పూర్తి స్థాయిలో పౌష్టిక ఆహారంను తీసుకోవాలని, తద్వారా ఆరోగ్యకర పిల్లలు పుట్టి రాబోయే రోజుల్లో భావి భారత పౌరులుగా తీర్చిదిద్దబడతారన్నారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటేశ్వరీ మాట్లాడుతూ జిల్లాలో పోషక్ మాహ్ కార్యక్రమం పక్కాగా అమలు చేసి అర్హులైన గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలకు పౌష్టికాహారంను అందిస్తున్నామన్నారు. గర్భిణీలు మంచి పౌష్టికాహారం తీసుకుని అనిమియా బారిన పడకుండా అహ్లాదకరమైన పరిస్థితులను కల్పించుకోవాలన్నారు. ఈ కార్యక్రమలో సిడిపిఓ సుగుణకుమారి, డిసిసిఓ సుబ్రమణ్యం, ఐసిడిఎస్ సూపర్‌వైజర్స్, అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్, గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

## కాల్లో గౌరమ్మ.. నీటిలో గౌరమ్మ.. అట్లతద్దె ఆరట్లు.. ముద్దపప్పు మూడట్లు



**అంబాజీపేట, అక్టోబరు 9 ప్రభాతవార్త:** తెలుగువారి ముఖ్య మైన పండుగలలో అట్లతద్ది ఒకటి. ఆశ్రయుజ బహుళ తిదియ నాడు జరుపు కోవడం ఆనవాయితీగా వస్తుంది. అట్ల తద్దె ఆరట్లు... ముద్దపప్పు మూడట్లు.. అంటూ ఆడపడుచులకు, బంధువులకు ముత్తయిదువులకు వాయినాలివ్వడం పరిపాటి. అచ్చ తెలుగు సంప్రదాయానికి ప్రత్యేకగా ముత్తైదువులు, కొత్తగా పెళ్లయిన యువతులు పెళ్లి కాని యువతులు నిర్వ హించుకునే ఆరణాల తెలుగు మహిళ పండగ అట్ల తదియ. సాయం సమయ మందు ముత్తయిదువులకు 11 అట్లు, 11 ఫలాలు, పసుపు కుంకుమ, గాజులు, రవికల ముక్కలు వాయినాలను ఇస్తినమ్మ వాయనం.. పుచ్చుకుంట ినమ్మ వాయనం.. అందించినమ్మ వాయనం.. అందుకున్నానమ్మ వాయనం.. అంటూ వాయినాలు అందించి, నైవైద్యాలు పూర్తిచేసుకుని గోపూజ చేసి, కాల్లో గౌరమ్మ.. నీటిలో గౌరమ్మ అంటూ పాటల పాడుతూ చెరువులు, కాలువలలో పెళ్లిరోజును కట్టుకున్న పట్టుచీరను ధరించి, మట్టిని, వరి దబ్బులను, నవధాన్యాల తో మొలకెత్తిన మొక్కలను, దీపాలను వదిలి, చెట్లకు ఊయలలు కట్టి ఊగుతారు. ముత్తయిదువులు సౌభాగ్యం చేసుకొనే అట్లతద్ది వ్రతంలో చంద్రారాధన ప్రధానమైన పూజ. చంద్రకళలో కొలువైవున్న శక్తి అనుగ్రహం చేత సౌభాగ్యం పెరుగుతుందని, కుటుంబంలో సుఖశాంతులు వర్ధిల్లుతాయని శాస్త్రవచనం. ఈ అట్లతద్ది పండుగను ఉయ్యాల పండగ, గోరింటాకు పండగ అని కూడా అంటారు. కన్నెపిల్లలు పడుచు వాణ్ణి పతిగా పొందాలనుకుంటే తప్పక ఈ వ్రతంను ఆచరించాలని శాస్త్రం చెబుతోంది.

# మైనారిటీ యువతకు ఖతార్‌లో ఉద్యోగ అవకాశాలు

- 13న విజయవాడలో ఎంపిక ఇంటర్వ్యూలు
- నిరుద్యోగ మైనారిటీ యువత సద్వినియోగం చేసుకోవాలి
- రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి

**విజయవాడ, అక్టోబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని నిరుద్యోగ మైనారిటీ యువతకు ఖతార్ దేశంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలను కూటమి ప్రభుత్వం కల్పించడంలో భాగంగా ప్రత్యేకంగా ఎంపిక ఇంటర్వ్యూ లను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ గురువారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.ఏపీ ప్రభుత్వం, స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (ఓఎంసిఏపీ)ద్వారా ఖతార్ దేశంలోని దోహా ప్రాంతంలో హోమ్ కేర్ నర్స్ (రిజిస్టర్డ్ నర్స్) ఉద్యోగాల కొరకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించడం జరిగిందన్నారు.అర్హులైన మైనారిటీ వర్గాల యువతీ యువకులు ఈ క్రింద తెలపబడిన రిజిస్ట్రేషన్ లింక్ (http://naipunyam.ap.gov.in/) ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.హోమ్ కేర్ నర్స్ ఉద్యోగానికి దరఖాస్తు చేసే యువతీ యువకుల వయస్సు 21 నుంచి 40 సంవత్సరాల లోపు ఉండాలన్నారు. బి.ఎస్సీ లేదా జి.ఎన్.యమ్ నర్సింగ్ విద్యార్హత ఉండి, అనుభవం కూడా ఉండాలన్నారు.ఎంపికైన వారికి నెలకు జీతము సుమారు రూ.1.20 లక్షలును ఆదాయపు పన్నును మినహాయించి పొందవచ్చునని, ఉచిత వసతి,రవాణా సదుపాయం కల్పించబడుతుందని తెలిపారు. ఆన్ లైన్ ద్వారా నమోదును ఈనెల 12వ తేదీ లోపు చేసుకోవాలన్నారు. నమోదు చేసుకున్న వారికి ఇంటర్వ్యూలను 13 వ తేదీ నిర్వహించడం జరుగుతుందని,రిజిస్ట్రేషన్ చేసుకోలేక పోయినవారు అదే రోజు ఉదయం 10గంటలకు ఓ ఎం సి ఏ పి కార్యాలయం, గవర్నమెంట్ ఐ.టి.ఐ. కాంపస్, రమేష్ ఆసుపత్రి రోడ్డు, విజయవాడ 520008 నందు జరిగే ఇంటర్వ్యూకు నేరుగా హాజరు కావచ్చునని మంత్రి ఫరూక్ తెలిపారు. కూటమి ప్రభుత్వం నేతృత్వంలో మైనారిటీ వర్గాల



అభివృద్ధికి అందించబడుతున్న ఈ అవకాశాన్ని బి.ఎస్సి/నర్సింగ్ అర్హత కలిగిన మైనారిటీ యువతీ యువకులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని మంత్రి సూచించారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు కోసం 9988853335, 8712655686, 8790118349, 8790117279 ఈ ఫోన్ నెంబర్లకు సంప్రదించడం ద్వారా వివరాలు తెలుసుకోవచ్చుని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.

## లులుకు భూ కేటాయింపుపై హైకోర్టులో మాజీ మంత్రి వడ్డే పిల్

### రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ

**విజయవాడ, అక్టోబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడలో ఆర్టీసికి చెందిన 4.15 ఎకరాలను లులు అంతర్జాతీయ షాపింగ్ మాల్ సంస్థకు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవోతో పాటు బిడ్డింగ్ విధానాన్ని అనుసరించకుండా వివిధ సంస్థలకు భూ కేటాయింపు చేసేందుకు జారీ చేసిన జీఓను సవాలు చేస్తూ మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు దాఖలు చేసిన పిల్‌పై హైకోర్టు స్పందించింది. వివరాలతో కౌంటర్ వేయాలని రాష్ట్ర ప్రభుత్వం, ఆర్టీసి, లులు సంస్థ ఎండీకి నోటీసులు జారీ చేసింది. ఇదే వ్యవహారంపై గతంలో దాఖలైన పిటీషన్లతో ప్రస్తుత పిల్‌ను జతచేయాలని రిజిస్ట్రీని ఆదేశించింది. విచారణను డిసెంబరు 3కు వాయిదా వేసింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవిలతో కూడిన ధర్మాసనం బుధవారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది. అంతకుముందు పిటీషనర్ తరపున సీనియర్ న్యాయవాది ఎ.సత్యప్రసాద్ వాదనలు వినిపిస్తూ బిడ్డింగ్ విధానంలో భూకేటాయింపులు జరిపేందుకు 2012లో ప్రభుత్వం పాలసీని తీసుకొచ్చిందన్నారు. దానికి విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది మార్చిలో జీవో 1 జారీ చేసిందన్నారు. భారీ, అతి భారీ, మెగా ప్రాజెక్టులుగా వర్గీకరించి భూమి విలువలో 1శాతానికి 99ఏళ్ళ లీజుకు ఇచ్చేందుకు నిర్ణయించిందని తెలిపారు. అందులో భాగంగా లులు సంస్థకు ఆర్టీసికి చెందిన భూములు కేటాయించారని వివరించారు. ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం... ప్రతివాదులు కౌంటర్లు దాఖలు చేశాక విచారణ జరుపుతామని పేర్కొంది.

# రైల్వే విద్యుదీకరణ 99 శాతం పూర్తి



### 69,894 కి.మీటర్లకు 69,248 కి.మీటర్ల విద్యుదీకరణ

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 9 ప్రభాతవార్త:** ప్రస్తుత 2025-26 తొలి అర్ధ సంవత్సరంలో రైల్వే విద్యుదీకరణ ప్రాజెక్టు పనులు 99శాతం మైలురాయిని దాటాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రైల్వే శాఖ రూ.6,150 కోట్ల బడ్జెట్‌ను విద్యుదీకరణకు కేటాయించింది. ఈఏడాది సెప్టెంబర్ 30 నాటికి దేశవ్యాప్తంగా 25 రాష్ట్రాలలో (14 రైల్వే జోన్‌లలో) వంద శాతం మైలురాయిని అధిగమించింది. 1925-2025 మధ్య వందేళ్ళలో 69,894 కిలోమీటర్లకు గాను, 69,248 రూట్ కిలోమీటర్ల (ఆర్‌కెఎం )ను విద్యుదీకరించడం ద్వారా 99.1 శాతం మేర విద్యుదీకరణ పనులను రైల్వేశాఖ పూర్తిచేసింది. ఇప్పటికే వందశాతం రైల్వే విద్యుదీకరణ పూర్తి అయిన రాష్ట్రాలు: ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, బీహార్, చండీగఢ్, ఛత్తీస్‌గఢ్ ,డిల్లీ, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, జార్ఖండ్, కేరళ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, మేఘాలయ, నాగాలాండ్, ఒడిశా, పాండిచ్చేరి, పంజాబ్, తెలంగాణ, త్రిపుర, ఉత్తర ప్రదేశ్, ఉత్తరాఖండ్, గుజరాత్, మిజోరం, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో సెప్టెంబర్ ఆఖరునాటికి విద్యుదీకరణ వందశాతం పూర్తికాగా, రాజస్థాన్‌లో 99శాతం, కర్ణాటక 96.49శాతం, తమిళనాడు 97శాతం, గోవా 91.44శాతం, అసోం 99శాతం చొప్పున మొత్తంగా 69,894 కిలోమీటర్లకు గాను, 69,248 ఆర్‌కెఎంల మేర పూర్తి చేసి 99.1శాతం మేర బ్రాడ్ గేజ్ రూట్ కిలోమీటర్ల లను విద్యుదీకరించగా, మిగిలిన 646 కిలో మీటర్ల రైలుమార్గాన్ని 2026నాటికి దేశవ్యాప్తంగా వంద శాతం విద్యుదీకరించ నున్నట్లు రైల్వే అధికారవర్గాలు తెలిపాయి. రైల్వే జోన్‌ల వారిగా పరిశీలిస్తే... సెంట్రల్ రైల్వే, ఈస్ట్ కోస్ట్ రైల్వే, ఈస్ట్ సెంట్రల్ రైల్వే, కొంకణ్ రైల్వే, మెట్రో రైల్వే, నార్త్ సెంట్రల్ రైల్వే, నార్త్ ఈస్టర్న్ రైల్వే, నార్థన్ రైల్వే, దక్షి ణ మధ్య రైల్వే, సౌత్ ఈస్ట్ సెంట్రల్ రైల్వే, ఆగ్నేయ రైల్వే, వెస్ట్ సెంట్రల్ రైల్వే, వెస్టర్న్ రైల్వే జోన్‌లలో వందశాతం విద్యుదీకరణ పూర్తి కాగా, నార్త్ వెస్టర్న్ రైల్వేలో 98 శాతం, సదరన్ రైల్వే 98 శాతం, నైరుతి రైల్వే 95 శాతం, ఈశాన్య సరిహద్దు రైల్వేలో 94 శాతం మేర భారతీయ రైల్వేలో 99.1 విద్యుదీకరణ పూర్తి అయింది.



## బాణసంచా నిల్వలు, అమ్మకాలపై నిఘా పెట్టండి

### ఎన్టీఆర్ కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ, అక్టోబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి:** బాణసంచా అక్రమ నిల్వలు, అమ్మకాలపై అధికారులు నిరంతరం నిఘా నిర్వహించాలని, నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిల్వలు, అమ్మకాలు చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా .జి.లక్ష్మీశ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ నెల 21 నా దీపావళి పండుగ నేపథ్యంలో బాణసంచ నిల్వలు, అమ్మకాల పర్యవేక్షణపై గురువారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ నుండి రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక, విపత్తు నిర్వహణ, మున్సిపల్, వైద్య ఆరోగ్యం, పౌర సరఫరాలు, విద్యుత్ తదితర శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. దీపావళి పండుగ దృష్టిలో పెట్టుకొని బాణసంచా అమ్మకం దారులు పెద్దయెత్తున అక్రమ నిల్వలు చేసే అవకాశం ఉంటుందన్నారు. బాణసంచా అక్రమ నిల్వలు అమ్మకాలు రవాణా పై సంబంధిత అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. అనుమతి లేకుండా బాణసంచను నిల్వ ఉంచి, అమ్మకాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. అనుమతులకు మించి దుకాణం వద్ద అధిక స్టాక్ ఉంచే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర, హెచ్ఎండిఆర్ఓ ఎం లక్ష్మీ నరసింహం, డీసీపీ కేజీవీ సరిత, అగ్నిమాపక అధికారి శంకర్‌రావు, వీఎంసీ అగ్నిమాపక అధికారి నరేష్, ఆర్‌డీవోలు కె.చైతన్య, కె.మాధురి బాలకృష్ణల్ డీఎంహెచ్‌వో ఎం. సుహాసిని, రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

**ఔషధ దుకాణాల్లో కాలం చెల్లిన, నిషేధిత మందులు విక్రయిస్తే కఠిన చర్యలు**

ఔషధ దుకాణాల్లో కాలం చెల్లిన, నిషేధిత మందులు విక్రయిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ హెచ్చరించారు కలెక్టర్ లక్ష్మీశ కలెక్టర్ కార్యాలయంలో ఔషధ విభాగం అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఔషధ దుకాణాల కార్యకలాపాలపై ఆరా తీశారు. అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనముతో నిబంధనల మేరకు దుకాణాలు నిర్వహించేలా నిరంతర పర్యవేక్షణ అవసరమని స్పష్టం చేశారు. అనుభవం లేని వ్యక్తులు మందులు విక్రయిస్తే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని.. ఎప్పటికప్పుడు తనిఖీలకు సంబంధించి నివేదికలు అందించాలని ఆదేశించారు. సమావేశంలో ఔషధ నియంత్రణ పరిపాలన అసిస్టెంట్ డైరెక్టర్ కె. అనిల్ కుమార్, డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు హాజరయ్యారు.



దాతలకు దుర్గమ్మవారి చిత్రపటం అందిస్తున్న దృశ్యం

## రేపు దుర్గమ్మ ఆలయం నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం

**ఇంద్రకీలాద్రి, అక్టోబరు 9 ప్రభాతవార్త:** అమ్మల గన్న అమ్మ బెజవాడ దుర్గమ్మ వారి ఆలయంలో ఆలయానికి ప్రభుత్వం నియమించిన నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం ఈనెల 11న నిర్వహిస్తామని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు.

దుర్గమ్మవారికి ఈనెల 23వ తేదీ గాజుల అలంకారం నిర్వహిస్తామని చెప్పారు. దుర్గమ్మవారి ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన టి.ఈశ్వర దుర్గా నాగేంద్ర గురువారం వారి కుటుంబ పేరిట రు.5,89,055ల విరాళం అందించారు. అలాగే విజయవాడకు చెందిన డి రంగారావు తన తండ్రి డి లక్ష్మయ్య జ్ఞాపకార్థం రు.2,02,116ల విరాళాన్ని అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం వారికి దుర్గమ్మవారి ప్రసాదాలు, శేషవస్త్రం, మెమెంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు అందించారు.

## స్థానిక ఎన్నికల్లో లబ్ధి కోసమే తెలంగాణలో బిసి రిజర్వేషన్

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు లాకా వెంగళరావు



**విజయవాడ, అక్టోబరు 9 ప్రభాతవార్త:** బీసీ రిజర్వేషన్ల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికల లబ్ధి పొందడం కోసం దోబూచులాటాడుతోందని బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు లాకా వెంగళరావు యాదవ్ ప్రకటనలో ఎద్దేవా చేశారు. 45 సంవత్సరాల పైబడి ఈ దేశాన్ని, అనేక రాష్ట్రాలు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ బీసీలకు రిజర్వేషన్‌లు ఇచ్చి బీసీలను అభివృద్ధి చేసి న్యాయం చేయాలని కానీ బీసీలకు చట్టసభల్లో అవకాశం కల్పించాలి అని ఎక్కడ చేసిన సందర్భం లేదన్నారు. మరి నేడు తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల్లో లబ్ధి పొందడం కోసం బీసీలకు 42 రిజర్వేషన్లు అమలు చేస్తామని చెప్పేసి జీ.వో నెంబర్ నైన్ తీసుకొచ్చి వెనకవైపు నుండి పాలించే నాయకులే స్థానిక సంస్థల రిజర్వేషన్లు అమలు జరగకుండా తెలంగాణ హైకోర్టులో పిటిషన్ వేయించి అడ్వకేట్లు పెట్టించి వారే స్టే తీసుకొచ్చి దొంగాట ఆడుతున్నదని దుయ్యబట్టారు. కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదని మరోసారి నిరూపితమైందన్నారు. జనాభా దామాషా ప్రకారం స్వాతంత్రం వచ్చి నాటి నుండి నేటి వరకు కూడా రాష్ట్రాలలో బిసిలకు అన్యాయం జరుగుతోందన్నారు. ప్రభుత్వాలు ఎన్ని వచ్చినా రాజ్యాధికారంలో బిసిలకు భాగస్వామి కల్పించడంలో ప్రభుత్వాలన్నీ ఘోరంగా విఫలం చెందాయని విమర్శించారు. కావున బీసీ సోదరులు ఎక్కడ న్యాయం జరుగుతుంది ఏ విధంగా బీసీలకు రాజ్యాధికారం వస్తుంది అనే ఆలోచన చేసి రాజ్యాధికారం కోసం పోరాటం చేయవలసిన ఆవశ్యకత ఉందని లాక వెంగళరావు యాదవ్ తెలియజేశారు.

## సదరం సర్టిఫికెట్ జారీకి లంచం డాక్టరుకు ఉద్వాసన

**విజయవాడ, అక్టోబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి:** సదరం సర్టిఫికెట్ జారీకి లంచం అడిగిన ఒక వైద్యున్ని ఏపీ ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ ఆదేశాల మేరకు ఉద్యోగం నుంచి తొలిగించారు. మానసిక వైకల్యంతో బాధపడుతున్న ఒక యువతికి సదరం సర్టిఫికేట్ కోసం ఆమె తండ్రి నుంచి లంచం డిమాండ్ చేసిన ఒక ప్రభుత్వ వైద్యుడి పై ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ స్వయంగా ఏసీబీ విచారణ ఆదేశించారు. అనంతరం ఆ నివేదికపై మళ్ళీ మంత్రి విచారించారు. ఆపై వైద్యున్ని తక్షణమే విధుల నుండి తొలగించాలని మంత్రి గురువారం ఆదేశాలు జారీ చేశారు. ఏప్రిల్ 2022లో జరిగిన ఈ సంఘటన జరిగింది. మానసిక సమస్యలతో బాధపడుతున్న ఒక బాలికకు సదరం సర్టిఫికెట్ జారీ చేయడానికి వైయస్సార్ కడప జిల్లా ప్రభుత్వ సర్వజనాసుపత్రి (జిజిహెచ్)లో పిల్లల మానసిక వైద్య నిపుణుడిగా పనిచేస్తున్న ఒక డాక్టరు ఆ బాలిక తండ్రి నుంచి రూ.10 వేలు లంచాన్ని అడిగారు. అంత ఇచ్చుకోలేనని, రూ.5 వేల వరకు ఇవ్వగలనని తండ్రి ప్రాధేయపడ్డారు. వైద్యుడు అంగీకరించకపోవడంతో దిక్కుతోచని ఆ తండ్రి చివరిగా రూ.7వేలు ఇచ్చేందుకు సిద్ధపడ్డాడు. ఆయినా రూ.10వేలు ఇవ్వాల్సిందేనని, అది కూడా రెండ్రోజుల్లో ఏర్పాటు చేయాలని ఆ వైద్యుడు గడువు పెట్టాడు. గతిలేని పరిస్థితుల్లో ఆ తండ్రి జిల్లా కలెక్టర్ నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేశాడు. ఈ విషయాన్ని పరిశీలించాలని అధికారులు ఎసిబిను కోరగా, వారు విచారణ చేపట్టారు. సాక్షుల వాంగ్మూలాలు, లభించిన పత్రాల ఆధారంగా లంచం ఆరోపణ వాస్తవమేనని ఏప్రిల్ 2025లో ఎసిబి తన నివేదికలో స్పష్టం చేసింది. సదరు వైద్యుడు కాంట్రాక్ట్ సేవలందిస్తున్నందున అతనిపై తక్షణమే చర్యలు చేపట్టాలని సిఫారసు చేసింది. మానసిక సమస్యలతో సతమతమవుతున్న బాలిక దుస్థితిని గమనించకుండా తన స్వార్జన కోసం అడ్డదారులు తొక్కాలనుకున్న ఆ వైద్యుడి వైఖరిని తీవ్రంగా పరిగణించిన మంత్రి సత్యకుమార్ యాదవ్ అతనికి తక్షణమే ఉద్వాసన పలకాలని ఆదేశాలు జారీ చేశారు.





## రెడ్ క్రాస్ సేవలు ప్రశంసనీయం

**విజయవాడ, అక్టోబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి:** దసరా మహోత్సవాలలో రెడ్ క్రాస్ సంస్థ అందించిన సేవలు ప్రశంసనీయమైనవని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎన్టీఆర్ జిల్లా ప్రెసిడెంట్ డాక్టర్ జి. లక్ష్మీశ అన్నారు. స్థానిక కలెక్టరేట్లో జరిగిన రెడ్ క్రాస్ వాలంటీర్ల అభినందన సభకు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ జి. లక్ష్మీశ మాట్లాడుతూ. దసరా మహోత్సవాలలో వృద్ధులకు, దివ్యాంగులకు రెడ్ క్రాస్ వాలంటీర్లు మంచి సేవలు అందించారని చెప్పారు. ఉత్సవాలు 11 రోజులపాటు జరిగినా, లక్షలాది భక్తులు హాజరైనా రెడ్ క్రాస్ వాలంటీర్లు అలుపెరగకుండా రాత్రింబవళ్లు పనిచేశారని చెప్పారు. ఉత్సవాలు విజయవంతంగా ముగియడంలో రెడ్ క్రాస్ పాత్ర కూడా ఉందన్నారు. ఇదే సేవాభావంతో భవిష్యత్తులో మరిన్ని ప్రజోపయోగ కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని సూచించారు. ఉత్తమ సేవలు అందించిన రెడ్ క్రాస్ వాలంటీర్లకు జిల్లా కలెక్టర్ అభినందన పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి ఇ.చిట్టిబాబు, సిద్ధార్థ ఫార్మసీ కళాశాల, కేబీఎన్ కళాశాల, పొట్టి శ్రీరాములు ఇంజనీరింగ్ కళాశాలల రెడ్ క్రాస్ యూత్ వింగ్ వాలంటీర్లు, సమన్వయకర్తలు పాల్గొన్నారు.

# కొండంతమమత ప్రేమ గుప్పెడు



ఓ రెండు మారుమూల తండాలు. కాయకష్టంతోనే అక్కడివాళ్ల రోజులు గడిచేది. కానీ, ఊహించని వరదతో ఒక్క పూటలో నిలువ నీడనీ, చేతికొచ్చిన పంటనీ కోల్పోయారంతా. ఇది తెలుసుకున్న ఆ ఇతర గ్రామాల మహిళలు పొరుగు కష్టాన్ని తమదిగా భావించారు. చేయిచేయి కలిపి సాయం అందించారు. అది ఆగస్టు 27... తెలవారుతుండగానే కామారెడ్డి జిల్లా, రాజంపేట మండలంలో కుండపోతగా వాన. వాగు పక్కనే ఉండే ఎల్లాపూర్, నడిమి తండాల ప్రజలు బెంబేలెత్తారు. వాగు ఉప్పొంగి కళ్లెదుటే తమ పశువులు, పంటలు వరదకు కొట్టుకుపోతుంటే.. నిస్సహాయ స్థితిలో ఉండిపోయారు. సమీపంలోని ఎత్తైన ప్రాంతాలూ, ఆవాసాల్లో తలదాచుకొని ప్రాణాలు కాపాడుకున్నారు. వరద తగ్గాక ఇళ్లకు వచ్చి చూస్తే బురద చేరి వస్తువులు, తిండి గింజలూ పనికిరాకుండా పోయాయి. దాంతో బంధువుల ఇళ్లలో తలదాచుకున్నారు. వారి దయనీయ పరిస్థితికి చలించిన ఆ మండల సమాఖ్య మహిళలు గొప్ప ఆశయంతో వారి ఆకలి తీర్చారు.

**ఆచరణలోకి వచ్చిందిలా...** ప్రతి నెలా సమాఖ్య సంఘాల సమావేశం జరుగుతుంది. అలా 15 రోజుల కిందట రాజంపేటలో ఇందిరా క్రాంతి పథం (ఐకేపీ) ఆధ్వర్యంలో మండల సమావేశం జరిగింది. ఎల్లాపూర్, నడిమి తండాల వరద బాధితులకు తమవంతు సాయం చేయాలని గ్రామ సమాఖ్య అధ్యక్షురాళ్లు, ఐకెపి ఎపిఎం రాజారెడ్డి చర్చించారు. 'గుప్పెడు బియ్యం'తో ఆకలి తీర్చాలనుకున్నారు. ఆ ఆలోచనని ఆచరణలో పెట్ట డానికి పెద్ద సమయమేమీ పట్టలేదు. మండలంలో 20గ్రామ సంఘాలు ఉండగా.. వీటి పరిధిలో 583 స్వయం సహాయక సంఘాలు (ఎస్‌హెచ్‌జి) ఉన్నాయి. వీఇల్లో దాదాపు ఆరువేల మంది మహిళలు సభ్యులు. వీళ్లంతా తమ సంఘ సమావేశాల్లో నిర్ణయం తీసుకుని గుప్పెడు బియ్యం ఇవ్వడానికి ముందుకొచ్చారు. మహిలలు తెచ్చిన బియ్యాన్ని పదేసి కిలోల చొప్పున ప్యాక్ చేశారు.



**సేకరించింది 22 క్వింటాళ్లు...** వారం వ్యవధిలోనే 22 క్వింటాళ్ల బియ్యం సేకరించారు. వీటిని మండల కేంద్రానికీ, అక్కడి నుంచి బాధిత తండావాసులకు చేర్చి ఇటీవల అందజేశారు. బాధితులకు బియ్యం పంపిణీలో జిల్లా అధికారులూ చొరవ చూపారు. 'మహిళలు పొదుపులోనే కాదు.. కష్టాల్లో ఉన్నవాళ్లను ఆదుకోవడంలోనూ ముందు నిలిచారు. ఇది వారి ఐక్యతకూ, సేవా గుణానికీ నిదర్శనం' అంటూ కొనియాడారు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్. 'గుప్పెడు బియ్యం' కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మి ృ, కార్యదర్శి లత, కోశాధికారి లావణ్య పాత్ర ఎనలేనిది. స్వయం సహాయక మహిళలు బియ్యంతోపాటు దుస్తులూ, దుప్పట్లనూ బాధితులకు. ' ఆ తండాల మహిళలు మాకు తెలుసు. వారికి కష్టం వచ్చినప్పుడు స్పందించాల్సిన బాధ్యత ఉందనుకున్నాం. ఇదే భావనని సంఘ సభ్యులందరిలో కల్పించాం. వరద బాధితులు తేరుకునే వరకు కనీసం ఆకలి బాధ తీరనుంది. ఇంతకన్నా గొప్ప సంతృప్తి ఏం ఉంటుంది' అంటారు సహాయక సంఘాల మహిళలు. □

# సాంకేతికతతో గ్రామస్తుల కష్టాలను తీర్చారు..


ప్రభుత్వ సేవలు కావాలంటే సుదూరం వెళ్లాలి... ధ్రువపత్రం తీసుకోవాలంటే నెలలు . పోనీ అప్పుడైనా వస్తాయా అంటే ఎన్నో వ్యయప్రయాసలు... అదే ఆ మహిళా లను ఆలోచనలో పడే సింది. పెద్ద చదువులు లేకపోయినా సాంకేతికతను ఉంచుకుని గ్రామస్థుల కష్టాలను తీర్చారు. ఆ ప్రయత్నమే, కౌటుకా, అనితా దేజ్ దాస్‌ను కేంద్ర ప్రభుత్వ అవార్డుకు ఎంపిక చేసేలా చేసింది.

**మా గ్రామానికి ప్రత్యేక వెబ్‌సైట్:**
**-కౌటుకా నాయక్**



మాది ఒడిశాలోని సుకాటి. నాలుగు వేల జనాభా కలిగిన మా పంచాయతీ మైదానం శివారు గిరిజన గ్రామం. పదో తరగతి వరకు చదువుకున్న నేను 2022లో సర్పంచ్‌గా ఎన్నికయ్యాను అప్పటి వరకు జాబ్కార్డు, కులధ్రువీకరణ... ఇలా ఏవి కావాలన్నా ఊరివాళ్లు చాలా దూరం వెళ్లి దరఖాస్తు చేసుకోవాల్సి వచ్చింది. దీనివల్ల ఓ రోజు పని కోల్పోవాల్సి రావడంతో చాలామంది దరఖాస్తు చేసుకోవడమే మానేశారు. దాంతో ఇంటికి వెళ్లాలనుకుంటున్నాను. ఆ ఆలోచనను అధికారులతో పంచుకున్నా. వారి సాయంతో ఒక కామన్ సెంటర్‌ను ఏర్పాటుచేశా. ఇప్పుడు దీని ద్వారా జనన, మరణ, వివాహ ధ్రువీకరణ పత్రాలే కాదు. భూముల మ్యుటేషన్, ఉపాధిహామీ జాబ్కార్డులు, రేషన్‌కార్డు, నల్లాల అను మతి... వంటి సౌకర్యాలను అందుకుంటు న్నారు. మా ఊరి పేరుతో వెబ్‌సైట్ కూడా చేయవచ్చు. ఇందులో సమస్యలపైనా ఫిర్యాదు చేయొచ్చు. ఉచిత వైఫై సదుపాయం ఏర్పాటు చేశాం. ఈ సేవా కోసం 15వ ఆర్థిక సంఘం నిధులు, పీఎంవైఎస్, నరేగా, మినరల్ ఫౌండేషన్, బిజూ గ్రామజ్యోతి యోజన పథకాలను సద్వినియోగం చేసుకున్నాం. ఎన్జీవోల సహకారం తీసుకున్నాం. ఈ-గవర్నన్స్ సేవ వల్ల ప్రజల కష్టాలు తీరాయి. నాణ్యమైన జీవనం సాగించగలుగు తున్నారు. ఈ కృషిని గుర్తించే... తాజాగా కేంద్ర ప్రభుత్వం ఈగవర్నెన్స్ అవార్డుల్లో జ్యూరీ బహుమతిని ప్రకటించింది. ఇందులో భాగంగా రూ.1.25 లక్షల ప్రోత్సాహకం ఇచ్చారు.


**మా పంచాయతీకి ఐఎస్‌వో ధ్రువీకరణ**
**- అనితా దేబ్‌దాస్**



పంచాయతీలకు ఈ-గవర్నెన్స్ అవార్డులు ప్రకటించారు. త్రిపుర రాష్ట్రంలోని మా మజ్లిస్పర్ పంచాయతీ సిల్వర్ అవార్డు కింద రూ.5 లక్షలు గెలుచుకోవడం గర్వంగా ఉంది. నేను ఇంటర్ వరకు చదువుకున్నా. ఏడాదిన్నర కిందట సర్పంచ్ ఎన్నికయ్యా. అంతకముందు ఉప సర్పంచ్‌గా పనిచేశా. అప్పటి గ్రామ ప్రజలు దేనికైనా దరఖాస్తు చేస్తే అవి రావడానికి నెల రోజుల సమయం పట్టేది. రోజువారీ పనులన్నీ మానుకోవలసి వచ్చేది. దానికి పరిష్కారంగా మా పంచాయతీలో ఈ-గవర్నెన్స్ సేవల్ని అందుబాటులోకి తెచ్చాం. గ్రామంలో నాలుగు ఇంటర్నెట్ సర్వీసు సెంటర్లు ఏర్పాటయ్యాయి. మొబైల్ వ్యాన్ ద్వారా ఇళ్ల వద్దకే వెళ్లి సమస్యలను పరిష్కారిస్తాం. గ్రామ పంచాయతీ కార్యాలయం కేంద్రం గానూ మరెన్నో సేవలూ అందిస్తున్నాం. ఇప్పుడు సమీప గ్రామాల ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తాం. పరిష్కారానికి గ్రామ స్థాయిలో పర్యవేక్షణ కమిటీ ఏర్పాటుచేసు కున్నాం. ప్రతి వారం వాటి మీద సమీక్షించు కుంటాం. మా గ్రామంలో ప్రతి వీధికి వైఫై జోన్లు ఏర్పాటు చేశాం. పంచాయతీకి సంబంధించి అన్ని రికార్డులతో పాటు గర్భిణుల వివరాలకు డిజిటలైజేషన్ చేశాం. ఇలా మొత్తం 12 రకాల సేవలందిస్తున్నాం. ఈ సేవలకు గుర్తింపుగా ఇప్పటికే మా పంచాయతీ ఐఎస్వో ధ్రువీకరణ ఉంది. గతంలోనూ సీఎం స్మార్ట్ అవార్డు గెలుచుకున్నాం. తాజాగా ఈ-గవర్నెన్స్ అవార్డుల్లో దేశంలోనే రెండో స్థానం లభించడం ఆనందంగా ఉంది. ఇది నా బాధ్యతను మరింత పెంచింది. □

# పదిలమైన గుండె ఆరోగ్యానికి..

మహిళల గుండె ఆరోగ్యం ప్రధానంగా కొలెస్ట్రాల్ స్థాయుల పైన ఆధారపడి ఉంటుంది. ఇది ఆహారానికి సంబంధించిన అంశం. మహిళల్లో హార్మోన్లు, జీవక్రియలో మార్పులవల్ల, ముఖ్యంగా మెనోపాజ్ దశలో కొలెస్ట్రాల్ గుండె ఆరోగ్యంపైన చెడు ప్రభావం చూపుతుంది. సంతృప్త, ట్రాన్స్ ఫ్యాట్స్ శరీరంలో ఎల్డీఎల్ కొలస్ట్రాల్ని పెంచుతాయి. బదులుగా ఫైబర్ అధికంగా ఉండే శాకాహారాన్ని తీసుకోవాలి. ఇవి లిపిడ్ స్థాయుల్ని నియంత్రిస్తాయి. పప్పులు, ఓట్స్, సెనగలు, రాజ్మాను ఆహారంలో భాగం చేసుకోవాలి. ఆపిల్, జామ, నిమ్మ జాతి పండ్లను ఎక్కువగా తీసుకుంటూనే, పెరుగు, మజ్జిగ, ఇడ్లీ లాంటి వాటిని ఆహారంలో భాగం చేసుకోవాలి. నెయ్యి, వెన్న, రెడ్ మీట్‌కు బదులుగా నట్స్, విత్తనాలు, అవకాడో, ఆలివ్ నూనెని ఆహారంలో భాగం చేసుకుంటే శరీరంలో ఆరోగ్యకరమైన కొవ్వులు పెరుగుతాయి. సాల్మన్ వంటి చేపల్లో ఒమేగా3 ఫ్యాటీ యాసిడ్లు గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు. ఇవి ట్రైగ్లిజరైడ్స్ సంఖ్యను తగ్గించి రక్త ప్రసరణ సాఫీగా సాగేలా



చేస్తుంది. ఇంట్లో, వృత్తిలో ఒత్తిళ్లు, హార్మోన్లలో మార్పులవల్ల ఆహా వేళలతోపాటు తీసుకునే పరిమాణంలోనూ మార్పు ఉంటుంది. కాబట్టి ఆహారాన్ని నిర్ణీత సమయంలో, తగిన మోతాదులో తీసుకోవడం ముఖ్యం గుండె ఆరోగ్యానికి ఇవి ఉండాలి, తినకూడదన్న నియమం లేదు. పరిమితంగా ఏవైన ఉండవచ్చు. అదే సమయంలో పోషకలల్లో భిన్నత్వం ముఖ్యం. దీనికితోడు ఒత్తిడిని నియంత్రణలో ఉంచడం అవసరం. అప్పుడే మహిళల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. □

**చెలి చిట్కా:**

ప్రతిరోజు నుదటిమీద చందనం బొట్టుపెడితే విశిష్ట జ్ఞాపకశక్తి వస్తుంది. మార్కెట్‌లో లభించే తిలకం ముద్రల్ని కుంకుంలోగాని చందనంలో గాని ముంచి పెట్టుకుంటే అందంగా ఉంటుంది.

# విటమిన్ 'డి' తగ్గితే..


**పిల్లలకి ఆటల్లో దెబ్బలు తగలడం సహజమే. అయితే, కొన్నిసార్లు ప్రమాదవశాత్తు చేయో, కాలో కూడా విరుగుతూ ఉంటాయి.** వీటిల్లో చాలావాటికి సర్జరీల అవసరమూ ఉండకపోవచ్చు. అయితే, ఆ చిన్నారికి డి విటమిన్ లోపం ఉంటే మాత్రం అది అతుక్కోవడానికి సమయం పట్టొచ్చుట. అమెరికన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ నేషనల్ చేసిన ఓ స్టడీ దీన్ని వెల్లడిస్తోంది. ఇందులో భాగంగా 188 మంది గాయాలు పాలైన పిల్లల్ని పరీక్షించారట. ఆపై రేడియోగ్రాఫిక్ ఫలితాలతో పోల్చి చూడటం ద్వారా ఈ సూచన సూచించ బడింది. దీంతో మరోసారి పిల్లల ఎదుగుద లలో, ఎముకల దృఢంగా మారడంలో డి విటమిన్ కీలకపాత్ర అనే విషయం వెల్లడైంది. అందుకే, డి. విటమిన్ ఎక్కువగా ఉండే పాలు, పాల ఉత్పత్తులు, చేపలు, తృణధాన్యాలను వారికిచ్చే ఆహారంలో తప్పక చేర్చాలి. ఇక, రోజూ కాసేపైనా కచ్చితంగా చిన్నారులు ఆరుబయట ఆడుకునేలా చూడండి. ముఖ్యంగా ఎండలో చర్మం చురుక్కు మనేదాకా ఉండనివ్వాలి. అంటే దాదాపు ఇరవై నిమిషాల నుంచి గంట వరకూ సమయం పట్టొచ్చు. అప్పుడే విటమిన్ డి శరీరానికి తగినంతగా అందు తుంది. ఎముకలు పుంజుకునేలా చేస్తుంది. □



# దుస్తులు ఓ పద్ధతిలో అమర్చుకోవాలి..

ఉదయం లేవగానే ఇంట్లో పని, ఆపై ఆఫీసు హడావుడి మొదలవుతుంది. ఆ సమయంలో దుస్తుల ఎంపిక, ఆపై వాటిని మ్యాచింగ్ దుపట్టానో, లెగ్గింగో వెతకడం... పెద్ద ప్రహసనమే. ఇలా కాకూడదంటే, బీరువాలో దుస్తులన్నీ ఓ పద్ధతిలో అమర్చుకోవాలి. అప్పుడే కావాల్సినవి క్షణాల్లో తీసుకోవచ్చు. ఏం చేయాలంటే..

**చోటు మిగల్చాలి...** క్రీములు, పౌడర్లు, ఫ్యాన్సీ ఆభరణాల బాక్సులు, హ్యాండ్ బ్యాగులు వంటివి వార్డ్‌రోబ్ లోపలి ప్లాట్‌ఫామ్‌పై ఉంచుతాం. అలాగే హెయిర్ డ్రయ్యర్‌వంటి వాటికీ చోటిస్తుంటాం. అలాకాకుండా బీరువాలో హ్యాంగర్స్ తగిలించే రాడ్‌కు హ్యాంగింగ్ హుక్స్‌ని అటాచ్ చేయాలి. వాటికి హ్యాండ్‌బ్యాగు, తాళాలు, స్కార్ఫ్, టైలు తగిలిస్తే చాలు. అలాగే మార్కెట్లో లభ్యమవుతున్న అడిసిన్ హుక్ బార్ కూడా ఈ సమస్యకు పరిష్కారాన్ని ఇస్తుంది. దీని వెనకున్న స్ట్రిప్ తొలగించి అలమర లోపల గోడకు అతికించాలి. బ్యాగు, గొడుగు, కెమెరా, తాళాలు... వంటివన్నీ దీనికి వేలాడదీయొచ్చు. చివరగా బ్యూటీ క్రీములు, జ్యూయెలరీ బాక్సులను బీరువాలో ఓ పక్కగా ట్రేలో పెడితే సరి. అన్నీ కలగలిసి పోకుండా ఉంటాయి.



**జారకుండా...** సాధారణ హ్యాంగర్‌కు దుస్తులు తగిలిస్తాంటాం. రెండుమూడు రోజులకు వాటి నుంచి దుస్తులు జారి వార్డ్‌రోబ్‌లో చిందరవందరగా కనిపిస్తాయి. ఇలా కాకుండా హ్యాంగర్స్‌కు చివర్లలో రెండువైపులా వెల్వెట్ క్లాత్ ముక్కలు అంటించి యాంటిస్కిడ్ హ్యాంగర్ మార్చాలి. అలాగే ఒకే హ్యాంగర్‌కు అయిదారు దుపట్టాలు తగిలించకుండా వీటికోసం ప్రత్యేకంగా వస్తున్న అర్గనైజర్స్ వాడండి.

**వృథాగా..** వార్డ్‌రోబ్ నిండా దుస్తులుంటాయి. కానీ ఎంపికకు సరైనవాటిని ఎంచుకోవడం కష్టమవుతుంది. దీనికి కారణం చినిగిందనో, కుట్టు ఊడిందనో, బటన్ లేదనో, వదులు లేదా బిగుతుగా ఉందనో వినియోగించని వాటిని కూడా మిగతా వాటితో కలిపి సర్దేస్తాం. ముందుగా రెండు అట్టపెట్టెలు తీసుకుని ఒకదానిపై ఆల్ట్రేషన్, మరొకదానిపై డొనేషన్ అని రాసిన స్లిప్ అంటించాలి. ఆ తర్వాత బీరువాలో వినియోగించన వాటిని విభజించి ఈ అట్టపెట్టెల్లో సర్దాలి సమయం ఉన్నప్పుడు వాటిని బాగుచేయడం, పేదలకివ్వడం చేయొచ్చు. ఇలా ఖాళీ అయిన వార్డ్‌రోబ్ ఉపయోగపడేవి మాత్రమే కనిపిస్తాయి. సమయం వృధా కాదు. అలాగే షెల్ఫ్ డివైడర్స్ ఏర్పాటుతో పిల్లల దుస్తులు, లోదుస్తులు వంటివాటిని సర్దితే అలమరలో అన్నీ ఒకచోటకు కలవకుండా ఉంటాయి. □

## తెలుసుకుందాం..

మగవారితో పోలిస్తే ఆడవారిలో భావోద్వేగాలతో కూడిన పీడకలలు ఎక్కువగా వస్తాయని పరిశోధనలు చెబుతున్నాయి. ఆందోళన, అణచిన భావోద్వేగాలు, హార్మోన్లలో హెచ్చుతగ్గులే ఇందుకు కారణం. అంతేకాదు, అమ్మాయిలకు తమ కలల్ని గుర్తుంచుకునే సామర్థ్యమూ ఎక్కువేనట. □



# దీపారాధన ఎందుకంటే ..

దేవుని ప్రతిమ ముందు దీపం వెలిగించడం మన సంప్రదాయం. ఉదయం, కొందరు సాయంత్రం, ఇంకొందరు ఉదయ సంధ్యల్లో వెలిగిస్తారు. శుభ కార్యాలను ప్రారంభించే ముందు దీపం వెలిగించే ఆచారమూ ఉంది. చీకటి అజ్ఞానానికి, కాంతి జ్ఞానానికి గుర్తు. భగవంతుడు జ్ఞాన స్వరూపుడు. జ్ఞానాన్ని ప్రసాదించే వాడు, పోషించే వాడు కాబట్టి జ్యోతి రూపంలో భగవంతుని ఆరాధిస్తాం. వెలుగు చీకటిని తరిమేసినట్లు జ్ఞానం అజ్ఞానాన్ని తొలగిస్తుంది. జ్ఞానాన్ని తరగని, చౌర్యంకాని అపురూప సంపదగా భావించి వెలిగించి నమస్కరిస్తాం జ్ఞాన స్వరూపమైన కాంతిని శుభ సూచనగా భావించి పెళ్లి, పేరంటం లాంటి సందర్భాల్లో జ్యోతి ప్రజ్వలన చేస్తారు. దీపానికి వాడే తైలం, నెయ్యి మనలోని వాసనలు, స్వార్థపూరిత సంస్కారాలకు సంకేతం కాగా.. అందులోని వత్తి అహంకారానికి ప్రతీక. ఎప్పుడైతే ఆధ్యాత్మిక చింతనతో దీపం వెలిగిస్తారో అప్పుడు వారిలోని మాలిన్య వాసనలు కరిగి, అహంకారం తొలగి పోతుంది.

**దీపం జ్యోతి పరబ్రహ్మ దీపంస్సర్వం తమోపహః**
దీవేన సాధ్యతే సర్వం సంధ్యా దీపం నమోస్తుతే అని ప్రార్థిస్తూ దీపం వెలిగించాలి. అజ్ఞానాన్ని హరించి, జ్ఞానాన్ని ప్రసాదించి, అబద్ధం సిద్ధింపచేసుకునే శక్తినిచ్చే సంధ్యా దీపానికి నమస్కరించాలని భావం. □



ఆధ్యాత్మికం

# మెరిసే యవ్వనం కోసం..



కొంతమందికి చిన్నతనంలోనే ముఖంపై ముడతలు పడుతుంటాయి. ఈ వయసు తక్కువ అయినా ఎక్కువగా కనిపిస్తుంది. మరి ఈ సమస్యను తగ్గించుకోవడానికి రకరకాల చికిత్సలు చేయించుకోవడం, ఏవేవో క్రీములు రాసుకోవడం.. వైద్యం చేస్తున్నారు. ఫలితంగా కొందరికి సమస్య తగ్గకపోగా... కొత్త సమస్యలు పుట్టుకొస్తాయి. కాబట్టి ముందు నుంచే మంచి పోషకాహారం తీసుకోవడం వల్ల వృద్ధాప్య ఛాయలు దరికి రాకుండా.. నవయవ్వనంతో మెరిసిపోవచ్చు.

**బ్లూ బెర్రీలు..** చర్మ సౌందర్యానికి ఉపయోగపడే పాలీఫినోల్స్, యాంటీ ఆక్సిడెంట్లు, ఫ్లేవనాయిడ్స్,



**విటమిన్లు..** మొదలైనవి బ్లూ బెర్రీ పండ్లలో అధికంగా లభిస్తాయి. ఇవి ఫ్రీరాడికల్స్ నుంచి చర్మాన్ని రక్షిస్తాయి. అలాగే కొత్త చర్మకణాలను ఉత్పత్తి చేయడంలోనూ ఇవి సహాయపడతాయి. కాబట్టి వీటిని రోజూ తీసుకోవడం వల్ల నవయవ్వనంతో మెరిసిపోవచ్చు.

**టమాటాలు..** టమాటాల్లో ఉండే లైకోపీన్ సూర్యుడి నుంచి వెలువడే అతినీలలోహిత కిరణాల నుంచి చర్మానికి రక్షణ కల్పిస్తుంది. ప్రతిరోజూ టమాటాలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల రక్తనాళాల్లో రక్తప్రసరణ సజావుగా జరిగి చర్మానికి మెరుపు వస్తుంది.



**తేనె..** తేనెలో ఉండే యాంటీవైరల్, యాంటీఆక్సిడెంట్ గుణాలు చర్మాన్ని నవయవ్వనంగా ఉంచడంలో సహాయపడ తాయి. అందుకే తేనెను ఇంట్లో సహజసిద్ధంగా తయారు చేసుకునే ఫేస్ మాస్కులలో ఉపయోగిస్తారు.

**పెరుగు:** చర్మానికి ఉపయోగపడే బ్యాక్టీరియా పెరుగులో ఉంటుంది. దీనివల్ల చర్మం లోపల, బయటి నుంచి కూడా నవయవ్వనంగా తయారువుతుంది. అలాగే కొన్ని సందర్భాల్లో చర్మం ఎర్రగా మారడం.దద్దుర్లు రావడం జరుగుతుంది. ఇలాంటి సమస్యల్ని తగ్గించుకోవడానికి పెరుగులో ఉండే ప్రొబయోటిక్స్ తోడ్పడతాయి.

**ఓట్స్..** మనకు సహజసిద్ధంగా మొక్కల నుంచి లభించేవి. కాబట్టి వీటిని తినడం వల్ల చర్మకణాలక ఎలాంటి నష్టం వాటిల్లకుండా కాపాడుకోవచ్చు. ఇవేకాకుండా సహజంగా మొక్కల నుంచి లభించేవి.



**గోధుమ, బార్లీ..** వంటి వాటిని కూడా మనం రోజూ ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల చర్మంపై ముడతలు, వృద్ధాప్య ఛాయలు దరికి రాకుండా జాగ్రత్త పడచ్చు.

**గ్రీన్ టీ ...** మన శరీరంలో చర్మం కొత్త చర్మ కణాల ఉత్పత్తయితే తాజాగా, నవనవ్వనంగా కనిపిస్తుంది. కాబట్టి యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా లభించే గ్రీన్ టీని ఆహారంలో భాగం చేసుకోవడం మంచిది. ఎందుకంటే ఇది కొత్త చర్మాన్ని ఉత్పత్తి చేయడంలో.. వాటి అభివృద్ధిలో తోడ్పడుతుంది.

**సరిపడినంత నీరు...** చర్మం నవయవ్వనంగా కనిపించాలంటే మన శరీరంలో తగినంత నీరు ఉండాలి. కాబట్టి నీటి శాతం ఎక్కువగా ఉండే పండ్లను తీసుకోవాలి. వీటితో పాటు యాంటిఅక్సిడెంట్లు ఎక్కువగా ఉండే ఇతర పండ్లు, కూరగాయలను ఎక్కువ మొత్తంలో తినడం అలవాటు చేసుకోవడం వల్ల వృద్ధాప్య ఛాయలు రాకుండా నివారించవచ్చు. □

# చిటికెలో గోధుమ హల్వా



ఒక్కోసారి ఏమైనా తియ్యగా తినాలనిపిస్తుంది. సరిగ్గా అప్పుడే ఇంట్లో స్వీట్లు ఏమీ ఉండవు. అలాంటప్పుడు తక్కువ సమయంలో తయారయ్యే దీన్ని హాయిగా ఆరగించొచ్చు. పండగలూ, ఏమైనా వేడుకలప్పుడు చేసుకున్నా త్వరగానే అయిపోతుంది. ముందుగా కడాయిలో కప్పు గోధుమపిండిని తీసుకుని తక్కువ మంట మీద వేయించాలి. అది కమ్మటి వాసన వస్తున్నప్పుడు కప్పు నెయ్యి వేసుకోవాలి. ఒకేసారి కాకుండా కొంచెం కొంచెం కలపాలి. మరో గిన్నెలో రెండు కప్పుల నీళ్లు మరిగించాలి. వీటిని గోధుమపిండిలో కొద్దికొద్దిగా పోస్తూ బాగా కలపాలి. మొత్తం నీళ్లు పోసేసరికి పిండి మెత్తగా, గుల్లగా అవుతుంది. ఇప్పుడు కప్పు బెల్లం తురుము వేయాలి. ఇది పూర్తిగా కరిగేంతవరకూ కలుపుతూనే ఉండాలి. తర్వాత చిటికెడు యాలకుల పొడి జతచేయాలి. నచ్చితే చివర్లో జీడిపప్పు, కిస్మిస్లనూ వేసుకోవచ్చు. మీరూ ఇంట్లో ప్రయత్నించి చూస్తే.. తయారీ సులువూ, రుచి అద్భుతమని ఒప్పుకుంటారు కూడా. □

10-10pg10exM.qxd OK:10-10pg10exM.qxd 1/1/02 6:15 AM Page 1



## షాంఘై టెన్నిస్ మాస్టర్స్‌లో..

# వరల్డ్ నంబర్ 11 హోల్గర్ ఓటమి




**న్యూఢిల్లీ:** షాంఘై మాస్టర్స్ 2025లో ప్రపంచ నెంబర్ 11 హోల్గర్ రూన్ అనూహ్యంగా ఓటమి పాలయ్యాడు. అతనిపై ప్రపంచ అత్యల్ప నెంబర్ 204 స్థానంలో ఉన్న వాలెంటిన్ వాచెరోట్ విజయం సాధించాడు. షాంఘై మాస్టర్స్ సెమీఫైనల్స్‌లో గురువారం జరిగిన మ్యాచ్‌లో హోల్గర్‌పై 2-6, 7-6 (7/4), 6-4 తేడాతో విజయం సాధించి సెమీఫైనల్‌కు చేరుకున్నాడు. 26 ఏళ్ల ఈ యువకుడితో జరిగిన తొలి సెట్‌ను సునాయాసంగా గెలుచుకునేందుకు రూన్ మూడవ, ఏడవ గేమ్‌లలో బ్రేక్ వేశాడు. డబుల్ ఫాల్ట్ తర్వాత రెండవ సెట్‌లోని నాల్గవ గేమ్‌లో ముందుకు వెళ్లే అవకాశాన్ని వాచెరోట్ ఉపయోగించుకున్నాడు, కానీ రూన్‌కు ఎదురుదెబ్బ తగిలింది. దీంతో వాచెరోట్ గట్టి పట్టుదలతో టైబ్రేక్‌ను సాధించాడు. నియంత్రణ సాధించడంలో విఫలమైనందున రూన్ మరిన్ని ప్రయత్నాలు చేసి, టైబ్రేక్‌లో రెండు ఏస్‌లు కొట్టినప్పటికీ, చివరికి రెండవ సెట్‌ను వదులుకున్నాడు. మూడవ సెట్ యొక్క ఏడవ గేమ్‌లో అతను సమయ ఉల్లంఘనకు గురై, వాచెరోట్‌కు బ్రేక్ ఇవ్వడానికి మూడు అనవసర తప్పిదాలు చేయడంతో అతని ఓటమి ఖాయమైంది. హోల్గర్ రూన్ చివరి ప్రయత్నం చేసినప్పటికీ వాచెరోట్ అనూహ్యంగా పాయింటు సాధించి అసంభవమైన విజయాన్ని సాధించాడు.

## అసియా కప్ క్వాలిఫైయర్‌లో

# భారత్, సింగపూర్ మ్యాచ్ డ్రా



**న్యూఢిల్లీ:** ఎఎఫ్‌సి ఆసియా కప్ 2027 క్వాలిఫైయర్ మ్యాచ్‌లో సింగపూర్‌తో జరిగిన మ్యాచ్‌ను భారత్ 1-1తో డ్రాగా ముగించింది. గురువారం నేషనల్ స్టేడియంలో జరిగిన క్వాలిఫైయం మ్యాచ్‌లో రెండవ అర్ధభాగం ప్రారంభంలో సింగపూర్‌తో భారత్ జట్టు (బ్లూ టైగర్స్) హోరా హోరీగా పోరు సాగించింది. రహీమ్ అలీ చివరిలో నాటకీయ సమం చేయడం ద్వారా విలువైన పాయింట్‌ను కాపాడుకున్నాడు. ఆట ప్రారంభం నుంచే భారత్ పట్టుదల ప్రదర్శించి, దాడులను చేయడంతో ప్రారంభమైంది. కానీ మొదటి అర్ధభాగం ముగిసేసరికి సింగపూర్ మ్యాచ్‌లో మరింతగా పోరు సాగింది. లయన్స్ జట్టు గురుప్రీత్ సింగ్ సంధును గోల్ అవకాశాలను సృష్టించింది. కానీ భారత్ 0-0తో బ్రేక్ స్థాయికి చేరుకుంది. రెండవ అర్ధభాగం భారత్‌కు ప్రారంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. పునఃప్రారంభమైన ఒక నిమిషం తర్వాత సందేశ్ జింగాన్‌కు రెండవ పసుపు కార్డు వచ్చింది. దీనితో బ్లూ టైగర్స్ పది మందితో మిగిలిపోయింది. సింగపూర్ వెంటనే సంఖ్యాపరమైన ప్రయోజనాన్ని సద్వినియోగం చేసుకుంది, ఇఖ్సాన్ ఫాండి అహ్మద్ 46వ నిమిషంలో ప్రతిష్టంభనను ఛేదించాడు. ఎదురుదెబ్బ తగిలినప్పటికీ, భారతదేశం దృఢంగా నిలిచింది. గురుప్రీత్ సింగ్ సంధు అనేక కీలక సేవ్‌లను చేసి లోటును ఒకే చోట ఉంచాడు. చివరగా, 89వ నిమిషంలో, రహీమ్ అలీ డిఫెన్సివ్ లోపంతో పాటు, సింగపూర్ గోల్ కీపర్ ఇజ్వాన్ మహబుద్ స్లిప్ ను సద్వినియోగం చేసుకుని గోల్ చేసి స్కోరును సమం చేశాడు.

## వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో

# భారత్‌కు తొలిసారి పతకం ఖాయం

### క్వార్టర్ ఫైనల్లో కొరియాపై విజయం

**న్యూఢిల్లీ:** బిడబ్ల్యూఎఫ్ ప్రపంచ జూనియర్ ఛాంపియన్‌షిప్-2025లో భారత్ మిశ్రమ జట్టు తొలిసారిగా పతకాన్ని ఖాయం చేసుకుంది. రెండు దశాబ్దాల కరువుకు ముగింపు పలికి ఆతిథ్య జట్టు క్వార్టర్ ఫైనల్స్‌లో కొరియాను ఓడించింది. గౌహతిలోని నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో గురువారం జరిగిన చారిత్రాత్మక ప్రపంచ జూనియర్ మిక్స్‌డ్ టీమ్ ఛాంపియన్‌షిప్‌లో పతకాన్ని ఖరారు చేసుకుంది. దాదాపు మూడు గంటల పాటు జరిగిన ఉత్కంఠభరితమైన క్వార్టర్ ఫైనల్ పోరులో ఆతిథ్య జట్టు విజయం సాధించింది. తొలి సెట్‌లో కొరియాను 44-45, 45-30, 45-33 తేడాతో ఓడించి, ఆసియా అండర్ 19 మిక్స్‌డ్ టీమ్ ఛాంపియన్ ఇండోనేషియాతో సెమీఫైనల్ పోరుకు సిద్ధమైంది.




అలాగే ఇండోనేషియా 45-35, 45-35 తేడాతో చైనీస్ తైపీని ఓడించింది. సెమీఫైనల్‌కు చేరుకోవడం ద్వారా ప్రపంచ జూనియర్ ఛాంపియన్‌షిప్ చరిత్రలో భారతదేశానికి తొలి మిశ్రమ జట్టు పతకం ఖాయమైంది. క్వార్టర్ ఫైనల్స్ తొలి బాలుర డబుల్స్‌లో భార్గవ్ రామ్ అరిగెల-విశ్వ తేజ్ గొబ్బూరు 5-9 తేడాతో చో హ్యోంగ్ వూ-లీ హ్యోంగ్ వూ చేతిలో ఓడిపోవడంతో మొదటి సెట్ అలాగే సాగింది. బాలికల డబుల్స్‌లో వెన్నల-రేషికా యు జంట 10-9 తేడాతో చియోన్ హ్యే ఇన్-మూన్ ఇన్ సియోలను ఓడించి ఒక పాయింట్ తేడాతో లోటును తగ్గించగలిగింది. ఆ తర్వాత రౌనక్ చౌహాన్ చోయ్ అహ్ సెయుంగ్‌ను 11-9 తేడాతో ఓడించి వారిని ఒక పాయింట్ దగ్గరకు తీసుకువచ్చారు.




## మహిళల ప్రీమియర్ లీగ్:

# నవంబర్ 25న వేలం


### ఐదుగురిని మాత్రమే కొనసాగించే అవకాశం

**న్యూఢిల్లీ:** మహిళల క్రికెట్‌కు విశేష ఆదరణ కల్పించిన మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపిఎల్) మరో ఎడిషన్‌కు సిద్ధమవుతోంది. గత మూడు సీజన్లు అభిమానులను అలరించిన ఈ మెగా టోర్నీ నాలుగో సీజన్ రాబోతోంది. అంతకంటే ముందుగా వేలం నిర్వహణకు కసరత్తు జరుగుతోంది. నవంబర్ 25 లేదా 29న ఆక్షన్ జరిపేందుకు నిర్వాహకులు సన్నాహకాలు చేస్తున్నారు. ఈ ప్రక్రియలో భాగంగానే ఎంతమందిని అట్టిపెట్టుకోవాలి? రైట్ టుమ్యాచ్? వంటివాటి గురించి ఫ్రాంచైజీలకు నిర్వాహకులు గురువారం ఈమెయిల్ ద్వారా కీలక సూచనలు చేశారు. ఈసారి ఐదుగురినిమాత్రమే అట్టిపెట్టు కునేందుకు ఫ్రాంచైజీలకు అనుమతిచ్చారు. ఇందులో గరిష్ఠంగా భారత క్రికెటర్లు ముగ్గురు, విదేశీయులు ఇద్దరు ఉండాలని సూచించారు. భారత క్రికెటర్లలో ఇద్దరు అన్‌క్యాప్డ్ ప్లేయర్లను రీటైన్ చేసుకునేందుకు ఒకే చెప్పారు. నవంబర్ 5వ తేదీలోపే అన్ని యాజమాన్యాలు తమ రీటైన్ ప్లేయర్ల జాబితాను వెల్లడించాలని తెలిపారు. పేర్ల నమోదుకు నవంబర్ 18 ఆఖరు తేదీ. నవంబర్ 20న వేలంలో నిలిచిన ప్లేయర్ల పేర్లను బీసీసీఐ విడుదల చేయనుందని సమాచారం. అలాగే రైట్ టు మ్యాచ్‌ను అనుమతిస్తూ నిర్వాహకులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఒక ఫ్రాంచైజీ ఐదు ఆర్టీఎమ్‌లో పాల్గొనవచ్చు. ఒకవేళ ఫ్రాంచైజీ నలుగురిని అట్టిపెట్టుకుంటే వాళ్లకు ఒకేఒక ఆర్‌టీఎమ్ ఛాన్స్ ఉంటుంది. అలానే ముగ్గురిని రీటైన్ చేసుకుంటే రెండు ఆర్‌టీఎమ్స్‌లోపాల్గొనవచ్చు. ఇద్దరిని రీటైన్‌చేసుకుంటేమూడు ఆర్‌టీఎమ్స్, ఒక్కరినే అట్టిపెట్టుకుంటే నాలుగు ఆర్‌టీఎమ్స్ లభిస్తాయి. ఇక ఈ వేలంలో ఫ్రాంచైజీలు రూ.15 కోట్లు ఖర్చు చేయనున్నాయి. ఒక క్రికెటర్‌కు మాత్రమే రూ.3.5 కోట్లు చెల్లించే అవకాశముంది. రెండో ప్లేయర్‌కు రూ.2.5 కోట్లు, మూడో ప్లేయర్‌కు రూ.1.75కోట్లు, నాలుగో బ్యాటర్‌కు రూ.1 కోటి..ఐదుగురు ప్లేయర్లకు రూ.50 లక్షలు వేలం పాట పాడాల్సి ఉంటుంది. ఒక ఫ్రాంచైజీ ఐదుగురిని అట్టిపెట్టుకుంటే వాళ్ల పర్స్ నుంచి రూ.9.75ను తొలగిస్తారు. ఒకవేళ నలుగురిని రీటైన్ చేసుకుంటే.. రూ.8.75 కోట్లు.. ముగ్గురికి రూ.7.75 కోట్లు, ఇద్దరిని రీటైన్ చేసుకుంటే రూ.6 కోట్లు కట్ చేస్తారు.

## రంజీ ట్రోఫీలో

# హైదరాబాద్ కెప్టెన్‌గా తిలక్

**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక రంజీ ట్రోఫీలో హైదరాబాద్ జట్టును టీమిండియా స్టార్ బ్యాటర్ తిలక్ వర్మ నడిపించనున్నాడు. ఢిల్లీతో ఈ నెల 15 నుంచి ప్రారంభమయ్యే రంజీ మ్యాచ్ కోసం హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) సెలెక్షన్ కమిటీ 15 మంది సభ్యులతో కూడిన జట్టును ప్రకటించింది. అంతర్జాతీయ క్రికెట్‌లో దుమ్ము రేపుతున్న తిలక్ తిరిగి కెప్టెన్‌గా నియమించింది. అతనికి రాహుల్ సింగ్ డిప్యూటీగా వ్యవహరించనున్నాడు. ఈ రంజీ కి టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ సిరాజ్ దూరంగా ఉన్నాడు. ఆస్ట్రేలియా పర్యటన, సౌతాఫ్రికాతో టెస్ట్ సిరీస్‌ల నేపథ్యంలో దేశవాళీ క్రికెట్ నుంచి సిరాజ్‌కు విశ్రాంతి కల్పించారు. హైదరాబాద్ జట్టులో సీవీమిలింద్, తన్మయ్అగర్వాల్, అభిరత్‌రెడ్డి, హిమతేజ, తనయ్ త్యాగరా



జన్, రోహిత్ రాయుడు, నిశాంత్, అనికేత్, కార్తికేయ, అలీ కాచి డైమండ్, రాహుల్ రాదేశ్ తమ స్థానాలను నిలబెట్టుకున్నారు. నితేష్, సాయి ప్రజ్ఞయ్, రక్షన్‌రెడ్డి, నితేష్ కనాలా, మిఖిల్ జైస్వాల్ స్టాండ్‌బైలుగా ఎన్నికయ్యారు. ఆస్ట్రేలియా పర్యటనలో ఐదు టీ20ల సిరీస్‌కు తిలక్ వర్మ ఎంపికయ్యాడు. ఈ క్రమంలో అతను రెండో రంజీ మ్యాచ్‌కు దూరం కానున్నాడు. కాగా గత సీజన్‌లో ఎలైట్ గ్రూప్‌బీలో ఆడిన హైదరాబాద్ జట్టు7 మ్యాచ్‌లకు 2మాత్రమే గెలిచింది.మరో2 మ్యాచ్‌లను డ్రాచేసుకొని మూడింటిలో ఓడింది. లీగ్ దశలోనే టోర్నీ నుంచి నిష్క్రమించింది.

# టిసిఎస్ నికరలాభం రూ.12,075 కోట్లు




## గతేడాదికంటే 1.4% వృద్ధి

### వాటాదారులకు రెండో మధ్యంతర డివిడెండ్

**ముంబయి, అక్టోబరు 9:** భారతీయ ఐటీ సేవల రంగంలో అతిపెద్ద సంస్థగా ఉన్న టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ రెండో త్రైమాసికంలో కంపెనీ నికరలాభం రూ.12,075 కోట్లుగా వెల్లడించింది. గతేడాది ఇదే రెండో త్రైమాసికంలో నికరలాభం రూ.11,909 కోట్లతో పోలిస్తే ఈసారి 1.4 శాతం వృద్ధి చెందినట్లు వెల్లడించింది. అయితే, మార్కెట్ అంచనాలను అందుకోలేకపోయింది. మార్కెట్ అంచనాల ప్రకారం కంపెనీ నెట్ ప్రాఫిట్ రూ.12,573 కోట్లుగా ఉండగా ఫలితాల్లో రూ.12,075 కోట్లకు పరిమితమైంది. టాటా గ్రూప్ టెక్ దిగ్గజం ఆపరేషన్స్ రాబడులు రెండోత్రైమాసికంలో 2.4శాతం వృద్ధి చెంది రూ.64,259 కోట్ల నుంచి రూ.65,799 కోట్లకు చేరింది. వాటాదారులకు ఈ ఏడాది రెండో మధ్యంతర డివిడెండ్ ప్రకటించింది. ఒక్కో ఈక్విటీ షేరుకు రూ.11 చొప్పున మధ్యంతర డివిడెండ్ చెల్లిస్తామని తెలిపింది. ఇందుకు సంబంధించిన రికార్డ్ తేదీని ఈనెల 15గా నిర్ణయించింది. అర్హులైన షేర్ హోల్డర్లకు డివిడెండ్ నవంబర్ 4న ఖాతాల్లో జమ చేస్తామని వెల్లడించింది. ఇక ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికం ఏప్రిల్ జూన్‌లో కంపెనీ ఆదాయం రూ.63,437 కోట్లతో పోలిస్తే ఈసారి రెవెన్యూ 3.7 శాతం పెరిగింది. స్థిరకరెన్సీలో 0.8 శాతం వృద్ధి సాధించింది. త్రైమాసికం వారీగా టిసిఎస్ ఇంటర్నేషనల్ రెవెన్యూ 0.6 శాతం పెరిగినట్లు తెలిపింది. ఇక కంపెనీ ఆపరేటింగ్ మార్జిన్ 25.2 శాతం వద్ద ఉంది.త్రైమాసికం వారీగాచూస్తేచూస్తే 70 బేసిస్ పాయింట్లు పెరిగింది. నెట్ మార్జిన్ 19.6 శాతంగా ఉన్న క్రమంలో కంపెనీ నెట్ ఇన్‌కమ్ 8.4 శాతం వృద్ధి నమోదు చేసినట్లు టిసిఎస్ తెలిపింది. రెండో త్రైమాసిక ఫలితాల ప్రకటన నేపథ్యంలో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ షేరు ధర లాభాల్లో ముగిసింది. గురువారం మార్కెట్లు ముగిసే సమయానికి కంపెనీ షేరు బిఎస్ఇలో రూ.3061.95 వద్ద ముగిసింది. క్రితం రోజు ముగింపుతో పోలిస్తే 1.16 శాతం లాభపడింది. ఈసారి ఫలితాల్లో రాణిస్తుందన్న అంచనాలతో ఇన్వెస్టర్లు ఈ షేర్లు కొనేందుకు మొగ్గు చూపడంతో షేర్లు లాభాల్లో ముగిసినట్లు తెలుస్తోంది.

# ఎస్ఎంఇలకోసం ఫోన్‌పే 'స్మార్ట్‌ప్యాడ్'

**ముంబయి, అక్టోబరు 9:** దేశంలోని చిన్న, మధ్య తరహా వ్యాపారుల డిజిటల్ చెల్లింపుల స్వీకరణలో విప్లవాత్మక మార్పు తీసుకువచ్చేందుకు ప్రముఖ ఫిన్‌టెక్ సంస్థ ఫోన్‌పే ముందుకొచ్చింది. యూపిఐ సౌండ్‌బాక్స్‌తో పాటు కార్డు చెల్లింపులను కూడా స్వీకరించేలా ఒకే పరికరంలో రెండు సదుపాయాలను అందిస్తూ 'ఫోన్‌పే స్మార్ట్‌పాడ్'ను ఆవిష్కరించింది. గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ 2025 వేదికగా ఈ సరికొత్త హైబ్రిడ్ డివైజ్‌ను కంపెనీ పరిచయం చేసింది. ప్రస్తుతం చాలామంది




వ్యాపారులు యూపిఐ చెల్లింపుల కోసం స్మార్ట్‌స్పీకర్లను వాడుతున్నారు. అయితే, కార్డు ద్వారా చెల్లించాలనుకునే కస్టమర్లు వచ్చినప్పుడు, పిఓఎస్ మెషిన్ లేకపోవడంతో వ్యాపారాన్ని కోల్పోతున్నారు. ఈ సమస్యకు పరిష్కారంగా ఫోన్‌పే ఈ స్మార్ట్‌పాడ్‌ను రూపొందించింది. ఇది స్మార్ట్‌స్పీకర్, పాయింట్ ఆఫ్ సేల్ (పిఓఎస్) పరికరాల కలయికగా పనిచేస్తుంది. తద్వారా వ్యాపారులు తక్కువ ఖర్చుతోనే అన్ని రకాల డిజిటల్ చెల్లింపులను సులభంగా స్వీకరించవచ్చు. పూర్తిగా భారత్‌లోనే తయారైన ఈ పరికరం, వ్యాపారుల అవసరాలకు తగ్గట్టుగా రూపొందించబడింది. ఈ స్మార్ట్‌పాడ్ మాస్టర్‌కార్డ్, వీసా, రూపే, అమెరికన్ ఎక్స్‌ప్రెస్ వంటి అన్ని ప్రధాన నెట్‌వర్క్‌లకు చెందిన కార్డులను అంగీకరిస్తుంది. ఎన్ఎఫ్‌సి (ట్యాప్ అండ్ పే), ఇఎంవి చిప్ (డిప్ అండ్ పే) కార్డులతో చెల్లింపులు చేయవచ్చు. కస్టమర్లకు కనిపించేలా ఒక డిస్‌ప్లే, వ్యాపారి కోసం మరో డిస్‌ప్లే ఉండటం దీని ప్రత్యేకత. పిన్ ఎంటర్ చేయడానికి కీప్యాడ్, లావాదేవీల కోసం ఈరసీదుల వంటి అత్యాధునిక ఫీచర్లు కూడా ఇందులో ఉన్నాయి. ఈ ఆవిష్కరణపై ఫోన్‌పే చీఫ్ బిజినెస్ ఆఫీసర్ యువరాజ్ సింగ్ షెకావత్ మాట్లాడుతూ మా పాత స్మార్ట్‌స్పీకర్లు క్యూఆర్ కోడ్ చెల్లింపులను సులభతరం చేస్తే, ఈ స్మార్ట్‌పాడ్ ఒక అడుగు ముందుకేసి కార్డు చెల్లింపులను కూడా సాధ్యం చేస్తోంది. తక్కువ ఖర్చుతో అన్ని రకాల డిజిటల్ పేమెంట్స్‌ను స్వీకరించాలనుకునే చిన్న వ్యాపారులకు ఇది ఎంతో ఉపయోగపడుతుంది. దీనివల్ల వినియోగదారులు తమకు దగ్గర్లోని చిన్న దుకాణాల్లో కూడా కార్డులను వాడగలుగుతారని వివరించారు. స్మార్ట్‌స్పీకర్ 2.0లోని సెలబ్రిటీ వాయిస్ కన్ఫర్మేషన్, 4జి నెట్‌వర్క్, ఫాస్ట్ ఛార్జింగ్ వంటి ఫీచర్లు కూడా ఇందులో కొనసాగుతాయని ఆయన తెలిపారు.



# ఫోర్బ్స్ బిలియనీర్ ముకేష్ అంబాని

**ముంబయి, అక్టోబరు 9:** రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముకేశ్ అంబానీ మరోసారి ఫోర్బ్స్ కుబేరుల జాబితాలో అగ్రస్థానంలో నిలిచారు. ఫోర్బ్స్ తాజాగా విడుదలచేసిన భారత్‌లోని 100 మంది సంపన్నుల జాబితాలో ముకేశ్ అంబానీ ఫస్ట్ ప్లేస్‌ను సొంతం చేసుకున్నారు. ప్రస్తుతం ఆయన సంపద 105 బిలియన్ డాలర్లుగా ఉంది. గతేడాదితో పోలిస్తే ముకేశ్ సంపద 12 శాతం క్షీణించింది. ఇక ముకేశ్ అంబానీ తర్వాత 92 బిలియన్ డాలర్లతో గౌతమ్ అదానీ రెండో స్థానంలో ఉన్నారు.

ఒపి జిందాల్‌కు చెందిన సావిత్రి జిందాల్ 40 బిలియన్ డాలర్లతో మూడోస్థానంలో, టెలికం దిగ్గజం సునీల్ మిట్టల్ 34 బిలియన్ డాలర్లతో నాలుగో స్థానంలో, టెక్ బిలియనీర్ శివ నాడార్ 33 బిలియన్ డాలర్లతో ఐదో స్థానంలో నిలిచారు. 2025 ఫోర్బ్స్ జాబితాలో 100 మంది దేశీయ కుబేరుల సంపద విలువ 9 శాతం (100 బిలియన్‌డాలర్లు) పడిపోయి 1ట్రిలియన్ డాలర్లకు చేరింది. ఇందుకు పలు కారణాలు ఉన్నట్లు ఫోర్బ్స్ నివేదించింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.




## ప్రపంచ వేదికపై భారత ప్రజాస్వామ్య వైభవాన్ని చాటిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు

ప్రభాతవార్త-విశాఖపట్నం

భారత ప్రజాస్వామ్య వ్యవస్థ అత్యంత పటిష్టమైనదని, ప్రజలే ఇక్కడ సార్వభౌములని ఏపీ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. బార్బడోస్‌లోని బ్రిడ్జ్‌టౌన్ లో జరుగుతున్న 68వ కామన్వెల్త్ పార్లమెంటరీ సదస్సులో భాగంగా గురువారం జరిగిన "పార్లమెంటరీ స్క్రుటినీ ఫర్ ఇంప్రూవ్డ్ డెమోక్రసీ" అనే అంశంపై ఆయన కీలక ప్రసంగించారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు 10వ పేజీలో

## నర్సీపట్నంలో వైసీపీకి గట్టి షాకిచ్చిన 'విజయ్'

### మాజీ మున్సిపల్ చైర్ పర్సన్, మాజీ వైస్ చైర్మన్‌లు టీడీపీలో చేరిక






# ఆధునిక దేవాలయాలను అమ్మేస్తారా..?

### పేదలకు వైద్యాన్ని దూరం చేస్తారా? చంద్రబాబు మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేస్తున్నారు : మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి




## విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులకు అండగా ఉంటాం..

### ప్లాంట్‌ను కాపాడుకోవడమే వైఎస్సార్‌సీపీ లక్ష్యం : వైఎస్ జగన్ స్పష్టీకరణ



విశాఖపట్నం, అక్టోబర్ 8, ప్రభాతవార్త

నర్సీపట్నం పర్యటనలో భాగంగా గురువారం విశాఖపట్నంలో రోడ్డు మార్గంలో వెళ్తుండగా, మాజీ సీఎం, వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని కలిసిన విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులు సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. స్టీల్ ప్లాంట్‌ను కాపాడతామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన టీడీపీ కూటమి, ఆ తర్వాత తమను మోసం చేస్తోందని వారు తెలిపారు. ప్లాంట్‌ను ఎలాగైనా కాపాడాలని వారు విజ్ఞప్తి చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికుల విజ్ఞప్తిపై వైఎస్ జగన్ సానుకూలంగా స్పందించారు. తాము అధికారంలో ఉన్నా, విపక్షంలో ఉన్నా.. ఎప్పుడూ తమ వైఖరి ఒక్కటేనని, అది విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకోవడమే అని ఆయన స్పష్టం చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ స్టీల్ ప్లాంట్ కార్మికులకు తోడుగా ఉంటుందని, ప్లాంట్ ప్రైవేటీకరణ కాకూడదన్నదే తమ లక్ష్యమని తేల్చి చెప్పారు. ఆ దిశలో కృషి చేస్తామని స్టీల్ ప్లాంట్ కార్మికులకు వైఎస్ జగన్ హామీ ఇచ్చారు. కాగా, విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులు ప్రధానంగా మూడు డిమాండ్లు ప్రభుత్వం ముందు ఉంచుతున్నారు. స్టీల్‌ప్లాంట్‌పై కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని మార్చుకునేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ప్రత్యేకంగా గనులు 10వ పేజీలో

## 50 శాతం మెడికల్ సీట్లు ప్రైవేటు కోటాకు కేటాయించింది జగన్ ప్రభుత్వమే

### పీపీపీ విధానం వల్లే రాష్ట్ర విద్యార్థులకు అదనంగా 220 సీట్లు లభ్యం -ఇతర రాష్ట్రాల్లో కూడా ఇదే విధానం - జగన్ మాత్రం అవగాహనలేని విమర్శలు -ప్రజా వనరుల దోపిడీ చేసినది జగన్ ప్రభుత్వం -హెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ నిర్మాణమే కూటమి ప్రభుత్వ లక్ష్యం : రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు

విశాఖపట్నం, అక్టోబర్ 9, ప్రభాతవార్త



రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఈరోజు బహిరంగ లేఖ విడుదల చేస్తూ జగన్ ప్రభుత్వ అబద్ధాలను, ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నాలను తీవ్రంగా ఖండించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పీపీపీ విధానం వల్ల రాష్ట్ర విద్యార్థులకు మెరుగైన వైద్య విద్యా అవకాశాలు లభిస్తాయి. కానీ జగన్ ప్రభుత్వం నాటకం ఆడి, తన కాలంలో చేసిన తప్పులను ఇప్పుడు ఇతరులపై మోపేందుకు ప్రయత్నిస్తోంది అని పల్లా స్పష్టం చేశారు.

**ప్రైవేట్ కోటాకు 50 శాతం సీట్లు కేటాయించింది జగన్ ప్రభుత్వమే**

ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 50 శాతం సీట్లు ప్రైవేటు కోటాకు కేటాయిస్తూ జీ.ఓ. నం.107, 108, 133లను విడుదల చేసింది జగన్ ప్రభుత్వం. ఇది పచ్చి వాస్తవం. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అదే అంశాన్ని విద్యార్థుల మేలు దిశగా పీపీపీ విధానంలో అమలు చేస్తే, దానిని తప్పుగా చూపే ప్రయత్నం ప్రజలను మోసం చేయడమే అని అన్నారు.

**జగన్ హయాంలో 18% పనులు కూడా పూర్తి కాలేదు**

జగన్ ప్రభుత్వ కాలంలో రాష్ట్ర నిధులు రూపాయి కూడా మెడికల్ కాలేజీల నిర్మాణాలకు ఖర్చు కాలేదని పల్లా గారు వెల్లడించారు. నిర్మాణాలకు ఉపయోగించిన మొత్తం రూ.1,550 కోట్లు కేంద్ర ప్రభుత్వ నిధులే. రాష్ట్రం నుంచి ఒక్క రూపాయి కూడా ఖర్చు కాలేదు. నాలుగేళ్ల జగన్ పాలనలో నిర్మాణాలు పూర్తి అయినవి కేవలం 18 శాతం మాత్రమే. అదే రీతిలో కూటమి ప్రభుత్వం కొనసాగితే, 17 కాలేజీల నిర్మాణానికి 15 ఏళ్లు పడతాయి" అని వివరించారు.

**జగన్ కాలంలో మురిగిపోయే సీట్లు - కూటమి విధానంతో రక్షణ**

జగన్ పాలన కొనసాగితే 1,750 మెడికల్ సీట్లు మురిగిపోయే ప్రమాదం ఉండేది. పీజీ సీట్లు కూడా కోల్పోయే పరిస్థితి ఏర్పడేది. కానీ పీపీపీ విధానంతో ప్రభుత్వం నడపడం వలన ప్రభుత్వ కోటాలోనే 110 సీట్లు అదనంగా లభిస్తున్నాయి. ప్రైవేట్ కోటాలో కూడా మరో 110 సీట్లు పెరుగుతాయి. మొత్తం 220 సీట్లు విద్యార్థులకు అదనంగా లభించనున్నాయి" అని పల్లా గారు స్పష్టం చేశారు.

**పీపీపీ పద్ధతిలో ప్రభుత్వ కోటా కొనసాగుతుంది - ప్రభుత్వ ఫీజు యథాతథం**

ప్రస్తుత పీపీపీ పద్ధతిలో కూడా 50 శాతం సీట్లు ప్రభుత్వ కోటాలోనే భర్తీ 10వ పేజీలో

## వీఎంఆర్డీఏ మెట్రో కమిషనర్ కేఎస్ విశ్వనాథన్‌కు బదిలీ

**రాష్ట్ర సమాచారశాఖ డైరెక్టర్ నియామకం -ఇన్‌చార్జ్ మెట్రో కమిషనర్‌గా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ - ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం**




(ప్రభాతవార్త -విశాఖపట్నం)

రాష్ట్ర సమాచారశాఖ డైరెక్టర్‌గా కేఎస్ విశ్వనాథన్‌ను ప్రభుత్వం నియమించింది. గతంలో ఈ పోస్టులో పనిచేసిన హిమాన్షశుక్లాను నెల్లూరు జిల్లా కలెక్టర్‌గా బదిలీ చేయడంతో.. ఆయన స్థానంలో తాత్కాలికంగా ప్రఖర్‌జైన్‌కు బాధ్యతలు అప్పగించింది. వీఎంఆర్డీఏ ఇంచార్జ్ మెట్రో కమిషనర్‌గా జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్‌ను ప్రభుత్వం నియమించింది.

## గిరిజన విద్యార్థులను గాలికొదిలిన కూటమి ప్రభుత్వం



**హాస్టల్లో కనీసం సురక్షిత తాగునీరు కూడా ఇవ్వలేని ప్రభుత్వం -మృతిచెందిన విద్యార్థినుల కుటుంబాలకు అండగా వైఎస్సార్సీపీ - పార్టీ తరఫున రూ.5 లక్షల చొప్పున పరిహారం : వైఎస్.జగన్ ప్రకటన**

విశాఖపట్నం, అక్టోబర్ 9, ప్రభాతవార్త

కురుపాం గిరిజన గురుకుల పాఠశాలలో జాండిస్‌తో ఇద్దరు బాలికలు మృతి ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని మాజీ ముఖ్యమంత్రి, 10వ పేజీలో

## యుద్ధ ప్రాతిపదికన రోడ్లు పూర్తి చేయాలి

### వి.ఎం.ఆర్.డి.ఎ. సమీక్షలో గంటా సూచన




## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా" వీసం రామకృష్ణ"



(నక్కపల్లి, ప్రభాతవార్త)

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా (పార్లమెంట్) రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, జాతీయ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయంను సమన్వయం చేసుకుంటూ సంబంధిత రీజినల్ కో-ఆర్డినేటర్, పార్లమెంటు నియోజకవర్గ పరిశీలకులకు సహకారులుగా వ్యవహరిస్తారని అందించిన ఉత్తర్వులు పేర్కొన్నారు. ఎంతో నమ్మకంతో రాష్ట్ర కార్యదర్శిగా పార్టీలో బాధ్యతలు అప్పచెప్పిన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ,రాష్ట్ర పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## జగన్మోహన్ రెడ్డి దృష్టికి బల్క్ డ్రగ్స్ పార్క్ సమస్య..

### ఆ విషయం నేను చూసుకుంటాను : మాజీ ముఖ్యమంత్రి "జగన్మోహన్ రెడ్డి"



# ఘనంగా అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం

ఆరిలోవ,అక్టోబర్ 9, ప్రభాతవార్త




అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల ప్రాంగణంలో వృద్ధాప్యంలో వచ్చే నేత్ర సమస్యల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మన ఆకాంక్షలు, మన శ్రేయస్సు,మన హక్కులు అనే అంశంపై ఈ వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా కుండీలలో వృద్ధుల చేత మొక్కలు నాటించి, ఆటపాటలతో సందడి చేసి గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. డబ్ల్యూహెచ్ఓ ఐసిఓపిఈను సాధారణ కంటి సంరక్షణ లో చేర్చడం వల్ల వృద్ధుల శ్రేయస్సుకు సహాయ పడుతుందని, అదేవిధంగా వృద్ధాప్యంలో కలిగే జ్ఞాపకశక్తి లోపాలు, పోషకాహార లోపం, వినికిడి లోపం, దృష్టిలోపం, నిరాశ వంటి ముందస్తు సమస్యలను గుర్తించి సకాలంలో సరైన చికిత్స సూచించారు. భారత దేశంలో వృద్ధాప్యం ఎలా గ్రహించబడుతుందో అదేవిధంగా మద్దతు ఎలా ఇవ్వబడుతుందో పునర్నిర్వచించే నిజానికి లక్ష్యంగా ఎల్వీ ప్రసాద్ నేత్రవైద్యశాల అన్ని కేంద్రాల్లో అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం నిర్వహించినట్లు నేత్ర సంరక్షణ విభాగాధిపతి డా.అవినాష్ పతేగే అన్నారు.

# అభివృద్ధి ప్రాజెక్టుల భూసేకరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

విశాఖపట్నం, అక్టోబర్ 9, ప్రభాతవార్త



జిల్లా పరిధిలో చేపట్టనున్న విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టు, రైల్వే లైన్ల విస్తరణ, ఇతర పనులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియ, ఇతర పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. గురువారం ఉదయం కలెక్టరేట్ మీటింగ్ హాలులో జరిగిన సమీక్షా సమావేశంలో మెట్రో రైల్, సాధారణ రైల్వే లైన్ విస్తరణ, ఇతర అవసరాలకు కోసం చేపట్టాల్సిన భూసేకరణ సంబంధిత పనులు, ఇతర అంశాలపై ప్రస్తుత పరిస్థితిని అధికారులను అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. అభివృద్ధి పనులకు సంబంధించిన అన్ని రకాల పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి ప్రాజెక్టుల పనులకు ఇబ్బంది లేకుండా సంబంధిత అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేసి చర్యలు చేపట్టాలన్నారు. కోర్టు పరిధిలో ఉన్న అంశాల పరిష్కారంలో అధికారులు తీరుపై అసహనం వ్యక్తం చేస్తూ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పరిష్కారానికి కృషి చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. నిర్ణీత కాలపరిమితిలో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి బి.హెచ్. భవానీ శంకర్, విశాఖపట్టణం, భీమిలి ఆర్డీవోలు పి. శ్రీలేఖ, సంగీత్ మాధుర్, ప్రత్యేక ఉప కలెక్టర్ సుధాసాగర్, మెట్రో ప్రాజెక్టు అధికారులు, జీవీఎంసీ, విఎంఆర్డిఏ, ఏపీ ఈపీడీసీఎల్, తహశీల్దార్లు అధికారులు పాల్గొన్నారు.

# ప్రపంచ దృష్టి దినోత్సవం

విశాఖపట్నం, అక్టోబర్ 9, ప్రభాతవార్త




26వ ప్రపంచ దృష్టి దినోత్సవం సందర్భంగా గురువారం జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్యశాలలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ దృష్టి దినోత్సవం నిర్వహించారు. ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్య శాల సూపరింటెండెంట్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ వీ మీనాక్షి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. వారు మాట్లాడుతూ చిన్న పిల్లలు మొదలు పెద్దవాళ్ళు వరకు కళ్లు సంరక్షణ విషయంలో ఏ జాగ్రత్తలు తీసుకోవాలి కంటి సమస్యలు ఉన్నవారు ఏ విధమైన చికిత్స తీసుకోవాలో వారికి అవగాహన కల్పించి ప్రతి ఒక్కరూ మరణ అనంతరం వారి కళ్ళును అనగా వారి నల్ల గ్రుడ్డుని దానం చేయటం వల్ల మరి కొంత మందికి చూపు లేని వారికి చూపును ప్రసాదించిన వారు అవుతారు అని చెప్పారు. అని నేత్ర దానం ఆవశ్యకత గురించి వివరించారు. అదే విధంగా చిన్న పిల్లలు ఎలక్ట్రానిక్ పరికరాలు ఐన టీవీ, మొబైల్ వాడకం వలన కలిగే ఇబ్బందులు వారికి ఏ విధంగా చెప్పి వాటి నుండి జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రొఫెసర్ జ్యోతిర్మయి, డా. శ్రీలక్ష్మి, హాస్పిటల్ వైద్యులు, ఆప్తాల్మిక్ అఫీసర్‌లు ఉమా శ్రీనివాస్, సురేష్, పేషెంట్లు వారి సహాయకులు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కోర్టుకు హాజరు కాకుండా తప్పించుకు తిరుగుతున్న రేప్ కేసు నిందితుడు అరెస్ట్

## - ఎమ్మార్ పేట పోలీసులకు ప్రశంసలు


(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



నేరస్తులను చాకచక్యంగా పట్టుకోవడంలో మహారాణిపేట (ఎమ్మార్ పేట) పోలీసులు దూసుకుపోతున్నారు. ఎమ్మార్ పేట సిఐగా దివాకర్ యాదవ్ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి నేరస్తులకు దడ పట్టుకుంది.. కోర్టులకు హాజరుకాకుండా తప్పించుకునే నేరస్తులను చాకచక్యంగా కనిపెట్టి అరెస్టు చేయడంలో సీఐ దివాకర్ యాదవ్ ప్రతిభ కనబరుస్తున్నారు. తాజాగా రెండేళ్లుగా కోర్టుకి హాజరు కాకుండా తప్పించుకు తిరుగుతున్న రేప్ కేసులో నిందితుడిని చాకచక్యంగా అరెస్ట్ చేశారు. మహారాణిపేట ఇన్స్పెక్టర్ దివాకర్ యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం చీరాల, ప్రకాశం జిల్లా కు చెందిన పదార్థి వీరేంద్ర అలియాస్ చెర్రీ అను నిందితుడిని 2017 సంవత్సరంలో రేపు కేసులో మహారాణి పేట పోలీసు లు అరెస్ట్ చేశారు. బెయిల్ పై వచ్చిన అతను తరువాత కోర్ట్ వాయిదాలకు హాజరు కాకుండా తప్పించుకు తిరుగుతున్నాడు.దీంతో సదరు నిందితునిపై కోర్ట్ నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేశారు. నేరస్థుడి ఆచూకీ కోసం మహారాణిపేట పోలీస్ స్టేషన్ సీఐ దివాకర్ యాదవ్ ఎంతో శ్రమించి కనీసం ఎటువంటి టెక్నికల్ ఎవిడెన్స్(మొబైల్) ఉపయోగించకుండా సుమారు రెండు సంవత్సరాల నుండి కోర్టుకు హాజరు కాకుండా తప్పించుకు తిరుగుతున్న నాన్ బెయిలబుల్ వారెంట్ ముద్దాయిని చాకచక్యంగా పట్టుకున్నారు. ఈ మేరకు గురువారం నేరస్తుడ్ని సంబంధిత కోర్టు లో హాజరు పరిచారు. ఎమ్మార్పేట సీఐ దివాకర్ యాదవ్ నేరస్తులను పట్టుకోవడంలో చూపిస్తున్న ప్రతిభను ఉన్నతాధికారులు ప్రశంసిస్తున్నారు.

# ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్యశాలలో అవగాహన కార్యక్రమం

విశాఖపట్నం, అక్టోబర్ 9 ప్రభాతవార్త




కేంద్ర ప్రభుత్వం వారి సూపర్ జీఎస్టీ కార్యక్రమం లో భాగంగా గురువారం ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్యశాలలో ప్రజలకు, పేషెంట్‌లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్యశాల సూపరింటెం డెంట్ డా.వీ.మీనాక్షి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వినోద్ కుమార్ అసిస్టెంట్ జీఎస్టీ కమీషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ జీఎస్టీ కార్యక్రమం వలన ప్రజలు వారు కొనుగోలు చేసే ప్రతి వస్తువు పైన తక్కువ పన్ను విధించడం వలన మేలు జరుగుతుందని అదే విధంగా ఆరోగ్య రంగంలో మందులు, హాస్పిటల్‌లో చికిత్స కోసం వాడే పరికరాలు ధరలు కూడా ధర తగ్గడం వలన ఆరోగ్య సేవలు ఇంకా మరింత మెరుగ్గా అందుతాయని అన్నారు డా.వీ.మీనాక్షి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విధిగా ఆరోగ్య బీమా చేసుకోవాలని సూచించారు. బ్యాంకు ఆఫ్ బరోడా వారు ఆరోగ్య బీమా పాలసీ తీసుకోవడం ద్వారా ప్రజలకు మంచి జరుగుతుందని ఈ పన్ను విధానం ద్వారా ప్రజలకు మరింత మేలు జరుగుతుందని అన్నారు వాటి కోసం వివరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డాక్టర్ జ్యోతిర్మయి, ఆర్ఎంవో డాక్టర్ నవీన్ కుమార్, డా.లక్ష్మి, ఇతర వైద్యులు, సత్తిబాబు మేనేజర్ బ్యాంకు ఆఫ్ బరోడా, హాస్పిటల్ సిబ్బంది, రోగులు వారి సహాయకులు పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థులను గాలికొదిలిన కూటమి ప్రభుత్వం

9వ పేజీ తరువాయి ..

వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్.జగన్ మండిపడ్డారు. గురువారం రాత్రి విశాఖ కింగ్ జార్జ్ ఆసుపత్రిలో జాండిస్ తో చికిత్స పొందుతున్న విద్యార్థినులు పరామర్శించారు. మాటామంతీ కలిపారు. అనంతరం వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతూ, గిరిజన విద్యార్థుల సంక్షేమాన్ని ప్రభుత్వం పూర్తిగా గాలికొదిలేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సురక్షిత తాగునీరు లేకపోవడం వల్లే ఒకే స్కూళ్లో 170 మంది కలుషిత నీరు తాగడం వల్ల జాండిస్ బారిన పడితే అవగాహన లేని మంత్రులు వాటర్ కంటామినేషన్ కాదని అబద్దాలు చెప్పడం పై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. మృతి చెందిన విద్యార్థినుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున పరిహం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మరోవైపు వైఎస్సార్సీపీ తరపున వారికి రూ.5 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. కేజీహెచ్‌లో జాండిస్‌తో 65 మంది విద్యార్థినులు చికిత్స పొందుతున్నారన్నారు. వీళ్లంతా కురుపాం లోని ఒకే స్కూల్ నుంచి కేజీహెచ్ కు వచ్చారన్నారు. కురుపాం నుంచి 200 కిలోమీటర్ల దూరంలో నుంచి విశాఖ కేజీహెచ్ కు వచ్చారంటే విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితి ఎంత విషమంగా ఉందో అర్థం చేసుకోవచ్చునన్నారు. అందరూ 5, 6 తరగతులు చదువుతున్న చిన్న పిల్లలు జాండిస్ తో బాధపడుతున్నారన్నారు. ప్రభుత్వ వసతి గృహంలో కలుషిత నీటి వలన 170 మందికి కామెర్లు వస్తే.. వీరిలో 65 మంది ఆరోగ్య పరిస్థితి విషమించడంతో విశాఖ కేజీహెచ్ లో చికిత్స పొందుతున్నారు. ఇద్దరు విద్యార్థినులు చనిపోయారన్నారు. కామెర్లతో చనిపోయిన ఇద్దరు విద్యార్థినుల కుటుంబాలకు కనీసం రూ.25 లక్షలు పరిహారం చెల్లించాలన్నారు. అంతే కాకుండా కామెర్లు సోకిన మిగిలిన పిల్లల బాధ్యత ప్రభుత్వమే తీసుకుని ఒక్కోక్కరికి రూ.1లక్ష చొప్పున ఇవ్వాలని, అదే విధంగా స్కూళ్లో ఆర్వో ప్లాంటును తక్షణమే రిపేరు చేయించాలన్నారు. గిరిజన పిల్లల సంక్షేమాన్ని ఈ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరవాలి. జాండిస్ బారిన పడిన పిల్లలకు కచ్చితంగా పరిహారం ఇప్పించే కార్యక్రమంలో భాగంగా అవసరమైతే వైఎస్సార్సీపీ కోర్టును కూడా ఆశ్రయిస్తుందని అయన స్పష్టం చేశారు

# ఎస్.హెచ్.జి మహిళల ఆరోగ్య రక్షణకు..

## “సఖి సురక్ష” ఆరోగ్య చికిత్సా కేంద్రాలను ప్రారంభం -నగరంలో ఈనెల 26 వరకు 3 సఖి సురక్ష కేంద్రాలలో ఆరోగ్య పరీక్షలు నిర్వహణ -విశాఖజిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్



విశాఖపట్నం, అక్టోబర్ 9, ప్రభాతవార్త

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో భాగంగా పట్టణ ప్రాంతాల్లోని స్వయం సహాయక సంఘ (ఎస్ .హెచ్.జి) మహిళల ఆరోగ్యం, సామాజిక ఆర్థిక శ్రేయస్సును మెరుగుపరచడానికి మెప్మా ఆధ్వర్యంలో “సఖి సురక్ష “ అనే కార్యక్రమాన్ని మహిళల ఆరోగ్యానికి సురక్ష కవచంగా రూపొందించడం జరిగిందని, ఎస్ ఎస్ జి మహిళలు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని విశాఖ జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్ అన్నారు. గురువారం ఆయన మెప్మా ఆధ్వర్యంలో జీవీఎంసీ యుసిడి విభాగం నిర్వహించిన “సఖి సురక్ష“ కార్యక్రమాన్ని విశాఖ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు, మెప్మా మిషన్ డైరెక్టర్ ఎన్.తేజ్ భరత్, యుసిడి ప్రాజెక్ట్ డైరెక్టర్ పీఎం సత్యవేణి, స్టేట్ మిషన్ మేనేజర్ ఎన్.ఎన్.శ్రీనివాస్, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్.సరోజిని, డిఎం అండ్ హెచ్ఓ విభాగం డాక్టర్ లార్డ్స్ లూసీ, ఈ వైద్య డాక్టర్లతో కలిసి బీచ్ రోడ్డులో గల ఏయూ కన్వెన్షన్ సెంటర్, సాగరిక హాల్ నందు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ధ్యేయంగా చేపడుతున్న పథకాలలో భాగంగా ఎస్.హెచ్.జి మహిళల ఆరోగ్య రక్షణకు “సఖి సురక్ష” అనే కార్యక్రమాన్ని రూపొందించిన మెప్మా మిషన్ డైరెక్టర్ ఎన్.తేజభరత్‌ను అభినందించారు.

ఎస్ఎస్‌జి మహిళలు నిరంతరం వారి విధులు నిర్వహణలో నిమగ్నమై ఆరోగ్యం పట్ల శ్రద్ధ కలిగి ఉండటం లేదని భావించి వారి ఆరోగ్య రక్షణకు సురక్ష కవచంగా ఈ” సఖి సురక్ష, కార్యక్రమం మొట్టమొదటిసారిగా నేడు విశాఖలో ప్రారంభించడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మహిళల ఆర్థిక పురోగతికి, వారి ఆరోగ్య రక్షణకు ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నారని, ఈ సఖి సురక్ష ఆరోగ్య పరీక్షల తనిఖీ కేంద్రాల్లో 35 సంవత్సరాలు పైబడిన ఎస్ హెచ్ జి మహిళలు ఆరోగ్య పరీక్షలు తనిఖీ చేసుకోవచ్చని, ఈనెల 26 వరకు నగరంలో గాజువాక అనకాపల్లికి ఒక కేంద్రం, మధురవాడ, భీమిలికి ఒక కేంద్రం, పెందుర్తి, జ్ఞానాపురం ప్రాంతాలకు ఒక కేంద్రం మొత్తంగా కేంద్రాలులో ఆ ప్రాంత ప్రజలకు సఖి సురక్ష ఆరోగ్య పరీక్షలు నిర్వహించబడుతుందని, దీర్ఘకాలిక వ్యాధులైన రక్తపోటు, మధుమేహం, థైరాయిడ్, కొలెస్ట్రాల్, గుండె జబ్బుల ప్రమాద కారకాలు, పోషకాహార లోపాలైన రక్తహీనత, విటమిన్ బి లోపాలు, ప్రోటీన్ పోషకాహార లోపం, మహిళల ప్రత్యేక క్యాన్సర్లు: రొమ్ము, గర్భాశయ, నోటి క్యాన్సర్ల ముందస్తు గుర్తింపు, మానసిక ఆరోగ్యం: డిప్రెషన్, ఆందోళన, ఒత్తిడి,కౌన్సిలింగ్ అవసరాలు వంటి పదహారు రకాల ఆరోగ్య పరీక్షలు ఈ కేంద్రాల్లో జరుగుతాయి అన్నారు. ఈ సదవకాశాన్ని ఎస్‌హెచ్‌జి మహిళలు తప్పకుండా వినియోగించుకొని ఆరోగ్య రక్షణకు భద్రతను కలిగించుకోవాలని, ఆరోగ్యపరీక్షల తనిఖీల్లో బయటపడిన వ్యాధులకు చికిత్సలకు ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులకు సూచించే సౌకర్యం కలిగించడం జరుగునని, ఆయుష్మాన్ భారత్ పథకం కింద ఐదు లక్షల వరకు ఆరోగ్య భీమా కల్పించడం జరుగునని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రిసోర్స్ పర్సన్ లు ఎస్ హెచ్ జి మహిళలకు అవగాహన పరిచి ఆరోగ్య పరీక్షలు చేసుకునేలా కృషి చేయాలన్నారు.

అనంతరం తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు మాట్లాడుతూ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించి విశాఖ ప్రపంచ ఖ్యాతిని పొందిందని, అలాగే ఎస్‌హెచ్‌జి మహిళల ఆరోగ్య భద్రతకు సఖి సురక్ష నిజమైన ఆరోగ్య రక్షణ కవచమని పేర్కొన్నారు. ఎస్ హెచ్ జి మహిళలు ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకునేందుకు నగరంలో ప్రతి రెండు వార్డులకు ఒక సఖి సురక్ష ఆరోగ్యపరీక్షల కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కు సూచించగా, అ దిశగా చర్యలు చేపడతామని కలెక్టర్ ఎమ్మెల్యేకు తెలిపారు.

అనంతరం మెప్మా మిషన్ డైరెక్టర్ ఎన్ తేజ్ భరత్ మాట్లాడుతూ ఎస్ హెచ్ జి మహిళల ఆర్థిక పురోభివృద్ధికి, వారి ఆరోగ్య రక్షణకు ముఖ్యమంత్రి ఆశయ సాధన దిశగా ఈ సఖి సురక్ష కార్యక్రమం మెప్మా ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగిందని, మహిళల జీవనోపాధికి వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్ప్రైనర్ వలె ఆరోగ్య రక్షణకు కూడా సఖి సురక్ష చాలా ఉపయోగపడుతుందన్నారు. హెల్త్ రిసోర్స్ పర్సన్లు, మహిళల ఆరోగ్య సమితిలు ఈ కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని, ప్రతి ఒక్క ఎస్ హెచ్ జి మహిళ ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఆరోగ్యానికి రక్షణ కల్పించుకోవాలన్నారు.

అనంతరం స్టేట్ మిషన్ మేనేజర్ శ్రీనివాస్, జీవీఎంసీ యుసిడి ప్రాజెక్ట్ డైరెక్టర్ పీఎం సత్యవేణి మాట్లాడుతూ ఆరోగ్య పరీక్షలు చేయించుకున్న ప్రతి లబ్ధిదారునికి ప్రత్యేక ఆరోగ్య కార్డు, ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ కింద ఆరోగ్య భీమా ఐదు లక్షల వరకు కల్పించబడుతుందని, టెలీ కన్సల్టేషన్ సేవలు సంవత్సరానికి నాలుగు సార్లు, అవసరమైతే చికిత్స కోసం ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులకు సూచించడం, డిజిటల్ కార్డులు రోగి ఆరోగ్య డేటా అంతా సురక్షితంగా పేషంట్ హెల్త్ కార్డు ద్వారా నిల్వ చేయబడుతుందని, ఆధునిక సాంకేతికత యంత్ర సామాగ్రి కలిగిన, అలాగే ఇంటి వద్దనే హెల్త్ స్క్రీనింగ్ చేయుటలో అనుభవజ్ఞులైన ఈ వైద్య ప్రైవేట్ లిమిటెడ్ సంస్థతో మెప్మా సంస్థ ఒప్పందం చేసుకోవడం అయినదని వారు తెలిపారు.

అనంతరం అతిథులు అందరూ కలిసి “సఖి సురక్ష” అవగాహన పోస్టర్ ను ఆవిష్కరణ చేసి, ఆ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 15 ఆరోగ్య పరీక్షల కేంద్రాల వద్ద ఎస్ హెచ్ జి మహిళల ఆరోగ్య పరీక్షలను పరీక్షించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్.సరోజిని, జీవీఎంసీ యుసిడి, మెప్మా సిబ్బంది, 35 సంవత్సరాల నిండిన స్వయం సహాయక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రపంచ వేదికపై భారత ప్రజాస్వామ్య వైభవాన్ని..

9వ పేజీ తరువాయి ..

మాట్లాడుతూ 75 ఏళ్లగా భారతదేశం ఒక గణతంత్ర రాజ్యంగా విజయవంతంగా కొనసాగడంలో పార్ల మెంట్, రాష్ట్ర శాసనసభల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. “ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజలే పాలకులు” అనే స్ఫూర్తితో రూపొందించబడిన భారత రాజ్యాంగమే మన ప్రజాస్వామ్యానికి పునాది అని ఆయన పేర్కొ న్నారు. భారత ఎన్నికల వ్యవస్థ గొప్పతనాన్ని వివరిస్తూ, “దేశంలో జరిగిన 18వ లోక్‌సభ ఎన్నికల్లో సుమారు 97 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గత 18 సార్వత్రిక ఎన్నికలలో దేశ ప్రజలు 8 సార్లు ప్రభుత్వాలను శాంతియుతంగా మార్చారు. ఇది భారత ఓటరుకున్న శక్తికి, ప్రజాస్వామ్య వ్యవస్థపై వారికున్న నమ్మకానికి నిదర్శనం,” అని స్పీకర్ అన్నారు. భారత రాజ్యాంగం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మార్పులకు లోనవుతూ, వందకు పైగా సవరణలతో మరింత పరిణతి చెందిందని తెలిపారు. శాసన, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థలు తమ పరిధిలో పనిచేస్తూ రాజ్యాంగ ఆధిక్యతను గౌరవిస్తాయని, ప్రజలే నిజమైన యజమానులని స్పష్టం చేశారు. తన ప్రసంగంలో దివంగత నేత నందమూరి తారక రామా రావు చెప్పిన “ప్రజలే దేవుళ్లు, సమాజమే దేవాలయం” అనే మాటలను, మహాత్మా గాంధీ చెప్పిన ప్రజాస్వామ్య సూక్తులను స్పీకర్ ఉటంకించారు. ప్రజాప్రతినిధులు తమ ఆస్తులు, అప్పులను స్వచ్ఛందంగా ప్రకటించే పద్ధతిని తప్పనిసరి చేయాలని ఆయన సూచించారు.వివిధ దేశాల ప్రతినిధులు, స్పీకర్లు పాల్గొన్నారు.

# నర్సీపట్నంలో వైసీపీకి గట్టి షాకిచ్చిన ‘విజయ్’

నర్సీపట్నం, అక్టోబర్ 9, ప్రభాతవార్త

నర్సీపట్నం వైసిపికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. మున్సిపల్ మాజీ చైర్ పర్సన్, 17వ వార్డు కౌన్సిలర్ గుడబండి ఆదిలక్ష్మి, మున్సిపాలిటీ 4వ వార్డు కౌన్సిలర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గొలుసు నరసింహ మూర్తి, నాయకులు గుడబండి నాగేశ్వరరావు(జీఎన్‌ఆర్)తో పాటు వీరి అనుచరులు భారీగా టీడీపీలో చేరిపోయారు. వీరికి టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, చోడవరం ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు, జిల్లా జనరల్ సెక్రటరీ లాలం కాశీనాయుడు, కౌన్సిలర్లు చింతకాయల పద్మావతి, చింతకాయల రాజేష్ టీడీపీ కండువాలు కప్పి ఆహ్వానించారు. గుడబండి ఆదిలక్ష్మి స్థానికంగా ఎంతో గౌరవం కలిగిన ఈమె, ఎస్సీ వర్గంలో బలమైన పునాది ఉన్న నాయకురాలు, గొలుసు నరసింహమూర్తి కాపు సామాజికవర్గంకు చెందిన వ్యక్తి. నర్సీపట్నం మున్సిపాలిటీ వైస్ చైర్మన్‌గా పని చేశారు. 45 ఏళ్లకు పైగా రాజకీయ వారసత్వం కలిగిన కుటుంబం నుండి వచ్చారు. దశాబ్దాలుగా టిడిపి నాయకత్వానికి ప్రతిపక్షంగా నిలిచిన వీరు, మాజీ ఎమ్మెల్యే గణేష్ ప్రధాన అనుచరుడిగా, స్థానిక కాపు వర్గంపై గట్టి పట్టున్న నేతగా గుర్తింపు పొందిన నాయకుడు. గుడబండి నాగశ్వరరావు(జీఎన్‌ఆర్) ప్రజలలో చైతన్యం నింపే మాస్ లీడర్‌గా, స్థానిక స్థాయిలో పార్టీ బలోపేతానికి ముందుండి నడిపించే నాయకుడు. మాజీ ముఖ్యమంత్రి జగన్ నర్సీపట్నంలో అడుగు పెట్టకముందే నర్సీపట్నం వైసీపికి భారీ షాక్ తగిలినట్టు అయింది.

# విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులకు అండగా ఉంటాం..

9వ పేజీ తరువాయి ..

కేటాయించాలన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. సంస్థలో తొలగించిన ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గాజువాక వైఎస్సార్సీపీ సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డితో పాటు స్టీల్ ప్లాంట్ యూనియన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక దేవాలయాలను అమ్మేస్తారా..?

విశాఖపట్నం, అక్టోబర్ 9, ప్రభాతవార్త

కోట్లాది మందికి వైద్యం, విద్య అందించే ఆధునిక దేవాలయాల వంటి మెడికల్ కాలేజీలను చంద్రబాబు దగ్గరుండి ప్రైవేటుపరం చేసేందుకు శ్రీకారం చుట్టారని రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధ్యక్షులు వైయస్.జగన్ మోహన్ రెడ్డి ఎద్దేవా చేశారు. అనకాపల్లి జిల్లా మాకవరపాలెం మండలం భీమ బోయినపాలెం వద్ద నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాలను గురువారం సాయంత్రం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 17 మెడికల్ కళాశాలలు ఉంటే ప్రతీ జిల్లాలోని ఏడెనిమిది నియోజక వర్గాల్లో సూపర్ స్పెషాలిటీ, మల్టీ స్పెషాలిటీ వైద్యం పేదలకు అందుబాటులో వస్తాయన్నారు. దీని ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా కోట్ల మంది పేదలకు మేలు జరిగే కార్యక్రమన్నారు. ఈ మెడికల్ కళాశాలల వల్ల ప్రైవేటు ఆసుపత్రుల దోపిడి, దగా అడ్డుకోవడం జరుగుతుందన్నారు. ఇటువంటి ఆధునిక దేవాలయాలను ప్రైవేటు పరం చేస్తే అంతా ప్రైవేటువాళ్లే దగా చేస్తారని, ఇక పేదవాడికి ఏ రకంగా భరోసా అందుతుందని ప్రశ్నించారు.

2022లో డిసెంబరు 30న నర్సీపట్నం మెడికల్ కాలేజీకి శంకుస్థాపన చేసామని గుర్తు చేశారు. ఇక్కడ 52 ఎకరాల్లో మెడికల్ కాలేజీల నిర్మాణం చేపట్టామన్నారు. కోవిడ్ సంక్షోభంలోనూ రూ.500 కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. ఈ మెడికల్ కాలేజీ పూర్తయితే 600 మంచాలు ఆసుపత్రితో పేదలకు ఉచితంగా వైద్యం అందించడం జరుగుతుందన్నారు. సంవత్సరానికి 150 మెడికల్ సీట్లు అందుబాటులోకి తీసుకువచ్చే అవకాశం ఉందన్నారు. రోజుకు వందలాది మంది రోగులు విశాఖ కేజీహెచ్‌కు వెళ్లే పరిస్థితి ఉందన్నారు. ఆ పరిస్థితుల్లో ఇక్కడ మెడికల్ కళాశాల ఏర్పాటు అయితే పేదలకు ఇక్కడే మంచి వైద్యం అందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతీ జిల్లాకు మెడికల్ కళాశాలలను తీసుకొచ్చామన్నారు. ప్రైవేటు ఆసుపత్రులు ఎక్కువ చార్జీ చేస్తే తట్టుకోవడం పేదవాళ్లకు అసాధ్యమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే వైసీపీ ప్రభుత్వం ప్రభుత్వం మెడికల్ కాలేజీలను అందుబాటులోకి తెచ్చిందని అన్నారు. ఇప్పటికే విజయనగరం, పాడేరు మెడికల్ కాలేజీలు క్లాసులు ప్రారంభమయ్యాయన్నారు.

పేదవాళ్లు చదువుకునేదుకు, మెడిసెన్ చదివేందుకు మెడికల్ సీట్లు అందుబాటులోకి వస్తాయన్నారు. మొత్తం మెడికల్ కాలేజీలకు ఐదేళ్లలో ఐదు కోట్లు ఏడాదికి వెయ్యి కోట్లు ఖర్చు చేయలేరా చంద్రబాబు అని ప్రశ్నించారు. ఇక్కడ మెడికల్ కాలేజీకి జీఓ ఉందా అని స్పీకర్ అయ్యన్న అంటున్నారని, ఇదిగో జీవో 204 అని చూపించారు. స్పీకర్ పదవిలో ఉండి అబద్ధాలు ఆడకూడదని, చంద్రబాబు నాయుడు కంటే తాను నాలుగు ఆకులు ఎక్కువ చదివినట్లు అబద్ధాలు ఆడుతున్నారని ఎద్దేవా చేశారు. అమరావతిలో లక్ష ఎకరాలు సేకరించి అక్కడ రోడ్లు వేయడానికి, డ్రైనేజీలు కట్టడానికి, విద్యుత్తు, నీళ్లు ఇవ్వడానికి మొత్తం 50వేల ఎకరాలు. ఎకరాకు రెండు కోట్ల చొప్పున మొత్తం లక్ష కోట్లు కావాలని చెప్పిన చంద్రబాబు రూ.4500 కోట్లు ఖర్చు పెట్టి ఇప్పుడు 50వేల ఎకరాలు సరిపోవన్నారు. మరో 50వేల ఎకరాలు కావాలని తీసుకుంటున్నారని చెప్పారు. ఇలా అమరావతి మొత్తంగా లక్ష ఎకరాలు రెండు లక్షల కోట్లు ఖర్చు పెట్టేందుకు సిద్దమవుతూ రూ.70వేల కోట్ల టెండర్లు పిలిచామని చెప్పుకుంటూ కోట్లాది మందికి మేలు చేసే మెడికల్ కాలేజీలకు, ఉచితంగా వైద్యం అందించే మెడికల్ కాలేజీలకు ఏడాదికి వెయ్యి కోట్లు ఐదేళ్లకు ఐదు వేల కోట్లు ఖర్చు పెట్టలేక ప్రైవేటుపరం చేస్తున్నారని ఎద్దేవా చేశారు.

# జగన్మోహన్ రెడ్డి దృష్టికి బల్క్ డ్రగ్స్ పార్క్ సమస్య..

(నక్కపల్లి, ప్రభాతవార్త)

నర్సీపట్నం నియోజకవర్గం మాకవరపాలెం గ్రామానికి గురువారం పర్యటనకు వచ్చిన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు, వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాజయ్యపేట వద్ద జరుగుతున్న బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు విషయమై ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. బల్క్ డ్రగ్స్ పార్క్ వద్దు- రాజయ్యపేట ముద్దు అనే నినాదంతో ప్లే కార్డులతో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణతోపాటు పలువురు మత్స్యకారులు కలిసేందుకు అనకాపల్లి జిల్లా జి.భీమవరం వద్ద ఉన్న వారిని పిలిచి మాట్లాడారు.

ఆ సందర్భంలో వర్షాన్ని కూడా లెక్కచేయకుండా జగన్మోహన్ రెడ్డి ఆగి రామకృష్ణ అన్న అంటూ పిలిచి బల్క్ డ్రగ్స్ పార్క్ విషయమై పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా 27 రోజులుగా మత్స్య కారులు బల్క్ డ్రగ్స్ పార్క్ వద్దంటూ పెద్ద ఎత్తున ఉద్యమిస్తున్నారని, ఈ విషయంపై మత్స్యకారులు న్యాయం చేయాలని చెబుతూ జరుగుతున్న పోరాటాలను ఆయనకు వివరించారు. ఈ విషయం నాకు వదిలేయండి అంటూ మత్స్యకారులకు అండగా నిలబడండి అని రామకృష్ణ భుజం తట్టి ప్రోత్సహించారు. రామకృష్ణ తో పాటు జడ్పిటిసి గోసల కాసులమ్మ, మండల పరిషత్తు ఉపాధ్యక్షులు వీసం నానాజీ, గోసల స్వామి, పిక్కి తాతీలు, ఎరిపిల్లి నగేష్ ,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గొర్ల గోవిందు, సురకాసులు గోవిందు, గంటా తిరుపతిరావు, సింహాద్రి పలువురు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మత్స్యకార నాయకులు ఉన్నారు.

# యుద్ధ ప్రాతిపదికన రోడ్లు పూర్తి చేయాలి

విశాఖపట్నం, అక్టోబర్ 9, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గంలో వి.ఎం.ఆర్.డి.ఎ. రోడ్ల పనులు అనుకున్న సమయానికి పూర్తి చేయాలని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. వి.ఎం.ఆర్.డి.ఎ. చైర్మన్ ప్రణవ్ గోపాల్, సీయూపీ శిల్పలతో గురు వారం సమావేశమైన ఆయన రూ. 170 కోట్ల అంచనాతో మొదలుపెట్టిన 7 రోడ్లను భోగాపురం ఎయిర్ పోర్టు పూర్తయ్యే నాటికి సిద్ధం చేయాలని చెప్పారు. తంగుడుబిల్లి హౌసింగ్ ప్రాజెక్టు రోడ్ల నాణ్యత లోపం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గతంలో ప్రాజెక్టు సందర్శించినప్పుడు ఏడాది పూర్తి కాకుండానే రోడ్లు దెబ్బ తిన్నాయని గుర్తించినట్టు తెలిపారు. దీనిపై ప్రణవ్ స్పందిస్తూ వాటిని స్వయంగా సందర్శిస్తానని.. ఇలాంటివి పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. అలాగే విశాఖలో ఈట్ స్ట్రీట్.. స్మార్ట్ స్ట్రీట్ వంటి ప్రాజెక్టులను ప్రోత్సహించాలని గంటా సూచించారు. సమావేశంలో గంటా రవితేజ పాల్గొన్నారు.

# 50 శాతం మెడికల్ సీట్లు ప్రైవేటు కోటాకు..

9వ పేజీ తరువాయి ..

అవుతాయి. ఫీజు కూడా ప్రభుత్వమే నిర్ణయిస్తుంది. ప్రజల మేలు కోసం, విద్యార్థుల అవకాశాల కోసం ఈ నిర్ణయం తీసుకున్నది అని పల్లా వివరించారు. రాబోయే రెండేళ్లలోనే ఈ కాలేజీల నిర్మాణం పూర్తవుతుం దని, విద్యార్థులు త్వరలోనే వైద్య విద్యను పొందే అవకాశం కలుగుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

### ఇతర రాష్ట్రాల్లో కూడా ఇదే విధానం - జగన్ మాత్రం అవగాహనలేని విమర్శలు

కర్నాటకలో ఇప్పటికే 12 మెడికల్ కాలేజీలు పీపీపీ విధానంలో నిర్మాణం జరుగుతున్నాయి. అనేక రాష్ట్రాలు ఈ విధానాన్ని అనుసరిస్తున్నాయి. గతంలో చంద్రబాబు పాలనలో జేగురుపాడు విద్యుత్ ప్లాంట్ కూడా పీపీపీ విధానంలో నిర్మించారు. 33 ఏళ్లు పూర్తయిన తరువాత అది ప్రభుత్వ సొత్తుగా మారింది. ఇదే విధంగా విద్యా రంగంలో కూడా పీపీపీ పద్ధతి ప్రజల మేలు దిశగా పనిచేస్తుంది అని ఆయన వివరించారు.

### ప్రజా వనరుల దోపిడీ చేసినది జగన్ ప్రభుత్వం

గంగవరం పోర్టును ప్రైవేటు కంపెనీకి అమ్మేసింది జగన్ ప్రభుత్వం. విశాఖ స్టీల్‌ప్లాంట్ భూములను కూడా ప్రైవే టులకు అప్పగించే కుట్ర చేసింది. ఇవన్నీ జగన్ హయాంలోనే జరిగాయి. ఇప్పుడు రాష్ట్ర అభివృద్ధి ఆగిపోవాలన్న ఉద్దేశంతో, వైద్య రంగ అభివృద్ధిని అడ్డుకునేందుకు జగన్ ముఠా కుట్రలు పన్నుతోంది అని పల్లా అన్నారు.

### జగన్ విధ్వంస పాలన కారణంగా నిధుల కొరత

జగన్ రెడ్డి పాలనలో జరిగిన అవినీతి, అవ్యవస్థ, దుర్వినియోగం కారణంగా కూటమి ప్రభుత్వం నిధుల కొరతను ఎదుర్కొంటోంది. ఉన్న కొద్దిపాటి నిధులు మెడికల్ కాలేజీలకు ఖర్చు చేస్తే, సంక్షేమ పథకాలు, ఉద్యోగుల జీతాలు, మౌలిక వసతులు అన్నీ దెబ్బతింటాయి. ఇదే జగన్ రెడ్డి కుట్ర. రాష్ట్ర పరిపాలనను గందరగోళంలోకి నెట్టడమే ఆయన ఉద్దేశ్యమని ఆయన తీవ్రంగా విమర్శించారు.

### విద్య, వైద్య రంగాల్లో చంద్రబాబు దూరదృష్టి

1995%-%2004 మధ్య చంద్రబాబు నాయుడు గారు జిల్లాకొక మెడికల్ కాలేజీ, రెవిన్యూ డివిజన్‌కొక ఇంజినీరింగ్ కాలేజీ ఏర్పాటు చేశారు. అందువల్లే నేడు రాష్ట్రంలో డాక్టర్ల కొరత లేదు. నలుగురు ఎన్‌ఆర్‌ఐల్లో ఒకరు తెలుగువారే అని చెప్పడం ఆయన దూరదృష్టికి నిదర్శనం. అదే స్ఫూర్తితో వైద్య విద్యను మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తున్నది కూటమి ప్రభుత్వం అని పల్లా గారు పేర్కొన్నారు.

### హైబ్రిడ్ విధానం వల్లే సమతూక అభివృద్ధి

నేడు ఆంధ్రప్రదేశ్‌లో 18 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు, మరో 18 ప్రైవేట్ మెడికల్ కాలేజీలు సమతూకంగా పనిచేస్తున్నాయి. ఇది చంద్రబాబు అనుసరించిన హైబ్రిడ్ విధానం వల్లే సాధ్యమైంది. చైనా, వియత్నాం లాంటి దేశాలు ఇదే విధానం అనుసరించి ఆర్థిక శక్తులుగా ఎదిగాయి. కానీ క్యూబా, ఉత్తర కొరియా దేశాలు పిడివాదం వల్ల వెనుకబడ్డాయి. ఈ ఉదాహరణలు హైబ్రిడ్ విధానం సార్వత్రికతను నిరూపిస్తున్నాయి అని ఆయన అన్నారు.

### రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం జగన్ చేసిన దుర్వినియోగం

మెడికల్ కాలేజీల పేరుతో జగన్ రెడ్డి చేసినది రాష్ట్ర ప్రయోజనాల కోసం కాదు, రాజకీయ లాభం కోసం మాత్రమే. వైద్య రంగాన్ని రాజకీయ ప్రయోజనాలకు వాడుకున్నాడు. నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం వైద్య ఆరోగ్య ప్రమాణాల్లో 2014%-%19లో చంద్రబాబు పాలనలో రాష్ట్రం 4వ స్థానంలో ఉండగా, జగన్ పాలనలో (2019%-%24) 10వ స్థానానికి పడిపోయింది. జగన్ పాలన వైఫల్యానికి నిదర్శనం,” అని పల్లా పేర్కొన్నారు.



## కేజీబీవి ఆకస్మిక తనిఖీ

ఆనందపురం, అక్టోబర్ 9, ప్రభాతవార్త

ఆనందపురం మండలం నేలతేరులో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని రాష్ట్ర ఫుడ్ కమిషనర్ డి.కాంతారావు, జిసిడిఓ శ్రీదేవి, ఏఎస్ఎల్ శ్రీనివాస రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా విద్యాలయానికి సంబంధించి అన్ని రికార్డులను పరిశీలించారు. వంటశాలను సందర్శించి వండిన పదార్థాలను తనిఖీ చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఆహార పదార్థాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. మరుగుదొడ్లను తనిఖీ చేసి ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి ఆదేశాలిచ్చారు.

## శిథిలమైన రోడ్డుతో ప్రమాదాలు

ఆనందపురం, అక్టోబర్ 9, ప్రభాతవార్త



మండలంలోని గండిగుండం నుంచి కొత్తవలస వెళ్లే మార్గంలో రామవరం వద్ద రోడ్డు కొట్టుకు పోవడంతో ప్రజలు రాక పోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత కొన్ని నెలలుగా ఇదే పరిస్థితి ఉన్నా ఎవరూ పట్టించు కోవడం లేదని అంటున్నారు. సుమారు పది గ్రామాలలో ప్రజలు ఇదే మార్గంలో నిత్యం ప్రయాణిస్తుంటారు. ముక్యంగా రాత్రి వేల ఇక్కడ గోతులు ఉన్న విషయం తెలియక పోవడంతో వాహన చోదకులు అందులో పడి గాయాలు పాలవుతున్నారని అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

## మాధవధారలో పార్కింగ్ చేసిన ఆటో టైర్లు అపహరణ

మాధవధార, అక్టోబర్ 9, ప్రభాతవార్త



ఎయిర్ పోర్ట్ జోన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల మాధవధార,సీతన్న గార్డెన్స్‌లో బుధవారం రాత్రి ఇంటి బయట పార్కింగ్ చేసిన ఆటో రెండు టైర్లను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. బుధవారం రాత్రి ఆటోను పార్కింగ్ చేసి గురువారం ఉదయం లేచి చూసేసరికి ఆటో రెండు టైర్లు అపహరించినట్లు ఆటో డ్రైవర్ అప్పలనాయుడు తెలిపారు. ఈ ఏడాదిలో వరుసగా ఇప్పటికీ మూడుసార్లు తన ఆటో టైర్లను దుండగులు అపహరించారని అప్పలనాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఆటో టైర్లను దొంగతనం చేస్తున్న సమయంలో దుండగులను పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు అప్పగించడం జరిగిందన్నారు. రాత్రిపూట పోలీసులు బీట్ పెంచాలని కోరుతున్నారు. రోజువారి జీవనం చేసుకుంటూ సాగే మాలాంటి వారికి ఈ విధంగా ఆటో టైర్లు దొంగతనానికి గురి అయితే ఏ విధంగా బ్రతకాలని ఆటో డ్రైవర్ అప్పలనాయుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే నగరంలో ఈమధ్య చాలావరకు దొంగతనాలు జరుగుతున్నాయని, ఇటువంటి దొంగలకు తక్షణమే పోలీసులు కళ్లెం వేయాలని, రాత్రిపూట వాహనాలను ఇంటి బయట పార్క్ చేయడానికి భయపడుతున్నట్లు పలువురు పేర్కొన్నారు.

## తల్లిబిడ్డ ఆరోగ్యానికి పోషకాహారం అవసరం : భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

ఆనందపురం, అక్టోబర్ 9, ప్రభాతవార్త



కడుపులో పెరుగుతున్న శిశువు ఆరోగ్యానికి ప్రభుత్వం అందిస్తున్న పోషక పదార్థాలను తల్లులు తప్పకుండా తీసుకోవా లని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఆనంద పురం మండల కార్యాల యంలో గురువారం ఏర్పాటు చేసిన 8వ రాష్ట్రీయ పోషక మాసం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పుట్టబోయే బిడ్డకు కావాల్సిన పోషకాలను శాస్త్రీయంగా ఎంపిక చేసి ఇస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి ఏడాది సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 16 వరకు జరిగే కార్యక్రమాన్ని గర్భిణీలు వినియోగించుకోవాలని సూచించారు. ఆరోగ్యంపై సిబ్బంది ఇచ్చే సలహాలు.. సూచనలు పాటించాలన్నారు. కోట్లాది రూపాయల సంక్షేమ, అభివృద్ధి పనులకంటే ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ఎక్కువ ఆనందం ఇస్తుందని చెప్పారు. ఆరోగ్యకరమైన పిల్లలు పుట్టాలని ఆశీర్వదిస్తూ ప్రభుత్వం తరపున సీమంతం నిర్వహించారు. ప్రభుత్వపరంగా అందిస్తున్న చిరుధాన్యాల హల్వా.. చిక్కి తదితరాల నాణ్యతను పరిశీలించి రుచి చూశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ పీఓ శ్రీదేవి, ఎమ్మార్వో శ్రీనుబాబు, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు తాట్రాజు అప్పారావు, కార్పొరేటర్లు పి.వి. నరసింహం, లొడగల అప్పారావు, కూటమి నేతలు చిక్కాల విజయ్ బాబు, బి.ఆర్.బి.నాయుడు, తమ్మిన అప్పలరాజు, శాఖారి శ్రీనివాస్, రెడ్డి బాబు, కర్రి శ్రీనివాసరావు, కె.శ్రీకాంత్ రాజు, బమ్మిడి ఉమ, ఎర్ర రాజు, మహంతి శివాజీ, అప్పలరాము, గంర్రెడ్డి రమేష్, సోమునాయుడు, పాండ్రంగి అప్పలరాజు, బమ్మిడి తారక్ పాల్గొన్నారు.



## రూ.1.12 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన


జీవీఎంసీ 1,2 వార్డుల్లో ప్రతిపాదించిన అభివృద్ధి పనులకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గురువారం శంకుస్థాపన చేశారు. రోడ్లు, డ్రెయిన్ల వంటి సౌకర్యాల కల్పనకు 1వ వార్డులో రూ.27 లక్షలు.. 2వ వార్డులో రూ.85 లక్షలు ఖర్చు చేస్తున్నామని ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు గాడు చిన్ని కుమారి లక్ష్మి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, భీమిలి అధ్యక్షుడు సరగడ అప్పారావు, గాడు అప్పలనాయుడు, భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## కొయ్యపేట గ్రామంలో కోరలు చాస్తున్న డయేరియా వ్యాధి

పద్మనాభం, అక్టోబరు 9, ప్రభాతవార్త



మండలంలో కొయ్యపేట గ్రామంలో డయేరియా వ్యాధి కోరలు చాస్తుంది. దీంతో గ్రామ ప్రజలు ఆంధోళన చెందుతున్నారు. ఈ వ్యాధి విజృంభించ డానికి కారణం గ్రామంలో నెలకొన్న అపారిశుద్యమేనని





ప్రజలు వాపోతున్నారు. గత నాలుగు రోజుల నుండి గ్రామంలో పి నారాయణమ్మ,కె సత్యవతి, ఎన్ లక్ష్మి, ఎం నారాయణమ్మ,ఆశాకార్యకర్త జి రమణమ్మలతో పాటు మరో 11 మంది ఈ డయేరియా వ్యాధి సోకినట్లు రేవిడి పి హెచ్ సి వైద్య అధికారులు చెప్పారు. వీరిలో ముగ్గురు విజయనగరం మహారాజా ఆసుపత్రిలో చికిత్స పొందినట్లు అధికారులు తెలిపారు. అయితే మిగిలిన వారికి గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్యశిభిరంలో చికిత్స అందిస్తున్నట్లు చెప్పారు. వాంతులు విరోచనాలతో బాధపడుతున్నారు. నాలుగు రోజులైనా ఈ వ్యాధి తగ్గు ముఖం పట్టకపోవడంతో గ్రామ ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఇంత జరిగినప్పటికీ జిల్లా ఉన్నతి అధికారులు, మండల అధికారులు స్పందించలేదని గ్రామ నాయకులు వాపోతున్నారు. ఈ వ్యాధి సోకక ముందు గ్రామంలోను, మురికి కాలువలోను పేరుకు పోయిన చెత్తను తొలగించాలని ఎన్నిసార్లు చెప్పినా సచివాలయ, మండల అధికారులు స్పందించలేదని ప్రజలు మండిపడ్డారు. ప్రస్తుతం కూడా మొక్కుబడిగా పారిశుద్యం పనులు చేపట్టారని ప్రజలు ఆరోపించారు.

## మానసిక ఆరోగ్యంపై విద్యార్థులకు అవగాహన




ఆనందపురం, అక్టోబర్ 9, ప్రభాతవార్త

ఆనందపురం హైస్కూల్లో మ్యాజిక్ బస్ సంస్థ ఆధ్వర్యంలో గురువారం మానసిక ఆరోగ్యంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మ్యాజిక్ బస్ శిక్షణ, పర్యవేక్షణ అధికారి దూడ రమేష్ మాట్లాడుతు పిల్లలు మానసిక ఒత్తిడిని జయించడానికి ఉదయం లేవగానే వ్యాయామం చేయాలని తెలిపారు. ఉపాధ్యాయుడు ప్రేమానందం మాట్లాడుతూ పిల్లలు మొబైల్ ఫోన్‌లు వాడడం వలన సోషల్ మీడియా, గేమ్స్‌కి అలవాటు పడుతున్నారని వాటికి దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సౌందర్య, పైలట్ ప్రాజెక్ట్ సూపర్ వైజర్ శంకర్రావు, టీం కో-ఆర్డినేటర్ భవాని, ఎంపీటీసీ సభ్యుడు రెడ్డి బాబు, జై జవాన్ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ ముడసల శ్రీను స్కూల్ హెచ్ ఎం కామేశ్వరావు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఆనందపురం విద్యార్థులు




ఆనందపురం, అక్టోబర్ 9, ప్రభాతవార్త

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఆనందపురం ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.కామేశ్వరరావు తెలిపారు. పోటీలకు ఎంపికైన పదో తరగతి విద్యార్థులు డి.సాయి తేజ, డి.దీక్షిత జిల్లా సాఫ్ట్ బాల్ జట్టుకి ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్. నరసింహమూర్తి, వి.బుజ్జి, వైఎఆర్ కె.ప్రసాద్‌లను ఉపాధ్యాయులు అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా విద్యార్థులు కూడా రాణించాలని ఆకాంక్షించారు.

## వైభవంగా దసరా శరన్నవరాత్రులు

ఆరిలోవ, అక్టోబర్ 9, ప్రభాతవార్త



తూర్పు నియోజకవర్గంలో స్థానిక 11వ వార్డు ఆరిలోవ కృష్ణానగర్‌లో కనకదుర్గ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో వైభవంగా దసరా శరన్నవరాత్రులు జరుగుతున్నాయి. ఈ వేడుకల్లో భాగంగా గురువారం పందిరి ప్రాంగణంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పార్టీ యువ నాయకులు ప్రతాపరుద్ర తో పాటు వార్డు ఇంచార్జ్ రాగతి అచ్యుతరావు, వార్డు అధ్యక్షులు ముగడ రాజారావు హాజరై అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. సుమారు 2000 మందికి పైగా వివిధ ప్రాంతాల నుండి భక్తులు అమ్మవారి ప్రసాదం స్వీకరించేందుకు తరలివచ్చారు.

## జగన్ పర్యటనకు పద్మనాభం నుండి తరలివెళ్లిన వైసీపీ నాయకులు

పద్మనాభం, అక్టోబరు 9, ప్రభాతవార్త



రాష్ట్ర మాజీ సిఎంవైఎస్ జగన్మోహనరెడ్డి గురువారం నర్సీపట్నం పర్యటించిన సందర్భంగా పద్మనాభం నుండి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు కారులలో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కె.రాం బాబు, పార్టీ అధ్యక్షుడు కె.లక్ష్మణరావు, నాయకులు సన్యాసినాయుడు, ఆదిబాబు, బంగార ప్పుడు, ఈశ్వర రావు, సత్యనారాయణ, మురళీరాజు, పద్దు, శివరామకృష్ణ, చైతన్య, అప్పారావు పాల్గొన్నారు.

## జగన్ పర్యటనకు తరలి వెళ్ళిన వైసీపీ శ్రేణులు

ఆరిలోవ, అక్టోబర్ 9, ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గురువారం నర్సీపట్నం నియోజకవర్గం లో మాకవరంపాలెం వద్ద ఉన్న మెడికల్ కాలేజ్ సందర్శన సందర్భంగా గురువారం విశాఖకు చేరుకోవడంతో ఆయనకు స్వాగతం పలికేందుకు స్థానిక పదో వార్డ్ వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు బైక్ ర్యాలీలతో, ఆటోలతో భారీగా తరలి వెళ్లారు. ఈ ర్యాలీలో వార్డు అధ్యక్షులు పతివాడ కనకరాజు, కంట్రేడ్డి కన్నబాబు, వైద నారాయణరావు, కంటుబోతు తులసీరామ్, పతివాడ వెంకటలక్ష్మితో పాటు పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలతో ఆడపిల్లలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి

పద్మనాభం, అక్టోబరు 9, ప్రభాతవార్త



మండలంలో కృష్ణాపురం గ్రామంలో ఉన్న కెజిబివి పాఠశాలలో ప్రిన్సిపాల్ గ్రేస్ లిల్లీ ఆధ్వర్యంలో గురువారం అంతర్జాతీయ బాలికల దినోత్సవంను ఉపాధ్యాయులు, విద్యార్థినులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఈఒ పి.రమణ మాట్లాడుతూ ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న పలు పథకాలతో మగవారితో సమానంగా అన్ని రంగాలలో ఎదగాలని అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వం, డ్రాయింగ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థినులకు ఆయన బహుమతులు అందజేసారు.

## అగనంపూడి జాబిలి హిల్స్ కాలనీలో చోరీ

### వృద్ధురాలు మేడలోని 6తులాల బంగారు చైన్ గాజులు దొంగలించిన దుండగుడు

గాజువాక,అక్టోబర్ 9,ప్రభాతవార్త



జీవీఎంసీ 79వ వార్డ్ అగనంపూడి జాబిలి హిల్స్ కాలనీలో బుధవారం మధ్యాహ్నం గుర్తు తెలియని వ్యక్తి చోరీకి పాల్పడ్డాడు. దువ్వాడ పోలిస్టేషన్ పరిధి జాబిల్స్ రోడ్ నెంబర్ వన్ నివాసంలో దొంగ చొరబడి ఇంట్లో ఉన్న అమ్మన్న అనే వృద్ధురాలు మెడపై కత్తి పెట్టి చోరీకి పాల్పడ్డాడు. మెడలో ఉన్న సుమారు రెండు తులాలు గోల్డ్ చైన్, మూడు తులాలు బంగారు గాజులు, పావుతుల ఉంగరం, చెవి రింగులు అర తులం మొత్తం ఆరు తులాల బంగారం దొంగలించాడు. దువ్వాడ పోలీస్ స్టేషన్లో బుధవారం సాయంత్రం బాధితురాలు ఫిర్యాదు చేయగా కేసు దర్యాప్తులో భాగంగా సౌత్ క్రైమ్ సిఐ శ్రీనివాస రావు, గాజువాక క్రైమ్ ఎస్సై మన్మధ రావు ఘటన స్థలాన్ని చేరుకొని పరిశీలించారు. గాజువాక నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు గొల్లవిల్లి కనక భవాని మరి అసోసియేషన్ ప్రతినిధులు వెంకటేశ్వరరావు, సాయిరాం, విజయ్, విశ్వనాథం, వెంకట్రావు బాధిత కుటుంబానికి అండగా నిలిచారు.

## ఆత్మహత్య చేసుకుంటానని వ్యక్తి హల్చల్

గోపాలపట్నం, అక్టోబర్ 9, ప్రభాతవార్త



భవనం పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకుంటానని బెదిరిస్తూ ఒక వ్యక్తి హల్చల్ చేయడం స్థానికంగా కలకలం రేపింది. వివరాలు ఇలా ఉన్నాయి. గాజువాకకు చెందిన వడ్డాది కృష్ణ (24) ఒక కేసులో నిందితుడు. కాగా కృష్ణ గోపాలపట్నం ప్రాంతంలో సంచరిస్తున్నాడని తెలుసుకున్న గాజువాక పోలీసులు గురువారం సాయంత్రం అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించారు. అయితే కృష్ణ వీరి వద్ద నుంచి తప్పించుకొని గోపాలపట్నం పెట్రోల్ బంక్ జంక్షన్ సమీపంలో ఉన్న డీమార్ట్ భవనం పైకి ఎక్కి అక్కడి నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంటారని బెదిరింపులకు దిగాడు. దీంతో పోలీసులతో పాటు స్థానికులు కూడా ఆందోళనకు గురయ్యారు. మద్యం మత్తులో ఉన్న కృష్ణ ఎంతగా నచ్చ చెప్పినప్పటికీ వినకపోవడంతో రెస్క్యూ చర్యలు చేపట్టి కిందకు దింపడంతో కథ సుఖాంతమైంది.

## క్రికెట్ పోటీలకు ఎంపికైన కుమారికి అభినందన

### అంధ బాలికలకు దుప్పట్ల పంపిణీ చేసిన రవితేజ

విశాఖపట్నం, అక్టోబర్ 9, ప్రభాతవార్త



అంధ బాలికల పాఠశాల విద్యార్థినులకు యువ నాయ కుడు గంటా రవితేజ గురువారం పరుపులు, దుప్పట్లు పంపిణీ చేశారు. రోటరీ క్లబ్ విశాఖ పోర్టు సిటీ సౌజ న్యంతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చూపు లేదని బాధపడకుండా పట్టుదలతో చదువుకోవడం ద్వారా మంచి భవిష్యత్ నిర్మించుకోవచ్చని చెప్పారు. బాలికల 20 - 20 క్రికెట్ పోటీలకు ఎంపికైన కరుణ కుమారిని రవితేజ సన్మానించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు శివాజీ, ప్రిన్సిపాల్ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.ఎస్.ఎస్ శతాబ్ది ఉత్సవాలకు తరలి రండి!



గాజువాక,అక్టోబర్ 9,ప్రభాతవార్త

గాజువాక జగ్గు జంక్షన్ దరి అమరావతి పార్కులో అక్టోబర్ 12 ఆదివారం సాయంత్రం ఆర్.ఎస్.ఎస్ శతాబ్ది ఉత్సవాలు ఘనంగా జరుగుతాయని బిజెపి కన్వీనర్ డాక్టర్ కరణంరెడ్డి నరసింగరావు తెలిపారు. శ్రీనగర్ బస్తీ స్వయం సేవకుల ఆధ్వర్యంలో పండుగ వాతావరణంలో వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గాజువాకలో వున్న పలువురు ప్రముఖులను ఆయన స్వయంగా కలసి ఆహ్వానం పలికారు. కణితి రోడ్డు బివికే హైస్కూలు ప్రిన్సిపాల్ శ్రీమతి మహాలక్ష్మిని, దయాల్ నగర్ సాయిబాబా ఆలయం చైర్మన్ తిప్పల నితీష్‌ని, బానోజీతోట అక్షయ హైస్కూలు ప్రిన్సిపాల్ దుర్గని, గోపాల్ రెడ్డి నగర్ దుర్గాదేవి ఆలయ కమిటీ చైర్మన్ సోములుని, దుర్గానగర్ దుర్గాదేవి ఆలయ కమిటీ చైర్మన్ ఆకుల అప్పలసూరిని తదితరులను కలసి కుటుంబ సమేతంగా రావాలని ఆహ్వానించామని అన్నారు. కార్యక్రమంలో నాగబాబుశర్మ, మద్ది కృష్ణారెడ్డి, రామునాయుజు, రామారావు, నాయుడు, రంజిత్, అనురాగ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శివాలయంలో ఏకశిల ధ్వజ స్తంభం ప్రతిష్ట

గాజువాక,అక్టోబర్ 09,ప్రభాతవార్త



జీవీఎంసీ 87వ వార్డులో కణితి గాంధీ బొమ్మ వద్ద కొత్తగా నిర్మించిన శివాలయం ఆవరణలో ఏకశిలా ధ్వజస్తంభాన్ని అత్యంత వైభవంగా ప్రతిష్టించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ ఏకశిలా ధ్వజస్తంభం ఉత్తరాంధ్రలో ఎక్కడ లేదని ఇక్కడ మాత్రమే ప్రతిష్ట జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పండితులు, ఆలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎడిషినల్ గవర్నమెంట్ ప్లీడర్ -2 వరప్రసాద్‌కు పలువురు అభినందనలు

విశాఖపట్నం, అక్టోబర్ 9, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ సీనియర్ నాయకుడుకు గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నమెంట్ విశాఖపట్నం డిస్ట్రిక్ట్ ఎండ్ సీనియర్ సివిల్ జడ్జస్ కోర్టుకు నియమింపబడి ఈరోజు జిల్లా కోర్టులో చార్జ్ తీసుకున్న సందర్భంగా డీవిఎస్కే వరప్రసాద్‌కు ఎడిషినల్ గవర్నమెంట్ ప్లీడర్-2కు విశాఖ టిడిపి పార్లమెంట్ ఉపాధ్యక్షుడు విల్లూరి డాక్టర్ చక్రవర్తి, గవర్నమెంట్ ప్లీడర్ బుగతా సత్యనారాయణ,మాజీ ఎడిషినల్ పీపీ కర్రి పార్థసారథి, బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆడారి అప్పారావు, పల్లా బాలాజీ,శివకుమార్ తదితరులు డీవిఎస్కే వరప్రసాద్ కు హృదయపూర్వక అభినందనలు తెలియజేసారు.

## ఘనంగా శ్రీకృష్ణార్జునయుద్ధం పద్య నాటకం

మాధవధార, అక్టోబర్ 9 ప్రభాతవార్త



విశాఖపట్నం పోర్టు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా విశాఖపట్నం పోర్టు అథారిటీ, ఆర్బర్ అండ్ పోర్టు ఫన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్తంగా శ్రీకృష్ణార్జునయుద్ధం అనే పద్య నాటకం శ్రీ సీతారామ కళ్యాణ మండపంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి హార్బర్ అండ్ పోర్టు ఫెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చౌదరి అప్పారావు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథులుగా మాజీ ట్రాఫిక్ మేనేజర్ కె సత్యనారాయణ రావు, గంట అప్పలనాయుడు, రిటైర్డ్ ఫోర్ మెన్ నూనెల అప్పారావులు జ్యోతి ప్రజ్వలన చేసి నాటకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రముఖ కళాకారులు పివివి సత్యనారాయణ మూర్తిని ఘనంగా సత్కరించారు. పోర్టు ఉద్యోగులు, డిఎల్బి ఉద్యోగులు, కళాకారులు, కళాభిమానులు పాల్గొని నాటకాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో అన్నెపు నారాయణరావు, పులి శివప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ చేగొండి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బైకు ర్యాలీ

విశాఖపట్నం, అక్టోబర్ 9, ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పర్యాటన సందర్భంగా గురువారం ఉదయం 8.30గంటలకు 86వ వార్డు వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం దువ్వాడ బ్రిడ్జి దగ్గర నుంచి వార్డు అధ్యక్షులు చేగొండి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బైకులపై ర్యాలీగా ఎయిర్ పోర్ట్‌కి వెళ్లటం జరిగింది. ఈకార్యక్రమంలో వెలుగుల పరుశురాముడు, ఉపాధ్యక్షులు భూపతి రాజు శ్రీనివాసరాజు, చిట్టి బాలకృష్ణ జనరల్ సెక్రటరీ శ్రీనివాస పట్నాయక్, మహిళా అధ్యక్షురాలు నిర్మల డాక్టర& ప్రకాష్ రత్నం, మాటూరి శ్రీనివాసరావు అల్లావుద్దీన్ నరేంద్ర, నజీమ్, లారా, కాసిం విజయ్, హరీష్‌వర్మ, దేవా అభిమానులు కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వాల్టెయిర్ డివిజన్‌లో కొనసాగుతున్న అమృత్ సంవాద్

విశాఖపట్నం, అక్టోబర్ 9, ప్రభాతవార్త




అమృత్ కాల్ "పంచ్ ప్రాన్" (ఐదు పరిష్కారాలు) దార్శనికతకు అనుగుణంగా, వాల్టెయిర్ డివిజన్ ప్రత్యేక ప్రచారం 5.0లో భాగంగా అమృత్ సంవాద్ అనే పౌర-కేంద్రీకృత చొరవను కొనసాగిస్తోంది. గురువారం విశాఖ రైల్వే స్టేషన్‌లోని ఎసి వెయిటింగ్ హాల్‌లో సీనియర్ డివిజనల్ సిగ్నల్, టెలికాం ఇంజనీర్ దీప్తాన్సు శర్మ, రాయగడ రైల్వే స్టేషన్‌లో సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ బి.అవినాష్ అమృత్ సంవాద్ నిర్వహించారు. ఇటీవలి మెరుగుదలలు, సూచనలు, ఫిర్యాదులపై అభిప్రాయాన్ని సేకరించడానికి ప్రయాణికులు రైలు వినియోగదారులతో నేరుగా పాల్గొన్నారు. పరిష్కారాలు, సౌకర్యాలలో మెరుగుదలలు, ప్రయాణీకుల సౌకర్యాల కోసం ఆలోచనలపై దృష్టి సారించి, రైల్వే అధికారులు ,ప్రయాణీకుల మధ్య ప్రత్యక్ష సంభాషణను కలిగి ఉండటానికి అమృత్ సంవాద్ ఒక అవకాశం. ఈ ప్రత్యేక ప్రచారం అక్టోబర్ 31 వరకు కొనసాగుతుంది. సౌకర్యాలపై సౌకర్యాలు సూచనలపై తమ అభిప్రాయాలను పంచుకోవడానికి చాలా మంది ప్రయాణికులు ముందుకు వచ్చారు. ఈ స్టేషన్లలో అందుబాటులో ఉన్న సౌకర్యాలపై ప్రయాణికులు సంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రముఖ గమ్యస్థానాలను అనుసంధానించడానికి మరిన్ని రైళ్లు అవసరమని అభిప్రాయపడ్డారు.


## ఏయూ పురుషుల మహిళల జూడో పోటీలు ప్రారంభం

### ఫిజికల్ ఎడ్యుకేషన్ హెడ్ ఆచార్య ఎ.పల్లవి




విశాఖపట్నం, అక్టోబర్ 9, ప్రభాతవార్త

ఆంధ్ర విశ్వవిద్యాలయం డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్స్ జీమ్మ జియంలో పురుషులు, మహిళల జూడో పోటీలు జరిగాయి. ఈ పోటీలకు ఏయూ వ్యాయమ విద్యా విభాగం హెడ్ ఆచార్య ఎ.పల్లవి, డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్ విజయమెఆహన్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆచార్య ఎ.పల్లవి మాట్లాడుతూ ఆంధ్రాయూనివర్సిటీ వివిధ ఎఫిలియేషన్ కళాశాలలు నుంచి వచ్చిన క్రీడా కారులు ఇండర్ కాలిజియట్ జూడో పోటీలు తోపాటు యూనివర్సిటీ జట్టు ఎంపిక ఉంటుందన్నారు. ఎంపికయిన క్రీడాకారులు బోపాల్ లో నవంబర్ 10నుంచి 14వరకు ఈ పోటీల్లో ఇక్కడ ఎంపికయిన క్రీడాకారులు పురుషుల మహిళల పోటీల్లో పాల్గొనే అవకాశం కల్పుతుందన్నారు. కోచ్ ఆనందబాలు, గెస్ట్ ఫ్యాకల్టీ డాక్టర్ దిలీప్ కువచార్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



## పేద కుటుంబానికి సాయం

### పెద్ద మనసు చాటుకున్న గంటా రవితేజ

విశాఖపట్నం, అక్టోబర్ 9, ప్రభాతవార్త

పేద కుటుంబానికి అండగా నిలిచి వారి జీవితానికి భరోసా కల్పించిన యువ నాయకుడు గంటా రవితేజ తన మంచి మనసును చాటుకున్నారు. ఎం.వి.పి. కాలనీ సెక్టార్ 4 లో గత 20 ఏళ్లుగా ఈశ్వరరావు బట్టలు ఇస్త్రీ చేసుకుంటూ జీవనోపాధి సాగిస్తున్నారు. సరైన వసతి లేక ఇబ్బంది పడుతున్న ఈశ్వరరావు దంపతుల పరిస్థితిని చూసి రవితేజ సొంత నిధులతో గురువారం అధునాతనమైన ఇస్త్రీ పెట్టె తో పాటు షాపు కూడా ఏర్పాటు చేయించారు. ఆ కుటుంబానికి సుస్థిరమైన జీవనోపాధి కల్పించారు. కష్టపడే వారికి సాయం చేసి అండగా నిలబడడం బాధ్యతగా భావించానని ఈ సందర్భంగా రవితేజ తెలిపారు. కొత్త షాపు ఏర్పాటుతో ఇకపై ఎవరిపైనా ఆధారపడకుండా ఈశ్వరరావు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని ఆయన ఆకాంక్షించారు.

Main tab page 12_Main tab page 12.qxd 10/9/2025 10:08 PM Page 1






# ప్రణాళిక బద్ధంగా ధాన్యం సేకరణకు అన్ని ఏర్పాట్లుచేయాలి

**- జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె.అభిషేక్‌గౌడ్**



**పాడేరు, అక్టోబర్ 9, ప్రభాతవార్త**

జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రణాళిక బద్ధంగా ధాన్యం సేకరణకు అన్ని ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె.అభిషేక్ గౌడ అధికారులను ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో ధాన్యం సేకరణ పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సరంలో ఎదురైన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఈసారి ఖరీఫ్ కాలంలో చాలా జాగ్రత్తలు పాటించి రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ధాన్యం సేకరించాలని సూచించారు. వ్యవసాయ అధికారులు కొనుగోలు కేంద్రాలు తనిఖీ చేసి అన్ని సక్రమంగా ఉన్నాయా లేదా అన్న నివేదిక అందజేయాలన్నారు. గత సంవత్సరం అనుభవాలు దృష్ట్యా ఏమన్నా సమస్యలు ఉంటే తెలియజేయాలన్నారు. అలాగే మార్కెట్ కమిటీ అధికారులు అన్ని ఆర్బికె లు, నిల్వ గోదాములు తనిఖీ చేసి ఖాళీ స్థలాలు వాటి వివరాలు నివేదికలు అందజేయాలన్నారు. తూనికలు కొలతలు అధికారులు ఆర్బికెలు లో ఉన్నటువంటి తూనికల పరికరాల పనితీరుని పరిశీలించాలన్నారు. అలాగే తేమ కొలిచే యంత్రాలు పరిశీలించి కావలసిన చర్యలు చేపట్టాలన్నారు. నిల్వలను మిల్లులకు తరలించేందుకు సకాలంలో వాహనాలను సమకూర్చాలని ఎక్కడ ఎటువంటి సమస్యలు లేకుండా వాహనాలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో ధాన్యం వర్షాలకు తడవకుండా ఉండేందుకు ప్రతి ఎంఎస్పి సెంటర్లో వందకు పైగా టార్పాలియన్స్ రైతులకు అందుబాటులో ఉండాలని డీఎం సివిల్ సప్లైస్ వారిని ఆదేశించారు. ఆదేవిధంగా రాగి కొనుగోలు కేంద్రాలను కూడా పరిశీలించి ఎంత కొనుగోలు వస్తుందో తెలియజేయాలన్నారు. సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి యస్ బి యస్ నంద్, జిల్లా పౌర సరఫరాల అధికారి జిల్లా పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ వి మోహన్ బాబు, రవాణాశాఖాధికారి ప్రకాష్‌రావు, జిల్లా సహకారశాఖాధికారి రామకృష్ణం రాజు తదితరులు పాల్గొన్నారు.

## బోధనేతర కార్యక్రమాలతో ప్రభుత్వ విద్యావ్యవస్థకు ప్రమాదం

**వి.ఆర్.పురం, అక్టోబర్ 9, ప్రభాతవార్త**



ఉపాధ్యాయులకు కల్పిస్తున్న మితిమీరిన బోధనేతర కార్యక్రమాలతో రానున్న రోజుల్లో ప్రభుత్వ విద్యావ్యవస్థకు పెనుప్రమాదం పొంచివుందని, ఫ్యాప్టో నాయకులు సోడి.నాగేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు విద్యా శక్తి కార్యక్రమాన్ని బహిష్కరిస్తు, మండల విద్యాధికారి వి.వి.లక్ష్మీనారాయణకు వినతి పత్రం అందించారు. అనంతరం ఫ్యాప్టో నాయకులు మాట్లాడారు. ఉపాధ్యాయులకు మితిమీరిన బోధనేతర శిక్షణ కార్యక్రమాల వలన విద్యార్థులకు బోధించే సమయం సమయం రోజు రోజుకు కుచించుకుపోతుందన్నారు. ప్రభుత్వ వర్గం మూలంగా ఉపాధ్యాయులకు సైతం బోధనపై ఆసక్తి తగ్గిపోతుందన్నారు. బోధనేతర కార్యక్రమాలతో విద్యావ్యవస్థకు జరుగుతున్న నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి పలు దఫాలుగా తీసుకొని వెళ్ళిన ఫలితం లేదన్నారు. ఇదే విషయంపై 7 న విజయవాడ ధర్నా చౌక్ వద్ద ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు పోరుబాట కార్యక్రమం నిర్వహించటం జరిగిందన్నారు. ఫ్యాప్టో రాష్ట్ర కమిటి ఇచ్చిన పిలుపు మేరకు 10 వ తేది నుండి ఉపాధ్యాయులకు కల్పిస్తున్న బోధనేతర కార్యక్రమాలను బహిష్కరిస్తున్నట్లు వారు వెల్లడించారు. ఇకపై విద్యాశక్తి, జి.ఎస్.టి. 2.వీ లాంటి సీజనల్ ప్రచార కార్యక్రమాలను ఉపాధ్యాయులు చేపట్టజాలరని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు ఎన్.జగదీష్, ఎన్.రామకృష్ణ, జె.బాబురావు, ఎన్.ప్రసాద్, టి.అర్జున్, ఏ.ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## లోదొడ్డిలో ఆదికర్మయోగి

**రాజవొమ్మంగి, అక్టోబరు 9, ప్రభాతవార్త**



లోదొడ్డి గ్రామంలో గురువారం సర్పంచ్ లోతా రామారావు అధ్యక్షతన ఆది కర్మ యోగి అభియాన్ కార్యక్రమం జరిగింది. గ్రామంలో ర్యాలీని నిర్వహించి కార్యక్రమ లక్ష్యం పై కార్యదర్శి హేమశ్రీ అవగాహనను కల్పించారు. అనంతరం గ్రామాల్లో ప్రజలందరికీ అవసరమైన రోడ్లు, కొండవాగు నీరు గ్రామాల్లోకి రాకుండా గోడ కావాలని, కాలువలు వంటి పనులు తెలుపగా హేమశ్రీ నమోదు చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ లోతా రామారావు, వార్డు మెంబర్లు జర్తా రాజు, మేలిన రాజేశ్వరి, పోత్తూరి సింహాద్రి, టిడిపి నేత కోటం సత్యనారాయణ, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## 10వ తేదీ నుండి బోధ నేతర, విద్యాశక్తి కార్యక్రమాలను బహిష్కరిస్తున్నాం

**- ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య- జిల్లా ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ ముక్కి. రామకృష్ణ**

**ముంచంగిపుట్టు, అక్టోబర్ 9, ప్రభాతవార్త**



ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఈనెల 10వ తేదీ నుండి బోధ నేతర, విద్యా శక్తి కార్యక్రమాలను బహిష్కరిస్తున్నామని మండల విద్యాశాఖ అధికారి కోడా కృష్ణమూర్తి కు గురువారం వినతి పత్రాన్ని ఫ్యాప్టో తరపున అందజేశారు.. ఈ సందర్భంగా జిల్లా ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ ముక్కి. రామకృష్ణ మాట్లాడుతూ: 10వ తేదీ నుండి ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు మరియు మధ్యాహ్న భోజనం కార్యక్రమానికి సంబంధించిన కార్యక్రమాలు తప్ప ఇంకా ఎలాంటి కార్యక్రమాలను చేపట్టబోమని మిగతా ఆన్లైన్ తదితర కార్యక్రమాలు ఉపాధ్యాయులందరూ బహిష్కరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ బోధనేతర కార్యక్రమాలకు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులతో పాటు గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాశాఖ అధికారులు పూర్తిగా సహకరించి పై అధికారులకు తెలియజేయాలని ఆయన కోరారు. తరల్ శిక్షణ కార్యక్రమం రెండవ శనివారం సెలవు దినం నిర్వహించడం గురించి పునరాలోచన చేయాలని కోరారు. రెండో శనివారం శిక్షణ ఇచ్చినట్లయితే ఏఎస్ఆర్ జిల్లాలో రెండో విడత శిక్షణార్థులకు సిసిఎల్ కానీ ఈఎల్ మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం ధర్మారావు, ఆర్ పుండరీ, కే సన్యాసిరావు, పి.గోవింద్, కే శ్రీనివాసమూర్తి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## క్రీడా పోటీల్లో వాలీబాల్ నెట్,బాల్ అందజేసిన తెదేపా తెలుగు యువత అధ్యక్షుడు మజ్జి. చిన్ని బాబు

**ముంచంగిపుట్టు, అక్టోబర్ 9, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా,ముంచంగిపుట్టు మండలం,ఏనుగురాయి పంచాయతీ జంగంసరియా, మజ్జిగూడ,బోడిపుట్టు గ్రామంలో గురువారం గ్రామ యువతకు వాలీబాల్, నెట్ ను తెదేపా తెలుగు యువత అధ్యక్షుడు మధ్య చిన్నిబాబు అందజేశారు.. ఈ కార్యక్రమం లో మజ్జి చిన్ని బాబు,జనసేన మండల అధ్యక్షుడు ఆర్ శ్రావణ్ కుమార్,పంచాయతీ కార్యదర్శి కె రాధాకృష్ణ,పెసా అధ్యక్షులు కే బలరం మాట్లాడుతూ ఆటలు ఆడడం వలన ఆరోగ్యవంతంగా ఉంటారని,భవిష్యత్తులో ఆటలలో మంచి ప్రతిభ కనబరచాలని,ప్రతి ఒక్కరూ గేమ్ స్పిరిట్ కలిగి ఉండాలని అదేవిధంగా వివిధ పోటీలలో పాల్గొని బహుమతులు గెలిచి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని యువతకు సూచించారు.

## పి.హెచ్‌సిలో జిఎస్టీపై కార్యక్రమం

**రాజవొమ్మంగి, అక్టోబరు 9, ప్రభాతవార్త**



ప్రజా ఆరోగ్య సేవల్లో మందులపై జిఎస్టీ బాగా తగ్గించడం జరిగిందని జడ్డంగి పి.హెచ్.సి యం. పి. హెచ్. ఇ. ఓ గొడుగు నాగవాసు అన్నారు. గురువారం జడ్డంగి పి. హెచ్. సి లో సూపర్ జిఎస్టీ..సూపర్ సేవింగ్స్ 2.0 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్బంగా నాగవాసు మాట్లాడుతూ 99 రకాల వస్తువులపై జిఎస్టీ తగ్గింపు జరిగిందన్నారు. అత్యవసర మందులకు 12 శాతం నుండి 5 శాతం, ఆరోగ్య బీమా, జీవితాభీమాకు జిఎస్టీ లేదన్నారు. కంటి పరీక్షల్లో ల్యాబ్ పరీక్షలకు 12 నుండి 5 శాతం తగ్గింపు అయ్యిందన్నారు. ప్రాణాంతక వ్యాధుల మందులకు జిఎస్టీ బాగా తగ్గిందన్నారు. జిఎస్టీ కరపత్రాలతో ర్యాలీని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆయుర్వేద వైద్యాదికారిణి డా. ప్రమీల, నాగవాసు, హెచ్. వి లు నీలాద్రి లక్ష్మీ, భూముల వెంకటరమణ, హెల్త్ అసిస్టెంట్ కంచెం శ్యామ్యూల్, స్టాఫ్ నర్స్ సత్యవేణి, తమ్మారావు, దుర్గ, పాప, రోగులు, అంగన్వాడీ వర్కర్స్ పాల్గొన్నారు.

## మూడు సెల్‌టవర్స్ సిగ్నల్ లేక 20 గ్రామాల్లో ఇబ్బందులు

**రాజవొమ్మంగి, అక్టోబరు 9, ప్రభాతవార్త**



మండలంలో అమినాబాద్, దుర్గానగర్, వంచంగి గ్రామాల్లో ఉన్న బి.ఎస్.ఎన్ ఎల్ టవర్స్ సిగ్నల్ లేక 20 గిరిజన గ్రామాల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర వైద్య సేవలకు 108 ఫోన్ చేయడానికి సిగ్నల్ లేదని అంటున్నారు. డ్వాక్రా సంఘాలు ఆన్ లైన్ పనులు కూడా జరగడం లేదన్నారు. బి. ఎస్. ఎన్. ఎల్ అధికారులు పట్టించుకోని సమస్యను పరిష్కరించాలని గిరిజనులు కోరుతున్నారు.

## అయ్యప్ప మాలాధారణ భక్తులకు డిసెంబర్ నెల వరకు నిత్య అన్నదాన కార్యక్రమం

**పాడేరు, అక్టోబర్ 9, ప్రభాతవార్త**



పాడేరు అయ్యప్ప స్వామి గుడి వద్ద డిసెంబర్ నెల వరకు అయ్యప్ప మాలధారణ భక్తులకు నిత్య అన్నదాన కార్యక్రమంను భక్తుల సహకారంతో నిర్వహిస్తున్నారు. బుధవారం ప్రారంభమైన ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుళ్ళ సుబ్బారావు పాల్గొన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు శ్రీ శ్రీ శ్రీ పూర్ణపుష్కల అయ్యప్ప స్వామి గుడి ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్ వద్ద భక్తుల ఆర్థిక సహాయంతో అయ్యప్ప మాలధారణ భక్తులకు బుధవారం నుంచి నిత్యాన దాన కార్యక్రమం మొదలయ్యింది. ఈ కార్యక్రమానికి అయ్యప్ప మాలధారణ భక్తులు అధిక సంఖ్యలో వచ్చి ప్రసాదాన్ని స్వీకరించారు. అలాగే మైదాన ప్రాంతం నుంచి చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వచ్చే మాలాధారణ భక్తులు కూడా స్వామివారి ప్రసాదాలు స్వీకరించి పచ్చని ఈ సందర్భంగా నిర్వాహకులు తెలిపారు . నిత్య అన్న దాన కార్యక్రమానికి విరాళాలు ఇచ్చే భక్తులు, అయ్యప్ప గుడి వద్ద విరాళాలు ఇచ్చి రసీదు పొందగలరని నిర్వాహక కమిటీ తెలియజేసింది. నిత్య అన్న దాన కార్యక్రమంలో పాడేరు పరిసర ప్రాంతాలకు చెందిన అయ్యప్ప మాల దారన భక్తులు అధిక సంఖ్యలో వచ్చి ప్రసాదాన్ని స్వీకరించడం జరిగింది అని శ్రీ అయ్యప్ప ప్రసాద సేవ కమిటీ తెలిపింది.

## దండకారణ్య ఎడ్యుకేషన్ సొసైటీకి ఉత్తమ ఎన్జీవో స్వచ్ఛత పురస్కారం

**- ఆనందదాయకం సంస్థ వ్యవస్థాపకులు : శ్రీనుబాబు**

**అరకులోయ, అక్టోబర్ 9, ప్రభాతవార్త**



స్వచ్ఛ ఆంధ్ర పురస్కారాలు 2025 లో భాగంగా దండకారణ్య విద్యభివృద్ధి సంస్థ కు ఉత్తమ స్వచ్ఛ ఎన్జీవో పురస్కారం లభించడం ఆనందదాయక మణి వ్యవస్థాపకులు శ్రీనుబాబు అన్నారు. గురువారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ దండకారణ్య విద్యాభివృద్ధి సంస్థ గత 25 సంవత్సరం నుండి విద్యతో పాటు అవగాహన కార్యక్రమాలును అరకులోయ కేంద్రంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో ఇప్పటికే అనేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించామని చెప్పారు. ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మూలించడంలో కీలకపాత్ర పోసిస్తూ, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అలాగే గంజాయి రహిత సమాజాన్ని నిర్మించడంలో రాష్ట్రస్థాయి లో ఉన్న ఈగల్ టీం తో కలసి తమ వంతు కృషి చేస్తున్నట్లు తెలియజేశారు. అరకలోయలో జరిగిన గిన్నిస్ రికార్డు సాధించిన 108 యోగ ఆసనాలు నిర్వహించిన ప్రాంతంలో పరిశుభ్రత విషయంలో 200 మంది వాలంటీర్లను ఉచితంగా అందించినట్లు ఈ సందర్భంగా చెప్పారు. సంస్థ చేస్తున్న కృషికి ఫలితంగా దండకారణ్య ఎడ్యుకేషన్ సొసైటీకి ఉత్తమ స్వచ్ఛత ఎన్జీవో పురస్కారం ను అల్లూరి జిల్లా కలెక్టర్ చేతులు మీదుగా అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందని శ్రీనుబాబు తెలిపారు. ఈ పురస్కార స్ఫూర్తితో మరిన్ని ఉత్తమ కార్యక్రమాలు నిర్వహిస్తానని ఆయన తెలియజేశారు.

## ఉచిత ఆర్టీసీ బస్సు..

**- రైతులకు పంట నష్టపరిహారాలపై ఐటీడీఏ పీవోకు టిడిపి మండల అధ్యక్షులు జమాల్ ఖాన్ వినతి పత్రాలు అందజేత**

**చింతూరు, అక్టోబర్ 9, ప్రభాతవార్త**



ముంపు మండలాల్లో ఆధార్ ఆధారిత మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని కేవలం ఉదయం ఐదు గంటలకు మాత్రమే ఒక బస్సు కేటాయించడంపై మహిళలు ప్రయాణించేందుకు ఇబ్బందులు పడుతున్నారని అందుకుగాను అంతరాష్ట్రగా ఉన్న చింతూరు మండల కేంద్రం నుండి ఉచిత ఆధార్ తో బస్సులను ఏర్పాటు చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి శుభం నోక్వాల్ కు వినతి పత్రాన్ని అందజేశారు. అదేవిధంగా మండలంలోని ఈక్రాప్ జరగని రైతులందరికీ ఈ క్రాప్ చేసి పంట నష్టపరిహారం అందజేసి మరల రైతులకు మినుములు. పెసలు. నువ్వులు వంటి విత్తనాలను రైతులకు అందజేయాలని వినతి పత్రాన్ని వ్యవసాయ అధికారి రత్నప్రభకు అందజేశారు. సకాలంలో విత్తనాలు అందజేసి ఆదుకోవాలని ఐదుసార్లు వచ్చిన వరదలకు రైతులు తీవ్రంగా నష్టపోయారని తక్షణమే రైతులకు సహాయం అందించాలని జమాల్ ఖాన్ కోరరు. ఈ కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షులు ఎండి జహంగీర్. వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు సాల్మన్ రాజు.ఎండి, జానీ, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్ కోసం తరలివెల్లిన జన ప్రభంజనం..

*- ఉప్పెనలా సాగిన అభిమానం..*

*- ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మీ*

**రాజవొమ్మంగి, అక్టోబరు 9, ప్రభాతవార్త**



నర్సీపట్నంలో వైద్య కళాశాల వద్దకు 9తేదీన మాజీ ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్మోహన్ రెడ్డిని చూడటానికి ఒక ఉప్పెనలా జన ప్రభాంజనం తరలివెళ్ళారని ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్ భాస్కర్ అన్నారు. గురువారం నర్సీపట్నం వెళుతున్న అనంతబాబు కాన్వాయిని రాజవొమ్మంగిలో రాజవొమ్మంగి ఎస్.ఐ శివకుమార్ నిలుపుదల చేసి ఎంతమంది వెళుతున్నారో ఉన్నతస్తాయి అధికారులకు తెలుపా లని అడిగటం జరిగింది. అనంతరం అనంతబాబు పాత్రికేయులుతో మాట్లాడుతూ జగన్ చూడటానికి వెళ్ళకుండా చెక్ పోస్టులు పెట్టినా ప్రజాఅభిమానం ముందు అవి పని చేయవని అన్నారు. మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆయన ఒక్క మెడికల్ కాలేజీ కూడా నిర్మాణం చేయలేదన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఐదేళ్ల పాలనలో 17 మెడికల్ కళాశాలలను తీసుకొని వస్తే విమర్శించడం తగదని అన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, మండల కన్వీనర్ సింగిరెడ్డి రామకృష్ణ, ఎంపిపిలు గోము వెంకటలక్ష్మీ, బంధం శ్రీదేవి, దాట్ల వెంకటేష్ రాజు, కొంగర మురళీకృష్ణ, యెజ్జు వెంకటేశ్వరరావు, కొమ్మిశెట్టి బాలకృష్ణ, అడపా కామేశ్వరరావు, సర్పంచులు మంగా బొజ్జయ్య, సవిరాల చంద్రుడు, దాసరి నాగేశ్వరరావు కనిగిరి వీరబాబు, నాగులపల్లి కుశరాజు, పండా రామకృష్ణ, బారీగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివెళ్లారు.



## విద్యా అబ్యాసన సామర్థ్య మెరుగుదలకు శిక్షణ: ఏ.యం.ఓ భాస్కర్‌రావు

**రాజవొమ్మంగి, అక్టోబరు 9, ప్రభాతవార్త**



విద్యా అబ్యాసన సామర్థ్య మెరుగుదలకు ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని జిల్లా అకడమీక్ మోనటరింగ్ ఆఫీసర్ కె. భాస్కరరావు అన్నారు. గురువారం రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాలల్లో రెండో బ్యాచ్ శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు. విద్యార్థులకు నిర్వహించిన బేస్ లైన్ టెస్ట్‌లో మధ్యమం, వెనుకబడి వారిని గుర్తించి వారికి అర్థమయ్యే రీతిలో సులభతర బోధన ద్వారా విద్యాప్రగతి సాధించాలని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ప్రత్యేక శ్రద్ధతో రాష్ట్రంలో కేవలం అల్లూరి జిల్లాలో మాత్రమే ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో గల 2,809 పాఠశాలల్లో ఉన్న 6, 200 మంది ఉపాధ్యాయులకు రెండు బ్యాచ్ లుగా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. చదవడం, వ్రాయడం, గణితం ఇలా అన్నీ విద్యార్థులకు సులబతర బోధన చేయాలని అన్నారు. శిక్షణలో నేర్చుకున్న ప్రతీ అంశాన్ని విద్యార్థులకు బోదించా లన్నారు. ఈకార్యక్రమంలో ఏ. యం. ఓ కె. భాస్కరరావు, డి. ఆర్. పిలు మఠం శేఖర్ బాబు, మఠం ఉదయ్ మనోహర్, సిఆర్పీలు డి. శ్రీనివాస్, విష్ణువర్ధన్, మంగరాజు, ఆదినారాయణ రెడ్డి, సతీష్, 98 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బోధనేతర పనులు వద్దంటూ ఉపాధ్యాయులు మెమోరాండం

**రాజవొమ్మంగి, అక్టోబరు 9, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) పిలుపు మేరకు 10 అక్టోబర్ నుండి పాఠశాలల్లో బోధనేతర పనులు, విద్యా శక్తి అమలు చేయమని తెలుపుతూ మండల విద్యాశాఖ అధికారి టి. సూరయ్య రెడ్డికి ఉపాధ్యాయులు మెమోరాండం ఇచ్చారు. గురువారం రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాలలో జరుగుతున్న శిక్షణ అనంతరం యు. టి. ఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో మెమోరాండం ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల సహాధ్యక్షులు జి శ్రీను, , మహిళా సహాధ్యక్షరాలు కోడూరు లోవరాజు , ప్రధాన కార్యదర్శి కానెం శ్రీను, జిల్లా కార్యదర్శి మిరియాల రమేష్ బాబు, జిల్లా పత్రికా కార్యదర్శి తీగల బొజ్జియ్య, కుటుంబ సంక్షేమ బోర్డు డైరెక్టర్ దాసరి పైడిమల్లి, పత్రికా కార్యదర్శి టీ.వీ. ఎల్ ఎన్ మూర్తి, మండల కుటుంబ సంక్షేమ కార్యదర్శి బూడి శ్రీనుబాబు, జిల్లాకార్యవర్గ సభ్యులు బీరబోయిన వెంకటలక్ష్మి, జిల్లా కౌన్సిలర్ పొట్టబోయిన రమణ, జిల్లా కౌన్సిలర్ మఠం ఉదయ్, మండల కార్యదర్శులు నీలాద్రి రాజబాబు, చెదల మల్లేశ్వరరావు,పుల్లి రామకృష్ణ, మిరియాల సత్యవతి, చోడి రాధ, సీనియర్ ఉపాధ్యాయులు కాగిత లక్ష్మణరావు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చినరెల్లంగిపాడు గ్రామంలో పొలంబడి

**రాజవొమ్మంగి, అక్టోబరు 9, ప్రభాతవార్త**



చినరెల్లంగిపాడు గ్రామంలో గురువారం ఏ ఓ చక్రధర్ పొలం బడి కార్యక్రమాన్ని నిర్వహించారు. పొలాల్లో మిత్ర, శత్రు పురుగులను గుర్తించడంపై రైతులకు అవగాహనను కల్పించారు. వరి పొలాలను రైతులతో కలిసి సందర్శించి మాగుడు (పాము పొడ తెగులు ) ఉన్నట్లు గుర్తించారు. నివారణకు పొలం గట్లు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు.నివారణకు హెక్సా కోనజోల్ అనే మందు లీటర్ నీటికి 2 యం. ఎల్,, వాలిడామైసిన్. 2 యం. ఎల్ ఎదో ఒక మందు ను ఎకరానికి 200 లీటర్లు నీటిలో కలుపుకుని పిచికారి చెయ్యాలన్నారు. దోమ నివారించడానికి పైమెట్రోజెన్ 0.6 యం. జి., ఇమిడాక్లోప్రిడ్ 1.6 మి.లీ డైనోట్యూరాన్ 0.4 గ్రాములు ఒక ఒక లీటరుకు పై మోతాదు వంతున ఒక మందును మాత్రమే పిచికారీ చేయాలని అన్నారు..వాటిలో ఎదో ఒక మందును 200య. ఎల్ వేపనూనె తో కలిపి ఎకరానికి 200లీటర్లు నీటిలో కలుపుకుని పిచికారి చేసుకోవాలన్నారు. వ్యవసాయాధికారులు సలహాలు ప్రకారం పిచికారీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెస సెక్రటరీ కినపర్తి రాజుబాబు, నీలాద్రి యేసు కృపావరం, రైతులు, ఏఈవో భవానీ, వీఏఏలు శివ, భరద్వాజ్, సాయిలు పాల్గొన్నారు.

## ఆది కర్మయోగితో గ్రామాల మరింత అభివృద్ధి

**- ఎంపిడిఓ ఎల్. యాదగిరేశ్వరరావు**

**రాజవొమ్మంగి, అక్టోబరు 9, ప్రభాతవార్త**




ఆదికర్మ యోగి అభియాన్ ద్వారా గ్రామాల్లో ప్రజలకు కావాల్సిన సమస్యలు పరిస్కారంతో ఐదేళ్లలో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు అన్నారు. గురువారం చేరుకుంపాలెం పంచాయితీ మర్రిపాలెం, మిరియాల వీధి గ్రామాల్లో ఆదికర్మ యోగి కార్యక్రమం జరిగింది. కార్యక్రమ ర్యాలీని అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలతో కలిసి నిర్వహించారు.అనంతరం జరిగిన గ్రామసభలో సమస్యలను ప్రజలు చెప్పగా పంచాయితీ కార్యదర్శి వరప్రసాద్ నమోదు చేశారు. మిరియాలవీధి, మర్రిపాలెం గ్రామాల్లో రెండు త్రాగునీటి పథకాలు, 15 విద్యుత్ స్తంబాలు, సీసీ రోడ్లు, డ్రైన్లు కావాలని గిరిజనులు అధికారులను కోరారు. కార్యక్రమంలో ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు, ఎంపిటిసి మీనవల్లి సుబ్బారావు, పంచాయితీ కార్యదర్శి పి. వరప్రసాద్, గట్టు మాణిక్యం, మాజీ సర్పంచ్ మడకం లక్ష్మీ, పీసా సెక్రటరీ మడకం రాధా కృష్ణ, జనసేన నాయకులు యం సత్యనారాయణరాజు,అంగన్వాడీ వర్కర్స్, ఆశవర్కర్స్,సచివాలయ ఉద్యోగులు,ప్రజలు పాల్గొన్నారు

## నేడు విద్యుత్‌కు అంతరాయం..

**- 11 కే.వి లైన్‌కు అడ్డున చెట్ల తొలగింపు...**

**ఎటపాక, అక్టోబర్ 9, ప్రభాతవార్త**



మండల పరిధిలోని రాజుపేట ఫెడర్ కి సంబంధించిన 11 కెవి పరిధిలోని ఎటపాక, రాజుపేట, మేడువాయి, బోజ్జిగుప్ప, గంగారం, చెన్నంపేట, చింతలగూడెం, సీతంపేట, కన్నయ్య గూడెం, గుండువారి గూడెం, పిచ్చుకలపాడు చదలవాడ గ్రామాలకు శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్తు లైన్ల కింద ఉన్న చెట్లను తొలగించే కార్యక్రమం లో భాగంగా విద్యుత్ అంతరాయం ఏర్పడుతుంది. విద్యుత్ వినియోగదారులు ఈ యొక్క అంతరాయానికి సహకరించగలరని విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ ఎం సూరిబాబు ఓ ప్రకటనలో తెలిపారు,

Main tab page 7_2_Main tab page 7_2.qxd 10/9/2025 10:08 PM Page 1






# అబద్ధాలు చెప్పే స్పీకర్ ఆ పదవికి అనర్హుడు : జగన్



**మాకవరపాలెం, అక్టోబర్ 9, ప్రభాతవార్త**

అబద్దాలు చెబుతూ ప్రజలను మోసం చేసే స్థానిక ఎమ్మెల్యే స్పీకర్ పదవికి అనర్హుడని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ మేరకు గురువారం అనకాపల్లి జిల్లా మాకవరపాలెం మండలం భీమబోయినపాలెంలో నిర్మాణ దశలో ఆగిపోయిన మెడికల్ కళాశాలను మాజీ సీఎం సందర్శించారు. నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో పేదవారికి వైద్యం దూరం చేస్తున్నారని ప్రభుత్వంపై విమర్శించారు. గత వైసిపి పాలనలో 17 మెడికల్ కాలేజీలు ప్రారంభించగా ఆరు కాలేజీలు నిర్మాణం పూర్తి చేయడం జరిగిందన్నారు. పేదవాడు ఆధునిక దేవాలయాలుగా భావించే మెడికల్ కళాశాలలో నిర్మాణం వలన ఎంతో మేలు జరుగుతుందన్నారు. మాకవరపాలెంలో నిర్మాణ దశలో ఆగిపోయిన మెడికల్ కళాశాలకు ప్రభుత్వ అనుమతులు లేవంటూ పదేపదే ప్రజలకు అబద్దాలు చెప్పే స్పీకర్ ఆ పదవికి అనర్హుడని, అబద్దాలు చెప్పి ఎన్నాళ్లు ప్రజలను మోసం చేస్తారంటూ మాజీ సీఎం అయ్యన్నపాత్రుని ప్రశ్నించారు. గతంలో ఆగిపోయిన కళాశాలను పూర్తి చేసేందుకు 8 వేల కోట్లు ఖర్చు అవుతాయన్నారు. గతంలో 3వేలు కోట్లు ఖర్చు చేయడం జరిగిందని, మరో ఐదు వేల కోట్లు ఖర్చు చేస్తే పేదవాడు ఆధునిక దేవాలయాలు గా భావించే మెడికల్ కళాశాలలో పూర్తవుతాయన్నారు. రాజధాని అమరావతి కోసం 5వేల ఎకరాల సేకరించిన, దానికోసం లక్షల కోట్లు ఖర్చు చేసే చంద్రబాబు నాయుడు పేదవానికి వైద్యం అందించే మెడికల్ కళాశాలకు ఎందుకు నిధులు కేటాయించలేక పోతున్నారంటూ ప్రకటించారు. సంవత్సరానికి 1000 కోట్ల చొప్పున ఐదు సంవత్సరాలు ఐదు 5000 కోట్లు ఖర్చు చేయలేని స్థితిలో చంద్ర బాబు నాయుడు ఉన్నాడు అంటే సిగ్గుపడాలి అన్నారు. కురుపాం పాఠశాలల్లో విద్యార్థులు అస్వస్థకు ఇద్దరు విద్యార్థులు చనిపోవడానికి ప్రభుత్వమే వైఫల్యం చెందిందన్నారు. నాడు నేడు కార్యక్రమంలో భాగంగా ఆర్ వో ప్లాంట్లు గత ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ప్రస్తుత ప్రభుత్వం నిర్వహణ చేయకపోవడం వలన కలుషిత నీరు త్రాగి విద్యార్థులు మృతి చెందారని దీనికి బాధ్యత వహించాల న్నారు. చోడవరంలో షుగర్ ఫ్యాక్టరీ నష్టాలు నడుస్తుంది అంటే దానికి ముఖ్యమంత్రి చంద్రబాబే కారణమన్నారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్లో 32 డివిజన్లు ప్రైవేటు రంగానికి అప్పగించి 5,000 మందిని ఉద్యోగుల నుంచి తీసేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుం దన్నారు. మెడికల్ కళాశాల ప్రైవేటుపరం వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో అక్టోబర్ 10వ తేదీ నుంచి సంతకాల సేకరణ ఉద్యమ కార్యక్రమం చేపడుతున్నట్లు ఈ సందర్భంగా మాజీ సీఎం ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా కోటి సంతకాల సేకరణతో ప్రజల తరఫున గవర్నమెంట్ కి నివేదిక అందుకే అన్నారు. అక్టోబర్ 10 తేదీ నుంచి నవంబర్ 22 వరకు రచ్చబండ కార్యక్రమం నిర్వహించి ప్రతి గ్రామం నుంచి వెయ్యి సంతకాలు సేకరించడం జరుగుతుందన్నారు. నియోజవర్గ స్థాయిలో 50వేల సంతకాల సేకరించి జిల్లా స్థాయికి పంపడం జరుగుతుందన్నారు. అక్టోబర్28వ తేదీన నియోజకవర్గాలు స్థాయిలో వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేస్తామని ఈ సందర్భంగా ప్రకటించారు. నవంబర్ 12వ తేదీన జిల్లాస్థాయిలో నిరసన ర్యాలీలు చేపట్టడం జరుగుతుందన్నారు. నవంబరు 23వ తేదీన నియోజవర్గ స్థాయిల్లో సేకరించిన సంతకాలతో 24 తేదీన జిల్లా నుంచి లక్షల కొద్ది జనాలు తో కలిసి విజయవాడ చేరుకోవడం జరుగుతుందన్నారు. అదే రోజు గవర్నర్ అపాయింట్మెంట్ తీసుకొని కోటి సంతకాల సేకరణతో మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా గవర్నర్ కు ఒక నివేదిక అందజేయడం జరుగుతుందని ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి ప్రకటించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ, మాజీ మంత్రులు కన్నబాబు, విడదల రజిని, గుడివాడ అమర్నాథ్, మాజీ ఎమ్మెల్యేలు కారణం ధర్మశ్రీ, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, వైసీపీ సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో కార్యకర్తలు మహిళలు అభిమానులు హాజరయ్యారు.

## ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలి: ఫ్యాప్టో



**ఎలమంచిలి అక్టోబర్ 9, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమైక్య ఫ్యాప్టో పిలుపుమేరకు శుక్రవారం నుండి పోరు బాటలో భాగంగా పాఠశాల లోని బోధ నేతల పనులను నుండి ఉపాధ్యాయులను బహిష్కరించాలని, ఉపాధ్యాయులను కేవలం బోధనకే పరిమితమై బోధనలో మరింత నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలని ఫ్యాప్టో పిలుపుమేరకు స్థానిక మండల విద్యాశాఖ అధికారికి మెమరాండం సమర్పించారు. ఫ్యాప్టో పిలుపుమేరకు ఉపాధ్యాయులు అందరూ తప్పనిసరిగా అమలు చేయాలని ఉపాధ్యాయ హాజరు విద్యార్థులు హాజరు మధ్యాహ్నం భోజన పనులు మాత్రమే చేపడతారని మిగతా ఏ ఇతర పనులు సంబంధించిన గూగుల్ షీట్స్, విద్యాశక్తి, జీఎస్టీ 2.0, వంటి సీజనల్ ప్రచార కార్యక్రమాలు చేపట్టబోమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ యుటిఎఫ్ ఈ ఎల్లయ్య బాబు, జిల్లా జీవో కమిటీ సభ్యులు ఏపీటీఎఫ్ మల్లిపాటి సత్యనారాయణ, చంద్రశేఖర్, కిషోర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్‌ని కలిసిన "బోడపాటి"



**నక్కపల్లి, ప్రభాతవార్త**

రాష్ట్ర విద్యా శాఖ మంత్రి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివ దత్ మంగళగిరిలో జరిగిన జనసేన నేత కుమార్తె వివాహ కార్యక్రమంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా లోకేష్ శివ దత్ బాగున్నావా.. అంటూ ఆప్యాయతగా పలకరించారు. ఈ సందర్భంగా పలు విషయాలు లోకేష్ తో శివ దత్ మాట్లాడారు. ఈ సందర్భంగా లోకేష్ ను కలవడం ఎంతో సంతోషంగా ఉందని శివ దత్ స్థానిక విలేకరులకు తెలిపారు.

## పవన్ సభకు జనసేన వాలంటీర్లు.!



**నక్కపల్లి, ప్రభాతవార్త**

కాకినాడ జిల్లా ఉప్పాద లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు పవన్ కళ్యాణ్ పాల్గొనే సభకు రాష్ట్ర వాలంటీర్ కమిటీ పర్యవేక్షకులు, సివిల్ సప్లై కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ వాలంటీర్లను సిద్ధం చేశారు. సభ విజయవంతానికి మత్స్యకారులు సమస్యలు నేరుగా పవన్ కళ్యాణ్ తెలుసుకునే విధంగా వాలంటీర్లు ఏర్పాట్లు లో నిమగ్నమయ్యారు. ఎప్పటికప్పుడు వాలంటీర్లను శివ దత్ సిద్ధం చేస్తున్నారు.

## జీఎస్టీపై పెద్ద తీనార్ల విస్తృత ప్రచారం



**నక్కపల్లి, ప్రభాతవార్త**

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా జీఎస్టీ తగ్గింపులు పై గ్రామాల్లో ప్రజాప్రతినిధులు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఈ మేరకు మండలంలోని పెద్ద తీనార్ల గ్రామంలో ఎంపీటీసీ మెరుగు నాగేశ్వరరావు, జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు గోసల చిన్న తాతారావు, పలువురు టిడిపి నాయకులు గ్రామంలో మహిళలకు ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నాగేశ్వరరావు ఏ ఏ వస్తువులపై తగ్గింపు జరిగింది అనే దానిపై పూర్తిస్థాయిలో వివరించారు.

## ఉపాధి కూలీల ఈ కేవైసీ వేగవంతం చేయాలి

**- డిప్యూటీ ఎంపీడీవో ఉలబాల శ్రీనివాసరావు**



**గొలుగొండ అక్టోబర్ 9, ప్రభాతవార్త**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో కేంద్ర ప్రభుత్వం రూపొందించిన నూతన విధానం అమల్లోకి వస్తుందని డిప్యూటీ ఎంపీడీవో ఉలబాల శ్రీనివాసరావు అన్నారు. సిహెచ్ ఎర్రవరంలో ఉపాధి హామీ కూలీలతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. నూతన విధానంలో ఉపాధి పనిలో కూలీలంతా ఈ కేవైసీ నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. ఎందుకు గ్రామ పంచాయతీల వీఆర్పీలు ఇళ్ల వద్దకు వచ్చి ఫేస్ ఐడెంటిటీ ఈకేవైసీ పూర్తి చేస్తారని తెలిపారు. ఈ పథకంలో నవంబర్ 1 నుంచి ముఖం ఆధారితంగా పని దినాలు నమోదు అవుతాయని వివరించారు. పనిలో పాల్గొన్న దినసరి కూలి నమోదు విధానాలలో నూతనంగా చోటు చేసుకున్న మార్పులను ప్రతి ఒక్కరూ అనుసరించాలన్నారు. మండలంలో ఉపాధి కూలీలు 20వేల 195 మంది ఉన్నారని అన్నారు. నేటికీ సుమారుగా 13, 500 మంది ఈ కేవైసీ నమోదు చేయించుకున్నారని మిగిలిన 6695 మంది ఈ కేవైసీ నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం పూర్తయితే వెబ్ లింకు ద్వారా జిల్లా కలెక్టర్, ప్రాజెక్ట్ డైరెక్టర్ నేరుగా ఉపాధి కూలీలతో మాట్లాడే అవకాశం ఏర్పడుతుందన్నారు. ఈ కేవైసీ నమోదు కాకపోతే తెలియజేసి సంబంధిత వెబ్ లింకులు నమోదుకు వీఆర్పీలు ద్వారా ఏప్ని కృషి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో సూర్యప్రభ, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్, పంచాయితీ కార్యదర్శి వి ఆర్ పి, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## పేటలో తుది దశకు అన్న క్యాంటీన్ నిర్మాణం పనులు

**- పరిశీలించిన టిడిపి నేతలు,ఇంజనీరింగ్ అధికారులు**



**పాయకరావుపేట అక్టోబర్ 9, ప్రభాతవార్త**

రాష్ట్ర హోం,విపత్తు నిర్వహణ శాఖల మంత్రి వంగలపూడి అనిత కృషితో నియోజక వర్గం కేంద్రం పాయకరావుపే టపట్టణంలో గల ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద నిర్మాణంలో ఉన్న అన్న క్యాంటీన్ పనులను ప్రాజెక్ట్ సహాయ ఇంజనీరింగ్ స్వాతి,డిప్యూటీ ఎంపీడీవో,ఇంచార్జ్ ఈవో కే.డేవిడ్ లతో కలసి మండల టిడిపి అధ్యక్షులు చించలపు ప్రదీప్,పట్టణ శాఖ అధ్యక్షులు యాల్ల వరహాలు బాబు, పాయకరావుపే టపిఎసిఎస్ అధ్యక్షులు దేవవరపు రాజబాబు సహా ఆ పార్టీ నాయకులు గురువారం పరిశీలించారు. ఎందరో అనార్తుల ఆకలి బాధలను తీర్చే ఈ భవన నిర్మాణం పనులు తుది దశకు చేరుకుని పూర్తయిలో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న అన్న క్యాంటీన్ భవనానికి తుది మెరుగులు దిద్దుతున్నారు. పూర్తిస్థాయిలో రంగులు సహా అన్ని హంగులు పూర్తి కాగానే రాష్ట్ర హోమ్ మంత్రి అనిత చేతుల మీదుగా ప్రారంభోత్సవ కార్యక్రమం చేపట్టనున్నట్లు మండల టిడిపి అధ్యక్షులు ప్రదీప్ తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు పెదిరెడ్డి శ్రీను,మలిపెద్ది వెంకటరమణ,జూరెడ్డి ప్రసాద్,మండల తెలుగు యువత అధ్యక్షులు గొల్లపల్లి నాగు,జురెడ్డి ప్రసాద్,పట్టణ ఉపాధ్యక్షులు చెరుకూరి పేర్రాజు,యూనిట్ ఇన్చార్జ్ లు రాజన ఆది, వేములపూడి అప్పారావు,బూత్ ఇన్చార్జ్ లు మంజులూరి దుర్గాప్రసాద్,బంగారు లక్ష్మణ్ పాల్గొన్నారు.

## నక్కపల్లిలో ఎస్.జి.ఎఫ్ హాకీ ఎంపికలు.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండల కేంద్రం స్థానిక హాకీ మైదానంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిరాలు కె.విజయ ఆధ్వర్యంలో ఉమ్మడి విశాఖ జిల్లా ఎస్.జి.ఎఫ్ హాకీ క్రీడాకారుల ఎంపిక గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె క్రీడా ఎంపికలు ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ క్రీడల ద్వారా ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని శారీరక మానసిక దృఢత్వాన్ని ఏర్పరచుకోవచ్చని, ఉమ్మడి విశాఖ జిల్లా నుంచి ప్రతిభ గల హాకీ జట్టుని ఎంపిక చేసి రాష్ట్ర స్థాయికి పంపవలసిందిగా నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమానికి హాకీ క్లబ్ ఫౌండర్ బలిరెడ్డి సూరిబాబు హాజరై క్రీడాకారులకు పలు సూచనలు చేశారు.ఈ ఎంపికలకు ఉమ్మడి జిల్లాల నుంచి సుమారు 150 మంది క్రీడాకారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి పరిశీలకులుగా అనకాపల్లి ఎస్జీఎఫ్ కార్యదర్శి కే. ఎమ్. నాయుడు, ఎస్వి నరసింహం, ఎమ్.నాగేశ్వరరావు పాల్గొనగాహాకీ మైదానంలో బిఎస్ హాకీ క్లబ్ కార్యదర్శి కొల్నాటి తాతాజీ, ఉమ్మడి విశాఖ జిల్లా నుంచి వ్యాయామ ఉపాధ్యాయులు కుందూరు రాజు, కిరణ్ కుమార్, అన్నాజీ, ఇందిరా రాణి, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు ఆటలు పోటీలు



**నక్కపల్లి, ప్రభాతవార్త**

మండలంలోని చందనాడ అంగన్వాడీ కేంద్రంలో కార్యకర్త తల్లా వరలక్ష్మి ఆధ్వర్యంలో సిడిపిఓ ఆదేశాల మేరకు బాలిక దినోత్సవం సందర్భంగా చిన్నారులకు పలు ఆటలు పోటీలు నిర్వహించారు. గురువారం నిర్వహించిన ఈ పోటీల్లో చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జీఎస్టీపై విస్తృత ప్రచారం



**నక్కపల్లి, ప్రభాతవార్త**

సూపర్ సేవింగ్ సూపర్ జిఎస్టి అనే నినాదంతో మండలంలోని పలు గ్రామాల్లో ప్రభుత్వ ఉద్యోగులు, సచివాలయ సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, ఉపాధ్యాయులు విస్తృతంగా గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ ప్రచారంలో భాగంగా గురువారం మండలంలోని చందనాడ గ్రామంలో పెద్ద ఎత్తున నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచారు.

## ఘనంగా అంతర్జాతీయ బాలిక దినోత్సవం వేడుకలు

**చోడవరం, అక్టోబర్ 9, ప్రభాతవార్త**



అంతర్జాతీయ బాలిక దినోత్సవం వేడుకలు గురువారం చోడవరం కస్తూరిబా మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే పాఠశాలలో నిర్వహించారు.దీనిలో భాగంగా కిషోర్ బాలికలకు 11 నుంచి 14, 15 నుంచి 18 సంవత్సరాల గల పిల్లలకు బాల్య వివాహాలు వల్ల కలిగే అనార్థాలు,రక్తహీనత రుతు పరిశుభ్రత బాలల హక్కులు గురించి వివరించారు. అలాగే పిల్లలకు లింగ అసమానత,బాల్య వివాహాలపై, వాటిపై వల్ల కలిగే అనర్థాలు, వాటి నివారణ చర్యలు, హెల్ప్ లైన్ నెంబర్స్ గురించి వివరించి వాటిపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. సందర్భంగా విజేతలకు బహుమతులు అందజేస్తామన్నారు. ఈ సందర్భంగా బాలల హక్కులపై విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సిడిపిఓ వి మంగతాయారు హాజరయ్యారు. చోడవరం సెక్టార్ సూపర్వైజర్ బి శాంతిప్రియ సచివాలయం 2,3 పరిధిలో అంగన్వాడీ టీచర్లు ఎం.యస్.కె లు అలాగే కేజీబీవీ సిబ్బంది పాల్గొన్నారు.

## జీఎస్టీపై ఉద్దండపురంలో గ్రామసభ



**నక్కపల్లి, ప్రభాతవార్త**

మండలంలోని ఉద్దండపురం గ్రామంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం పై అవగాహన సదస్సు గురువారం సచివాలయ కార్యదర్శి వెంకట రమణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు తుమ్మల వెంకటరమణ, సచివాలయం సిబ్బంది, హెల్త్ సిబ్బంది, ఎనర్జీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జీఎస్ టి అమలుపై డ్వాక్రా సంఘాలతో అవగాహన ర్యాలీ

**గొలుగొండ, అక్టోబర్ 9, ప్రభాతవార్త**



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నూతనంగా రూపొందించిన జిఎస్ టి సంస్కరణలపై ప్రతి ఒక్క పౌరుడు అవగాహన పెంచుకోవాలని డిప్యూటీ ఎంపీడీవో ఉలబాల శ్రీనివాసరావు అన్నారు. సూపర్ జీఎస్టీ పై మండల కేంద్రంలో డ్వాక్రా సంఘాల సభ్యులతో నిర్వహించిన అవగాహన ర్యాలీలో పాల్గొని వివరించారు. వస్తు సేవ పనులు 30 ఉన్న పన్నును 18 శాతానికి, 18 శాతం ఉన్న పన్నును ఐదు శాతానికి తీసుకువచ్చారని రెండు స్లాబల విధానంలోనే వస్తు సేవ పన్ను విధిస్తున్నారని తెలిపారు. వినియోగదారులు తాము కొనుగోలు చేసే వస్తువులపై విధిస్తున్న పనులపై వివరాలు తెలుసుకొని అనంతరం కొనుగోలు చేసుకోవాలన్నారు. ఎక్కడైనా వ్యత్యాసం కనిపిస్తే ఫిర్యాదులు చేసుకోవాలని సూచించారు. భారీ వాహనాలు, ఎలక్ట్రికల్ వస్తువులు, గృహ ఉపకరణాలు, ఇంటిదగ్గర నిత్యం వినియోగించే అన్ని వస్తువులపై పన్ను రాయితీ కలిగిందని తెలిపారు. అనంతరం ర్యాలీలో జీఎస్టీ సూపర్ తగ్గింపు పై వివరిస్తూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఏపీఎం కరుణానిధి, మండల సమైక్య సభ్యులు,సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడాకారులకు క్రీడాదుస్తులు పంపిణీ చేసిన కుందూరు రాజు



**ఎలమంచిలి, అక్టోబర్ 9, ప్రభాతవార్త**

పట్టణంలోని కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడాకారులకు పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న వ్యాయామ ఉపాధ్యాయుడు కుందూరు రాజు తన సొంత నిధులతో క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి క్రీడల్లో పాల్గొనేందుకు విద్యార్థులకు దుస్తులు లేకపోవడంతో తప్పనిసరి అని భావించి వ్యాయామ ఉపాధ్యాయుడు తన సొంత నిధులతో పాఠశాలలో చదువుతున్న క్రీడాకారులకు క్రీడా దుస్తులను ఏర్పాటు చేసినందుకు సహచర ఉపాధ్యాయులు రాజును అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైవి రమణ, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మంగపతి, సహచర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రేషన్ డిపోలు పరిశుభ్రంగా ఉండాలి..

**- పాఠశాలలను తనిఖీ చేసిన రాష్ట్ర ఆహార భద్రత సభ్యుడు కాంతారావు**



**ఎలమంచిలి, అక్టోబర్ 9, ప్రభాతవార్త**

పట్టణంలోనే ప్రభుత్వ పాఠశాలలను, రేషన్ డిపోలను, అంగన్వాడీ కేంద్రాలను రాష్ట్ర ఆహార భద్రత సభ్యుడు కాంతారావు గురువారం ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ రేషన్ దుకాణాలను పరిశీలించారు. రేషన్ దుకాణం శుభ్రంగా ఉండాలని లేని పక్షంలో తదుపరి పర్యటనలో చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. కనీస రేషన్ డిపో కేంద్రం పరిశుభ్రంగా లేకపోతే ఎలా అంటూ ప్రశ్నించారు. అనంతరం స్థానిక ఎస్సీ కాలనీలో గల అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రిజిస్టార్ ను పరిశీలించగా రిజిస్టర్ పూర్తిస్థాయిలో లేకపోవడంతో అంగన్వాడీ కేంద్రం ఉపాధ్యాయునికి మెమో ఇవ్వాల్సిందిగా అధికారులను ఆదేశించారు. రిజిస్టర్ లో కూడా పిల్లలు ఎంతమంది వస్తున్నారు లేదంటూ నమోదు చేయకపోతే ఎలా అంటూ ప్రశ్నించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాలలోని మధ్యాహ్న భోజన పథకం సంబంధించిన సరుకులను పరిశీలించి రికార్డులను పరిశీలించారు. అనంతరం మధ్యాహ్నం భోజనం ఎలా తయారు చేస్తున్నారో అంటూ తయారు చేసే విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం ఎలా ఉందంటూ బాగుందా లేదా అంటూ ప్రశ్నించారు. ప్రభుత్వం నాణ్యమైన భోజనం పెట్టాలని ఉద్దేశంతోటే నేను పాఠశాలలను సందర్శిస్తున్నానని అన్నారు. ఏదేమైనా సమస్య ఉంటే తనకు నేరుగా తెలుపవచ్చునని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఈవో అప్పారావు, ఐసిడిఎస్ పి ఓ ఎన్ సూర్యలక్ష్మి, ఐసిడిఎస్ ఎసిడిఓ ఇంద్ర దేవి, ఎంవి రమణకుమారి, ఎంఈఓ శ్రీనివాసరావు,అధికారులు, రెవెన్యూ అధికారులు, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.



## పేదవారికోసమే జీఎస్టీ సూపర్ సేవింగ్స్ విధానం..

**- ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్**




**ఎలమంచిలి, అక్టోబర్ 9, ప్రభాతవార్త**

పట్టణంలోని ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో గురువారం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉన్నతమైన ఆలోచనతో జిఎస్టి లో సూపర్ సేవింగ్స్న కొన్ని వస్తువులపై పన్నులను తగ్గించి పేదవారికి చేరువయ్య చేశారని అన్నారు. అందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.20192024 వరకు అనాలోచిత అవగాహన రాహిత్యంతో నిర్మించిన మెడికల్ కళాశాలలో, ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్నాయన్నారు. ఉదాహరణకు ఎలమంచిలి నూతనంగా నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రి అటు రోగులకు చాలా ఇబ్బందిగా ఉందని అన్నారు. త్వరిత గతిన ఆస్పత్రికి అత్యాసనంగా రావాలంటే ఎన్నో ఇబ్బందులు పడవలసి వస్తుందని అన్నారు. ఏదైనా ఒక కార్యక్రమం చేయాలి అనుకుంటే అటు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండే విధంగా కార్యక్రమాలు చేయాలే తప్ప ఇలా ఎవరికి ఉపయోగపడని విధంగా నిర్ణయాలు తీసుకుని ఆసుపత్రులు నిర్మించరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు డాక్టర్ నిహారిక, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు గుర్రాల శేఖర్, పిట్టా దాసు బాబు, పిఏసిఎస్ చైర్మన్ గోపీనాథ్, పట్టణ జనసేన పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ పట్టణ పార్టీ అధ్యక్షుడు గొర్లె నానాజీ, జనసేన నాయకులు ఊటకూటి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, కర్రి ఝాన్సీ, మాజీ సర్పంచ్ లవుడు లోవరాజు, గంధం శివ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## కొత్తపేట ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన రాష్ట్ర ఫుడ్ కమిటీ మెంబర్ బి కాంతారావు



**ఎలమంచిలి, అక్టోబర్ 9, ప్రభాతవార్త**

పట్టణంలోని కొత్తపేట ఉన్నత పాఠశాలను రాష్ట్ర ఆహార భద్రత సభ్యులు బి కాంతారావు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం, పరిసరాల పరిశుభ్రత, త్రాగునీరు పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ఎలాంటి వాతావరణంలో ఉన్నదన్నది పూర్తిస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. విద్యార్థులకు పాఠశాలలోని ఏదైనా సమస్య ఉంటే తనకు నేరుగా తెలియజేయవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప విద్యాశాఖ అధికారి పెన్నాడ అప్పారావు, ఎంఈఓ శ్రీనివాసరావు, వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

Main tab page 8_Main tab page 8.qxd 10/9/2025 10:09 PM Page 1



## ప్రభుత్వాసుపత్రిలో జీఎస్టీపై అవగాహన సదస్సు

**చోడవరం, అక్టోబరు 9, (ప్రభాతవార్త)**



చోడవరం ప్రభుత్వాసుపత్రిలో గురువారం జీఎస్టీ అవగాహన సదస్సు నిర్వహించారు.ఆసుపత్రి ప్రధాన వైద్యాధికారి దినేష్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా ప్రత్యేక అధికారి కిషోర్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై జీఎస్టీ టూ స్లాబ్ వివరాలను వివిధ రకాల వస్తు ధరల తగ్గుదల వంటి వాటి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జివి సత్యనారాయణ కూడా పాల్గొని మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ జీఎస్టీ స్లాబులు తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయం దేశ ప్రజలకు ఎంత ఊరటనిచ్చిందని చెప్పారు.ఇంకా ఈ కార్యక్రమంలో ఎండిఒ ఆంజనేయులు హాస్పిటల్ కమిటీ ఛైర్మన్ దేవరపల్లి వెంకట అప్పారావు, డైరెక్టర్ బొబ్బిలి ఈశ్వరరావు, డైరెక్టర్ బాలిభోయిన పార్వతీ దేముడు, డైరెక్టర్ సిరిపురం శ్రీనివాస్, అనకాపల్లి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎలకా మల్లిబాబు, హెడ్నర్స్ జయంతి, ల్యాబ్ టెక్నీషియన్ సూర్యశంకర్రావు, ఎంపీటీసీ రూపా దేవి చిన్న, గర్ల్స్ హైస్కూల్ చైర్మన్ గుమ్మడి సత్య సత్తిబాబు, కండిపల్లి అప్పలరాజు, బొబ్బిలి శ్యామ్, ఓటిమిని నాయకులు కార్యకర్తలు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మధ్యాహ్నం భోజనం కార్మికులకు వేతనాలు బకాయిలు చెల్లించండి

**చోడవరం, అక్టోబర్ 9, (ప్రభాతవార్త)**



ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు బకాయి పడ్డ వేతనాలు జీతం బకాయిలు వెంటనే చెల్లించాలని మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గునూరు వరలక్ష్మి డిమాండ్ చేశారు. గురువారం ఆమె ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూగత జూలై నెల నుండి కూడా ఇంతవరకు బిల్లులు, వేతనాలు చెల్లించక పోవడంతో ఆర్థికంగా కార్మికులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారని,అప్పులు తెచ్చి మధ్యాహ్న భోజన పథకాన్ని నిర్వహిస్తున్నామన్నారు.దీనివల్ల కార్మికులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, ప్రభుత్వం స్పందించి వెంటనే బిల్లులు, వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ అధికారులు దృష్టికి ఎన్నిసార్లు సమస్యలు తీసుకువెళ్లినప్పటికీ పరిష్కారం కావడం లేదని, ఇలాగయితే ఈ పథకాన్ని ఎలా కొనసాగించాలని ప్రశ్నించారు. పిల్లలకు సరైన భోజనం ఎలా అందించాలని ప్రశ్నించారు. ఇస్తున్న అరా కొరా వేతనాలు కూడా సకాలంలో ఇవ్వకపోతే ఎలా బ్రతకాలని ఆమె అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా బడ్జెట్ ని పెంచాలని ఆమె విజ్ఞప్తి చేశారు. స్కూల్స్ లో మౌలిక వసతులు కల్పించాలని, ప్రతి స్కూల్ కి ప్రభుత్వమే గ్యాస్ సరఫరా చేయాలని, ప్రమాదాలు జరుగుతున్నప్పుడు కార్మికులు చాలాచోట్ల కాలిపోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు కాలిపోయినిపోతున్నారని, ప్రమాద బీమా సౌకర్యం కూడా కల్పించాలని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి బిల్లులు, వేతనాలు వెంటనే రిలీజ్ చేయాలని కోరారు. అలాగే ఈనెల 13వ తేదీన జిల్లా డిఈఒ ఆఫీస్ దగ్గర ధర్నా జరుగుతుందని ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు, సానిటేషన్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను జయప్రదం చేయాలని కోరారు.

## చెరకు రైతుల సంక్షోభంపై ఫ్యాక్టరీ ఎండితో జనసేన రాజు బేటి

### - ఫ్యాక్టరీ వ్యవహారాలపై శ్వేత పత్రం విడుదల చేయండి

**చోడవరం, అక్టోబర్ 9, (ప్రభాతవార్త)**



చోడవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి పి.వి.ఎస్.ఎన్. రాజు చెరకు రైతులు ఎదుర్కొంటున్న తీవ్రమైన సమస్యలపై గురువారం చోడవరం షుగర్ ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టర్ తో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ చోడవరం షుగర్ ఫ్యాక్టరీ ఆరు దశాబ్దాల చరిత్రలో తొలిసారిగా ఈ సంవత్సరం చెరకు క్రషింగ్ కి సంబంధించిన ఎలాంటి ప్రణాళికలు ప్రారంభం కాలేదు. దీనివల్ల వేలాది చెరకు రైతుల జీవనాధారం దెబ్బతింటున్నారు. ఈ పరిస్థితి వెనుక కారణాలు ఇప్పటివరకు సభ్య రైతులకు తెలియజేయలేదన్నారు. గత క్రషింగ్ సీజన్‌కి సంబంధించిన కోట్ల రూపాయల బకాయిలు రైతులకు ఇంకా చెల్లించాల్సి ఉంది. సహకార చట్టం ప్రకారం ప్రతి ఆర్థిక సంవత్సరం ప్రారంభం తర్వాత ఆరు నెలల్లో జనరల్ బాడీ సమావేశం నిర్వహించాలి. అయితే, 2025 సెప్టెంబర్ 30లోపు మొదటిసారిగా ఫ్యాక్టరీ యాజమాన్యం ఈ సమావేశం నిర్వహించకపోవడం ప్రయత్నం చేస్తోందని అనుమానం రైతులలో ఉంది," అని రాజు తెలిపారు.ఫ్యాక్టరీ యాజమాన్యం ఫ్యాక్టరీ నడపాలనుకుంటున్నారా లేదా అనే విషయంపై స్పష్టత ఇవ్వాలి. అలాగే రైతులకు బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారో వెంటనే తెలియజేయాలని, ఫ్యాక్టరీ ఆర్థిక, నిర్వహణ వివరాలపై తక్షణమే శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. మేము షేర్‌హోల్డర్లుగా మా హక్కుతో ఈ సమాచారాన్ని అడుగుతున్నాము,"అని రాజు పేర్కొన్నారు.రాజు పేర్కొన్న విషయాలపై స్పందించిన మేనేజింగ్ డైరెక్టర్ పెండింగ్ పేమెంట్లు గూర్చి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని అలాగే ఈ సీజన్ లో చెరకు క్రషింగ్ గూర్చి కేన్ కమిషనర్ తొందరలోనే నిర్ణయం తీసుకొంటారని తెలిపారు. ప్రభుత్వ నిర్ణయం వచ్చిన వెంటనే రైతులను సమావేశపరచి వారికి పూర్తి సమాచారం తెలియజేస్తామని తెలిపారు. తదుపరి మీడియాతో రాజు మాట్లాడుతూ అతి త్వరలో రైతుల ప్రయోజనాలు కాపాడమని కోరుతూ పరిశ్రమల శాఖ మంత్రి గారిని , పరిశ్రమల శాఖ కార్యదర్శిని కలుస్తామని అన్నారు. ఈ సమావేశంలో చోడవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ అల్లం మాధవి రామ అప్పారావు, జుత్తాడ గ్రామ సర్పంచ్ దొడ్డి ప్రసాద్,. సీనియర్ నాయకులు మంగా శ్రీను, ఆదారి నాయుడు, పీలా మహేష్ , చప్పగడ్డ శ్రీను,. బుద్దిగ భగవాన్, జగదీష్, ఉదయ్, గోపి పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఎంపిడీవో "దెందుకూరి" విస్తృత పర్యటన.!

**నక్కపల్లి, (ప్రభాతవార్త)**





ఒకపక్క జీఎస్టీ. మరోపక్క పారిశుద్య నిర్మూలన.. ఇంకోపక్క ఎన్ ఆర్ జి ఎస్.. ఈ కేవైసీ పైన విస్తృతంగా మండల స్థాయి అధికారులు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గురువారం ఎంపీడీవో దెందుకూరి సీతారామరాజు ఆధ్వర్యంలో మండలంలోని వేంపాడు గ్రామంలో వెల్త్ సంపద కేంద్రాలను పరిశీలించి తడి పొడి చెత్తను కేంద్రానికి తరలించే విషయంపై అవగాహన కల్పించారు. కేంద్ర నిర్వహణపై కార్యదర్శి మజ్జి శ్రీనివాసరావుకు పలు సూచనలు చేశారు. ఇదిలా ఉండగా సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ పైన గ్రామంలో సర్పంచ్ ఏడిద నూక రత్నం ఆధ్వర్యంలో వెంకటరాజు చెరువు వద్ద పనిచేస్తున్న కూలీలకు అవగాహన కల్పించారు. కాగిత గొల్లవాని చెరువు వద్ద జరుగుతున్న పనుల విషయమై ఉపాధి హామీ కూలీలకు అవగాహన కల్పించారు. ఈ కేవైసీ పై ప్రత్యేక సూచనలు చేశారు. ఇది ఇలా ఉండగా కాగిత గ్రామంలో హెల్త్ సెంటర్ ను తనిఖీ చేసి వైద్య సేవలు అందించే విషయంపై ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు పలు సూచనలు చేశారు. ఆయనతోపాటు డిప్యూటీ ఎంపీడీవో కే. చలపతిరావు ,గ్రామ కార్యదర్శి తదితరులు ఉన్నారు.


## వైకాపా నేత "వీసం రామకృష్ణ "ను అడ్డుకున్న పోలీసులు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, వీసం రామకృష్ణను జాతీయ రహదారిపై మాకవరపాలెం లో జరిగే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పర్యటనకు వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు. మా నాయకుడు పర్యటనకు వెళ్లకుండా అడ్డుకోవడం దారుణమని, ఇది మంచి పద్ధతి కాదని, ప్రమాదకరమైన బల్క్ డ్రగ్స్ కంపెనీకి సంబంధించి వినతి పత్రం అందజేసేందుకు వెళుతున్నామని చెప్పడంతో పోలీసులు విడిచిపెట్టారు. తనకు జగన్ కలిసేందుకు పోలీసులు నుంచి వచ్చిన అనుమతులను వారికి రామకృష్ణ చూపించారు.

# పల్లెల్లో గుడంబా... కిక్కే కిక్కు...



**ఎటపాక, అక్టోబర్, (ప్రభాతవార్త)**

- మారుమూల పల్లెల్లో జోరుగా నాటు సారా తయారీ కేంద్రాలు..
- వివిధ మార్గాల్లో సరిహద్దులు దాటుతున్న నాటుసారా అక్రమ రవాణా..
- నామ మాత్రంగా తనిఖీలు..ముడుపు మత్తులో అధికారులు..
- రోడ్డున పడుతున్న పేద కుటుంబాలు..
- అధికారుల అండతోనే అమ్మకాలు..తయారీ కేంద్రాలు నిర్వహణ..
- యువకులు సైతం మద్యానికి బానిసలవుతున్నారు..
- స్కూల్ బ్యాగ్ లు వాటర్ క్యాన్ ప్లాస్టిక్ కవర్‌ల్లో రవాణా..
- కన్నేతి చూడని సంబంధిత అధికారులు..

మండల వ్యాప్తంగా అనేక గుడెల్లో నాటు సారా గుప్పుమంటు కిక్కు ఎక్కిస్తుంది. అయిన అధికారుల తనిఖీలు మాత్రం నామమాత్రంగా ఉంటున్నాయి అనే విమర్శలు వెల్లువెత్తున్నాయి. ప్రధానంగా పిచ్చుకుల పాడు, గుండి వారి గూడెం మెడు వాయి ఏర్రబోరు గొల్లగట్ట నెల్లి పాక, పందువారి గూడెం, తోట పల్లి, గన్నవరం, గోగుబాక, సీత పురం, గౌరిదేవి పేట నందిగామ,చలం పాలెం, తదితర గ్రామాల్లో నాటు సారా అమ్మకాలు తయారీ కేంద్రాలు జోరుగా సాగుతున్నాయి. ముఖ్యం గా నెల్లి పాక గ్రామం నాటు సారా అమ్మకాలకు కేంద్ర బిందువు గా ఉంది.నాటు సారా అమ్మకాల కే కాకుండా అక్రమ వ్యాపారాలకు కూడా అడ్డాగా మారింది అన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. ఎంతో మంది మద్యానికి బానిసైలు అయి ప్రాణాలు కోల్పోయి పేద కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. మండలం లోని మారుమూల అటవీ ప్రాంతాల్లో ఉన్న గ్రామ నుంచి కాకుండా తెలంగాణ రాష్ట్రం మరాయి గూడెం నుంచి మండలంలోని పలు గ్రామాలకు అక్రమ మార్గాలలో నాటు సారా రవాణా జరుగుతుంది. మద్యానికి బానిసలు అయిన మందు బాబులు అమోనియా, బ్యాటరీ పొడి తో తయారు చేసిన సారాను త్రాగడం వల్లన లివర్ కిడ్నీలు దెబ్బతిని ఆరోగ్యాన్ని పాడుచేసుకుంటున్నారు. మద్యం సీసాలు కంటే నాటు సారా బుడగలు తక్కువ



ధరకు వస్తుంది అని యువకులు సైతం మద్యానికి బానిసైలు అయి వారి బంగారు భవిష్యత్ ను నాశనం చేసుకుంటున్నారు. మద్యానికి బానిసైన వారు సమయానికి ఆహారం తీసుకోక మద్యంమే ఆహారంగా ఉదయం నుంచి అర్థరాత్రి వరకు మద్యం మత్తులో ఉండి కష్ట పడి సంపాదించిన సొమ్మును బూడిదలో పోసిన పన్నీరుగా చేస్తూ వారి ఆరోగ్యానికి హాని కలిగించుకుంటున్నారు. ఇటీవల కాలంలో లో నెల్లి పాక లో ఇద్దరు గన్నవరం గ్రామంలో ఇద్దరు మద్యానికి బానిసలు అయి చనిపోయిన సంఘటనలు కూడా ఉన్నాయి. నాటు సారా అమ్మకం దారులు ఇదే అదునుగా భావించి జోరుగా అమ్మకాలు జరిపి కాసులు సొమ్ముచేసుకుంటున్నారు. నాటు సారా అమ్మకం దారులు దుకాణాలు ఇరవై నాలుగు గంటలు తెరిచే ఉంటాయి. అడిగే వారే లేరు... మాకు ఎవరు ఎదురు లేరు అన్న విధంగా ఉంది నాటు సారా అమ్మకందారుల తయారీదారులు పరిస్థితి. గ్రామీణ పల్లె ప్రాంతాలలో మద్యానికి బానిసలు అయి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు కూడా ఎక్కువగానే ఉన్నాయి. కుటుంబానికి పెద్ద దిక్కు అయిన వ్యకి మరణస్తే ఆ కుటుంబ పరిస్థితి ఏమిటి? ఆ కుటుంబలో భార్య పిల్లల పరిస్థితి అనేది ప్రశ్నగా మిగిలిపోతుంది. అటువంటి కుటుంబాల పరిస్థితి చాలా దయనీయంగా ఉంటుంది అనేది పలువురి వాదన. ఇంత జరుగుతున్నా అధికారులు మాత్రం ముడుపుల మత్తు లో ఉండి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు అనే విమర్శలు వెల్లువెత్తున్నాయి. నాటు సారా అమ్మకం దారులు నెల మామూలు చెల్లిస్తున్నారు అనే విమర్శలు కూడా మండలంలో తీవ్రంగా వినిపిస్తున్నాయి.ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి నాటు సారా అమ్మకాలు తయారీ కేంద్రాల పై దాడులు నిర్వహించి వాటిని నియంత్రించాలి అని మండల ప్రజలు కోరుతున్నారు.

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై జరిగిన దాడిని ఖండించిన పాడేరు బార్ అసోసియేషన్ సభ్యులు

**పాడేరు, అక్టోబర్ 9, ప్రభాతవార్త**



సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడిని పాడేరు బార్ అసోసియేషన్ సభ్యులు ఖండించారు. ఈ మేరకు గురువారం పాడేరు ప్రధమ శ్రేణి జ్యూడిషల్ కోర్ట్ ఆవరణం లో సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడి పై బార్ అసోసియేషన్ సభ్యులు తమ నిరసనను తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న బార్ ప్రెసిడెంట్ తమర్భ ప్రసాద్ నాయుడు మాట్లాడుతూ న్యాయమూర్తి పై దాడి చేసిన వ్యక్తి పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో బార్ సభ్యులు న్యాయవాదులు ఎస్ మోహన్ కృష్ణ, ఉల్లి సింహాచలం, జి నాగ శేషు, జె ఝాన్సీ రాణి పాల్గొన్నారు.

## ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బదిలీ..కాకినాడ జెసిగా పదోన్నతి

**చింతూరు అక్టోబర్ 9 ప్రభాతవార్త**



చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిగా పనిచేస్తున్న అపూర్వ భరత్ బదిలీ అయ్యారు. ఏపీ ప్రభుత్వం తాజాగా చేపట్టిన ఐఏఎస్ అధికారుల బదిలీలో చింతూరు ప్రాజెక్టు అధికారిగా పనిచేస్తున్న అపూర్వ భారత్ కు పదోన్నతి కల్పిస్తూ కాకినాడ జేసీగా మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్ గా పదోన్నతి కల్పించారు.అయన గత ఏడాది ఆగస్టు 30న చింతూరు ఐ టీ డి ఏ ప్రాజెక్ట్ అధికారిగా నియమితులు అయ్యారు. అన్ని వర్గాల ప్రజలు, అధికారులు, సిబ్బంది తో ఆప్యాంగ ఉండే ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భరత్ కు జే. సి గా పదోన్నతి రావటం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మా గ్రామంలోని విషయాలుపై మాట్లాడే అర్హత కుంజా శ్రీనుకు లేదు


**ఎటపాక, అక్టోబర్ 9, ప్రభాతవార్త**



మండల పరిధిలోని కుసుమనపల్లి గ్రామంలో గ్రామస్తులు పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. సెప్టెంబర్ 16న ఈనెల ఒకటో తేదీనా కుసుమనపల్లి గ్రామం గురించి ఆదివాసి నాయకులు కుంజా శ్రీను తన స్వార్థం కోసం మా యొక్క గ్రామాన్ని పదేపదే అడ్డు పెడుతూ ఇక్కడ గిరిజన, గిరిజనేతురుల మధ్య ఏదో ఒక ఆందోళన సృష్టించి అబద్ధపు ప్రచారాలు చేస్తూ గ్రామంలో ఇబ్బంది కలిగే విధంగా మాట్లాడుతూ గ్రూప్‌ల్లో పోస్టులు పెడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న మా గ్రామస్తులం మేము రెండు ప్రశ్నలు పై వివరణ తెలియపరుస్తున్నాము. మా గ్రామానికి సంబంధించిన కొంతమంది గిరిజనేతరులకు వత్తాసు పలికేరని చెప్పి వాళ్లకి గిరిజనేతరులు డబ్బులు ఆశ చూపించి మోసం చేస్తున్నారు అన్న మాట మాట్లాడినందున మేము దానికి బదులిస్తూ కుంజా శ్రీను అనే వ్యక్తి తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నాడని ఖండించారు. శ్రీను ఇలా మాట్లాడడం విడ్డూరంగా ఉందని చెప్పి తెలియజేస్తున్నాను. మా గ్రామానికి సంబంధించి గాని ఈ ప్రాంత వ్యక్తులకు సంబంధించి గాని మరొక్కసారి తప్పుడు మాటలు మాట్లాడితే మేము సహించమని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాము. పత్రికా సమావేశంలో పూసం రాఘవయ్య పూసం నాగేశ్వరావు కొరసా రాజయ్య అపకా రాంబాబు గోరం పంతులు ఇరప రవి సాయం సమ్మయ్య పూసం సురేష్ తదితరులున్నారు

## నర్సీపట్నంలో గో బ్యాక్ జగన్ అంటూ నినాదాలు

**నర్సీపట్నం, అక్టోబర్ 9, ప్రభాతవార్త**



మాజీ ముఖ్యమంత్రి జగన్ నర్సీపట్నం పర్యటనను వ్యతిరేకిస్తూ గురువారం నర్సీపట్నంలో దళిత సంఘాలు తీవ్ర నిరసన చేపట్టాయి. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి గో బ్యాక్ జగన్ అంటూ నినాదాలతో తమ ఆందోళనను వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా దళిత నాయకుడు మరిడయ్య మాట్లాడుతూ మాకవరపాలెం మండలంలో నిర్మించ తలపెట్టిన మెడికల్ కాలేజీ పనులు ముందుకు సాగడం లేదని, నిర్మాణ ప్రాంతం తుప్పలతో నిండిపోయిందని ఆరోపించారు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా ఉన్న కాలేజీని చూపి, అడ్మిషన్లు కూడా జరుగుతున్నాయని చెప్పి ప్రజలను మోసం చేసేందుకు జగన్ ఇక్కడికి వస్తున్నారని విమర్శించారు. దళిత డాక్టర్ సుధాకర్ను హింసించి చంపిన మీరు నర్సీపట్నంలో ఎలా అడుగు పెడతారని ప్రశ్నించారు. కడప జిల్లాకు సమీపంలోని చిత్తూరు జిల్లాలో అంబేద్కర్ విగ్రహాన్ని దుండగులు ధ్వంసం చేస్తే, కనీసం అక్కడి దళితులను పరామర్శించడానికి వెళ్లని జగన్, ఇప్పుడు నర్సీపట్నంలో ఫేక్ మెడికల్ కాలేజీ, ఫేక్ జీవోలతో ప్రజలను మభ్య పెట్టడానికి వస్తున్నారని మండిపడ్డారు. అసలు మెడికల్ కాలేజీ కట్టడానికి మీకు అనుమతి ఉందా..? దొంగ జీవోలన్నీ చూపిస్తూ ఏ మొహం పెట్టుకొని నర్సీపట్నం వస్తున్నారని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు.

## రాష్ట్రంలో ఉన్న రహదారి మరమత్తుల కోసం నిధులు కేటాయించిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు: ప్రగడ నాగేశ్వరరావు

**ఎలమంచిలి, అక్టోబర్ 9, ప్రభాతవార్త**



రాష్ట్ర రహదారుల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు అధ్యక్షతన రహదారుల భవనాల శాఖ అధికారులతో అమరావతి సచివాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో ఉన్న రహదారుల మరమ్మతులు కోసం వెయ్యి కోట్లు రూపాయలు నిధులు కేటాయించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రంలోనే గుంతలు లేని రహదారులు నిర్మాణమే ధ్యేయంగా అధికారులు పనిచేయాలని, రహదారుల నిర్మాణంలో నాణ్యతను పాటించి ప్రజలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## పంచాయతీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తాం

### - టిడిపి మండల అధ్యక్షుడు ఎండి జమాల్ ఖాన్

**చింతూరు అక్టోబర్ 9 ప్రభాతవార్త**



చిడుమూరు గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాల్లో వీధిలైట్లు. త్రాగునీటి సమస్య. రోడ్లు. బోర్లు. పాఠశాల భవనాలు. తదితర మౌలిక సమస్యలపై రంపచోడవరం ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి, మటన్ భాస్కర్ల ఆదేశానుసారం గ్రామ సభలను నిర్వహిస్తున్నట్లు టిడిపి చింతూరు మండల అధ్యక్షులు ఎండి జమాల్ ఖాన్ తెలిపారు. గురువారం చిరుమురులో ఆయన మాట్లాడుతూ బుర్హన్ కోటలో వాటర్ ట్యాంకు. సప్తా రోడ్డు. త్రీఫేస్ విద్యుత్తు. పాలగూడెంలో రోడ్డు,వీధిలైట్లు తాగునీటి బోర్లు. పాఠశాల భవనాలు వంటి సమస్య లు ప్రజలు తమ దృష్టికి తెచ్చారని వాటిని వీలైనంత త్వరగా అధికారులతో చర్చించి సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తానని సభలో జమాల్ ఖాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొక్కిలి మల్లయ్య. గ్రామ అధ్యక్షుడు బొక్కిలి రాంబాబు. గుర్రం రాఘవయ్య సీతారామయ్య. నాగరాజు. మాజీ మండల అధ్యక్షులు ఎండి జహంగీర్. సాల్మన్ రాజు. మంగ వేణి. ఎస్ కే జానీ పాల్గొన్నారు.

## జిఎస్‌టీ తగ్గింపుపై వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ

### - ముఖ్యఅతిథిగా పాల్గొన్న చింతూరు ఐటీడీఏ పీవో

**చింతూరు అక్టోబర్ 9 ప్రభతవార్త**



వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గురువారం చింతూరులో జీఎస్టీ తగ్గింపు పై అవగాహన ర్యాలీని నిర్వహించారు ఈ ర్యాలీ కార్యక్రమా నికి చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి శుభం నొక్వాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చింతూరు ఐటీడీఏ నుంచి ప్రారంభమైన ర్యాలీ మెయిన్ సెంటర్ వరకు కొనసాగింది. సెంటర్లో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి శుభం నొక్వాల్ మాట్లాడుతూ జిఎస్టి తగ్గింపు వల్ల అనేక వస్తువులపై పది నుంచి 20 రేట్లు తగ్గాయని వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వ్యాపారులు కూడా ఏఏ వస్తువులపై రేట్లు జీఎస్టీ వల్ల తగ్గాయో బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ముఖ్యంగా వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించిన మందులు భారీ ఎత్తున రేటు తగ్గినట్టు ప్రాజెక్టు అధికారి ఈ సందర్భంగా తెలిపారు. స్థానికంగా ఉన్న ఒక మెడికల్ షాప్ వద్దకు వెళ్లి రేట్లు తగ్గింది జిఎస్టి వల్ల ఏ మేరకు తగ్గాయో లిస్టులను ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి తనిఖీ చేశారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ పుల్లయ్య, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు యండి జామల్ ఖాన్, ఏపీవో జనార్ధన్ రావు, టీడీపీ నాయకులు జహంగీర్, సల్మానరాజు తదితర పాల్గొన్నారు. సి హెచ్ సి చింతూరు ఆధ్వర్యంలో ముఖ్యమైన ఆరోగ్య సంరక్షణ సేవలు, మందులు మరియు వైద్య వస్తువులపై ఇటీవల వస్తువులు మరియు సేవల పన్ను (జి ఎస్ టీ) తగ్గింపు గురించి అవగాహన కల్పించ్నడలో భాగంగా, చింతూరులోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సి హెచ్ సి) వైద్య అధికారులు, సిబ్బంది, ఆశా కార్మికులు మరియు స్థానిక సమాజ సభ్యుల చురుకైన భాగస్వామ్యంతో అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధాన వైద్య అధికారి ఎం వి కోటిరెడ్డి, వారి సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజన రాష్ట్రనేతను పరామర్శించి అంగన్వాడీ యూనియన్ నేతలు

**రాజవొమ్మంగి, అక్టోబరు 9, ప్రభాతవార్త**



గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షులు, లోదొడ్డి సర్పంచ్ లోతా రామారావు ఇటీవల అనారోగ్యంతో వైద్య సేవలు పొంది కేశవరంలో ఇంటి వద్దే ఉంటున్నారు. గురువారం సాయంత్రం అంగన్వాడీ యూనియన్ లీడర్లు కె. వెంకటలక్ష్మి, చిన్ని కుమారి ఆధ్వర్యంలో రామారావును వారింటికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమంలో కె. వెంకటలక్ష్మి, చిన్ని కుమారి, రత్నకుమారి, గడ్డమ్మ, లక్ష్మి, సోముల లక్ష్మి, వరలక్ష్మి, సత్యవేణి, సత్యవతి, నూకరత్నం, లోవకుమారి, ప్రసన్న, గంగ, నాగమణి పాల్గొన్నారు.

## పాఠశాలకు చేరిన విద్యార్థిని.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలకు చెందిన ఏడో తరగతి విద్యార్థిని చదువు మీద ఇష్టం లేక పాఠశాల గోడ దూకి అదృశ్యమైన ఆ విద్యార్థిని ఆచూకీ ని కనిపెట్టిన పోలీసులు పాఠశాలకు చేర్చారు. రెండు రోజుల క్రితం మాకవరపాలెం మండలం శెట్టిపాలెం గ్రామానికి చెందిన విద్యార్థిని గోడ దూకి వెళ్లిపోయిన విషయం పాఠకులకు తెలిసినదే.! పాఠశాల ప్రిన్సిపల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కుమార్ స్వామి నేతృత్వంలో ఎస్సై కే. సన్నీబాబు, ట్రైనీ ఎస్సై సాహిబా అంజుమ్ లు కలిసి గాలింపు చర్యలు చేపట్టారు. ఈ మేరకు అనకాపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్నట్లు గుర్తించారు. రైల్వే స్టేషన్ సమీపంలో సంచరిస్తున్న ఆ విద్యార్థిని నక్కపల్లి పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చారు. అనంతరం తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ ఇవ్వగా చదువు అంటే ఇష్టం లేదని, అందుకే గోడ దూకి వెళ్లిపోయినట్లు ఆ విద్యార్థిని, తల్లిదండ్రులు ఎదుట ఉపాధ్యాయ ఎదుట పోలీసులకు తెలియజేసింది.! రెండు రోజులపాటు కూడా అనకాపల్లి రైల్వే స్టేషన్ సమీపంలోనే ఉన్నానని ఆ విద్యార్థిని తెలిపారు. ఈ మేరకు ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అత్యంత వేగంగా విద్యార్థిని ఆచూకీ కనిపెట్టి పాఠశాలకు చేర్చినందుకు సీఐ కే. కుమార్ స్వామి, ఎస్సై సన్నీ బాబు ,ట్రైన్ ఎస్సై సాహిబా అంజుమ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## సెక్యూరిటీ సిబ్బంది ఎటువంటి వైద్యం చేయలేదు

### స్వయంగా వాంగ్మూలం ఇచ్చిన తల్లితండ్రులు :జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. నాగశివజ్యోతి



పార్వతీపురం, అక్టోబర్ 8, ప్రభాతవార్త:

కురుపాం ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న సెక్యూరిటీ సిబ్బంది బురద శిరీషకు ఎటువంటి వైద్యాన్ని చేయలేదని వారి తల్లితండ్రులను విచారించడం మాత్రమే జరిగిందని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. నాగశివ జ్యోతి తెలిపారు. వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాలో పోస్టు చేసిన వార్త పూర్తిగా అవాస్తమని, దీనిపై సెక్యూరిటీ సిబ్బందిని, తల్లితండ్రులను విచారించగా అందులో వాస్తవం లేదని తేలిందని అన్నారు. ఆమె సోషల్ మీడియా వార్తను ఖండించారు. దీనిపై వీడియో ద్వారా తల్లితండ్రులు వాంగ్మూలం ఇచ్చారని అన్నారు. బురద శిరీషను కురుపాం ప్రభుత్వ ఆసుపత్రికి పంపుతున్నామని, ఆమెకు కడుపు నొప్పి, జ్వరం ఎలా ఉందో చూసి తెలియజేయాలని సర్పంచ్ చెప్పారన్నారు. అందులో భాగంగానే ఆసుపత్రికి శిరీష వచ్చిన పిదప సెక్యూరిటీ సిబ్బంది ఆరోగ్యం విషయమై తల్లితండ్రులను విచారించగా, వైద్యులు ఇంజక్షన్లు అని అన్నారు. తల్లిదండ్రులను విచారించిన వైద్యులు బాగా చూసుకున్నారని, కడుపునొప్పి, జ్వరం తగ్గిందని, ఆహారం బాగానే తీసుకుంటుందని తెలిపారన్నారు. సెక్యూరిటీ సిబ్బంది జ్వరం ఉందో లేదో చేయి మాత్రమే చూసారని, అంతకుమించి ఏమీ చేయలేదని ఆమె చెప్పారు. అంతేగాని సెక్యూరిటీ సిబ్బంది ఎటువంటి ఇంజక్షన్లు, సెలైన్ బాటిల్స్ పెట్టలేదని ఆమె వివరించారు.

## రైతు సంఘం మూడవ జిల్లా మహాసభకు రైతు ప్రతినిధులు జయప్రదం చేయాలి



పాచిపెంట, అక్టోబర్ 8, ప్రభాతవార్త

ఈనెల 16వ తేదీన పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండలో జరుగుతున్న ఏపీ రైతు సంఘం 3వ జిల్లా మహాసభలను రైతు జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు కోరాడ ఈశ్వరరావు కోరారు. పాచిపెంట మండలం రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు మాదిరెడ్డి తిరుపతి నాయుడు బోను గౌరు నాయుడు లు కొత్తవలస వద్ద వాల్ పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సంఘం నిరంతరం రైతుల ఎదుర్కొంటున్న అనేక సమస్యల మీద పోరాడుతూ పద్మాపురం ఇనామ్ భూములకు పట్టాలు మంజూరు చేయాలని అనేక ఉద్యమాలు చేస్తున్నప్పటికీ, ఎడమ కాలువ మంజూరు పోరాటాలే తప్ప సమస్య పరిష్కరించడం లేదని వారు తెలిపారు. పలు సమస్యలు మీద రైతు సంఘం నిత్యం రైతుల సమస్యల మీద పోరాడుతోందని ఈ మహాసభల్లో అనేక సమస్యల మీద తీర్మానాలు చేసి రానున్న కాలంలో ఎంఎస్ స్వామినాథుని కమిటీ సిఫార్సు అమలు చేయాలని రైతు పండించే పంటకు గిట్టుబాటు ధర కల్పించే చట్టం పార్లమెంటులో చేయాలని ఇంకా అనేక సమస్యల మీద మహాసభల్లో చర్చించడానికి మహాసభకు రైతుల హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు లింకేంటి రామ్మూర్తి పాల్గొన్నారు.

## వాగ్దేవి డిఫెన్స్ విద్యార్థులు ప్రతిభ



కొత్తవలస, అక్టోబర్ 8, ప్రభాతవార్త

కొత్తవలస మండలం తుమ్మికపల్లిలో నీ వాగ్దేవి కళాశాల విద్యార్థులు విజయనగరం డిస్ట్రిక్ట్ ఎస్‌జిఎఫ్‌లో పాల్గొనిన 3 మంది విద్యార్థులు అండర్ -19 తరుపున అక్టోబర్ 10 నుండి 12 అక్టోబర్ వరకు ఏలూరు జిల్లాలో జరగబోతున్న రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో పాల్గునడానికి సెలెక్ట్ అయ్యారు. ఈ సందర్భంగా వాగ్దేవి కళాశాల కరస్పాండెంట్ అయిన కోటిన మహేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో ఎంపిక కాబడినందుకు ఎంతో గర్వకారణంగా ఉందని తెలిపారు. విద్యార్థులకు అభినందనలు తెలిపారు. కళాశాల డైరెక్టర్అయినా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మా విద్యార్థులు ఇలాంటి ఎన్నో పోటీలలో విజయం సాధించాలని తెలిపారు. విద్యార్థులకు అభినందనలు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్స్ సతీష్, రాజ్ కుమార్, సురేష్, ఇతర ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది సెలెక్ట్ అయిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## జిఎస్టి లేని మెడికల్ ఇన్సూరెన్స్‌లను సద్వినియోగం చేసుకోవాలి: ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ సుధీర్



చీపురుపల్లి అక్టోబర్ 9, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం తీసుకున్న అతి గొప్ప జీఎస్టీ సంస్కరణల నిర్ణయము వలన ప్రతి సామాన్యుడు జిఎస్టి లేని మెడికల్ ఇన్సూరెన్స్ సద్వినియోగం చేసుకోవాలని చీపురుపల్లి ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ సుధీర్ పిలుపునిచ్చారు. గురువారం నాడు చీపురుపల్లి ఆసుపత్రి ప్రాంగణంలో స్థానిక మానవీతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జిఎస్టి పైన నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు జరిపిన జిఎస్టి కారణంగా ప్రస్తుతం అన్ని రకాల మందులు పై జిఎస్టి పూర్తిగా తగ్గించడం మరియు ముఖ్యంగా ఇన్సూరెన్స్ లపై జిఎస్టిని పూర్తిగా ఎత్తివేయడం వలన బడుగు బలహీన వర్గాలకు చక్కని అవకాశం కల్పించారని ఆయన వివరించారు. ఈ అవకాశాన్ని అన్ని రకాల ప్రజలకు ముఖ్యంగా బడుగు బలహీన వర్గాలు మరియు రోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. బడుగు, బలహీన వర్గాలు ప్రజలు అందరూ మెడికల్ ఇన్సూరెన్స్ కు జిఎస్టి పూర్తిగా లేకపోవడం వలన ఇన్సూరెన్సులకు భారీగా తగ్గినదని, అందరూ విధిగా ఉపయోగించుకుంటే జీవితానికి ఒక భరోసా లభిస్తుందని ఆయన వివరించారు. ప్రతి ఒక్కరూ మెడికల్ ఇన్సూరెన్సను సద్విని చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మానవీయత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు బివి గోవిందరాజులు , ఆసుపత్రి వైద్యులు తిరుపతిరావు, రాజ్ కుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు మేలు : ప్రభుత్వ విప్ జగదీశ్వరి



కురుపాం, అక్టోబర్9 ప్రభాతవార్త

జీఎస్టీ సంస్కరణల వలన ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంది అని ప్రభుత్వం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. నియోజకవర్గం గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో గురువారం సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ గురించి ఆమె ప్రజలకు వాటి ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎస్టీ తగ్గింపు వలన పేద, మధ్యతరగతి వర్గాలకు గొప్ప ఉపశమనం కలుగుతుందని, ప్రజలకు కరపత్రాలు అందజేసి సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ గురించి వివరించారు. అలాగే జీఎస్టీతో ప్రజలకు పెద్ద ఎత్తున మేలు జరుగుతుందన్నారు. ప్రస్తుత సంస్కరణలతో కేంద్ర ప్రభుత్వం సూపర్ జీఎస్టీ మార్పులతో దీని ద్వారా ప్రజలు ప్రయోజనం కలుగుతుందన్నారు. జీఎస్టీ 2.0 ద్వారా ప్రతి కుటుంబానికి నెలకు రూ. 15,000 వరకు ఆదా కానుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ గారు తీసుకున్న నిర్ణయాన్ని ఈ రోజు భారతదేశంలో ఉన్న ప్రజానీకం అందరు హర్షిస్తున్నారని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ఈ రాష్ట్రం ప్రగతి పథంలో నడుస్తున్నారు. పేదలు, మధ్యతరగతి ప్రజల జీవితాలను మార్చేందుకే లక్ష్యంగా జీఎస్టీ సంస్కరణలు తెచ్చారన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు పెట్టే ఆహారంలో లోపాలుంటే సహించేది లేదు

బొబ్బిలి అక్టోబర్ 9 ప్రభాతవార్త

రాష్ట్ర ఫుడ్ కమిటీ చైర్మన్ సుడిగాలి పర్యటన చేశారు. గురువారం స్థానిక బొబ్బిలి లో తారక రామా కాలనీలో ఉన్న యంపి స్కూల్ రాష్ట్ర ఫుడ్ కమిటీ చైర్మన్ సిహెచ్ విజయ ప్రతాప్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఈయన తారకరామ కాలనీలో స్కూలను సందర్శించి పోర్ట్ ఫ్రైడ్ రైస్ ఎందుకు ఇస్తున్నారు దాని వినియోగం ఏమిటి అని నిర్వాహకులను ప్రశ్నించారు హెచ్‌ఎం ను నిలదీశారు దీనిపై ఎంఈఓ లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వము కోర్ట్ ఫ్రైడ్ రైస్ కు ఎన్నో వేల రూపాయలు ఖర్చు చేసి విద్యార్థులకు పేద ప్రజలకు ఆరోగ్యవంతమైన ఆహారాన్ని అందించే విధంగా నిరంతరం శ్రమిస్తుంది అన్నారు. రైసు వార్చకుండానే అన్నం పెట్టటం పిల్లలకు అత్యవసర పెట్టాలని పెట్టాలని దీనిపై అసహనం వ్యక్తం చేశారు. అనంతరం పలు అంగన్వాడి కేంద్రాలను పరిశీలన చేశారు సింహాల తోటలో ఉన్న కస్తూరిబాయి పాఠశాలలు పరిశీలించి అక్కడ ఉన్న సమస్యలపై ప్రభుత్వానికి నివేదిస్తానని అన్నారు గుర్ల దయాత్ర ఆహార పదార్థాలను పరిశీలించారు పాఠశాల సిబ్బందికి తగు చూచనలు అందజేశారు ఉన్న ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ పరిశీలించి ఎగ్స్ మూడుసార్లు పెట్టడం లేదని ఎక్కడ చూడలేదని విమర్శించారు వీటిపై నోటీసులు అందజేయడం కు సిద్ధంగా ఉంచాలని అన్నారు ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాల పరిశీలించి భోజనాలు తదితర అంశాలపై విద్యార్థులను అడిగి తెలుసుకుని స్వయంగా తాను చూసి సంతృప్తిని వ్యక్తం చేశారు. మధ్యాహ్న పేటలో డీలర్ షాపును పరిశీలించి వాటిపై ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థులకు పెట్టే అన్నంలో నాణ్యత లోపాలు చేయవద్దని హెచ్చరించారు ఇలా రాష్ట్రంలో అన్ని విద్యాసంస్థలు విద్యార్థులకు కూడుకున్న భోజనం పెడితే సహించేది లేదని కేసులు పెట్టే అవకాశం ఉందని తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. నిజాయితీగా పనిచేసే పేద విద్యార్థులకు అందజేస్తున్న ఆహారాన్ని నీ వంతు నాణ్యత లోపం లేకుండా వంట చేసి పెట్టడమే మీ బాధ్యతని గుర్తు చేశారు. ఎక్కడైనా ప్రభుత్వ ఆసుపత్రి సబ్ జైలు హాస్టల్లో లోపం ఉన్న ఆహారాలు అందజేస్తే వాటిని రిక్వెస్ట్ పై తీసుకునే అవకాశం ఉందని అన్నారు.

## దళాయివలస వాటర్ ఫాల్స్ పరిశీలన : డీఆర్డిఏ పీడీ సుధారాణి



సాలూరు అక్టోబర్ 9 ప్రభాతవార్త

సాలూరు మండలంలోని దళాయివలస, దిగువమెండింగి వాటర్ ఫాల్స్ ను జిల్లా డీఆర్డిఏ పీడీ ఏం.సుధారాణి గురువారం పరిశీలించి అక్కడ గ్రామస్తులతో మాట్లాడారు. వాటర్ ఫాల్స్ వెళ్లడానికి జంగిల్ క్లియరెన్స్ చెయ్యాలని అలాగే పర్యాటకు రహదారి ఇంకా ఇతర సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. మహిళా సంఘ సభ్యులు ఎవరైనా ఇక్కడ షాపులు పెడితే వారికి బ్యాంకు నుండి రుణాలు ఇప్పిస్తామని గ్రామస్తులకు భరోసా కల్పించారు. దీంతో నలుగురు సభ్యులు దుకాణాలు ఏర్పాటు చేస్తామని ముందుకు వచ్చారు. అలాగే పర్యాటకులను గ్రామం నుండి వాటర్ ఫాల్స్ వద్దకు బైకులతో తీసుకువెళ్లేందుకు యువకులు సిద్ధమయ్యారు. వీరికి అవసరమైన బ్యాంకురుణాలు ఆర్థిక సహాయ సహకారం అందించేందుకు ఏపీఎంకు పీడీ సూచించారు. అలాగే కలెక్టర్ ఆదేశాలు మేరకు జిల్లాలో అన్ని పర్యాటక ప్రాంతాలు వద్ద మహిళా సంఘ సభ్యులతో షాపులు పెట్టించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని సుధారాణి స్థానిక విలేకరులకు తెలిపారు.ఏపీఎం అంపల్లి జయమ్మ,సీసీలు లక్ష్మణరావు,భాస్కరరావు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సిద్ధాంతాలపై దాడి క్షమించరానిది : ఎమ్మెల్యే విజయ్ చంద్ర



పార్వతీపురం, అక్టోబర్9, ప్రభాతవార్త:

మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రోత్సాహంతోనే వైసిపి పేటియం గాళ్లు అంబేద్కర్ విగ్రహాన్ని దహనం చేశారని, అది అంబేద్కర్ సిద్ధాంతాలపై దాడి అని అది క్షమించరాని నేరమని టిడిపి ఎమ్మెల్యే విజయ్‌చంద్ర అన్నారు. చిత్తూరు జిల్లా వెదురు కుప్పంలో వైసిపి నాయకులు అంబేద్కర్ విగ్రహాన్ని దహనం చేసిన ఘటనను నిరసిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టి స్థానికంగా అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దళితుల కోసం పోరాడి వారికి సమాజంలో ప్రత్యేక స్థానం కల్పించిన వ్యక్తి అంబేద్కర్ అని అన్నారు. జగన్ జాతీయ దళిత ద్రోహిగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. త్వరలోనే దళితులంతా తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో తండ్రిని చంపిన కొడుకు



బాడంగి, అక్టోబర్9, ప్రభాతవార్త

మద్యం మత్తులో తండ్రిని కొడుకు చంపిన ఘటన బాడంగి మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం బి.రాజేశ్వర రావు (71) బాడంగి మండలం సినిమా కాలనీలో కుటుంబంతో జీవనం సాగిస్తున్నడు. ఈయన చెప్పుకు కుట్టి కుటుంబ జీవనం సాగిస్తున్నాడు. ఈయనకు భార్య ఉమ, ఇద్దరు కుమారులు ఉన్నారు. వీరి సొంత బల్జిపేట గ్రామం చెందిన వారు.. బ్రతుకుతెరువు కోసం బాడంగిలో నివాసం ఉంటున్నారు. ఈయన చిన్న కొడుకు బోనగిరి లక్ష్మణరావు (40) మద్యం సేవిస్తూ తిరుగుతుండటంతో మధ్యం తాగవద్దు అని తండ్రి బుధవారం రాత్రి మందలించాడు.వారి ఇద్దరికి మాట మాట పెరిగి ఘర్షణ జరగటంతో సుత్తి లాంటి వస్తువుతో కొట్టటంతో రాజేశ్వర రావు అక్కడికక్కడే మరణించాడు.ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు. నిందితుడుని అదుపులో తీసుకొని దర్యాప్తు చేస్తున్నారు. సంఘటన స్థలానికి క్లూస్ టీమ్ చేరుకున్నట్లు వస్తున్నట్లు ఎస్ఐ తారకేశ్వర రావు తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

గజపతినగరం, అక్టోబర్ 9, ప్రభాతవార్త

గర్భం 132కెవి సబ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం మరమ్మతు పనులు చేయుట కారణంగా గజపతి నగరం, జిన్నాం సబ్ స్టేషన్ పరిధిలోగల గ్రామాలకు ఈనెల 10వ తేదీ శుక్రవారం (నేడు) ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు బొబ్బిలి ఆపరేషన్ డివిజన్ కార్యనిర్వాహక ఇంజనీర్ బీ. రఘు గురువారం తెలిపారు. గంగ చోళ పెంట, పట్రువాడ, కొత్త బగ్గాము, పాత బగ్గాము, బంగారమ్మపేట, భూదేవిపేట, దావాలపేట, బూడి పేట, కొనిస, మెంటాడ, మర్రి వలస, సాలిపేట, చిట్టయ్యవలస, మధుపడ, మరుపల్లి తమ్మారాయుడిపేట, గుడివాడ, ఎన్జీఆర్‌పురం, శ్రీరంగరాజపురం, లింగాలవలస, జిన్నాం, లోగిస, కింగువ, మల్లు నాయుదుపేట, రంగుపురం, రామన్నపేట, ఎం.వెంకటాపురం, గజపతినగరం, పురిటిపెంట, సీతారాంపురం, పిడిసిల, గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలగనున్నట్లు తెలిపారు.

## తల్లిబిడ్డ ఎక్స్ ప్రెస్ లేక ఆటోలో గ్రామానికి తల్లీబిడ్డా ..!



సాలూరు అక్టోబర్ 9 ప్రభాతవార్త

నియోజకవర్గంలో ఉన్న కొన్నిగిరిశిఖర గ్రామాలకు రోడ్డులేక గిరిజనులు డోలీమోతలతో సరిపెట్టుకుంటున్నారు. కానీ ఒక గిరిజన గర్భిణీ సాలూరు ఏరియా ఆసు పత్రిలో డెలివరి అయిన తరువాత తన గ్రామానికి రహదారి ఉన్న హస్పెటల్‌లో తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్ లేదని చెప్పడంతో గత్యంతరంలేక ఆటోలో బిడ్డతో వెల్లవలసిన ఘటణ చోటుచేసుకుంది. ఇంకా వివరాల్లోకి వెళితే నియోజక వర్గంకు చెందిన శతాబీ గ్రామంలో నివాసం ఉంటున్న అల్పజన్ని కుమారి అనే గర్భిణీ ఈమధ్య ప్రభుత్వాసుపత్రిలో ఆడపిల్లకు జన్మనిచ్చింది.గురువారం ఆమెకు డిశ్చార్జ్ ఇవ్వడంతో తనగ్రామానికి బయలుదేరింది. కానీ తల్లిబిడ్డ ఎక్స్ ప్రెస్ లేదని డాక్టర్, వైద్యసిబ్బంది చేతులె త్తేయడంతో చేసేదిలేక తనబిడ్డతో ఆటోలో శతాబీ గ్రామానికి వెళ్లవలసి వస్తుందని ఆవేదనవ్యక్తం చేసింది. దీంతో పేరుకే పెద్ద ఆసుపత్రి అని కనీసం గర్భిణీ బాలింతల కోసం తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనం లేకపోవడం విచిత్రమని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కోరాడ ఈశ్వరరావు విమర్శించారు.

## స్వచ్ఛ మున్సిపాలిటీ అవార్డు చైర్మన్ కమిషనర్ ఎమ్మెల్యే అభినందన



బొబ్బిలి అక్టోబర్ 9 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా విజయవాడలో స్వచ్ఛ మున్సిపాలిటీ అవార్డు మున్సిపల్ చైర్మన్ రాంబర్ శరత్‌బాబు కమిషనర్ ఎల్.రామలక్ష్మిలను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. స్వచ్ఛత కార్యక్రమంలో అద్భుతమైన ప్రతిభ కనబరిచిన కమిషనర్ చైర్మన్‌లను బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్‌విఎస్ కే.రంగారావు సన్మానిస్తూ ఇదే స్ఫూర్తితో బొబ్బిలి మున్సిపాలిటీ మరింత నాణ్యమైన పనులతో స్వచ్ఛత చేకోర్చాలని ఆయన కోరారు.

## ఫేకర్ కార్మికులకు పరిహారం చెక్కులను పంపిణీ చేసిన కిమిడి

### మూడేళ్ళ సమస్యకు లభించిన పరిష్కారం



గరివిడి, అక్టోబర్ 9, ప్రభాతవార్త

గత కొంతకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఫేకర్ కార్మికుల తొలగింపు పరిహార వేతన చెక్కులను టిడిపి రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు కార్మికులకు పంపిణీ చేశారు. ఫేకర్ ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రామ్ మల్లిక్ నాయుడు, ఫేకర్ జి.ఎం రామకృష్ణ, పర్సనల్ ఆఫీసర్ వైఆర్‌వి సూర్యనారాయణ, మాజీ ఎంపిపి పైల బలరాం, టిడిపి అధ్యక్షుడు ఎస్.సురేష్, అడపా సూర్యనారాయణ, తూట శ్రీను, సీరపు శ్రీను, దుక్క రామ కృష్ణ, తుమ్మగుంట సూరినాయుడు సమక్షంలో 116 మంది ఫేకర్ కార్మికులకు యాజమాన్యం అందించిన చెక్కులను పంపిణీ చేసి కార్మిక కుటుంబాల్లో ఆనందాన్ని నింపారు. వేతన పరిహారం చెక్కులను ఫేకర్ యాజ మాన్య ప్రతినిధులు రామకృష్ణ, వైఆర్‌వి సూర్యనారాయణలు సమకూర్చిన నేపథ్యంలో గురు వారం కిమిడి రామ్ మల్లిక్ నాయుడు యాజమాన్యప్రతినిధులు, టీడీపీ నాయకులు సమక్షంలో కార్మికులకు అందించారు. తమకు మేలు చేకూర్చిన ఎమ్మెల్యే కళాకు ఆయన కుమారుడు రామ్ మల్లిక్ నాయుడులకు కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు. రాంమల్లిక్ నాయుడుకు కార్మికులు పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు. మూడేళ్ళగా పరిష్కారం కాని సమస్యకు ఎమ్మెల్యే కళా, టీడీపీ నాయకులు పరిష్కరించారని కార్మికులు హర్షం వ్యక్తం చేశారు.

## జల జీవన్ మిషన్ పనుల పరిశీలన



మెరకముడిదాం,అక్టోబర్ 9, ప్రభాతవార్త

మండలంలోని మెరకముడిదాం గ్రామంలో రూ.1.15 కోట్ల వ్యయంతో చేపట్టిన జల జీవన్ మిషన్ పనులను జిల్లా అధికారి బృందం గురువారం పరిశీలించారు. ఎన్.జె.జె.ఎం టీమ్ ఎంపిక చేసిన స్కీములపై నిర్వహించిన సంయుక్త తనిఖీలో భాగంగా ఈ పరిశీలన చేపట్టారు. జడ్పీ సీఈఓ సత్యనారాయణ, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ కవిత ఆధ్వర్యంలో శివాలయం దగ్గర 120 కేఎల్ ఓహెచ్‌ఎస్ఆర్‌ని, రామమందిరం వీధిలోని కొళాయలను పరిశీలించారు. నీటిలో రిసిడ్యూయల్ క్లోరిన్ తగిన మోతాదులో ఉందో లేదో పరీక్షించడం జరిగింది. ఈ పరిశీలనలో డీఈఈ శ్రీలత, ఎంపీడీవో జి.భాస్కరరావు, ఏఈ శివబాబు, ఈఓ పీఆర్‌డి శ్రీరాములు నాయుడు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాలను సందర్శించిన ఎంపిడిఓ



మక్కువ, అక్టోబర్ 9, ప్రభాతవార్త

జిల్లా కలక్టర్ పార్వతీపురం మన్యం ఆదేశాల మేరకు గురువారం ఎంపీడీవో అర్జునరావు కాశీపట్నం పంచాయితీలో గల కాస్తూరిబా (కేజీబీవీ) పాఠశాలను పరిశీలించడం జరిగినది. ఇందులో భాగముగా పిల్లల హాజరు, ఆరోగ్యం పాఠశాలలో గల సమస్యలు మరియు భోజన సదుపాయం, టోయిలెట్స్ పరిశీలించి సిబ్బందికి సూచనలు ఇవ్వడము జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి. నాగదుర్గ, ఏ.ఎన్.ఎం బి.సరస్వతి, మహిళాపోలీస్ భారతి, సచివాలయం సిబ్బంది పాల్గొనారు.

## శ్రీ పైడితల్లి ఆలయ పునర్నిమాణ పనులు ప్రారంభం

### కోటీ ఎనభై లక్షలతో ఆలయ అభివృద్ధి పనులకు -శంకుస్థాపన చేసిన ఆలయ ధర్మకర్త, గోవా గవర్నర్ అశోక్‌గజపతిరాజు



విజయనగరం, అక్టోబరుప్రభాతవార్త ప్రతినిధి

ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ పైడితల్లి అమ్మవారి ఆలయ అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. సుమారు రూ.కోటి, 80 లక్షల సిడిఎఫ్ నిధులతో చేపట్టనున్న పునర్ నిర్మాణ పనులకు, మాన్సాస్ ఛైర్మన్, ఆలయ అనువంశిక ధర్మకర్త, గోవా గవర్నర్ పూసపాటి అశోక్‌గజపతిరాజు గురువారం శంకుస్థాపన చేశారు. ఆయన సతీసమేతంగా హాజరై, శంకుస్థాపన మహోత్సవంలో పాల్గొన్నారు.

### ఏడాదిలో పనులు పూర్తిచేస్తాం ..గవర్నర్ అశోక్‌గజపతిరాజు

పైడితల్లి అమ్మవారి ఆలయ పునర్ నిర్మాణ పనులను ఏడాదిలోపల పూర్తి చేస్తామని ధర్మకర్త పూసపాటి అశోక్‌గజపతిరాజు చెప్పారు. వచ్చే ఏడాది పండుగ నాటికి భక్తులకు ఇబ్బందులు తొలగిపోతాయని, వారు సంతోషించేలా పనులను పూర్తి చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. తమతోపాటు ఇటీవలే ఏర్పాటైన ఆలయ కమిటీ కూడా ఈ పనులను పర్యవేక్షించి, సకాలంలో పూర్తి చేసేం దుకు ప్రయత్నిస్తారని తెలిపారు. ఆలయాన్ని అభివృద్ధి చేయాలన్నది ఎప్పటినుంచో తమకు ఉన్న ఆశయమని, అది ఇన్నాళ్లకు నెరవేరుతున్నందుకు సంతోషంగా ఉందని అన్నారు. అభివృద్ధి పనులను ప్రారంభించడం తమ అదృష్టంగా పేర్కొన్నారు. మన రాజ్యాంగం, చట్టం ప్రకారం అభివృద్ధి పనులు పారదర్శకతో పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. పైడితల్లి అమ్మవారి కీర్తిని, ప్రతిష్టను మరింత పెంచేందుకు తమవంతు కృషి చేస్తామని ఆయన అన్నారు. అశోక్ గజపతి కుమార్తె, విజయనగరం ఎంఎల్ఏ అదితి విజయలక్ష్మి గజపతిరాజు మాట్లా డుతూ చట్టప్రకారం ఆలయం చుట్టూ భూసేకరణ పూర్తయ్యిందని అన్నారు. దీంతో ఆలయ పునర్ నిర్మాణ పనులకు అవకాశం కలిగిందని, పనులను వేగంగా నిర్వహించి, ఏడాది లోపలే పూర్తి చేసేందుకు కృషి చేస్తామని అన్నారు.

# విజయనగరం పార్వతీపురం మన్యం వార్త

## విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ : జిల్లా కలెక్టర్ ప్రభాకరరెడ్డి



కురుపాం, అక్టోబర్9 ప్రభాతవార్త

జిల్లాలో ప్రతి విద్యార్థి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధను తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకరరెడ్డి పేర్కొన్నారు. గురువారం కురుపాం సీఎస్సీ,ఎంపీడీఓ కార్యాలయంలను అకస్మాత్తుగా తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి, మంచినీటి ట్యాంకులను శుభ్రపరచి, క్లోరినేషన్ చేసినట్లు చెప్పారు. ప్రతి విద్యార్థి, తల్లితండ్రులు వ్యక్తిగత పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలని, మరుగుదొడ్లను వినియోగించాలని సూచించారు. అస్వస్థతకు గురైన వారి కోసం అన్ని రకాల మందులు, వైద్యులను పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచి, ఎక్కడా ఎటువంటి చిన్న లోపం లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు చెప్పారు. కురుపాంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని, ఎంపిడిఓ కార్యాలయంతో పాటు దండుసుర గ్రామంలోని ప్రతి ఇంటిని జిల్లా కలెక్టర్ సందర్శించారు. పాలకొండ సబ్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.ఎస్.భాస్కర రావు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పంట కోత ప్రయోగంపై సిబ్బందికి శిక్షణ



దత్తరాజేరు అక్టోబర్ 9 ప్రభాతవార్త

పంట కోత ప్రయోగంపై వ్యవసాయ సహాయకులకు మరియు రెవెన్యూ అధికారులకు మండల రైతు సేవా కేంద్రంలో గురువారం శిక్షణ ఇవ్వడం జరిగిందని వ్యవసాయ అధికారి అనురాధ తెలిపారు. ప్రస్తుత వరి పంట దిగుబడిని పంటకోత ప్రయోగం ద్వారా తెలుసుకోవచ్చు అన్నారు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం ద్వారా వరి పంటకు ఇన్సూరెన్స్ వర్తిస్తుంది తెలిపారు పంట కోత ప్రయోగంపై ఏఎస్ఓ జగన్నాథం సిబ్బందికి శిక్షణ ద్వారా వివరించారు పంట కోత ప్రయోగంలో ఎటువంటి తప్పిదాలు జరగకుండా దిగిబడిని అంచనా కట్టాలన్నారు దీనివలన మండలంలోని సాగు చేసే భూమి విస్తీర్ణం దిగుబడి తెలుస్తోందన్నారు. ఈ ఖరీఫ్ పంట కాలానికి సంబంధించి పంట నమోదు కార్యక్రమం ద్వారా ప్రతి ల్యాండ్ కవర్ పార్సిల్ చేసి 100% పంట నమోదుపూర్తి చేయాలని సూచించారుఈ కార్యక్రమంలో ఇన్సూరెన్స్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ గోపిరాజు వ్యవసాయ సహాయకులు వీఆర్వోలు పాల్గొన్నారు.

## దొంగిలించిన కంప్యూటర్లు స్వాధీనం ..ఇద్దరు వ్యక్తులు అరెస్ట్ : ఎస్ఐ నారాయణ రావు



కురుపాం,అక్టోబర్9 ప్రభాతవార్త.

మండలంలో గుమ్మ రైతు సేవా కేంద్రంలో, సోమవారం రాత్రి తాళాలు పగలగొట్టి కంప్యూటర్లు దొంగలించిన దొంగలను కురుపాం ఎస్సై పి.నారాయణరావు గురువారం పట్టుకుని కంప్యూటర్లను స్వాధీనుపరుచుకున్నారు. కురుపాం పోలీస్ స్టేషన్‌లో పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యాలయ సిబ్బంది ఇచ్చిన సమాచారం వరకు దర్యాప్తు చేయగా గురువారం గుమ్మ సమీపంలో గల చిట్టిగడ్డ ప్రాంతంలో గుమ్మ గ్రామానికి చెందిన బర్లి చందు, 19 సం, సింగమహంతి అవినాష్ 19 సం అనే ఇద్దరు యువకులు పార్వతిపురం సుమారు లక్ష రూపాయలు విలువ చేసే కంప్యూటర్లు విక్రయించడానికి తరలిస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

## మెనూ ప్రకారమే విద్యార్థులకు భోజనం అందించాలి

### కాలం చెల్లిన కందిపప్పు పేకెట్లు వాడకంపై ఆగ్రహం -రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ సీహెచ్.విజయప్రతాప్రెడ్డి



రామభద్రపురం, అక్టోబర్9 ప్రభాతవార్త

ప్రభుత్వ వసతి గృహాలు, మధ్యాహ్నం భోజన పథకం, అంగన్వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారమే విద్యార్థులకు ఆహారం అందించాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ సీహెచ్. విజయప్రతాప్రెడ్డి ఆదేశించారు. మండల కేంద్రంలో గురువారం అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అన్ని పాఠశాలల్లో మెనూ సక్రమంగా అమలు జరగడం సంతృప్తి నిచ్చిందని అన్నారు. అలాగే వారానికి రెండుసార్లు గుడ్లు కూడా అందించడంపై ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఆహార భద్రతా చట్టం కింద పక్కాగా పిల్లలకు మెరుగైన పౌష్టికాహారం అందివ్వాలన్నారు. అధికారులు తరచూ హాస్టళ్లు, పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పథకంపై తనిఖీలు నిర్వహిస్తూ ఉండడం వల్ల మంచి ఫలితాలు సాధించవచ్చునన్నారు. అయితే బొబ్బిలి మండలం పారాది హైస్కూల్లో ఫోర్టిఫైడ్ రైస్ను గెంజి వార్చకుండా పిల్లలకు అన్నం పెట్టడం పై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే 42 రకాల ఫుడ్ ఐటమ్స్ ప్రతీవారం విద్యార్థులకు అందించాలని అన్నారు. ప్రస్తుతం విద్యార్థులకు అందిస్తున్న ఈ ఆహార వస్తువులు రేట్లు పెంచడానికి ప్రభుత్వానికి ప్రతిపాదన చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల శాఖ హెచ్‌ఎటీ సాయికృష్ణ, మండల విద్యాశాఖాధికారి ఆమిటి తిరువ ఎలప్రసాద్, అంగన్వాడి సూపర్ వైజాలు సూర్యకుమార్ కృష్ణ.కుమార్ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రతన్ టాటాకు ఘన నివాళులు



గరివిడి అక్టోబర్,9 ప్రభాత వార్త

పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా వర్ధంతి సందర్భంగా గరివిడిలో ఆయన విగ్రహానికి స్థానిక ప్రముఖులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. గరివిడి మండల జెడ్పిటిసి సభ్యులు వాకాడ శ్రీనివాసరావు, సహాయ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు ఉప్పు శ్రీనివాసరావు, కొండపాలెం మేజర్ పంచాయతీ వార్డు సభ్యులు కానూరు వెంకట రమణ,అభ్యాస్ పాఠశాలవైస్ ప్రిన్సిపాల్ జిఎన్‌ఆర్ తదితరులు పారిశ్రామిక వేత్త రతన్ టాటా విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. దేశంలో ఎందరికో ఉపాధి కల్పించిన మహానుభావుడు టాటా అని వక్తలు ఆయన దేశానికి అందించిన సేవలను స్మరించుకున్నారు.

## సూపర్ జీఎస్టీతో ప్రజలకు ఎంతో మేలు....



గజపతినగరం ,అక్టోబర్ 9 (ప్రభాతవార్త)

సూపర్ జీఎస్టీ తో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని నియోజకవర్గ ప్రత్యేక అధికారిని ప్రమీల గాంధీ అన్నారు. గురువారం స్థానిక బెల్లాన హాస్పిటల్స్‌లో సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఆరోగ్య పాలసీలపై జిఎస్టి తగ్గడంతో తక్కువ ప్రీమియంతోనే ఆరోగ్య బీమా పాలసీలు పొందే అవకాశం లభించడం ప్రజలకు మరింత ఉపశమనం కలిగిస్తుందని అన్నారు..ఎం.పీ.డీ.వో బి.కళ్యాణి మాట్లాడుతూ జిఎస్‌టి తగ్గింపుతో వైద్య రంగంలో బడుగు, బలహీన పేద ప్రజలకు సానుకూలంగా అనేక మార్పులు జరుగుతున్నాయని అన్నారు. లయన్ బెల్లాన లక్ష్మి మాట్లాడుతూ, ముఖ్యంగా ఆరోగ్య పాలసీలపై జిఎస్టి 18% నుంచి 0%కి తగ్గటంతో సాధారణ ప్రజలకు గణనీయమైన మేలు జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఈవో జనార్ధన్ రావు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.సి.సి. నూతన కమాండింగ్ అధికారి సుమంత్ రాయ్‌కి స్వాగతం



నెల్లిమర్ల, అక్టోబర్ 9, ప్రభాతవార్త

ఇటీవల ఎన్.సి.సి. నూతన గ్రూప్ కమాండర్ గా నియమితులైన కమడోర్ సుమంత్ రాయ్ కి ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు స్వాగతం పలికారు. గురువారం సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీహార్ రాష్ట్రానికి బదిలీపై వెళ్తున్న 2(ఎ) ఎన్.సి.సి. కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ తపస్ మండల్ కు వీడ్కోలు పలుకుతూ నూతనంగా బాధ్యతలు చేపట్టనున్న సుమంత్ రాయ్ కి ఘనంగా స్వాగతం పలికారు.విద్యార్థులనుద్దేశించి సుమంత్ రాయ్ మాట్లాడుతూ యువత నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ తపస్ మండల్, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత కుమార్ మహంతి విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు అందిస్తొన్న సౌకర్యాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి, డీన్లు ప్రొఫెసర్ శ్రీనివాసరావు, ప్రొఫెసర్ రవికుమార్, డాక్టర్ విజయ్ బాబు, ఎన్.సి.సి అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## చెవి, ముక్కు, గొంతు వ్యాధులపై అవగాహన

మెరకముడిదాం,అక్టోబర్ 9, ప్రభాతవార్త

మండలంలో గర్భం మారుతి మల్టీ స్పెషాలిటీ క్లినిక్ లో రాజాం కృష్ణా హాస్పిటల్ డాక్టర్ పి ఎల్ ఎన్ రాజు(ఈఎన్టి స్పెషలిస్ట్)తో చెవి ముక్కు గొంతు గురించి అవగాహన సదస్సు జరిగింది ఇందులో విజయనగరం గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు ఐ గోపి, మరియు ప్రధాన కార్యదర్శి ఏ ఏ ఎన్ శర్మ పాల్గొన్నారు. ప్రధాన కార్యదర్శి శర్మ మాట్లాడుతూ పరిధి దాటి వైద్యం చేయవద్దని క్వాలిఫైడ్ డాక్టర్లు అందరికీ విలువ గౌరవం ఇచ్చి వారి యొక్క సలహాలతో వృత్తిని కొనసాగించాలని అందరికీ తెలియజేశారు ఇందులో మారుతి హాస్పిటల్ అధినేత ఆనంద్ మరియు సత్యనారాయణ,రమణ గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

# 50 యేళ్ల నట జీవితంలో 'అరి' సినిమాలో చేయడం గర్వంగా ఉంది




ఆర్వీ సినిమాస్ పతాకంపై రామిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి ( ఆర్వీరెడ్డి ) సమర్పణలో శ్రీనివాస్ రామిరెడ్డి, డి, శేషురెడ్డి మారంరెడ్డి, డా. తిమ్మప్ప నాయుడు పురిమెట్ల, బీరం సుధాకర్ రెడ్డి నిర్మిస్తున్న సినిమా 'అరి'. లింగ గుణపనేని కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రానికి 'మై నేమ్ ఈజ్‌నోబడీ' అనేది ఉపశీర్షిక. వినోద్‌వర్మ, అనసూయ భరద్వాజ్, సాయికుమార్, శ్రీకాంత్ అయ్యంగార్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. "పేపర్‌బాయ్" చిత్రంతో ప్రతిభావంతమైన దర్శకుడుగా పేరు తెచ్చుకున్నజయశంకర్ దర్శకత్వంలో ఈ సినిమా రూపొందుతోంది. 'అరి' సినిమా ఏషియన్ సురేష్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా ఈ నెల 10వ తేదీన వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది హైదరాబాద్‌లో ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ పలువురు రాష్ట్రమంత్రులు, సినీ,రాజకీయ ప్రముఖులు అతిథులుగా ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలోనిర్మాత తిమ్మప్ప నాయుడు పురిమెట్ల మాట్లాడుతూ అరిషడ్వర్గాల నేపథ్యంగా అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ జోడించి మా దర్శకుడు జయశంకర్ 'అరి' సినిమాను రూపొందించాడు.మూవీకి థియేటర్స్‌లో మంచి విజయాన్ని అందిస్తారని ఆశిస్తున్నా అన్నారు. త్రిదండి అహోబిల రామానుజ జీయర్‌స్వామి మాట్లాడుతూ ,. అలాంటి అరిషడ్వర్గాల ఆధారంగా జయశంకర్ సినిమా రూపొందించడం అభినందనీయం. ఇది సమాజానికి మంచి చేస్తుంది కాబట్టే సినిమా కార్యక్రమానికి వచ్చాం. అరి సినిమా చూడండి ఆ హరికి దగ్గరవ్వండి. అన్నారు.ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి మాట్లాడుతూ మనమంతా మనుషులం కాబట్టి అరిషడ్వర్గాలు ఉంటాయి. వాటిని పూర్తిగా వదిలేయడం ఎవరికీ సాధ్యం కాదు. కానీ వీలైనంత తగ్గించుకుంటే మంచిది. మన సమాజం చేయాల్సిన అలాంటి ప్రయత్నానికి ఈ'అరి' సినిమా తోడ్పడాలని కోరుకుంటున్నా. ౦.ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ మంచి సందేశం ఇచ్చేలా రూపొందిన 'అరి' సినిమా విజయవంతం కావాలని కోరుకుంటున్నా. అలాగే ఈ చిత్ర దర్శక నిర్మాతలకు మంచి పేరు గుర్తింపు ఈ సినిమా తీసుకొస్తుందని ఆశిస్తున్నా. అన్నారు. తెలంగాణ స్టేట్ ప్లానింగ్ బోర్డ్ వైస్ ఛైర్మన్ జి.చిన్నారెడ్డి మాట్లాడుతూ, 'అరి'లాంటి సినిమాలు మన సమాజానికి అవసరం. పెడదారి పడుతున్న యువతను ఇలాంటి మూవీస్ మంచి మార్గంలో వెళ్లేలా చేస్తాయి.

## డైలాగ్ కింగ్ సాయికుమార్

సందేశాత్మక చిత్రాల ద్వారానే మన ప్రేక్షకులకు మంచిని చెప్పడం సాధ్యమవుతుంది. అన్నారు.మినిస్టర్ జి. వివేక్ మాట్లాడుతూ, డైరెక్టర్ జయశంకర్ మా పెద్దపల్లి నియోజకవర్గానికి చెందినవారు. ఆయన గతంలో పేపర్ బాయ్ అనే సినిమా చేశారు. ఆ సినిమా మంచి విజయం సాధించింది. ఇప్పుడు అరిషడ్వర్గాల ఆధారంగా అనే చిత్రాన్ని రూపొందించారు. ఇది కొత్త కాన్సెప్ట్. ఈ చిత్రంలో నటించిన సాయికుమార్‌నాకు మంచి మిత్రులు. మనందరిలో అరిషడ్వర్గాలు ఒటాయి. అయితే వాటిని సాధ్యమైనంత నియంత్రించుకోవాలి. సినిమా బిజినెస్ అంటేనే రిస్క్.'అరి' చిత్రంతో అలాంటి రిస్క్ చేశారు నిర్మాతలు. ఈ సినిమా మంచి విజయాన్ని ఇవ్వాలి. తగినన్ని ప్రోత్సహాకాలు ఇస్తూ మన చిత్ర పరిశ్రమను కూడా కాపాడుకోవాలి, అభివృద్ధి చెందేలా చూసుకోవాలి. అప్పుడే స్థానికంగా ఉన్న ప్రతిభావంతులకు అవకాశాలు వస్తాయి. అన్నారుఅలాగే ఈ సినిమా కూడా సక్సెస్ అవుతుందని ఆశిస్తున్నానని అన్నారు.నటి అనసూయ మాట్లాడుతూ, ఈ సినిమాకు వర్క్ చేయడం మంచి ఎక్స్‌పీరియన్స్ ఇచ్చింది.డైరెక్టర్ జయశంకర్ మాట్లాడుతూ, 'అరి'సినిమా మనల్ని మనం చూసుకునే అద్దం లాంటిది. అరిషడ్వర్గాల కాన్సెప్ట్ ను ఎంతోమంది సద్గురులను కలిసి ఒక ఎంటర్ టైనింగ్‌గా ఈ చిత్రంలో రూపొందించాను. యాక్టర్‌సాయికుమార్ మాట్లాడుతూ, పురాణఇతిహాసాల గురించి చిన్నప్పుడు అమ్మ నాకు చెప్పేది.జయశంకర్ అరిషడ్వర్గాల నేపథ్యంగా సినిమా అని చెప్పినప్పుడు కొత్తగా అనిపించింది. ఆరుపాత్రలతో జయశంకర్ ఈ చిత్రాన్ని అద్భుతంగా తెరకెక్కించారు. మాఆరు పాత్రలు ఎక్కడా కలవవు. అందుకే మీ పాటు నేను కూడా థియేటర్ లో ఈ సినిమా ఎలా వచ్చిందో చూడాలని అనుకుంటున్నానని నా 50ఏళ్ల నట జీవితంలో 'అరి' లాంటి చిత్రంలో నటించినందుకు గర్వ పడుతున్నా..ఈ సినిమాకు కనిపించే మూడు సింహాల్లాంటి ప్రొడ్యూసర్స్ ఇక్కడ ఉన్నారు. కనిపించని నాలుగో సింహం లాంటి ప్రొడ్యూసర్ మా ఆర్వీరెడ్డి అమెరికాలో ఉంటారు. ఈచిత్రంలో ప్రతి ఒక్కరూ బాగానటించారు.వినోద్‌వర్మ నటన ఆకట్టుకుంటుంది.

# ఖచ్చితంగా ఆడియన్స్ ఎంజాయ్ చేస్తారు



శ్రీనిధి శెట్టి

పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నుంచి వస్తున్న మోస్ట్ ఎవైటెడ్‌మ్యూజికల్ రొమాంటిక్ ఎంటర్టైనర్ 'తెలుసు కదా'. స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి, రాశి ఖన్నా హీరోయిన్స్. ప్రముఖ స్టైలిస్ట్‌ఫిల్మ్ మేకర్ నీరజాకోనదర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించారు. ఈ సినిమా పాటలు చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. టీజర్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. తెలుసు కదా అక్టోబర్ 17న గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ శ్రీనిధి శెట్టి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**ఫస్ట్ టైం లవ్‌స్టోరీ చేస్తున్నారు ఎలా అనిపించింది?**

చాలా హ్యాపీగా ఉంది. కేజీఎఫ్,హిట్ త్రీయార్క్షన్,తెలుసుకదా ఒక లైట్ హార్టెడ్ మూవీ చాలా కొత్తగా ట్రై చేశాం.తప్పకుండా ఈ సినిమా మీ అందరికీ నచ్చుతుందని నమ్ముతున్నాను. **ఈ కథ చెప్పినప్పుడు మిమ్మల్ని అట్రాక్ట్ చేసిన ఎలిమెంట్స్ ఏమిటి?** ఇద్దరు అమ్మాయిలు, అబ్బాయి వున్నప్పుడు ట్రైయాంగిల్ లవ్‌స్టోరీ అనుకుంటారు. కానీ ఒక యూనిక్ పాయింట్‌ని టచ్ చేశాం. సినిమా చూసినప్పుడు మీరు ఖచ్చితంగా సర్ ప్రైజ్ అవుతారు. **నీరజతో వర్క్ చేయడం ఎలా అనిపించింది?**

నీరజ చాలాపాషన్ తో సినిమా చేశారు. నీరజ చాలా సాఫ్ట్,సపోర్టివ్.

**తెలుసుకదాలో వున్న స్పెషాలిటీ ఏమిటి?**

ఇందులో చాలాకొత్తపాయింట్ వుంది. మూడు క్యారెక్టర్స్ ఆడియన్‌కి కనెక్ట్ అవుతాయి.

**తమన్ మ్యూజిక్ గురించి?**

ఇప్పటికే విడుదలైన రెండు పాటలకు మంచి రెస్పాన్స్ వచ్చింది.

**వెంకటేష్‌త్రివిక్రమ్ సినిమాలో మీరు వున్నారని విన్నాం?**

నాకు తెలీదు. ఆ సినిమా అవకాశం రావాలని కోరుకుంటున్నాను.

ఆల్ ది బెస్ట్. థాంక్ యూ .

# థియేటర్లలలో గర్జించనున్న 'వృషభ'



నవంబర్ 6న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్స్‌లో గర్జించనున్న కంప్లీట్ యాక్టర్ మోహన్ లాల్ 'వృషభ'మలయాళ సూపర్‌స్టార్..కంప్లీట్ యాక్టర్ మోహన్‌లాల్ సినిమా అంటే మాలీవుడ్‌తో పాటు పాన్ ఇండియన్ లెవెల్‌లో స్పెషల క్రేజ్ ఉంటుంది. అన్నిభాషల ఆడియెన్స్ మోహన్‌లాల్ సినిమాల కోసం ఎదురుచూస్తుంటారు.

ఆయన ప్రస్తుతం మోస్ట్ యాంటిసిపేటెడ్ పాన్ ఇండియన్ మూవీ 'వృషభ'లో హీరోగా నటిస్తున్నారు. కన్నెక్ట్ మీడియా, బాలాజీ టెలిఫిల్మ్స్, అభిషేక్ ఎస్ వ్యాస్ స్టూడియోస్ బ్యానర్లపై 'వృషభ' చిత్రాన్ని శోభా కపూర్, ఏక్తా ఆర్ కపూర్, సి.కె. పద్మ కుమార్, వరుణ్ మాథుర్, సౌరభ్ మిశ్రా, అభిషేక్ ఎస్ వ్యాస్, ప్రవీర్ సింగ్, విశాల్ గుర్నాని, జూహి పరేఖ్ మెహతా నిర్మిస్తున్నారు. హిస్టారికల్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోన్న ఈ మూవీపై అనౌన్స్‌మెంట్ నుంచే ఎక్స్‌పెక్టేషన్స్ భారీ స్థాయిలో ఏర్పడ్డాయి. మలయాళ సినీ చరిత్రలోనే భారీ బడ్జెట్ సినిమాల్లో ఒకటిగా రూపొందుతోన్న 'వృషభ' సినిమాకు నంద కిషోర్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ ప్రెస్టీజియస్ మూవీని నవంబర్ 6న వరల్డ్ వైడ్‌గా ఈ సినిమా గ్రాండ్ లెవల్లో విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా నిర్మాత ఏక్తా కపూర్ మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా, భారీగా రూపొందిస్తోన్న 'వృషభ'సినిమాను నవంబర్ 6న విడుదల చేస్తున్నామని తెలియజేయటానికి సంతోషిస్తున్నాం. ఇది నా హృదయానికి ఎంతో దగ్గరైన కథ. బలమైన భావోద్వేగాలు, లార్జర్ దేన్ లైఫ్ డ్రామాతో ఇండియన్ సినిమాను గొప్పగా ఆవిష్కరిస్తున్నాం. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులకు గొప్ప సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను అందించటానికిసిద్ధంగా ఉన్నాం అన్నారు.చిత్ర దర్శకుడు నంద కిషోర్ మాట్లాడుతూ నవంబర్ 6న 'వృషభ'చిత్రాన్ని విడుదల చేస్తున్నామని తెలియజేయటానికి ఎంతో ఆనందంగా ఉంది. వృషభ సినిమాతో ఓ చరిత్రను క్రియేట్ చేయబోతున్నాం. బలమైన భావోద్వేగాలతో పాటు అద్భుతమైన విజువల్స్‌తో సినిమాను రూపొందించాం. బంధాలు, త్యాగాల కలయికగా రూపొందిన ఈ సినిమా ఆడియెన్స్‌కు గొప్పగా కనెక్ట్ అవుతుంది. ఇదొక ప్రత్యేకమైన, సంక్లిష్టమైన కథ. దీనికి ప్రాణం పోయటానికి ఎంటైర్ టీమ్ ఎంతగానో కష్టపడ్డారు. నవంబర్ 6న సినిమాను చూసే ప్రేక్షకులు ఓ గొప్ప అనుభూతికి లోనవుతారు అన్నారు.ఇటీవల విడుదలైన టీజర్‌ను గమనిస్తే మోహన్‌లాల్ అందులో యోధుడైన రాజు పాత్రలో కనిపిస్తారు. విధి పిలిస్తే ..రక్తమేస్పందించాలనే బలమైన సందేశాన్ని ఆయన పాత్ర ద్వారా అందించారు. రీబర్న్ లవ్.. ఎ లవ్ సో స్ట్రాంగ్, ఇట్ డిఫైస్ డెత్ అనే ఎమోషనల్ ట్యాగ్ లైన్ ప్రేమ గొప్పతనం, అశాంతి, శాశ్వతమైన బంధాలపట్ల ఉన్న విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుంది. భూత కాలానికి, వర్తమాన కాలాన్ని చూపించిన టీజర్‌తో ప్రేక్షకులకు మరింత ఆసక్తి పెరిగింది. మోహన్ లాల్ ప్రధాన పాత్రలో నటిస్తోన్న ఈ చిత్రంలో సమర్జిత్ లంకేష్, రాగిణి ద్వివేది, నయన సారిక తదితరులు ఇతర పాత్రల్లో నటించారు. సామ్ సి.ఎస్ సంగీతం అందించిన ఈ చిత్రానికి రసూల్ పూకుట్టి సౌండ్ డిజైన్ చేశారు. ఎస్.ఆర్.కె, జనార్ధన మహర్షి, కార్తీక డైలాగ్స్ రాసిన అద్భుతమైన విజువల్స్ కలయికగా ఉన్న కథను ఎపిక్ యాక్షన్ సినిమాటిక్ జర్నీగా రూపొందించారు.

# సినిమాకు వచ్చిన ప్రతీ ఒక్కరిని నవ్విస్తుంది

హీరోయిన్



నిహారిక ఎన్ ఎం

ప్రియదర్శి, నిహారికఎన్ ఎం జంటగా విజయేందర్ దర్శకుడిగా బీవీ వర్క్స్ బ్యానర్ మీద బన్నీ వాస్ సమర్పణలో కళ్యాణ్ మంథిన, భాను ప్రతాప, డా. విజేందర్ రెడ్డి తీగల నిర్మించిన చిన'మిత్ర మండలి' మూవీ అక్టోబర్ 16న రిలీజ్ కాబోతోంది. ఈ క్రమంలో హీరోయిన్ నిహారిక ఎన్ ఎం మీడియాతో ముచ్చటించారు. ఆమె చెప్పిన సంగతులివే..

**మీ మొదటి చిత్రం ఏది?..**

నేను ముందుగా ఈ 'మిత్ర మండలి' కథనే విన్నాను. కానీ' పెరుసు'తమిళ చిత్రం ముందుగా రిలీజ్ అయింది. 'మిత్ర మండలి'లో ఉండే భారీ క్యాస్టింగ్ వల్ల అందరి డేట్స్ అడ్జస్ట్‌అవ్వడానికి చాలా టైం పట్టింది. మొత్తానికి అక్టోబర్ 16న మా చిత్రం ఆడియెన్స్ ముందుకు రాబోతోంది.

**'మిత్ర మండలి' లో మీ పాత్ర ఎలా ఉంటుంది?..**

'మిత్ర మండలి' చిత్రంలో నేను ఓ సాఫ్ట్ పాత్రను పోషించాను. ఇందులో నా పాత్ర చాలా కొత్తగా ఉంటుంది. ఇన్ ఫ్లూయెన్సర్‌గా నాకు చాలా కంఫర్ట్ ఉంటుంది. సినిమాల్లో నటించడం చాలా కొత్తగా, ఆనందంగా ఉంది.

**.ప్రియదర్శితో వర్క్ ఎక్స్‌పీరియెన్స్ గురించి చెప్పండి?..**

ప్రియదర్శి చాలా మంచి వ్యక్తి. అద్భుతమైన నటుడు' ప్రియదర్శి ఎంత సక్సెస్ అయినా కూడా ఒదిగి ఉంటారు.

**భవిష్యత్తులో ఎలాంటి పాత్రలను చేయాలని అనుకుంటున్నారు?..**

నాకుఅన్ని కూడా కామెడీ బేస్డ్ చిత్రాలే వస్తున్నాయి.

**చిత్రం ఎలా ఉంటుంది? ఆడియెన్స్ ఏం ఆశించి థియేటర్‌కు రావాలి?..**

'మిత్ర మండలి' చిత్రంలో కథ, కథనం చాలా కొత్తగా ఉంటుంది. అందరినీ నవ్వించేలా మా చిత్రం ఉంటుంది. థియేటర్‌కు వచ్చిన ప్రతీ ఒక్కరినీ హాయిగా నవ్వించేస్తుంది. **'మిత్ర మండలి' దర్శక, నిర్మాతల గురించి చెప్పండి?..**

తెలుగు చిత్ర సీమ నన్ను ఎంతో సాదరంగా ఆహ్వానించింది. టాలీవుడ్‌లో దొరికినంత ప్రేమ, కంఫర్ట్ నాకు ఇంకెక్కడా దొరకలేదు .

# 'పంజరం'ట్రైలర్ విడుదల



కళ్యాణ్ 'ఓజీ' చిత్రం నుంచి

సే స్టోరీ ప్రొడక్షన్స్, ఆర్3 ప్రొడక్షన్స్ బ్యానర్‌లపై సాయి కృష్ణ తెరకెక్కించిన 'పంజరం' ట్రైలర్ విడుదల.. సే స్టోరీ ప్రొడక్షన్స్, ఆర్3 ప్రొడక్షన్స్ సంయుక్తంగా ఆర్ రఘున్ రెడ్డి నిర్మాతగా సాయి కృష్ణ దర్శకత్వంలో అనిల్, యువతేజ, ముస్కాన్, రూప ప్రధాన పాత్రల్లో తెరకెక్కించిన చిత్రం 'పంజరం'. కొత్త వాళ్లంతా కలిసి చేసిన ఈ హారర్ మూవీకి సంబంధించిన ట్రైలర్‌ను నాడు రిలీజ్ చేశారు.ఈ ట్రైలర్ మాత్రం వెన్నులో వణుకు పుట్టించేలా ఉంది. పేదరాసి పెద్దమ్మ అంటూ ఓపెన్ చేసిన ట్రైలర్, ఊరుని చూపించిన తీరు, హారర్ ఎలిమెంట్స్ అన్నీ కూడా రోమాలు నిక్కబొడుచుకునేలా ఉన్నాయి. హారర్ మూవీకి ఉండాల్సిన కెమెరా వర్క్, ఆర్ఆర్ 'పంజరం'లో కనిపించాయి. ట్రైలర్‌లో చివరి షాట్ మాత్రం అందరినీ భయపెట్టించేలానే ఉంది. ఈ ట్రైలర్ లాంఛ్ చేసిన అనంతరం ఈ కార్యక్రమంలో దర్శకుడు సాయికృష్ణ మాట్లాడుతూ, నాకు ఈ ప్రయాణంలో సహకరించిన టీంకు థాంక్స్. మోహన్ మ్యూజిక్ ఈ సినిమాకు ప్లస్ అవుతుంది. ఆర్ఆర్, పాటలు అందరినీ ఆకట్టుకుంటాయి. ఈ చిత్రానికి పని చేసిన ప్రతీ ఒక్కరూ పెద్ద స్టార్స్ అవుతారు. ప్రదీప్ అన్న ఈ చిత్రంలో మంచి పాత్రను పోషించారు. పద్మ మాకు ఎంతో సపోర్ట్ చేశారు. రమణ, సురేష్ , ప్రదీప్ ఇలా అందరూ బాగా నటించారు. నాకు ఈ జర్నీలో సపోర్ట్ చేసిన అనిల్, యువతేజ, ముస్కాన్, రూపలకు థాంక్స్. మా ట్రైలర్ అందరికీ నచ్చిందని అనుకుంటున్నాను. మా సినిమాకు ఆడియెన్స్, మీడియా సపోర్ట్ ఉంటుందని భావిస్తున్నాన్ను అని అన్నారు.హీరో యువతేజ మాట్లాడుతూ, 'పంజరం' చిత్రంలో నేను మల్లి అనే పాత్రను పోషించాను. నా కారెక్టర్, లుక్స్ అన్నీ కొత్తగా ఉంటాయి. మా దర్శకుడు సాయి ఈ మూవీని గొప్పగా తీశారు. అనిల్ నాకు చిన్ననాటి స్నేహితుడు. రూప, ముస్కాన్ అద్భుతంగా నటించారు. నాని అన్న మ్యూజిక్ అదిరిపోద్ది. సినిమా అందరినీ ఆకట్టుకుంటుంది అని అన్నారు.హీరో అనిల్ మాట్లాడుతూ, ట్రైలర్ అందరికీ నచ్చిందని ఆశిస్తు న్నాను. సినిమా కూడా అంతే స్థాయిలో ఉంటుంది. ఇందులో నేను కార్తిక్ అనే పాత్రను పోషించాను. మా సినిమా అందరినీ ఆకట్టుకుంటుందిఅని అన్నారు.హీరోయిన్ రూప మాట్లాడుతూ, 'పంజరం' చిత్రంలో వెన్నెల పాత్రను పోషించాను. నాకు ఇంత మంచి కారెక్టర్ ఇచ్చిన సాయికి థాంక్స్. ట్రైలర్ అందరికీ నచ్చిందని అనుకుంటున్నాను. సినిమా కూడా అందరినీ ఆకట్టుకుంటుంద్ధి అని అన్నారు. హీరోయిన్ ముస్కాన్ మాట్లాడుతూ 'పంజరం' సినిమాకి మేం ప్రాణం పెట్టి పని చేశాం. మా ట్రైలర్ అందరికీ నచ్చిందని ఆశిస్తున్నాను. సినిమా అందరినీ ఆకట్టుకుంటుంది అనిఅన్నారు.

# పూరిసేతుపతి సినిమాకి నేషనల్ అవార్డ్ విన్నర్ హార్షవర్ధన్ రామేశ్వర్ మ్యూజిక్

డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్, వెర్సటైల్ యాక్టర్ విజయ్ సేతుపతి తొలిసారిగా కలిసి చేస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా మూవీ పూరి సేతుపతి చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. ఈ చిత్రాన్ని పూరి కనెక్ట్స్, జెబి మోషన్ పిక్చర్స్ బ్యానర్ పై పూరి జగన్నాథ్, చార్మీ కౌర్, జెబి నారాయణరావు కొండ్రోల్లా నిర్మిస్తున్నారు. టాలీవుడ్ లక్కీ చార్మ్ సంయుక్త విజయ్ సేతుపతి సరసన కథానాయికగా నటిస్తోంది. అర్జున్ రెడ్డి, కబీర్ సింగ్, యానిమల్ వంటి చిత్రాలతో



పాపులరైన జాతీయ అవార్డు గ్రహీత హార్షవర్ధన్ రామేశ్వర్ పూరిసేతుపతి చిత్రానికి సంగీతం అందించనున్నారని మేకర్స్ ప్రకటించారు. యాక్షన్, ఎమోషన్, ఎలివేషన్ కలగలిసిన న్యూ జనరేషన్ మ్యూజిక్ ని ఎక్స్ పీరియన్స్ చేయడానికి సిద్ధంగా ఉండండి.

టబు, విజయ్‌కుమార్ కీలక పాత్రల్లో నటిస్తుండగా బ్రహ్మాజీ, వీటీవీ గణేష్ హిలేరియస్ పాత్రల్లో కనిపించనున్నారు. ప్రధాన నటీనటులు పాల్గొనే ఈ చిత్రం కొత్త షెడ్యూల్ వచ్చే వారం ప్రారంభమవుతుంది. పాన్‌ఇండియా ఎంటర్‌టైనర్ పూరిసేతుపతి, తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం,హిందీ ఐదు భాషలలో విడుదల కానుంది. తారాగణం: విజయ్ సేతుపతి, సంయుక్త, టబు, విజయ్ కుమార్.

# 'బైసన్' చిత్రం నుంచి ఫస్ట్ సింగిల్ రిలీజ్

విక్రమ్ తనయుడు ధృవ్ విక్రమ్ నటిస్తున్న నీలం స్టూడియోస్, అప్లాజ్ ఎంటర్టైన్మెంట్ నిర్మాణంలో, ప్రముఖ దర్శకుడు పా రంజిత్ సమర్పణలో మారి సెల్వరాజ్ దర్శకుడుగా ధృవ్ విక్రమ్ హీరోగా నటిస్తున్న



చిత్రం'బైసన్'. ఈ చిత్రాన్ని అక్టోబర్ 24న జగదంబే ఫిలిమ్స్ ప్రొడ్యూసర్ బాలాజీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో గ్రాండ్ రిలీజ్ చేస్తున్నారు.

ఈ సందర్భంగా జగదాంబే ఫిలిమ్స్ ప్రొడ్యూసర్ బాలాజీ మాట్లాడుతూ.."ఈ చిత్రాన్ని తెలుగులో విడుదల చేయడం చాలా ఆనందంగా ఉంది. ధృవ్ తనదైన పర్ఫార్మెన్స్ తో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుంటారు. ఒక డిఫరెంట్ కాన్సెప్ట్ తో ప్రేక్షకులకు ముందుకు రాబోతున్న ఈ సినిమా తెలుగులో మంచి విజయాన్ని అందుకుంటుందని భావిస్తున్నాం. నాకు తెలుగులో విడుదల చేసే అవకాశాన్నిచ్చిన నీలం స్టూడియోస్, అప్లాజ్ ఎంటర్టైన్మెంట్ సంస్థలకు ధన్యవాదాలు' అని అన్నారు.అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాలో పశుపతి, కలైయరసన్, రెజిషా విజయన్, హరికృష్ణన్, అళగమ్ పెరుమాళ్, అరువి మదన్ తదితరులు ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. సమీర్ నాయర్, దీపక్ సెగల్, పా రంజిత్, అదితి ఆనంద్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. నివాస్ కే ప్రసన్న సంగీత దర్శకుడుగా వ్యవహరిస్తున్నారు.తాజాగా ఈ చిత్రం నుంచి మొదటి పాటను విడుదల చేశారు. నివాస్ కే ప్రసన్న కంపోజ్ చేసిన ఈ పాటకు దర్శకుడు మారి సెల్వరాజ్ తమిళంలో లిరిక్స్ రాయగా, ఎనమంద్రా రామకృష్ణ తెలుగు లిరిక్స్ అందించారు. మనువర్ధన్ పాటను పాడారు. తీరేనా తీరేనా. 'గుండెల్లోన మండుతున్న మూగవేదన.' అంటూ సాగిన పాట సినిమాపై క్యూరియాసిటీని క్రియేట్ చేసింది. ఇందులో ధృవ్ ఇంటెన్స్ లుక్ లో కనిపిస్తున్నారు.

# 'హైవాన్' మూవీతో ఒక గ్రేట్ జర్నీ చేస్తున్నా. అక్షయ్ కుమార్

స్టార్ హీరో అక్షయ్‌కుమార్, సైఫ్ అలీఖాన ప్రధాన పాత్రల్లో ప్రముఖ దర్శకుడు ప్రియదర్శన్ రూపొందిస్తున్న సినిమా 'హైవాన్'. సరికొత్త థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రాన్ని కేవీఎన్ ప్రొడక్షన్స్, తెస్పియన్ ఫిలింస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ ప్రెస్టీజియస్ మూవీతో ఫస్ట్ టైమ్ నెగెటివ్ క్యారెక్టర్‌లో నటిస్తున్నారు అక్షయ్‌కుమార్. తాజాగా 'హైవాన్' సినిమా లాస్ట్ షెడ్యూల్ షూటింగ్ ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఓ స్పెషల్ వీడియోను సోషల్ మీడియా ద్వారా షేర్ చేశారు అక్షయ్ కుమార్.ఈ వీడియోలో అక్షయ్ కుమార్ స్పందిస్తూ 'హైవాన్' మూవీతో ఒక గ్రేట్ జర్నీ చేస్తున్నా. ఈ చిత్రంలో నటిస్తున్న క్యారెక్టర్ అనేక అంశాల్లో నన్ను ఆశ్చర్య పరుస్తోంది. ఇలాంటి రోల్‌లో నటించే అవకాశం కల్పించిన డైరెక్టర్ ప్రియదర్శన్‌కు థ్యాంక్స్. ఆయన మూవీ సెట్ లో ఉంటే ఇంట్లో ఉన్న ఫీల్ కలుగుతుంది. సైఫ్‌తో కలిసి నటించడాన్ని ఎంజాయ్ చేస్తున్నా అంటూ పేర్కొన్నారు.హైవాన్ మూవీతో అక్షయ్ కుమార్, సైఫ్ అలీఖాన్ 17 ఏళ్ల తర్వాత కలిసి నటిస్తున్నారు. హైవాన్ చిత్రాన్ని టాప్ ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో నిర్మిస్తున్నారు నిర్మాతలు వెంకట్ కె నారాయణ, శైలజా దేశాయ్ ఫెన్.నటీనటులు : అక్షయ్‌కుమార్, సైఫ్ అలీఖాన్, తదితరులు,

టెక్నికల్ టీమ్: పీఆర్‌ఓ జీఎస్ కే మీడియా (సురేష్ శ్రీనివాస్)

బ్యానర్స్: కేవీఎన్ ప్రొడక్షన్స్, తెస్పియన్ ఫిలింస్నిర్మాతలు, వెంకట్ కె నారాయణ, శైలజా దేశాయ్ ఫెన్ రచన, దర్శకత్వం ప్రియదర్శ.

